# వికసిత భారత్--2047 సాధనలో

# కామర్స్, మేనేజ్‌మెంట్ విద్య కీలకం

## కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి




**భారత్ వార్త, ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్:**
డేటా నిర్ణయాలకు దారితీస్తుంది.. విలువలే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయి: వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి "డేటా నిర్ణయాలకు దారితీస్తుంది.. కానీ విలువలే దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయి. వికసిత భారత్--2047 సాధనలో కామర్స్, మేనేజ్‌మెంట్ విద్య కీలక శక్తిగా నిలవనుంది" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహ చారి అధ్యక్షతన నిర్వహించిన "తెలంగాణ కామర్స్ అసోసియేషన్ 7వ వార్షిక సదస్సు" లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. "వికసిత భారత్--2047" లక్ష్యం కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే పరిమితం కాదని, సాంకేతిక పురోగతి, సమగ్ర వృద్ధి, ఉపాధి కల్పన, నైతిక విలువలు, యువత సాధికారతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. రానున్న దశాబ్దాల్లో ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా అవతరించనున్న నేపథ్యంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు కృత్రిమ మేధస్సుకు సంబంధించిన అన్ని ఆధునిక సాధనాలు, సాంకేతిక పరిజ్ఞానాలపై పట్టు సాధించి వాటిని సృజనాత్మకంగా వినియోగించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నేటి అధ్యాపకుడు తరగతి గదికే పరిమితం కాకుండా, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను ా× ఆధారిత నైపుణ్యాలతో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. కృత్రిమ మేధస్సు వినియోగమే నేటి విజయానికి కీలక ప్రమాణంగా మారిందని, సేవా, బ్యాంకింగ్, ఫైనాన్స్, విద్య, పరిశ్రమలు తదితర రంగాల్లో ా× విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందని తెలిపారు. వ్యాపార నిర్వహణను మరింత సులభతరం, వేగవంతం, సమర్థవంతంగా మార్చిన ా× ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠ్య ప్రణాళికల్లో ఆధునిక సాంకేతికతలకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యలో నాణ్యతతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, అనుకూలత కూడా ఉండాలనిచ ఏఐ ఆధారిత విద్యా విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే అధ్యాపకులు సైతం ఏఐ వినియోగంపై నిరంతర శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని




పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మాట్లాడుతూ, కామర్స్, మేనేజ్‌మెంట్ విద్య విస్తృత ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. డిగ్రీ, పీజీ స్థాయిలో సిలబస్ సంస్కరణలు కొనసాగుతున్నాయని, రానున్న రెండు మూడు దశాబ్దాల్లో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మరింత ఉన్నత స్థానానికి చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం కూడా "రైజింగ్ తెలంగాణ" దిశగా వేగంగా పురోగమిస్తోందన్నారు. సదస్సు సెక్రటరీ ఆచార్య పి. వరలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా 100 మందికి పైగా జీవిత సభ్యులు పాల్గొంటున్న ఈ సదస్సులో నాలుగు సాంకేతిక సమావేశాలు, ఒక ప్లీనరీ ఉపన్యాసం, ఒక మెమోరియల్ లెక్చర్‌తో పాటు ప్రారంభ, ముగింపు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య డి. చెన్నప్ప మాట్లాడుతూ, 2017లో స్థాపితమైన అసోసియేషన్‌కు ప్రస్తుతం 1,177 మంది జీవిత సభ్యులు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 50కి పైగా అకాడమిక్ కార్యక్రమాలు, కార్యశాలలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, ఉచిత శిక్షణ ద్వారా 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందినట్లు వివరించారు. ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల సంవత్సరంలో ఈ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ బండి మురళీ మోహన్ కృష్ణ మాట్లాడుతూ, ఏఐ ప్రభావంతో బ్యాంకింగ్ రంగంలో డేటా ఆధారిత నిర్ణయాలు, వినియోగదారుల ప్రవర్తన విశ్లేషణ కీలక అంశాలుగా మారాయని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ డైరెక్టర్ ఆచార్య ఎస్. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, కామర్స్ విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిద్ధమయ్యే అధిక ఉద్యోగయోగ్యత కలిగిన మానవ వనరులుగా ఎదుగుతున్నారని తెలిపారు. విశ్రాంత ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ. శంకరయ్య మాట్లాడుతూ, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా జీవితాంతం నేర్చుకునే ధోరణి అవసరమన్నారు. ఈ సందర్భంగా 150 పరిశోధనా పత్రాల సారాంశాల సంకలనాన్ని విడుదల చేయడంతో పాటు తెలంగాణ కామర్స్ అసోసియేషన్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆచార్య వి. అమరావేణి, ఆచార్య నరసింహమూర్తి, ఆచార్య రాజిరెడ్డి, ఆచార్య సక్రియా, ఆచార్య రాజేశం, తెలంగాణా కామర్స్ అసోసియేషన్ సెక్రటరీ అకాడమిక్ జాస్తి రవి కుమార్ వందన సమర్పణ గావించారు, సభ ప్రారంభంలో ఆచార్య వి. కృష్ణమాచారి తన గేయంతో సభికులను ఆకట్టుకున్నారు. డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ ప్రగతి, డాక్టర్ నిరంజన్, డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


IPE
7th ANNUAL CONFERENCE
of
TELANGANA COMMERCE ASSOCIATION (TCA)
On
VIKSIT BHARAT 2047-
NEW DIMENSIONS IN COMMERCE AND
IN THE ERA OF AI
On 25th June, 2026

## డిగ్రీ, పీజీలో ఇక

# ఫీల్డ్ వర్క్ తప్పనిసరి

### ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ పేరుతో కొత్త పాలసీ



- స్టూడెంట్ల కోసం 38 రకాల లెర్నింగ్ మార్గాలు ..15 నుంచి 20 శాతం క్రెడిట్ల కేటాయింపు
- స్టార్టప్ ఐడియాలు, హ్యాకథాన్స్, కమ్యూనిటీ సర్వీస్‌కు కూడా క్రెడిట్స్
- రెగ్యులర్ పాఠాలకు ఆటంకం కలగకుండా నిర్వహణ.. ఫీల్డ్‌వర్క్ చేస్తేనే చేతికి పట్టా
- మార్కెట్ అవసరాలకు తగ్గట్టు స్టూడెంట్లను రెడీచేసే పనిలో విద్యాశాఖ
- ఈ విద్యాసంవత్సరం నుంచే అమల్లోకి..

హైదరాబాద్, వెలుగు: పుస్తకాల్లోని పాఠాలకు, సమాజంలోని పరిస్థితులకు మధ్య ఉన్న అగాధాన్ని పూడ్చేందుకు సర్కారు రెడీ అయింది. కేవలం 4 గోడలకే పరిమితమైన మూస చదువులకు స్వస్తి పలుకుతూ.. సమాజమే క్లాస్ రూమ్‌గా, ప్రపంచమే ల్యాబ్‌గా మార్చేలా కొత్త విధానం తీసుకొస్తున్నది. రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఇకపై కేవలం క్లాస్ రూమ్ చదువులే కాదు.. ఫీల్డ్‌వర్క్ కూడా తప్పనిసరి కానుంది. ఆయా కోర్సుల్లో ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ (అనుభవాత్మక విద్య) పేరుతో కొత్త విధానాన్ని ఉన్నత విద్యా మండలి తీసుకొస్తున్నది. థియరీ నాలెడ్జ్‌ను ప్రాక్టికల్ స్కిల్స్‌తో జోడించి, కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా విద్యార్థులను 'ఇండస్ట్రీ రెడీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు చేయబోతున్నది. మిగతా 2లో

### నిర్ణీత క్రెడిట్లను సాధించాల్సిందే..

కొత్త విధానం ప్రకారం కోర్సు పూర్తయ్యేలోపు విద్యార్థులు నిర్ణీత క్రెడిట్లను సాధించాలి. ఎన్ఈపీ గైడ్‌లైన్స్ ఆధారంగా యూజీ , పీజీ విద్యార్థులకు 15 నుంచి 20 శాతం క్రెడిట్స్ పెడుతున్నారు. వీటన్నింటినీ ఫీల్డ్ వర్క్, ప్రాజెక్టుల ద్వారానే సంపాదించాల్సి ఉంటుంది. అవి చేయకపోతే విద్యార్థులకు పట్టా అందదు. వీటిని అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ) లో కూడా నమోదు చేస్తారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రతీ సెమిస్టర్ చివర్లో దీన్ని అమలు చేయబోతున్నారు. ఈ కొత్త విధానంతో రెగ్యులర్ పాఠాలకు ఎలాంటి ఆటంకం కలగదు. ఇది ఒక కొనసాగింపు ప్రక్రియలా సాగుతుంది. సెమిస్టర్ల మధ్యలో వచ్చే సెలవులు, నిర్ణీత సమయాల్లో విద్యార్థులు ఫీల్డ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. దీనికోసం విద్యార్థులు పైసా ఖర్చు చేయాల్సిన పని లేదు. కాలేజీలే స్థానిక పరిశ్రమలు, ప్రభుత్వ ఆఫీసులు, ఆస్పత్రులు, ఎన్జీవోలతో ఒప్పందాలు కుదుర్చుకొని స్టూడెంట్లకు అవకాశం కల్పిస్తాయి.

### పీజీలో మరో నాలుగు కొత్త కోర్సులు

**సీపీగెట్ ఫస్ట్ ఫేజ్‌లో అందుబాటులోకి**

**మొత్తం 8 కోర్సులకు టీజీసీహెచ్ఈ గ్రీన్ సిగ్నల్**

02

# డిగ్రీ, పీజీలో ఇక ఫీల్డ్ వర్క్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని డిగ్రీ, పీజీసహా పలు కోర్సుల్లో ప్రస్తుత చదువులు సమాజ, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా లేవనే విమర్శలు ఉన్నాయి. ఈ గ్యాప్‌ను పూడ్చేందుకే ఎక్స్ పీరియెన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్‌ను విద్యాశాఖ డిజైన్ చేసింది. విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టులను సమాజంలోని సమస్యలతో అనుసంధానం చేయడం దీని ప్రధాన ఉద్దేశమని అధికారులు చెప్తున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ)లోనూ ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడంతో.. దానికి తగ్గట్టుగా టీజీసీహెచ్ఈ (ఉన్నత విద్యామండలి) చర్యలు చేపట్టింది. ఇందులో అనుభవాత్మక విద్యలో భాగంగా ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్ వర్క్, కమ్యూనిటీ సర్వీస్ తోపాటు ఫీల్డ్ వర్క్ తదితర అంశాలను చేర్చారు. స్టూడెంట్ల కోసం 38 రకాల లెర్నింగ్ మార్గాలను టీజీసీహెచ్ఈ సూచిస్తోంది. గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలు చూడడం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల పనితీరు గమనించడం, మున్సిపల్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడంలాంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు స్టార్టప్ ఐడియాలు, హ్యాకథాన్స్, కమ్యూనిటీ సర్వీస్ ద్వారా కూడా క్రెడిట్లు సాధించవచ్చు. ఇది విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌తోపాటు సామాజిక బాధ్యతను పెంచుతుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలు, అఫిలియేటెడ్ కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ విధానం అమలు కానున్నది.

**నిర్వహణకు స్పెషల్ వింగ్..**

ప్రతి విద్యాసంస్థలో ఈ విధానం సజావుగా సాగేందుకు ఒక ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ సెల్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనికి ఒక సీనియర్ ఫ్యాకల్టీ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. డిపార్ట్‌మెంట్ స్థాయిలో కోఆర్డినేటర్లు ఉంటారు. ప్రతి విద్యార్థికి ఒక ఫ్యాకల్టీ మెంటార్‌తోపాటు క్షేత్రస్థాయిలో వారు పని చేసే సంస్థ నుంచి ఒక సూపర్ వైజర్ ఉంటారు. వీరు విద్యార్థి పనితీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ గైడ్ చేస్తారు. ఈ విధానంలో సంప్రదాయంగా ఉండే రాత పరీక్షలు



ఉండవు. విద్యార్థి క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అంశాలను రిఫ్లెక్టివ్ జర్నల్ (అనుభవాల డైరీ) రూపంలో రాయాల్సి ఉంటుంది. చేసిన పనికి సంబంధించిన ఫొటోలు, రిపోర్టులు, వీడియోలతో ఒక డిజిటల్ పోర్ట్‌ఫోలియో సిద్ధం చేయాలి. దీనిపై వైవా, ప్రజెంటేషన్ ఆధారంగా ఫ్యాకల్టీ కమిటీ మార్కులు, క్రెడిట్లు కేటాయిస్తారు. త్వరలోనే యూనివర్సిటీలవారీగా ఫ్యాకల్టీకి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అకడమిక్ క్యాలెండర్‌లో దీనికి తగిన స్థానం కల్పించనున్నారు.

## సొసైటీకి కనెక్ట్ చేసేందుకే



విద్యార్థులను సొసైటీకి కనెక్ట్ చేసేందుకు ఈ విధానం తీసుకొస్తున్నాం. డిగ్రీ పూర్తైన వెంటనే ఉద్యోగం సాధించడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ విధానం తొలగిస్తుంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉండటంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. టెక్నికల్, మేనేజ్‌మెంట్ విద్యార్థులే కాకుండా ఆర్ట్స్, సైన్స్ స్టూడెంట్లకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. రెగ్యులర్ పాఠాలకు డిస్టర్బ్ కాకుండా దీన్ని అమలు చేస్తాం. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈవిధానానికి ప్రాధాన్యత ఉంది.

\- ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి,
టీజీసీహెచ్ఈ చైర్మన్




మెమొంటో అందజేస్తున్న చైర్మన్

# విద్య దేశాభివృద్ధికి ఉపయోగపడాలి : చైర్మన్

**దిశ, రవీంద్ర భారతి :** విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజ నిర్మాణానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "హరి ఉడాన్ 2026 – స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమం ఘనంగా జరిగింది. 6 వేల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రపంచం నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధనల ఆధారంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు నిరంతరం నేర్చుకునే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ కిషెన్ కుమార్ రెడ్డి, సీబీఐటీ ప్రొ. డీన్ డా. ఎన్.ఎల్.ఎన్. రెడ్డి, ప్రిన్సిపాల్ డా. సి.వి నరసింహులు, హరి యూనివర్సిటీ ప్రొ. వైస్ ఛాన్సలర్ డాక్టర్ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దిశ
Thu, 25 June 2026
https://epaper.dishadaily.com/c/80

విశాలాంధ్ర

చేపడుతున్న చర్యలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు బంగారు పతకాలు అందజేత

విశాలాంధ్ర-బషీర్ బాగ్: విద్యా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో "హరి ఉడాన్ 2026-స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమం ఘనంగా జరిగింది. కాన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. 6,000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, స్కాలర్‌షిప్ అవకాశాలు అందజేశారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, ప్రొఫెసర్, డీన్ డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి, స్టడీ9 నెట్‌వర్క్ వ్యవస్థాపకులు భూపెల్లి మహేష్, సూపర్ ఏఐ అకాడమీ, డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకులు నిఖిల్ గుండా పాల్గొన్నారు.

THE Hans India


# TG PGECET 2026 admissions counselling schedule announced

## TELANGANA COUNCIL OF HIGHER EDUCATION FINALISES REGISTRATION DATES AND WEB OPTIONS TIMELINE FOR POSTGRADUATE PROFESSIONAL COURSES

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana PGECET-2026 Admission Committee, chaired by V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education, has finalised the schedule for admissions into M.E., M.Tech., M.Arch., M.Pharm., and Pharm.D (P.B.) programmes for the academic year 2026–2027. The official notification released on Wednesday said the TG PGEC / TG PGECET-2026 Admissions Counselling notification will be released on Thursday, June 25 with detailed updates available on the official portal.

As per the schedule, online registration and certificate verification for M.E., M.Tech., and M.Arch. programmes will be held from July 2 to July 9, 2026. Special category certificate verification for NCC, CAP, PH, and Sports is scheduled for July 7 to July 9, 2026, at the Directorate of Admissions, Osmania University, Hyderabad. The verified list of eligible candidates will be displayed on July 12, 2026, followed by Phase I web options from July 13 to July 15, 2026. Editing of web options will be allowed on July 16, 2026, with the provisional list of selected candidates published on July 19, 2026. Students must report to their allotted colleges between July 20 and July 24, 2026, for physical certificate verification and tuition fee payment.




For M.Pharm. and Pharm.D (P.B.) programmes, online registration will take place from July 26 to July 31, 2026, with special category verification scheduled from July 29 to July 31, 2026. The verified list will be displayed on August 3, 2026, and Phase I web options will be exercised from August 4 to August 6, 2026. Web option editing is permitted on August 7, 2026, while the provisional list of selected candidates will be published on August 10, 2026. Students must report to their respective colleges between August 11 and August 14, 2026, to secure admissions.

ఉన్న ఈ కొత్త ఉత్పత్తి, కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం

రుచి, మెరుగైన డిప్పింగ్ బలం మరియు అందుబాటు ధరలో

ఉనికిని మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# హరి ఉదాన్-2026 ఘన విజయం

- 6 వేల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం
- ఇంటర్ మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్‌లు
- ప్రతిభను గౌరవిస్తూ భవిష్యత్ నాయకుల తీర్చిదిద్దడమే లక్ష్యం




**హైదరాబాద్, జూన్ 23 (ఆదాబ్ హైదరాబాద్):** విద్యా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "హరి ఉదాన్-2026 స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. కాన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. 6 వేల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గౌరవించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లు అందజేశారు. విద్యార్థుల విజయాలను గుర్తించడమే కాకుండా, వారి భవిష్యత్ విద్యా, వృత్తి ప్రస్థానాలకు మార్గనిర్దేశం చేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, విద్య కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా సమాజ నిర్మాణానికి, దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. భవిష్యత్ ప్రపంచం నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధనల ఆధారంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, యువత ప్రపంచ స్థాయి నైపుణ్యాలను సాధిస్తే భారతదేశం జ్ఞాన శక్తిగా ఎదుగుతుందని అన్నారు. సీబీఐటీ ప్రొఫెసర్, డీన్ డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ మార్కులు విజయానికి తొలి మెట్టు మాత్రమేనని, జీవితాంతం నేర్చుకుంటూ ముందుకు సాగడమే నిజమైన విజయం అని పేర్కొన్నారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి. నరసింహులు విద్యార్థులు సృజ నాత్మకత, నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొం దించుకోవాలని సూచించారు. హరి యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నర్సిరెడ్డి మల్గిరెడ్డి మాట్లాడుతూ, "హరి ఉదాన్" కేవలం అవార్డుల కార్యక్రమం కాదని, ప్రతిభను గుర్తించి ప్రోత్స హించే ఉద్యమమని తెలిపారు. హరి డైరెక్టర్ వంశీ చలగుళ్ల మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విద్య, ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. హరి ట్రస్టీ డాక్టర్ సాయిరాం రెడ్డి పాలిచర్ల ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం దేశ భవిష్యత్తుకు

పెట్టుబడి పెట్టినట్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక కెరీర్ గైడెన్స్ సెషన్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ అవగాహన కార్యక్రమాలు, నిపుణుల ఉపన్యాసాలు, స్కాలర్‌షిప్ వివరాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వ హించారు. భవిష్యత్ విద్యా అవకాశాలు, కెరీర్ మార్గాలు, నూతన సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమ విజయానికి స్టడీ9 నెట్‌వర్క్, డిజిటల్ కనెక్ట్, సూపర్ ఏఐఅకాడమీ భాగస్వాములుగా వ్యవహరించాయి. స్టడీ9 వ్యవస్థాపకులు భూపెల్లి మహేష్, సూపర్ ఏఐ అకాడమీ, డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకులు నికీలుగుండా పాల్గొని విద్యార్థులను అభినందించారు.

భవిష్యత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్, హరి వ్యవస్థాప కులు దాజీ (కమలేష్ డి. పటేల్) విజన్ స్ఫూర్తితో హరి యూని వర్సిటీ విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నాయకత్వం, మానవ విలువల సమన్వ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
www.samajikatelanganadaily.com
సామాజిక తెలంగాణ
Circulated to Hyderabad,
చీఫ్ ఎడిటర్ పాదిల వెంకటరమణ
మా గళం ప్రజల కోసం



# ఇంటర్ మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్స్ అందించిన హరి యూనివర్సిటీ

**బషీర్ బాగ్, జూన్ 23 (సామాజిక తెలంగాణ) :**

విద్యా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "హరి ఉడాన్ 2026 -- స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమం ఘనంగా జరిగింది. కాన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. 6,000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గౌరవించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్ అవకాశాలు అందజేశారు. విద్యార్థుల విజయాలను మాత్రమే కాకుండా వారి భవిష్యత్ విద్యా, వృత్తి ప్రయాణాలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజ నిర్మాణానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రపంచం నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధనల ఆధారంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు నిరంతరం నేర్చుకునే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.




జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అలవరచుకుంటే భారత యువత ప్రపంచాన్ని నడిపించే స్థాయికి చేరుకుంటుందని తెలిపారు. సీబీఐటీ ప్రొఫెసర్, డీన్ డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, మార్కులు విజయానికి తొలి మెట్టు మాత్రమేనని, నిజమైన విజయం జీవితాంతం నేర్చుకుంటూ ముందుకు సాగడంలో ఉందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి నరసింహులు విద్యార్థులను అభినందించారు. హరి యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నర్సిరెడ్డి మల్లిరెడ్డి మాట్లాడుతూ, "హరి ఉడాన్" కేవలం అవార్డుల కార్యక్రమం కాదని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్యమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయానికి స్టడీ9 నెట్‌వర్క్, డిజిటల్ కనెక్ట్, సూపర్ ఏఐ అకాడమీ భాగస్వాములుగా వ్యవహరించాయి. స్టడీ9 నెట్‌వర్క్ వ్యవస్థాపకులు భూపెల్లి మహేష్, సూపర్ ఏఐ అకాడమీ, డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకులు నికీలు గుండా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# 6 వేల మందితో ఘనంగా జరిగిన హరి ఉదాన్ 2026 వేడుక




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "హరి ఉదాన్ 2026 -- స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్" కార్యక్రమం ఘనంగా జరిగింది. కాన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. 6,000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గౌరవించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్ అవకాశాలు అందజేశారు. విద్యార్థుల విజయాలను మాత్రమే కాకుండా వారి భవిష్యత్ విద్యా, వృత్తి ప్రయాణాలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజ నిర్మాణానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం నేర్చుకునే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అలవరచుకుంటే భారత యువత ప్రపంచాన్ని నడిపించే స్థాయికి చేరుకుంటుందని తెలిపారు. సీబీఐటీ ప్రొఫెసర్, డీన్ డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, మార్కులు విజయానికి తొలి మెట్టు మాత్రమేనని, నిజమైన విజయం జీవితాంతం నేర్చుకుంటూ ముందుకు సాగడంలో ఉందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి నరసింహులు విద్యార్థులను అభినందించారు. ఉన్నత విద్యలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని ఎదుర్కోవడానికి విద్యార్థులు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. హరి యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ నర్సిరెడ్డి మల్లిరెడ్డి మాట్లాడుతూ, "హరి ఉదాన్" కేవలం అవార్డుల కార్యక్రమం కాదని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్యమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయానికి స్టడీ9 నెట్‌వర్క్, డిజిటల్ కనెక్ట్, సూపర్ ఏఐ అకాడమీ భాగస్వాములుగా వ్యవహరించాయి. స్టడీ9 నెట్‌వర్క్ వ్యవస్థాపకులు భూపెల్లి మహేష్, సూపర్ ఏఐ అకాడమీ, డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకులు నికీలు గుండా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

# హైదరాబాద్

బుధవారం | జూన్ 24 2026 | www.navatelangana.com


# ఘనంగా హరి ఉదాన్‌–2026

- 6 వేల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం
- మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్‌లు ప్రదానం




నవతెలంగాణ -సుల్తాన్ బజార్

విద్యా ప్రతిభను ప్రోత్సహిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో హరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హరి ఉదాన్ 2026 – స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డ్స్' కార్యక్రమం ఘనంగా జరిగింది. కాన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. 6,000 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి గౌరవించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్ అవకాశాలు అందజేశారు. విద్యార్థుల విజయాలను మాత్రమే కాకుండా వారి భవిష్యత్ విద్యా, వృత్తి ప్రయాణాలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజ నిర్మాణానికి, దేశాభివృద్ధికి ఉపయోగపడాలని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రపంచం నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధనల ఆధారంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు నిరంతరం నేర్చుకునే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అలవరచుకుంటే భారత యువత ప్రపంచాన్ని నడిపించే స్థాయికి చేరుకుంటుందని తెలిపారు.సీబీఐటీ ప్రొఫెసర్, డీన్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ మార్కులు విజయానికి తొలి మెట్టు మాత్రమేనని, నిజమైన విజయం జీవితాంతం నేర్చుకుంటూ ముందుకు సాగడంలో ఉందన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు.సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి నరసింహులు విద్యార్థులను అభినందించారు.ఉన్నత విద్యలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని ఎదుర్కోవడానికి విద్యార్థులు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. హరి యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సర్విరెడ్డి మల్లిరెడ్డి మాట్లాడుతూ, 'హరి ఉదాన్' కేవలం అవార్డుల కార్యక్రమం కాదని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఉద్యమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ విజయానికి స్టడీ9 నెట్‌వర్క్, డిజిటల్ కనెక్ట్, సూపర్ ఏఐ అకాడమీ భాగస్వాములుగా వ్యవహరించాయి. స్టడీ9 నెట్‌వర్క్ వ్యవస్థాపకులు భూపెల్లి మహేష్, సూపర్ ఏఐ అకాడమీ, డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకులు నికీలు గుండా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయం

- ఉద్యాన పంటల్లో పంట యాజమాన్య పద్ధతులు
- ప్రత్యేక బులిటెన్ విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి
- హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిష్టా రెడ్డి



మన తెలంగాణ / రాజేంద్రనగర్ : ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హాయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 202627 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హాయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!
ON HD

# ప్రత్యామ్నాయ పైర్ల సాగుతోనే లాభం

## • ఉద్యానవర్సిటీ వీసీ డాక్టర్ డీ.రాజిరెడ్డి

## • యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక బులిటెన్

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ఎల్‌నినో ఆందోళనల నేపథ్యంలో రైతులు కూరగాయలు, చిరు ధాన్యాలు, అపరాలతోపాటు పండ్లు, పూల తోటల సాగుకు మళ్లాలని కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ డీ.రాజిరెడ్డి చెప్పారు. పూలతోటలతోపాటు ఔషధ, సుగంధ ద్రవ్యాలు, అలాగే ప్లాంటేషన్ పంటలపై ప్రత్యామ్నాయ ప్రణాళికలు, యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ప్రత్యామ్నాయ పైర్లు యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డాక్టర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నైపుణ్యం, ఉపాధి పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికే 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, ప్రపంచంలో భారత దేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు.

epaper.eenadu.net

# ‘సమాజానికి ఉపయోగపడేలా వర్సిటీలు పాటుపడాలి’



హైడ్రాలిక్ యంత్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఉపకులపతి ప్రవీణ్‌రావు

వర్గల్, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాలు చదువులకు ఇచ్చే ధ్రువపత్రాలకే పరిమితం కాకుండా విద్యార్థులు సమాజానికి ఎంచుకున్న రంగానికి ఉపయోగపడేలా పాటుపడాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని కావేరి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలతో పాటు తరగతి గదులను పరిశీలించారు. అధ్యాపకులతో ఛైర్మన్ మాట్లాడుతూ.. నాణ్యమైన పరిశోధన, ఉన్నత విద్యాభివృద్ధిపై పలు సూచనలు చేశారు. కేవలం ఔట్‌పుట్ కోసమే కాకుండా సమాజానికి ఉపయోగపడే ఔట్‌కమ్‌లను అందించే దిశగా పనిచేయాలన్నారు. వర్సిటీ, క్వాలిటీథాట్ కంపెనీ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఉపకులపతి ప్రవీణ్‌రావు, రిజిస్ట్రార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

Date : 11/06/2026 EditionName : TELANGANA( SIDDIPET ) PageNo : 01

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక
www.prabhathaudayam.com
11 Jun 2026 - Page 5

అమర్నాథ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల్లో వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక బులిటెన్

## విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజిరెడ్డి

## హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి

**హైదరాబాద్, జూన్ 10(ప్రభాత ఉదయం)**



ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2026-27 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ ...విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**పత్యామ్నాయ పంటల ప్రణాళిక వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఋతు పవనాలు కీలకమని, సరైన సమయంలో, సమ పాళ్లలో, సరైన మోతాదులో వర్షాలు ఉంటేనే ఖరీఫ్ లో దిగుబడులు బాగుంటాయని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. పంటల సాగులో ఋతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలకు మధ్య చాలా వ్యవధి ఉండటం నష్టం కలిగిస్తుందని చెప్పారు. 2026 లో ఎల్నినో ఉండనుందని, భారత వాతావరణ కేంద్రం ఇప్పటికే అంచనా వేసిందని, లాంగ్ పీరియడ్ యావరేజ్ ప్రకారం సాధారణ వర్షపాతం లో ఈ సంవత్సరం దేశంలో 90% ఉంటుంది అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సమపాళ్లలో వర్షపాతం ఉండే అవకాశాలు కనిపించడం లేదని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగా, అలాగే దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ నినో ప్రభావం పంటలపై తగ్గించేందుకు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విడుదల చేసిన బులిటన్లో కూరగాయలు, పండ్ల తోటలు, పూల పంటలతో పాటు ఔషధ, సుగంధ ద్రవ్య పంటలు అలాగే ప్లాంటేషన్ పంటలపై ప్రత్యామ్నాయ ప్రణాళికలు, యాజమాన్య పద్ధతులు పొందుపర్చినట్టు వైస్ ఛాన్సర్ తెలిపారు.

నిజాయితీ - నిష్పాక్షికత
వార్తలు
దిన పత్రిక

## తెలంగాణ ఉన్నత విద్యామండలి నూతన కోర్సులు...

# యువత భవిష్యత్తుకు బంగారు బాట..

### భవిష్యత్ ఉద్యోగాలకు దారి చూపే కొత్త కోర్సులు

ప్రపంచం వేగంగా మారుతోంది. ఒకప్పుడు డిగ్రీ ఉంటే ఉద్యోగం వచ్చేది. ఇప్పుడు మాత్రం డిగ్రీతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమవుతున్నాయి. పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు తమ అవసరాలకు తగ్గట్లుగా పనిచేయగల యువతను కోరుకుంటున్నాయి. అందుకే విద్యా రంగంలో కూడా మార్పులు వస్తున్నాయి. ఈ మార్పులను గుర్తించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పలు కొత్త కోర్సులను ప్రవేశపెట్టింది. ఇవి కేవలం చదువుకే పరిమితం కాకుండా ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలకు కూడా ఉపయోగపడేలా రూపొందించబడ్డాయి.
భారత్ రానున్న సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక దేశంగా ఎదగనుంది. ఆరోగ్యం, వ్యవసాయం, లాజిస్టిక్స్, బయోటెక్నాలజీ, పర్యావరణం, డిజిటల్ సేవలు, రక్షణ, ఆహార భద్రత వంటి రంగాల్లో భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి. ఈ రంగాలకు అవసరమైన నిపుణులను తయారు చేయడమే కొత్త కోర్సుల ప్రధాన లక్ష్యం.
ప్రస్తుతం చాలా మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఐటీ వంటి కొద్ది కోర్సులపైనే ఆసక్తి చూపుతున్నారు. అవి ముఖ్యమైనవే అయినప్పటికీ భవిష్యత్ అవకాశాలు వాటికే పరిమితం కావు. ఆసుపత్రుల నిర్వహణ, సైబర్ భద్రత, వాతావరణ మార్పుల అధ్యయనం, ఫుడ్ టెక్నాలజీ, వ్యవసాయ సాంకేతికత, లాజిస్టిక్స్, విమానయాన రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయి.
అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కేవలం పేరు ఉన్న కోర్సులను మాత్రమే కాకుండా భవిష్యత్‌లో డిమాండ్ ఉండే కోర్సుల గురించి కూడా తెలుసుకోవాలి. తమ ఆసక్తి, సామర్థ్యం, ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సును ఎంచుకోవాలి.
తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన కొత్త కోర్సులు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను పెంచడమే కాకుండా దేశ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యవంతులైన యువతను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.
మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు కూడా కొత్త కోర్సుల వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.



-- రమణ ఈశ్వరగారి
చైర్మన్, జవహర్‌లాల్ నెహ్రూ ఎడ్యుకేషనల్ సొసైటీ

సాక్షి

# పరిశోధనలకు బాటలు వేయాలి

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

వర్గల్(గజ్వేల్): విశ్వవిద్యాలయాలు నాణ్యమైన పరిశోధనలకు బాటలు వేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్, ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. అధ్యాపకులు ఆవిష్కరణలు, నాణ్యమైన పరిశోధన, సమాజోపయోగ ఫలితాలపై దృష్టి సారించాలని సూచించారు. బుధవారం ఆయన గౌరారం కావేరి విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆయనకు వైస్‌చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్‌రావు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడ ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు, విద్యావసతులను పరిశీలించారు. అధ్యాపకులతో సమావేశమై ప్రస్తుత ఉన్నత విద్యాస్థితిగతులు చర్చించి, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. అధ్యాపకులు ఆవిష్కరణలు, నాణ్యమైన పరిశోధన, సమాజోపయోగ ఫలితాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా క్వాలిటీ థాట్ ట్రైనింగ్ కంపెనీతో కావేరి విశ్వవిద్యాలయం పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది.



కావేరిలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న బాలకిష్టారెడ్డి

సాక్షి

# దోస్త్‌లో కొత్త కోర్సులు..

**సాక్షి, హైదరాబాద్:** డిగ్రీలో కొత్త కోర్సులను దోస్త్‌లోకి తేవడంలో ఎట్టకేలకు ఉన్నత విద్యామండలి విజయం సాధించింది. మూడోదశ కౌన్సెలింగ్‌లోకి వీటిని చేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ఈ కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సులకు ఆప్షన్లు ఇస్తున్నారు. ఇప్పటికే 67 కాలేజీలు డిమాండ్ లేని కోర్సుల్లో సీట్లు తగ్గించుకొని, కొత్త కోర్సుల నిర్వహణకు ఆమోదం తెలిపాయి. చదువుతోపాటు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఉండేలా ఉన్న కాలేజీలకు అనుమతించాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది. కొత్తగా ప్రవేశపెడుతున్న కోర్సులు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి భావిస్తున్నారు. ఇందుకోసం ఒక బృందాన్ని కూడా రూపొందించే ప్రక్రియలో ఉన్నారు.

- సీఎం చొరవతో ముగిసిన పంచాయితీ
- డిగ్రీలో భారీగా ఆప్షన్లు ఇస్తున్న విద్యార్థులు
- మూడో దశ కౌన్సెలింగ్‌లో 16వ తేదీ వరకు ఆప్షన్లు ఇచ్చే అవకాశం



**మండలిదే పైచేయి...**

ఏడాది పాటు కసరత్తు చేసిన పలు కొత్త కోర్సులను విద్యాశాఖ ఉన్నతాధికారులు, సాంకేతిక విద్యామండలి అధికారులు అడ్డుకోవడం వివాదాస్పదమైంది. దాదాపు రూ.25 లక్షలు వెచ్చించి నిపుణుల చేత సిలబస్ కూడా రూపొందించారు. కోర్సులను ప్రవేశపెట్టేందుకు అన్ని యూనివర్సిటీలూ తొలుత ఆమోదం తెలిపాయి. ఇంజనీరింగ్‌కు సమాంతరంగా ఉన్న కోర్సులు కావడంతో ప్రైవేట్ కాలేజీలు విద్యాశాఖ ఉన్నతాధికారుల వద్ద లాబీయింగ్ చేశాయి. దీంతో వర్సిటీలు బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) ఇవ్వకుండా నిలిపివేశాయి. ఈ కారణంతో సాంకేతిక విద్యామండలి దోస్త్‌లోకి కొత్త కోర్సులను రానివ్వకుండా అడ్డుకుంది. దోస్త్ రెండు దశల కౌన్సెలింగ్‌లోనూ ఆప్షన్లలో ఇవి రాకుండా చేశారు. ఈ విషయాన్ని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగలిగారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. మూడోదశ కౌన్సెలింగ్‌లోకి కొత్త కోర్సులను చేర్చాలని సీఎంఓ ఆదేశించడంతో సమస్య పరిష్కారమైంది.

**భారీగా ఆప్షన్లు**

ప్రస్తుతం దోస్త్ మూడో దశ కౌన్సెలింగ్ నడుస్తోంది. ఈ నెల 16వ తేదీ వరకూ ఆప్షన్లు ఇచ్చేందుకు గడువు ఉంది. అవసరమైతే ఈ గడువును పొడిగించాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే కొత్త కోర్సుల వైపు విద్యార్థులు భారీగా దృష్టి పెట్టారు. ఇప్పటికే సీట్లు వచ్చిన విద్యార్థులు కూడా ఆప్షన్లు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. అవసరమైతే కాలేజీల్లో అంతర్గత స్లైడింగ్ ద్వారా కొత్త కోర్సులను ఎంచుకునే ఆలోచనలో ఉన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ సంబంధిత కోర్సులపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఆఖరి దశ కౌన్సెలింగ్‌లోకి వీటిని చేర్చడంతో ఆప్షన్ల గడువు పెంచాలని విద్యార్థులు ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను స్వయంగా కలిసి, కొంతమంది ఫోన్ల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇవీ కొత్త కోర్సులు..

**ఉస్మానియా వర్సిటీలో**

బీకామ్– ఫైనాన్స్ టెక్నాలజీ
బీకామ్– ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
బీకామ్– ఈ కామర్స్ ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

**కాకతీయ వర్సిటీలో**

బీఏ–సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్
బీఏ – డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్

**పాలమూరు వర్సిటీలో**

బీఏ–డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్– ఈకామర్స్, ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీకామ్– ఫైనాన్స్ టెక్నాలజీ

**శాతవాహన వర్సిటీలో**

బీఏ – డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్– ఈ కామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ – డిజిటల్ ఫోరెన్సిక్స్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ

**తెలంగాణ వర్సిటీలో**

బీఏ– డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్ – ఈ కామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ – డిజిటల్ ఫోరెన్సిక్స్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ

www.manatelangana.news
మన తెలంగాణ

# టిజి పిఇసెట్‌లో 94.32 శాతం ఉత్తీర్ణత

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి పిఇసెట్‌లో 94.32 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ మేరకు శనివారం టిజి పిఇసెట్ 2026 ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ యు.ఉమేష్‌కుమార్, పిఇసెట్ కన్వీనర్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, బిపిఇడిలో 94.09 శాతం, డిపిఇడిలో 94.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. పిఇసెట్ పరీక్షకు 2,449 మంది హాజరు కాగా, 2,310 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

నమస్తే తెలంగాణ

www.ntnews.com

# పీజీఈసెట్‌లో 94.32% పాస్

- ఫలితాలు విడుదల చేసిన అధికారులు

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్(పీజీఈసెట్) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, శాతవాహన వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ ఫలితాలు విడుదల చేశారు. మొత్తంగా 3,298 మంది దరఖాస్తు చేసుకోగా, 2,449 మంది పరీక్షలకు హాజరయ్యారు. 2,310(94.32%) మంది క్వాలిఫై అయ్యారు. అయితే పురుషులు స్వల్ప ఆధిక్యత కనబరిచారు. బీపీఈడీలో పురుషులు 94.17%, మహిళలు 93.99% క్వాలిఫై కాగా, యూజీ డీపీఈడీలో పురుషులు 95.39%, మహిళలు 94.21% పాసయ్యారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, పీజీఈసెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్, ప్రొఫెసర్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 17 బీపీఈడీ కాలేజీలుండగా 1,760 సీట్లు, 3 యూజీ డీపీఈడీ కోర్సులుండగా 300 సీట్లున్నాయి.

## యూజీ డీపీఈడీ టాప్ - 5 ర్యాంకర్లు

| ర్యాంకు | పేరు | జిల్లా |
|---|---|---|
| 1 | ఎన్ హేమలత | వనపర్తి |
| 2 | ఎం రమ్య | వరంగల్ |
| 3 | ఏ వైష్ణవి | ఆదిలాబాద్ |
| 4 | జీ నిఖిత | నిజామాబాద్ |
| 5 | కే ఆదిత్య | ఖమ్మం |

## బీపీఈడీ టాప్ - 5 ర్యాంకర్లు

| ర్యాంకు | పేరు | జిల్లా |
|---|---|---|
| 1 | ఎన్ ప్రవళిక | నల్లగొండ |
| 2 | డీ సత్య | నిజామాబాద్ |
| 3 | ఏ నందు | వరంగల్ |
| 4 | జీ లక్ష్మీ | జోగులాంబ గద్వాల |
| 5 | ఆర్ నరేందర్ | ఖమ్మం |

## క్వాలిఫై అయిన వారు

| | పురుషులు | మహిళలు | మొత్తం(శాతం) |
|---|---|---|---|
| బీపీఈడీ | 1,017 | 672 | 1,689 (94.09) |
| యూజీ డీపీఈడీ | 393 | 228 | 621(94.95) |
| మొత్తం | 1,410 | 900 | 2,310 (94.32) |

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

తదితరులు పాల్గొన్నారు.

# టీజీ పీఈసెట్‌లో 94.32 శాతం అర్హత

- త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల్ : ఫలితాల విడుదల చేసిన బాలకిష్టారెడ్డి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీల్లో రెండేండ్ల బీపీఎడీ, డీపీఎడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్-2026లో 94.32 శాతం అర్హత సాధించారు. పీఈసెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించింది. దరఖాస్తుదారులకు మే 31 నుంచి జూన్ 3 వరకు శారీరక పరీక్షలను నిర్వహించారు. వాటికి సంబంధించిన ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి శనివారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లో విడుదల చేశారు. బీపీఎడి కోర్సు కోసం 2,336 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,795 మంది హాజరయ్యారు. అందులో 1,689 మంది (94.09 శాతం) అర్హత సాధించారు. డీపీఎడీ కోసం 962 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 654 మంది హాజరయ్యారు. అందులో 621 మంది (94.95శాతం) అర్హత సాధించారు. పీఈసెట్ కు మొత్తం 3298 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,449 మంది హాజరయ్యారు. అందులో 2,310 మంది (94.32శాతం) అర్హత సాధించారు. త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల్ ను జారీ చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యు. ఉమేశ్ కుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్లు ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, పీఈసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నోట్.... ఫోటోలు హరి ఫోల్డర్ లో ఉన్నాయి.




పెద్దపల్లి జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news

## KNR: టీజీ పీఈసీఈటీ-2026 ఫలితాలు విడుదల

శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన శారీరక వ్యాయామ విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ పీఈసీఈటీ-2026) ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, శాతవాహన వీసీ ఆచార్య ఉమేష్ కుమార్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 31 నుంచి జూన్ 3 వరకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

07:34 pm,6th Jun 2026

సాక్షి

# టీజీ పీఈసెట్-2026 ఫలితాలు విడుదల




ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

**ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్):** తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీఈసెట్–2026) ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు కన్వీనర్, ఓయూ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ తెలిపారు. ర్యాంక్ కార్డులను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో 1,760 సీట్లకు గత నెల 31 నుంచి ఈనెల 3 వరకు జరిగిన ప్రవేశ పరీక్షలకు 2,449 మంది అభ్యర్థులు హాజరుకాగా 2,310 (94.3%) మంది అర్హత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, శాతవాహన వర్సిటీ వీసీ ఉమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

07/06/2026 | Hyderabad Main | Page : 13
Source : https://epaper.sakshi.com/

# పీఈసెట్ ఫలితాల విడుదల

ఈనాడు, హైదరాబాద్: ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(పీఈసెట్) ఫలితాల్లో 94.32% మంది ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఎడ్), డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్(డీపీఎడ్)లో కలిపి పీఈసెట్‌కు 2,449 మంది హాజరు కాగా. . 2,310 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శనివారం ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ ఉమేష్‌కుమార్, కన్వీనర్ రాజేష్‌కుమార్ తదితరులు విడుదల చేశారు. ఈ నెల 8 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియపై దృష్టి సారిస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో ఐసెట్ ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. రాజేష్‌కుమార్ మాట్లాడుతూ.. బీపీఎడ్‌లో నల్గొండ జిల్లా గుండ్లపల్లికి చెందిన నరిమల్ల ప్రవల్లిక, డీపీఎడ్‌లో వనపర్తి జిల్లా గుండ్యానాయక్ తండాకు చెందిన నెనావత్ హేమలత ప్రథమ ర్యాంకు పొందారన్నారు.

★ శాతవాహన వర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరు కొత్త పీజీ కోర్సులను ప్రవేశపెడుతున్నామని వీసీ ఉమేష్‌కుమార్ తెలిపారు. ఎంబీఏ టూరిజం మేనేజ్‌మెంట్, ఎంకాం ఫైనాన్స్ అకౌంటింగ్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్(ఎంఎస్‌డబ్ల్యూ), ఎంఎస్ ఫోరెన్సిక్ సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఎంఏ జర్నలిజం కోర్సులు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఆంధ్రప్రభ

# దోస్త్‌కు దూరంగా... ప్రైవేటుకు చేరువగా

- ప్రైవేటు వర్సిటీల్లో ఉన్నత విద్యామండలి కోర్సులు
- ముఖ్యమంత్రి ఆదేశాలూ బేఖాతర్
- సచివాలయం కేంద్రంగా చక్రం తిప్పిన ప్రైవేట్ వర్సిటీలు
- ఒత్తిళ్ళకు తలొగ్గిన బ్యూరోక్రాట్లు
- ఉన్నత విద్యామండలి, కళాశాల విద్య కమిషనర్‌నడుమ కుదరని సయోధ్య

**హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తెలంగాణ ఉన్నత విద్యా మండలి 11 అధునాతన, ఉపాధి ఆధారిత డిగ్రీ కోర్సులను ప్రవేశ పెట్టింది. ఈ కోర్సులు అమల్లోకి వస్తే తమ బండారం బయట పడుతుందన్న ఉద్దేశ్యంతో విద్యా శాఖలోని కీలకమైన బ్యూరో క్రాట్లు అడ్డుకున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. అచ్చంగా ఇవే కోర్సులను హైదరాబాద్ కేంద్రగా ఉన్న పలు ప్రైవేట్ వర్సిటీలు ప్రవేశ పెట్టి విద్యార్థుల నుంచి ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నా ప్రభుత్వంలోని పెద్దలు కిమ్మనక పోవడంతో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. తాము ప్రవేశపెట్టిన కొత్త కోర్సుల్లో భారీ ఎత్తున విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రయివేట్ వర్సిటీలు వివిధ పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో భారీ ఎత్తున ప్రకటనలు ఊదర కొడుతున్నాయి. అయినా ఉన్నత విద్యామండలి అనుమతి మంజూరు చేసిన కోర్సుల విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త కోర్సుల అనుమతి విషయంలో ఇప్పటి దాకా వేచి చూసిన విద్యార్థులు చేసేదేమీ లేక ఆ వర్సిటీల్లో చేరేందుకు సమాయత్తమవుతున్నారు.




### ఆమెవి మోనార్క్ నిర్ణయాలు

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అంచనాలు సిద్ధం చేశారు. వివిధరంగాల ప్రముఖులతో ఆరు మాసాల పాటు సుదీర్ఘ సమాలోచనలు జరిపిన తర్వాత ఏవియేషన్, డిఫెన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, టూరిజం, ఈకామర్స్, బ్యాంకింగ్, టెక్నాలజీ, ఫోరెన్సిక్‌సైన్స్, ఎం కామర్స్, జీవితబీమా రంగాల్లో 11 నూతన కోర్సులకు రూపకల్పన చేశారు. వాటికి అవసరమైన అనుమతులకోసం నోటిఫికేషన్ జారీ చేసి కళాశాలల యాజమాన్యాల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. అందుకు 100కు పైగా విద్యా సంస్థలు దరఖాస్తు చేసుకోగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 68 కళాశాలల్లో ఈ కోర్సులకు అనుమతులు లభించాయి. రాష్ట్రంలోని ఆరు వర్సిటీలకు సంబంధించిన బోర్డు ఆఫ్ స్టడీస్(బీఓఎస్)ను అడ్డం పెట్టుకుని విద్యా శాఖలోని ఒక ఉన్నతాధికారి ఈ కోర్సుల్లోని సీట్ల భర్తీని అడ్డుకున్నారు. కోర్సుల వివరాలను దోస్త్ వెబ్ పోర్టల్‌లో పెట్టనివ్వకుండా అడ్డుకున్నట్టు ఆరోపణలున్నాయి. కొత్త కోర్సుల అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాజ్యసభ సభ్యుడు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావులను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి వేర్వేరుగా కలసి వివరించినా ఫలితం లేక పోయింది. చివరికి వారు కూడా సివిల్ సర్వెంట్లు చెప్పిందే వేదంగా పరిగణించడంపై అనేక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కొత్త కోర్సుల వ్యవహారంలో విద్యా శాఖ ఉన్నతాధికారిణి అడ్డు పడక పోయి ఉంటే ఇప్పటికే దోస్త్ ప్రవేశాల్లో కొత్త కోర్సులు సీట్లుహాట్ కేకుల్లా భర్తీ అయ్యేవని విద్యార్థి సంఘాల నాయకులు, కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రైవేట్ వర్సిటీల యాజమాన్యాలు సచివాలయం కేంద్రంగా పెద్ద ఎత్తున పావులు కదిపి ఈ కోర్సులను అడ్డుకున్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున ముడుపులు సైతం చేతులు మారాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో రాష్ట్రంలోని పేరెన్నికగన్న వర్సిటీల వీసీల ప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ప్రయివేట్ వర్సిటీలకు లాభం చెకూర్చేందుకే ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఉన్నత విద్యా మండలి ప్రవేశ పెట్టిన కోర్సులను అడ్డుకున్నారని అందులో వారు అనుకున్నది సాధించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### తారాస్థాయికి విభేదాలు

కొత్త కోర్సుల అనుమతుల విషయమై ఉన్నత విద్యా మండలి, కళాశాల శాల విద్య కమిషనర్ దేవసేన మధ్య వివాదం తారా స్థాయికి చేరుకుంది. తాము ప్రవేశ పెట్టిన డిగ్రీ కోర్సులకు వర్సిటీల బోర్డు ఆఫ్ స్టడీస్ అనుమతి లేదని దేవసేన ఆరోపించడంతో ఆయా వర్సిటీల ఉపకులపతులు ఈ సమావేశం నిర్వహించి ఉన్నత విద్యా మండలి ఇచ్చిన కొత్త కోర్సులను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయా వర్సిటీలు పంపించిన బీఓఎస్ సమావేశాల మినిట్స్ ప్రతులను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి గురువారం విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణికి అందజేశారు. ఈ మినిట్స్‌కు సమాధానం ఇవ్వాలని యోగితా రాణా, దేవసేనను కోరడంతో కొత్త కోర్సుల వ్యవహారం మరింత జటిలమయ్యేలా ఉంది. మరోవైపు వర్సిటీల ఉపకులపతులకు దేవసేన ఫోన్లు చేసి ఉన్నత విద్యా మండలి ఇచ్చిన కొత్త కోర్సులను బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశంలో ఎలా ఆమోదించారని ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతోంది.

The Hans India




TGCHE Chairman Prof V Balakista Reddy, JNTUH Vice-Chancellor Prof T Kishen Kumar Reddy and Rector Prof K Vijaya Kumar Reddy announcing the results in Hyderabad on Friday

# TG PGECET-2026 results declared

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Post Graduate Engineering Common Entrance Test (TG PGECET-2026) results declared on Friday show strong performance across engineering streams. In Computer Science & IT, 8,367 candidates qualified out of 8,972 who appeared. In Electronics & Communication Engineering, 1,976 candidates qualified, while in Civil Engineering, 1,340 qualified. The pharmacy recorded one of the highest participation levels, with 7,753 candidates qualifying.

TGCHE Chairman Prof V Balakista Reddy, JNTUH Vice-Chancellor Prof T Kishen Kumar Reddy and Rector Prof K Vijaya Kumar Reddy announced the results.

Gender-wise analysis indicates consistently high qualification percentages. Female candidates recorded a 94.31% qualification rate, while male candidates achieved 91.02%, reflecting strong performance across disciplines. Convener Dr K Venkateswara Rao said a total of 26,077 candidates registered for the examination, held from May 29 to June 1 across 31 test centres—23 in Hyderabad and eight in Warangal. Of these, 23,637 candidates appeared, marking an impressive 90.64% attendance. The Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) conducted the test on behalf of the Telangana Council of Higher Education (TGCHE). It served as the entrance exam for admissions to postgraduate courses.

# పీజీ ఇంజినీరింగ్ సెట్‌లో 21,958 మంది పాస్

- ఉత్తీర్ణుల్లో 58% అమ్మాయిలే
- వచ్చే ఏడాది 19 సబ్జెక్టులకు కలిపి నాలుగు పేపర్లే

ఈనాడు, హైదరాబాద్: ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పీజీ ఇంజినీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(పీజీఈసెట్)లో 92.89% అభ్యర్థులు అర్హత సాధించారు. మొత్తం 19 సబ్జెక్టుల్లో 26,077 మంది దరఖాస్తు చేసుకోగా...23,637 మంది పరీక్ష రాశారు. 21,958 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో అమ్మాయిలు 12,702 మంది(58 శాతం), అబ్బాయిలు 9,256(42 శాతం) మంది ఉన్నారు. పీజీఈసెట్ ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ టి.కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, కన్వీనర్ కె.వెంకటేశ్వర్‌రావు తదితరులు జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, పరీక్ష పూర్తయిన నాలుగో రోజే ఫలితాలను ప్రకటించడం, ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. "ప్రస్తుతం 19 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తుండగా...సీఎస్ఈ, ఫార్మసీ, ఈసీఈ తదితర ఏడెనిమిదికి తప్ప అధిక శాతం సబ్జెక్టులకు వందలోపే దరఖాస్తులు అందుతున్నాయి. త్వరలో దీనిపై సమీక్షించి వచ్చే ఏడాది కొత్త విధానాన్ని అమలు చేస్తాం. కొత్త విధానంలో ఫార్మసీకి మాత్రం ఇప్పటి మాదిరిగానే పరీక్ష నిర్వహిస్తాం. మిగిలిన 18 సబ్జెక్టులను బేసిక్ సైన్స్, సర్క్యూట్ బ్రాంచీలు, నాన్ సర్క్యూట్ బ్రాంచీలుగా విభజిస్తాం. ఆ ప్రకారం మొత్తం నాలుగు పేపర్లు మాత్రమే ఉంటాయి. అందరికీ ఉమ్మడిగా ఉండే సబ్జెక్టు నుంచి కొన్ని ప్రశ్నలు, ఆంగ్ల నైపుణ్యాలను పెంచేలా కొన్ని ప్రశ్నలు, అర్థమేటిక్, రీజనింగ్‌కు సంబంధించి కొన్ని ప్రశ్నలు ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం. పరీక్ష స్వరూపం మార్పే పక్షంలో..విద్యార్థులకు కొన్ని నెలలు ముందుగానే తెలియజేస్తాం" అని ఈ సందర్భంగా వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, ఓయూ ఇంజినీరింగ్ విభాగం డీన్ కృష్ణయ్య, ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్ మధుకర్, కోకన్వీనర్ టి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఫలితాల పాస్‌వర్డ్‌ను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కిషన్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటేష్, విజయకుమార్‌రెడ్డి

**ప్రధాన సబ్జెక్టుల్లో ప్రథమ ర్యాంకర్ల వివరాలిలా..**

| సబ్జెక్టు | ర్యాంకర్ పేరు | సొంతూరు |
|---|---|---|
| సీఎస్ఈ | **అబ్రార్ అహ్మద్** | చందానగర్, హైదరాబాద్ |
| ఫార్మసీ | **న్యాలం మైత్రి** | జగిత్యాల |
| ఈసీఈ | **మనీషా సరయు** | దుండిగల్, హైదరాబాద్ |
| ఎలక్ట్రికల్ | **గజ్జెల్లి రేఖ** | పల్లెపహాడ్, భువనగిరి జిల్లా |
| సివిల్ | **అనుముట్ల మనోజ్** | కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా |
| మెకానికల్ | **బల్ల సందీప్** | నిజామాబాద్ |



# లాసెట్‌లో 39,673 మంది పాస్

● అర్హత సాధించిన వారిలో 7,252 మంది బీటెక్ గ్రాడ్యుయేట్లు




ఫలితాల సీడీ పాస్‌వర్డ్ విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కుమార్. చిత్రంలో విజయలక్ష్మి, వెంకటేశ్, పురుషోత్తం, మహమూద్

ఈనాడు, హైదరాబాద్: లాసెట్ ప్రవేశ పరీక్షల్లో దాదాపు 73% మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రికార్డు స్థాయిలో ఈ సారి 66,864 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 54,374 మంది పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించి కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్, సెట్ కన్వీనర్ విజయలక్ష్మి తదితరులు గురువారం ఫలితాలు విడుదల చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ... "అభ్యర్థులు ఆయా కోర్సుల్లో చేరాక తప్పనిసరిగా కనీసం 75% హాజరు ఉండాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. లా కళాశాలల్లోనూ ముఖగుర్తింపు హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం" అని తెలిపారు. వీసీ కుమార్ మాట్లాడుతూ... 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది, ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించారని తెలిపారు. విజయలక్ష్మి మాట్లాడుతూ... "ఐదేళ్ల ఎల్ఎల్‌బీతోపాటు ఎల్ఎల్ఎంకు సంబంధించి తొలి 10 ర్యాంకర్లలో ఆరుగురు చొప్పున అమ్మాయిలు ఉన్నారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీలో విజయదుర్గ ప్రథమ ర్యాంకు సాధించగా.. మిగతా తొమ్మిది మంది అబ్బాయిలే. అర్హుల్లో 7,252 మంది బీటెక్ పూర్తి చేసినవారు ఉన్నారు" అని వివరించారు. కార్యక్రమంలో విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఓయూ లా డీన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. వివరాలు **www.eenadu.net**లో

## లాసెట్ గణాంకాలు

| కోర్సు | పరీక్ష రాసింది | ఉత్తీర్ణులు | శాతం | సీట్లు |
|---|---|---|---|---|
| ఎల్ఎల్‌బీ మూడేళ్లు | 38,261 | 29,327 | 76.65 | 6,300 |
| ఎల్ఎల్‌బీ ఐదేళ్లు | 11,520 | 6,073 | 52.72 | 2,640 |
| ఎల్ఎల్ఎం | 4,593 | 4,273 | 93.03 | 1,050 |

(✦ గమనిక: కన్వీనర్, బి కేటగిరీ కలిపి మొత్తం సీట్లు)

## మూడేళ్ల ఎల్ఎల్‌బీలో ప్రవేశానికి పరీక్షలు రాసిన వారి విద్యార్హతలు

| విద్యార్హత | పరీక్ష రాసింది | అర్హులు |
|---|---|---|
| బీటెక్ | 8,746 | 7,252 |
| బీబీఏ | 1,078 | 713 |
| బీఫార్మసీ | 626 | 500 |
| బీసీఏ | 290 | 211 |
| ఎంబీబీఎస్ | 101 | 93 |
| బీడీఎస్ | 62 | 56 |
| ఫార్మా డి | 60 | 44 |
| బీపీటీ | 42 | 33 |

# సాక్షి

# కొత్త కోర్సుల్లేవా దోస్త్?



- మండలి, సాంకేతిక విద్య అధికారుల పంచాయితీ
- డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులపై వర్సిటీల నుంచి అందని బీవోఎస్ అనుమతులు
- ఇంజనీరింగ్‌కు దీటుగా కోర్సుల రూపకల్పనపై వివాదం
- 'దోస్త్' గడువు సమీపిస్తుండటంతో విద్యార్థుల్లో అయోమయం

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన కొత్త కోర్సులు ఈ ఏడాది అందుబాటులోకి వచ్చే అవకాశం కన్పించడం లేదు. మండలి, సాంకేతిక విద్య అధికారుల మధ్య వివాదమే దీనికి ప్రధాన కారణం. ఇంజనీరింగ్ విద్యకు సమాంతరంగా మండలి రూపొందించిన కోర్సులను సాంకేతిక విద్య కమిషనరేట్ ఆపివేసింది. డిగ్రీ ద్వారా ఈ కోర్సులు చేయడం వల్ల అతి తక్కువ ఖర్చుతోనే అత్యధిక వేతనంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొందే వీలుంది. అంతర్జాతీయంగా బహుళ జాతి కంపెనీల్లోనూ పేద విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా రూపొందించారు. ఈ కోర్సులపై ఏడాదిగా ఉన్నత విద్యా మండలి విస్తృత ప్రచారం చేపట్టింది. రూ. లక్షలు వెచ్చించి ఇంజనీరింగ్‌లో యాజమాన్య కోటా సీటు పొందేకన్నా ఎమర్జింగ్ కోర్సులున్న డిగ్రీ విద్యను ఎంచుకోవాలని విద్యార్థులు సైతం ఆశపడ్డారు. వీటివల్ల బహుళజాతి సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు వస్తాయని భావించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నత విద్యా మండలి ద్వారా కోర్సుల వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆసక్తి చూపడంతో అన్ని విశ్వవిద్యాలయాల వీసీలతో మండలి చైర్మన్ సమావేశం ఏర్పాటు చేసి కోర్సుల నిర్వహణకు ఒప్పించారు.

### బీవోఎస్ అనుమతులు ఆపిందెవరు?

కొత్త కోర్సులు, సిలబస్‌ను రూపొందించేప్పుడు ప్రతీ యూనివర్సిటీ పరిధిలోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇందులో విశ్వవిద్యాలయం అధికారులతో పాటు బయట నుంచి పారిశ్రామిక నిపుణులు, వ్యాపారవేత్తలూ ఉంటారు. పరిశ్రమలకు అవసరమైన రీతిలో సిలబస్, కోర్సుల రూపకల్పనపై ఈ బోర్డు చర్చిస్తుంది. కోర్సులపై ఏడాదిగా కసరత్తు జరుగుతున్నా, యూనివర్సిటీలు మాత్రం బీవోఎస్ సమావేశాలు నిర్వహించలేదు. ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి కారణంగానే తాము ముందుకు వెళ్ళడం లేదని పలు వర్సిటీల వీసీలు తెలిపారు. ఈ విషయమై ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరంను వివరణ కోరగా బీవోఎస్‌లోని సభ్యులు వివిధ కారణాల వల్ల అందుబాటులో లేరని, అందుకే సమావేశం నిర్వహించలేదని తెలిపారు. ఇది సహేతుక కారణమే కాదని, సాంకేతిక విద్య అధికారుల ఒత్తిడే దీని వెనుక పని చేసిందని మండలి వర్గాలు అంటున్నాయి. అయితే కొన్ని వర్సిటీల నుంచి బీవోఎస్ అనుమతులు వచ్చాయని, వీటిని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపామని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. డిగ్రీ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే దోస్త్ రెండో ఫేజ్ ఇప్పటికే పూర్తయింది. మూడో విడత నడుస్తోంది. ఇది కూడా ఈ నెల 16తో ముగుస్తుంది. అయినా కొత్త కోర్సులపై పంచాయితీ ఇప్పటికీ తెగకపోవడం, ఆన్‌లైన్‌లోకి ఇవి రాకపోవడంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నారు.

### ఇంజనీరింగ్‌కు దీటుగా..

డేటాసైన్స్, ఏఐఎంఎల్, డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ (ఆనర్స్) వంటి కోర్సులను డిగ్రీలో ప్రతిపాదించారు. వీటి బోధన ప్రణాళిక మొత్తం ఇంజనీరింగ్ విద్యతో సమానంగా రూపొందించారు. శరవేగంగా దూసుకొస్తున్న ఇ-కామర్స్ కోసం ఫైనాన్స్ టెక్నాలజీతో పాటు, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులను సైతం ప్రతిపాదించారు. ఈ మేరకు ఏడాదిగా కసరత్తు చేసిన ఈ కోర్సులను ఆపలేమని కౌన్సిల్ చెప్పడంతో సాంకేతిక విద్య ఉన్నతాధికారి బీవోఎస్ నివేదికలు ఇవ్వొద్దని వీసీలపై ఒత్తిడి చేసినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ప్రైవేటు కాలేజీల నుంచి భారీగా ముడుపులు అందాయనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.

### అసలు కారణం ఏమిటి?

ఇంజనీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి. యాజమాన్య కోటా సీట్లు రూ. 10 నుంచి రూ. 20 లక్షల వరకూ పలుకుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సంప్రదాయ డిగ్రీ కోర్సుల వల్ల ఉపాధి అవకాశాలు అంతగా ఉండటం లేదు. తాజాగా మండలి ప్రతిపాదించిన కొత్త కోర్సులు ఇంజనీరింగ్ విద్యకు దీటుగా, మెరుగ్గా ఉండే వీలుంది. అందువల్ల విద్యార్థులు డిగ్రీ కోర్సులకు వెళ్తే ఇంజనీరింగ్ బీ కేటగిరీ సీట్లు నిండటం కష్టం. దీంతో యాజమాన్యాలు లాబీయింగ్ చేసి కోర్సులు ఆపాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతో సాంకేతిక విద్య అధికారులు సంప్రదింపులు జరపడం, కౌన్సిల్‌పై కోర్సులు ఆపమని ఒత్తిడి చేయడం వివాదానికి కారణమైంది.

సాక్షి

# కొత్త కోర్సుల్లేవా దోస్త్?



ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన కొత్త కోర్సులు ఈ ఏడాది అందుబాటులోకి వచ్చే అవకాశం కన్పించడం లేదు. మండలి, సాంకేతిక విద్య అధికారుల మధ్య వివాదమే దీనికి ప్రధాన కారణం.

- వివరాలు 14లో ▶

05/06/2026 | Telangana Main | Page : 1
Source : https://epaper.sakshi.com/

# లాసెట్‌లో పురుషుల సత్తా

- పురుషులు 74.42శాతం, మహిళలు 70.08% అర్హత
- మూడేండ్ల కోర్సులో విజయదుర్గ, ఐదేండ్ల కోర్సులో ఏ సనిత్‌రెడ్డి, ఎల్‌ఎల్‌ఎంలో నిశిత టాపర్స్




లాసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్

హైదరాబాద్, జూన్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో న్యాయవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2026లో పురుష అభ్యర్థులు సత్తాచాటారు. 74.42% మంది అర్హత సాధించారు. మహిళలు 70.08% మంది క్వాలిఫై అయ్యారు. మూడేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులో ఏపీలోని విజయనగరం జిల్లా ఆత్మరాముని అగ్రహారం గ్రామానికి చెందిన మీసాల విజయదుర్గ 150 మార్కులకు 94.31 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ఐదేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరకు చెందిన ఏ సనిత్‌రెడ్డి, ఎల్‌ఎల్‌ఎంలో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన శేగూరి నిశిత ప్రథమస్థానం సాధించారు. మూడేండ్ల కోర్సులో టాపర్ మినహా తొలి పదిస్థానాల్లో 9 మంది పురుషులు నిలువడం గమనార్హం. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ జీ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ గురువారం ఫలితాలు విడుదల చేశారు. మూడేండ్ల, ఐదేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులతోపాటు పీజీస్థాయి ఎల్‌ఎల్‌ఎం కోసం ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మే 18న పరీక్ష నిర్వహించారు. న్యాయవిద్య కోర్సులకు 66,864 మంది రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 54,374 మంది పరీక్ష రాయగా 39,673 మంది(72.96%) అర్హత సాధించారు. మూడేండ్ల కోర్సులకు 47,573 మంది దరఖాస్తు చేసుకోగా, 38,261 మంది పరీక్షలు రాశారు. వీరిలో 29,327 (76.65%)మంది అర్హత సాధించారు. ఐదేండ్ల లా కోర్సులకు 14,077 మంది దరఖాస్తు చేసుకోగా, 11,520 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 6,073 (52.72%) మంది క్వాలిఫై అయ్యారు. అలాగే పీజీస్థాయి ఎల్‌ఎల్‌ఎం కోర్సులకు 5,214 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు. 4,593 మంది పరీక్ష రాశారు. 4,273 మంది (93.03%) అర్హత సాధించారు.

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
21.06.2026
www.v6velugu.com

# చదువుతోనే స్టైఫెండ్.. డిగ్రీతోనే కొలువు



**వందకు పైగా ప్రముఖ కంపెనీలతో సర్కారు చరిత్రాత్మక ఒప్పందాలు**

- అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ కోర్సులతో మారుతున్న విద్యా వ్యవస్థ రూపురేఖలు
- పారిశ్రామిక శిక్షణ కోసం 'సైయంట్ ఫౌండేషన్' రూ. 7.5 కోట్ల పెట్టుబడి
- సర్కార్ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం
- 149 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మొదటి ఫేజ్‌లోనే 49.6 శాతం సీట్లు భర్తీ
- హెల్త్‌కేర్, ఐటీ, టూరిజం, బ్యాంకింగ్‌లాంటి కోర్సుల్లో 70 శాతం పెరిగిన చేరికలు

06

# చదువుతోనే స్టైపెండ్.. డిగ్రీతోనే కొలువు

## వందకు పైగా ప్రముఖ కంపెనీలతో సర్కారు చరిత్రాత్మక ఒప్పందాలు

- అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ కోర్సులతో మారుతున్న విద్యా వ్యవస్థ రూపురేఖలు
- పారిశ్రామిక శిక్షణ కోసం 'సైయంట్ ఫౌండేషన్' రూ. 7.5 కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేవలం డిగ్రీ పట్టా అందుకోవడమే కాకుండా, చదువు పూర్తి కాగానే చేతిలో ఉద్యోగం ఉండేలా విద్యా రంగాన్ని ఉపాధి దిశగా మలుస్తోంది. ఇందులో భాగంగా 100కుపైగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు, అగ్రశ్రేణి విద్యా సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఫలితంగా సర్కార్ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగి అడ్మిషన్ల జోరు పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీలకు డిమాండ్ కనిపిస్తున్నది. రాష్ట్రంలోని 149 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మొదటి ఫేజ్‌లోనే 49.6% సీట్లు భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం. నిరుడితో పోలిస్తే రెండో విడతలో 37 శాతం అదనపు కేటాయింపులు జరిగాయి. ముఖ్యంగా అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్ (ఏఈడీపీ) కోర్సుల్లో చేసేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. గత ఏడాది కేవలం 24 కాలేజీలకే పరిమితమైన ఈ ప్రోగ్రామ్‌ను.. ఈసారి 96 కాలేజీలకు విస్తరించి, సీట్లను



11వేలకు పెంచారు.

**దిగ్గజ సంస్థలతో చేతులు కలిపిన సర్కారు..**

పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు సీఐఐ, ఐఐటీ హైదరాబాద్, ఐఎస్‌బీ, సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లాంటి 100కు పైగా సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 'సైయంట్ ఫౌండేషన్' మూడేండ్ల కాలానికి రూ. 7.5 కోట్ల పెట్టుబడితో ప్రభుత్వ కాలేజీల్లో స్టార్టప్స్, హ్యాకథాన్‌ల నిర్వహణకు ముందుకొచ్చింది. దీనితో విద్యార్థులు చదువుకుంటూనే స్టైఫండ్ పొందే అవకాశం లభిస్తోంది.

**సిలబస్ మార్పు.. టీచర్లకు ట్రైనింగ్..**

పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యాశాఖ సుమారు 180 కొత్త పేపర్లను ప్రవేశపెట్టి సిలబస్‌ను ఆధునీకరించింది. సెమీకండక్టర్లు, రోబోటిక్స్‌లాంటి రంగాల్లో 10 కొత్త కోర్సులను ప్రవేశపెట్టగా, అక్కడ 92 శాతం అడ్మిషన్లు నమోదయ్యాయి. 1,600 మందికి పైగా లెక్చరర్లకు పారిశ్రామిక అవసరాలపై అవగాహన కల్పించేందుకు 110 ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న '2047 విజన్ డాక్యుమెంట్'లో భాగంగా.. భవిష్యత్తులో రాబోయే ఫార్మా హబ్, ఈవీ బ్యాటరీ వెహికల్స్, ఏరోస్పేస్ రంగాలకు అవసరమైన నైపుణ్యం గల మానవ వనరులను ఇప్పుడే సిద్ధం చేస్తోంది. కాగా, రెండు రోజుల క్రితం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒప్పందాలు చేసుకోగా.. ఇది రాష్ట్ర విద్యా చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది అని అధికారులు చెప్తున్నారు.

**ఇటీవల నిర్వహించిన ప్లేస్‌మెంట్స్.. ఎంపికైన విద్యార్థులు**

**మేధా సర్వో:** రూ. 3.45 లక్షల ప్యాకేజీతో 66 మంది ఎంపిక

**ట్రో ఇంజనీరింగ్:** రూ. 2.42 లక్షల ప్యాకేజీతో 36 మందికి అవకాశం

**మహీంద్రా అండ్ మహీంద్రా:** 56 మందికి ఇండస్ట్రియల్ ట్రైనింగ్

వీటితో పాటు బ్లూ స్టార్, ఆల్కా, అల్ట్రాటెక్ సిమెంట్‌లాంటి సంస్థల్లో భారీగా ఉద్యోగావకాశాలు

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శనివారం 20 జూన్ 2026

## ఉన్నత విద్యలో దేశానికే ఆదర్శంగా నిలువాలి: గవర్నర్

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలువాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి శుక్రవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏరోస్పేస్, డిఫెన్స్, మారిటైమ్, ఫిక్‌టెక్, క్లైమేట్ గవర్నెన్స్, లైఫ్‌సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టామని బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. ఈ కోర్సులను సమర్థవంతంగా అమలుచేయాలని గవర్నర్ సూచించారు.

## డిప్లొమాలో 8,424 సీట్లు ఖాళీ

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్ కాలేజీల్లో ఈ ఏడాది 8,424(25%) సీట్లు నిండలేదు. వీటిలో అత్యధికంగా 6,887 సీట్లు ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లోనే ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో 1,537 సీట్లు ఖాళీగా ఉన్నాయి. పాలిసెట్ తుది విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. 112 కాలేజీల్లో 33,535 సీట్లుండగా, తుది విడత సీట్ల భర్తీ తర్వాత 25,111(75%) సీట్లు భర్తీకాగా, 8వేలకు పైగా సీట్లు నిండలేదు. సీట్లు దక్కించుకున్న వారు ఈ నెల 23వ తేదీలోగా కాలేజీల్లో రిపోర్ట్‌చేయాలని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సూచించారు.

## ఇంజినీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభం..

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్ ఇంజినీరింగ్ మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్ శుక్రవారం ప్రారంభమయ్యింది. తొలిరోజు 42,045 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ నెల 28 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశముండగా, 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడుతారు. ఈ నెల 25 నుంచి జూలై 1 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. ఈ నెల 10లోగా సీట్లు కేటాయిస్తామని సాంకేతిక విద్యాశాఖ కమిషన్ శ్రీదేవసేన తెలిపారు.

మన తెలంగాణ
శనివారం 20, జూన్ 2026



# ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శం కావాలి

**• గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా • ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డితో సమావేశం • కొత్త కోర్సులపై సమీక్ష**

**మనతెలంగాణ**/హైదరాబాద్: ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. లోక్ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన వినూత్న విద్యా కార్యక్రమాలు, అమలు తదితర అంశాలపై వివరంగా సమీక్ష నిర్వహించారు. 2026 27 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఛాన్సలర్ ఉన్నత విద్యామండలిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, మారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ గవర్నెన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ తదితర అభివృద్ధి చెందుతున్న, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన రంగాలలో ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన నూతన కోర్సుల గురించి గవర్నర్‌కు వివరించారు. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఇపి 2020)తో పాటు అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అలాగే జాతీయ ప్రాధాన్యతలు, పరిశ్రమల అవసరాలు, భవిష్యత్ ఉపా[illegible] అవకాశాలను దృష్టి[illegible] ఉంచుకొని ఈ కోర్సులను రూపొందించినట్లు వివ[illegible]రు. రాష్ట్ర ఉన్నత [illegible] మండలి ఉపాధి ఆధారిత, భవిష్యత్ అవసరాలక[illegible]నుగుణమైన కో[illegible] ప్రవేశపెట్టడం ప[illegible] ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా [illegible]ం వ్యక్తం చేశారు.

THE TIMES OF INDIA, HYDERABAD
SATURDAY, JUNE 20, 2026

# Governor: Roll out new courses

**Hyderabad**: Governor and chancellor of state universities, Shiv Pratap Shukla, directed the Telangana Council of Higher Education (TGCHE) to implement its new academic programmes across all state universities from the 2026-27 academic year. The direction was issued during a meeting with TGCHE chairman V Balakista Reddy at Lok Bhavan on Friday.

During the meeting, Reddy briefed the governor on the introduction of new courses in emerging sectors such as aerospace, defence, maritime studies, fintech, climate governance, life sciences and food technology, in line with the National Education Policy (NEP) 2020. TNN

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • శనివారం 20 జూన్ 2026

## ఇంజనీరింగ్ ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ షురూ

హైదరాబాద్‌సిటీ, జూన్ 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజున 42,045 మంది అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలన కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 22 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 37 హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. 25నుంచి జూలై 1 వరకు నచ్చిన కాలేజీలు, కోర్సులకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. 4న మాక్ సీట్ల కేటాయింపు ఉండగా, 10వ తేదీలోగా తొలివిడత సీట్ల కేటాయింపులను ప్రకటిస్తామని సాంకేతిక విద్యాకమిషనర్ ఎ.శ్రీదేవసేన తెలిపారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
20.06.2026
www.v6velugu.com

# ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇంజినీరింగ్ విద్య ఫ్రీ

- ర్యాంక్‌తో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రీయింబర్స్ చేయనున్న సర్కారు
- సర్కారు, రెసిడెన్షియల్ కాలేజీ స్టూడెంట్స్‌కూ ఫీజు మాఫీ
- బీసీ, ఓసీలకు 10 వేలలోపు ర్యాంకు వస్తేనే ఉచితం
- మిగిలిన వారికి కాలేజీ ఫీజు ఎంత ఉన్నా రూ. 35 వేలే
- రూ. 2.50 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికే వర్తింపు
- మొదలైన టీజీ ఎప్‌సెట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కారు మరోసారి క్లారిటీ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు ఏ కాలేజీలో చదివినా ఎప్‌సెట్‌లో వచ్చిన ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజును ప్రభుత్వం రీయింబర్స్ చేయనున్నది. రెండ్రోజుల క్రితం ఎప్‌సెట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అధికారులు ఫీజులపై స్పష్టత ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులతోపాటు సర్కారు కాలేజీలు, గురుకులాల్లో ఇంటర్ చదివిన స్టూడెంట్లకూ ప్రభుత్వమే మొత్తం ఫీజు చెల్లించనున్నది. సంక్షేమ శాఖల రెసిడెన్షియల్స్‌తోపాటు కేజీబీవీలు, మోడల్ స్కూళ్లుసహా కార్పొరేట్ కాలేజీ స్కీమ్ కింద చదువుకున్న విద్యార్థులకు కూడా 100 శాతం ఫీజు మినహాయింపు వర్తించనున్నది.



**బీసీ, ఓసీలకు ర్యాంక్ నిబంధన**

బీసీ, జనరల్ కేటగిరీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కావాలంటే ఎప్‌సెట్‌లో 10 వేల ర్యాంకు సాధించి ఉండాలి. వారికి మాత్రమే ప్రభుత్వం కాలేజీలోని మొత్తం ఫీజును భరిస్తోంది. బీసీ, జనరల్ కేటగిరీల్లోని స్టూడెంట్లకు 10 వేల కంటే ఎక్కువ ర్యాంక్ ఉంటే పూర్తి ఫీజు వర్తించదు. ప్రైవేట్ కాలేజీల్లో ఫీజు ఎంత ఉన్నప్పటికీ, సర్కారు మాత్రం రూ. 35 వేలు మాత్రమే అందించనున్నది. మిగిలిన ఫీజు మొత్తాన్ని విద్యార్థులే చెల్లించుకోవాల్సి ఉంటుంది. అయితే , ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రయోజనం పొందాలంటే విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణ స్థానికత కలిగి ఉండాలి. అలాగే కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉండాలి. కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా విద్యార్థుల వివరాలను వెరిఫై చేసిన తర్వాతే ఈ ఫీజులు వర్తించనున్నాయి.

## 25 నుంచి ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్లు..

టీజీ ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నది. శుక్రవారం నుంచి రిజిస్ట్రేషన్లు, ఫీజు చెల్లింపు ప్రాసెస్ మొదలైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉండే సీట్లపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇంకా రెండు కాలేజీల నుంచి సీట్ల వివరాలు అడ్మిషన్ల వింగ్‌కు రావాల్సి ఉంది. గతేడాది ఉన్న సీట్లన్నీ ఈ ఏడాది కౌన్సెలింగ్‌కు అందుబాటులో పెట్టే అవకాశం ఉంది. అయితే, ఏఐసీటీఈ నుంచి కొత్తగా అనుమతులు పొందిన సీట్లపై మాత్రం సర్కారు నుంచి అనుమతి వస్తేనే, వాటిని కౌన్సెలింగ్‌లో ఉంచే అవకాశం ఉంది. కాగా, ఎప్‌సెట్ ఇంజినీరింగ్ కేటగిరీలో మొత్తం 1.44 లక్షల మంది క్వాలిఫై అయిన విషయం తెలిసిందే.

# ఇంజినీరింగ్ సీట్ల కౌన్సెలింగ్‌లో పాత విధానమే అమలు చేయాలి

- స్టూడెంట్స్ నుంచి ఫీజులు వసూలు చేయొద్దు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**ముషీరాబాద్, వెలుగు:** ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గత 18 ఏళ్లుగా అమలులో ఉన్న విధంగానే స్టూడెంట్లకు అడ్మిషన్లు ఇవ్వాలని కోరారు. శుక్రవారం సచివాలయంలో అధికారులతో చర్చించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసి మీడియాతో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ విధానంపై ప్రభుత్వ స్పష్టత లేక స్టూడెంట్స్‌గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. గతంలో అమలైన విధానాన్నే కొనసాగించాలని కోరారు. పేద విద్యార్థుల కోసం తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజులను స్టూడెంట్స్ ఖాతాల్లో జమ చేస్తామని చెబుతూనే, కాలేజీలకు ఫీజులు చెల్లించకపోవడంతో గందరగోళం నెలకొందన్నారు. ఆర్ఆర్ యాక్ట్‌కు సంబంధించిన జీఓ నంబర్ 8, 9లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే జూలై తొలి వారంలో 5 లక్షల మంది స్టూడెంట్స్‌తో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు.



మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

శనివారం | హైదరాబాద్
20.06.2026
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

## మాతృభాషను కాపాడుకుంటూనే

# ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

- టీచర్లకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచన
- ట్రైబల్ గురుకుల టీచర్లకు సర్టిఫికెట్లు అందజేత
- ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కావాలని ఆకాంక్ష



**హైదరాబాద్, వెలుగు:** మాతృభాషను కాపాడుకుంటూనే ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా టీచర్లకు సూచించారు. శుక్రవారం లోక్ భవన్‌లో ఇఫ్లూ ఆధ్వర్యంలో ట్రైబల్ గురుకుల టీచర్ల కోసం జరిగిన 'రెండు వారాల ఇంగ్లిష్ ప్రావీణ్యత' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని, ట్రైనింగ్ పూర్తి చేసిన 50 మంది టీచర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ప్రోగ్రామ్ కోసం గవర్నర్ తన విచక్షణ నిధుల నుంచి రూ.12.80 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఇంగ్లిష్‌పై పట్టు పెరగడం వల్ల స్టూడెంట్స్‌లో కాన్ఫిడెన్స్ పెరుగుతుందని, గిరిజన విద్యార్థుల జీవితాల్లో మార్పు కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మీటింగ్‌లో ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ నాగరాజు, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ పాల్గొన్నారు.

**ఉన్నత విద్యలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్ కావాలి..**

హయ్యర్ ఎడ్యుకేషన్ రంగంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలవాలని గవర్నర్ ఆకాంక్షించారు. లోక్ భవన్‌లో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో గవర్నర్ సమావేశమై వర్సిటీల పరిస్థితి, కొత్త కోర్సులపై రివ్యూ చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేసిన కొత్త కోర్సులను 2026-27 విద్యా సంవత్సరం నుంచే అన్ని వర్సిటీల్లో అమలు చేయాలన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ఏరోస్పేస్, డిఫెన్స్, మారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ గవర్నెన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ వంటి కొత్త కోర్సులు రూపొందించినట్లు తెలిపారు. గవర్నర్ స్పందిస్తూ.. ఇండస్ట్రీస్, రీసెర్చ్ సెంటర్లతో కోఆర్డినేషన్ చేసుకుంటూ వీటిని సమర్థవంతంగా ఇంప్లిమెంట్ చేయాలని సూచించారు.

# సర్కారు పాలిటెక్నిక్ కాలేజీల్లో 92% సీట్లు ఫుల్

- ప్రైవేటులో ఇంకా సగం సీట్లు ఖాళీ
- ముగిసిన పాలిటెక్నిక్ అడ్మిషన్ల ఫైనల్ ఫేజ్
- ఎయిర్‌క్రాఫ్ట్, ప్యాకేజింగ్ కోర్సుల్లో 100% సీట్లు భర్తీ
- ఈ నెల 22 లోగా ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్

**హైదరాబాద్, వెలుగు:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో దాదాపుగా సీట్లన్నీ నిండిపోయాయి. గవర్నమెంట్ కాలేజీల్లో 92 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సర్కారు, ప్రైవేటు కాలేజీల్లో 33,535 సీట్లు అందుబాటులో ఉండగా, ఫైనల్ ఫేజ్ ముగిసేసరికి 25,111 (75 శాతం) సీట్లు భర్తీ అయ్యాయని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఏ. శ్రీదేవసేన శుక్రవారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 18,538 సీట్లు ఉండగా.. ఏకంగా 17,001 సీట్లు నిండిపోయాయి. మరోవైపు, 53 ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో 14,997 సీట్లు ఉంటే.. కేవలం 8,110 (54 శాతం) సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. అంటే ప్రైవేటులో దాదాపు సగం సీట్లు ఖాళీగా ఉండిపోయాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద 2,132 సీట్లు భర్తీ అయినట్లు శ్రీదేవసేన వివరించారు.

**కొత్త బ్రాంచ్‌లకు ఫుల్ డిమాండ్**

మారుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా కొత్త కోర్సుల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపారు. ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్, ప్యాకేజింగ్ టెక్నాలజీ వంటి బ్రాంచ్‌ల్లో వంద శాతం సీట్లు నిండాయి. సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ 96.21 శాతం, క్లౌడ్ కంప్యూటింగ్ 94.44 శాతం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 89.63 శాతం, సెమీ కండక్టర్ టెక్నాలజీ 88.78 శాతం సీట్లు నిండాయి. మొత్తంగా సీఎస్ఈలో 5,478 (74 శాతం), ఈసీఈలో 4,129 (69.42 శాతం), ఈఈఈలో 4,094 (68.45 శాతం), మెకానికల్‌లో 2,924 (76 శాతం), సివిల్‌లో 2,866 (76 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్, సికింద్రాబాద్ ఐఓఈఎస్, నిజామాబాద్, రామంతాపూర్, మేడ్చల్, సిద్దిపేట, వరంగల్ సర్కారు కాలేజీల్లో దాదాపు అన్ని సీట్లు నిండాయి. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కమిషనర్ సూచించారు. అనంతరం ఈ నెల 20 నుంచి 23వ తేదీ లోపు కేటాయించిన కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు స్వయంగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కాగా, ఒకే కాలేజీలో బ్రాంచ్ మార్చుకోవాలనుకునే వారు ఈ నెల 27, 28 తేదీల్లో ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
SATURDAY 20.06.2026

# Council of higher education asked to roll out new courses

**EXPRESS NEWS SERVICE** @ Hyderabad

TELANGANA Governor and Chancellor of state universities Shiv Pratap Shukla on Friday directed the Telangana Council of Higher Education (TGCHE) to implement its newly designed academic programmes across all state universities from the 2026-27 academic year.

He also emphasised the importance of strengthening industry-academia linkages to improve graduate employability.

During a meeting with TGCHE chairman V Balakista Reddy, the governor reviewed the council's roadmap for introducing courses in emerging sectors such as aerospace, defence, maritime studies, financial technology, climate governance, life sciences, and food technology.

The TGCHE chairman informed the chancellor that these programmes align with the National Education Policy (NEP) 2020, global academic practices, national priorities, and industry requirements to equip students with skills needed for high-growth sectors.

# Governor backs major curriculum overhaul in TG universities

**Emphasises on skill-based, future-ready education across key growth sectors**

HANS NEWS SERVICE
HYDERABAD

GOVERNOR and Chancellor of State Universities Shiv Pratap Shukla has directed the Telangana Council of Higher Education to ensure the rollout of newly designed, future-ready academic programmes across all state universities from the 2026–27 academic year.

The directive came during a detailed review meeting held at Lok Bhavan on Friday with V Balakista Reddy, Chairman of TGCHE. According to an official TGCHE statement, Balakista Reddy briefed the Chancellor on the timely introduction of innovative courses in several emerging and strategically significant sectors.

These include Aerospace, Defence, Maritime Studies, FinTech, Climate Governance, Life Sciences, Food Technology, and other high-growth domains. He explained that the programmes were developed in line with the National Education Policy 2020, national priorities, global academic standards, and evolving industry requirements.

These programmes have been designed keeping in view national priorities, industry requirements, and future employment opportunities, the document states. The Chancellor appreciated TGCHE's proactive efforts and emphasised that such forward-looking initiatives would help Telangana build a highly skilled workforce capable of meeting the demands of rapidly transforming sectors.

He expressed complete satisfaction over the Council's initiatives and said Telangana should emerge as a role model for other States in promoting innovative, employment-oriented higher education. The release notes that the Chancellor advised TGCHE to take the initiative to the next level by fostering stronger linkages with industry, research institutions, and other stakeholders. \

Shiv Pratap Shukla stressed the need to effectively implement these programmes across universities and colleges, ensuring that students benefit from a cutting-edge curriculum, practical exposure, and enhanced career opportunities. Balakista Reddy thanked the Chancellor for his continuous encouragement and guidance. He assured that TGCHE would take all necessary steps for the successful rollout and execution of the new programmes, ensuring that Telangana's higher education ecosystem remains future-ready and globally competitive.



Governor and Chancellor of State Universities Shiv Pratap Shukla speaking with V Balakista Reddy, Chairman of TGCHE during a review meeting at Lok Bhavan on Friday

# Governor directs rollout of future-ready courses

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 19

New courses in sectors such as aerospace, defence, maritime studies, fintech, climate governance, life sciences and food technology are set to be introduced across state universities in Telangana from the 2026-27 academic year following directions from Governor and Chancellor Shiv Pratap Shukla.

The decision emerged from a meeting between the Governor and Telangana Council of Higher Education (TGCHE) chairman Prof. V. Balakista Reddy at Raj Bhavan, where plans for introducing new academic programmes were reviewed.

During the meeting, Prof. Balakista Reddy briefed the Chancellor on courses developed by TGCHE to address emerging industry requirements and future employment opportunities. The programmes have been designed in line with the National Education Policy (NEP) 2020 and global academic trends.

The Governor directed TGCHE to ensure the courses are implemented across all state universities from the coming academic year and stressed the need to prepare students for rapidly evolving sectors.

Shukla said Telangana should aim to become a model for other states in introducing innovative and future-oriented higher education programmes. He called for stronger collaboration between universities, industry and research institutions to ensure that students gain relevant skills and exposure. "The courses have been designed keeping future employment needs and national priorities in mind. Their effective implementation will help create a skilled workforce," Prof. Balakista Reddy said.

# Education gets 8.5% of state Budget: CM

FROM PAGE 1

Revanth Reddy also laid foundation stones for sports complexes in different districts.

Addressing students, the Chief Minister said Telangana's future, as well as the future of the country, lay in classrooms and urged them to become active partners in the reconstruction of the state. "Students should grow into a force capable of leading the nation. Education alone can change your destiny," he said.

Referring to the impact of artificial intelligence on employment, he said, "The AI storm is leaving millions unemployed." To address this challenge, the government has launched skill development programmes aimed at creating more blue-collar employment opportunities.

He said students were being offered German and Japanese language training alongside English to improve overseas job prospects. Industrial Training Institutes (ITIs) have been converted into Advanced Technology Centres (ATCs), while a Skill University has been established to identify and strengthen the abilities of young people.

Revanth Reddy accused the previous BRS government of neglecting education during its decade in office. The present government, Revanth Reddy said, has allocated 8.5 per cent of the state budget to education in 2026-27, amounting to ₹26,600 crore.

"We do not see this as expenditure. We see it as an investment in future generations," he said.

The Chief Minister said the government had introduced pre-primary education in government schools and was rebuilding the public education system to compete with private institutions.

Responding to criticism over the absence of a dedicated education minister, the Chief Minister said he had retained the education portfolio himself because the education system required comprehensive reforms. He said years of neglect had caused severe damage and that the government was committed to ensuring quality education for poor and marginalised students.

Governor Shukla administered an anti-drug pledge to students and described them as assets of both the present and the future. Calling for a collective effort to combat substance abuse, he appreciated the government's initiative to distribute Young India Student Kits. The Governor also launched the Anna Akka Mentorship - AI and Digital Learning Programme.

Exhibition stalls at the venue showcased digital governance initiatives, student amenities, student achievements, reforms in the mid-day meal programme and centralised kitchen services operated by organisations such as Hare Krishna Charities.

Officials said the Young India Student Kits contain up to 22 items for residential students and a smaller set of educational materials for day scholars, including books, uniforms and other learning essentials.

# Telangana should emerge as a role model, says Governor

Telangana should emerge as a role model for other States in promoting innovative and future-ready higher education programmes, Governor Shiv Pratap Shukla said on Friday, while interacting with Telangana Council of Higher Education (TGCHE) Chairman V. Balakista Reddy. He advised the Council to ensure effective implementation of the new courses and to take the initiative to the next level from the academic year 2026-27, by establishing stronger linkages with industry, research institutions, and other stakeholders. Mr. Reddy was apprising Mr. Shukla on courses such as Aerospace, Defence, Maritime Studies, FinTech, Climate Governance, Life Sciences and Food Technology, among others. He explained that the programmes were developed in line with the NEP 2020, industry requirements, and global best practices. He appreciated the efforts of TGCHE.

# 'ఇంజినీరింగ్'లో బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఊరట!

## ● ఫీజుల చెల్లింపునకు ర్యాంకు సీలింగ్ పరిమితి పెంచే యోచనలో ప్రభుత్వం



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ బోధన ఫీజుల చెల్లింపులో బీసీ, ఈబీసీ విద్యార్థులకు ప్రభుత్వం మరింత ప్రయోజనం చేకూర్చేందుకు సమాలోచనలు చేస్తోంది. ప్రస్తుతం బోధన ఫీజులకు సంబంధించి ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షలో ర్యాంకు సీలింగ్ ఆంక్షలతో. . పలువురు నిరుపేద బీసీ, ఈబీసీ విద్యార్థులు పేరొందిన కళాశాలల్లో నాణ్యమైన విద్యకు దూరమవుతున్న నేపథ్యంలో వారికి వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎప్‌సెట్‌లో ర్యాంకు సీలింగ్ పరిమితిని పెంచాలని భావిస్తోంది. ఈ నిర్ణయంతో ఖజానాపై పడే అదనపు భారాన్ని లెక్కించి.. నివేదిక ఇవ్వాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. శాఖ అధికారులను ఆదేశించారు.

■ ఉమ్మడి రాష్ట్రంలో బోధన రుసుముల చెల్లింపు విధానం అమల్లోకి వచ్చాక ర్యాంకులతో సంబంధం లేకుండా అందరికీ ఫీజులు లభించాయి. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలోనే ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఫీజుల చెల్లింపు విధానం తీసుకొచ్చారు. తర్వాత బీసీ, ఈబీసీ, మైనార్టీలకు ర్యాంకుల పరిమితి విధించారు. ఎప్‌సెట్ (గతంలో ఎంసెట్)లో 10వేల ర్యాంకు, ఈసెట్‌లో వెయ్యిలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాలలో ఎంత ఫీజుంటే అంత మొత్తం చెల్లించాలని.. ర్యాంకు పరిమితి దాటినవారికి 'కనీస ఫీజు' మాత్రమే ఇవ్వాలన్న నిబంధన విధించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మైనార్టీలకు ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తిఫీజులు చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతించినా.. బీసీ, ఈబీసీలకు దాన్ని వర్తింపజేయలేదు.

■ గతంలో పేరున్న కళాశాలలకు, సాధారణ కళాశాలలకు బోధన ఫీజుల్లో వ్యత్యాసం స్వల్పంగా ఉండేది. ప్రస్తుతం టాప్-25 కళాశాలల్లో ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.1.8 లక్షలుగా, మధ్యస్థాయి కళాశాలల్లో రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులున్నాయి. ప్రభుత్వ బోధన రుసుముల చెల్లింపు నిబంధనల ప్రకారం.. ఇంజినీరింగ్ కనీస ఫీజు ఏడాదికి రూ.35 వేలు మాత్రమే. బీసీ, ఈబీసీలకు ర్యాంకు సీలింగ్ దాటిన తర్వాత ఇంత మొత్తంతోనే సరిపెడుతోంది. మిగతాది విద్యార్థులు సొంతంగా భరిస్తున్నారు.

### ఏటా రూ.300 కోట్ల భారం!

బీసీ, ఈబీసీ విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజుల పథకాన్ని అమలుచేస్తే ఏటా రూ.300 కోట్ల అదనపు భారం పడుతుందని అంచనా వేశారు. ఫీజుల చెల్లింపును విద్యార్థులందరికీ అమలు చేయాలా... ర్యాంకు సీలింగ్ పరిమితి పెంచాలా.... అనే విషయమై ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. ఎప్‌సెట్‌లో ప్రస్తుత ర్యాంకు సీలింగ్‌ను 10వేల నుంచి 20వేలకు.. ఈసెట్‌లో 1000 నుంచి 1500కు పెంచితే ఖజానాపై ఎంత భారం పడుతుందో లెక్కలు వేస్తోంది. ఈ నివేదిక పరిశీలించాక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# డిగ్రీ కొత్త కోర్సులను సమర్థంగా అమలు చేయండి: గవర్నర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం(2026-27) డిగ్రీలో ప్రవేశపెట్టిన కొత్త కోర్సులను సమర్థంగా అమలు చేయాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి సూచించారు. ఆయన్ను శుక్రవారం లోక్‌భవన్‌కు ఆహ్వానించిన గవర్నర్.. కొత్త కోర్సుల గురించి తెలుసుకున్నారని విద్యామండలి ఒక ప్రకటనలో తెలిపింది.

# పాలిటెక్నిక్‌లో మిగిలిపోయిన సీట్లు 8,424

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో 25 శాతం సీట్లు మిగిలిపోయాయి. పాలిసెట్ చివరి విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. మొత్తం 112 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 33,535 (ఈడబ్ల్యూఎస్ కోటా కలిపి) సీట్లుండగా. వాటిల్లో 25,111 మందికి సీట్లు దక్కాయి. అంటే 74.88 శాతం సీట్లు నిండాయి. ఇంకా 8,424 సీట్లు మిగిలిపోయాయి. ప్రభుత్వ కళాశాలల్లో 92 శాతం సీట్లు భర్తీ కాగా.. ప్రైవేట్ కళాశాలల్లో 54 శాతమే భర్తీ అయ్యాయని ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. సీట్లు పొందిన వారు ఫీజు చెల్లించి.. ఈ నెల 23వ తేదీలోపు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేయడం తప్పనిసరి. విద్యార్థులు తాము చేరిన కళాశాలల్లో బ్రాంచి మారాలనుకుంటే ఈ నెల 27, 28 తేదీల్లో ఇంటర్నల్ స్లైడింగ్‌లో పాల్గొనవచ్చు.

### *తొలిరోజే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు 42 వేల మంది స్లాట్ బుకింగ్*

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజే శుక్రవారం 42,045 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. వారందరూ ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావొచ్చని శ్రీదేవసేన తెలిపారు.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
22.06.2026
www.v6velugu.com

### ఎప్‌సెట్‌లో 72,401 మంది

# స్లాట్ బుకింగ్

- నేటి నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**హైదరాబాద్, వెలుగు:** టీజీ ఎప్‌సెట్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఆదివారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 72,401 మంది విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం స్లాట్లు బుక్ చేసుకున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ అడ్మిషన్ల కన్వీనర్ ఏ. శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. విద్యార్థులు తమకు ఇష్టమైన కాలేజీలు, కోర్సుల్లో సీటు పొందేందుకు వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని కమిషనర్ సూచించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకున్న వారికి వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఎక్కువ సమయం దొరుకుతుందని చెప్పారు. ఈ నెల 28 వరకూ రిజిస్ట్రేషన్లు, ఫీజు చెల్లింపు ప్రక్రియకు అవకాశం ఉందని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ 29 వరకూ కొనసాగనున్నది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈనెల 25 నుంచి జులై 1 వరకూ కొనసాగనుందని పేర్కొన్నారు. అభ్యర్థులు, పేరెంట్స్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు.

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్ నేటి నుంచి

కూకట్‌పల్లి: ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభం కానుంది. స్లాట్స్ బుక్ చేసుకున్న విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించేందుకు నగరంలో ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కౌన్సెలింగ్ కొనసాగుతుంది. జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం, బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కాలేజీ, రామంతాపూర్‌లోని జేఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్, మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్, జూపార్కు సమీపంలోని చందూలాల్ బారదరిలోని క్యూక్యూ ప్రభుత్వ పాలిటెక్నిక్, మాసబ్‌ట్యాంక్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 29 వరకు ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుంది.

సోమవారం । 22 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# బాసర ట్రిపుల్‌ఐటీలో మొబైల్‌ఫోన్లపై ఆంక్షలు

- అపరిశుభ్ర వీడియోలు బయటకు పోవడమే కారణమంటున్న విద్యార్థులు



భైంసా: నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలో తాజాగా డైనింగ్ హాళ్లలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధిస్తూ సర్క్యులర్ జారీ అయ్యింది. విద్యార్థుల ఏకాగ్రత, క్రమశిక్షణ, పరస్పర సంభాషణలను పెంపొందించడమే దీని ఉద్దేశమని యూనివర్సిటీ అధికారులు చెబుతున్నారు. కానీ, ఈ నిర్ణయం వెనుక అసలు మతలబు వేరే ఉందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కొంతకాలంగా ట్రిపుల్‌ఐటీ మెస్‌లలోని భోజనంలో బొద్దింకలు, కప్పలు, బల్లులు, ఇతర అపరిశుభ్ర పరిస్థితులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆలూ కుర్మాలో బొద్దింక వచ్చిన విషయం అందరికీ తెలిసిపోయింది. ఈ ఘటనలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, విద్యార్థుల ఆరోగ్య భద్రతపై కూడా తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తాయి. వర్సిటీలో సమస్యలు వెలుగులోకి వచ్చినప్పుడు వాటి మూల కారణాలను గుర్తించి పరిష్కరించడం పరిపాలన బాధ్యత అని, సమస్యలు పరిష్కరించకుండా వాటిని చిత్రీకరించే సాధనాలపైనే ఆంక్షలు విధించడం సరైన విధానమా? అన్న ప్రశ్నలు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్నాయి.

మంగళవారం । 30 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# 'ఇంజనీరింగ్' ఫీజు దోపిడీని అరికట్టాలి



ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు..



అరెస్టు చేస్తున్న పోలీసులు

- కాలేజీల్లో సీట్లు బ్లాకింగ్
- ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ భారీ ధర్నా

నాంపల్లి: ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల వ్యాపారాన్ని నిలువరించాలని, యాజమాన్య కోటా పేరుతో లక్షల రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్న కళాశాలలపై ఏసీబీ, ఐటీ దాడులు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణి కంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మాసబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరుతూ ధర్నా చేశారు. ఆందోళన చేపట్టిన నాయకులను నాంపల్లి పోలీసులు అరెస్ట్ చేసి తరలించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల దోపిడీ చేస్తున్నాయని, సీట్లను బ్లాక్‌లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా లక్షల రూపాయల ఫీజులు కట్టేవారికి ఇస్తున్నాయని ఆరోపించారు. అధికారుల తనిఖీ వేళ.. లేని సౌకర్యాలను ఉన్నట్టుగా చూపిస్తున్నారని మండిపడ్డారు. ఏఐఎస్ఎఫ్ నేతలు రఘురాం నాయక్, గ్యార నరేష్, రెహమాన్ , అన్వర్, అనిల్, దత్తురెడ్డి, ఆకాష్ నాయక్, శాంతికుమార్, లెనిన్, హరీష్ పాల్గొన్నారు.

# ఓయూ దూరవిద్యలో సింగిల్ విండో సిస్టమ్

**కొత్తగా 50 సర్టిఫికెట్ కోర్సులు..**
**ఆగస్టు 1 నుంచి డిగ్రీ, పీజీ ప్రవేశాలు**

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో సమూల మార్పులు చేసినట్లు డైరెక్టర్ భట్టాచార్యులు సోమవారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 50 సర్టిఫికెట్ కోర్సులను కొత్తగా ప్రవేశ పెడుతున్నామ న్నారు. ఆగస్టు 1 నుంచి 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఇతర కోర్సుల్లో మొదటి విడత అడ్మిషన్లు ప్రారంభిస్తామని, ప్రవేశాలతో పాటు ఇతర అన్నిరకాల కార్యకలాపాలను డిజిటలైజేషన్ చేసినట్లు వెల్లడించారు. గతంలో ఒక్క కోర్సుకు ఒక్క కౌంటర్ ఉండగా వాటిని మూసివేసి అన్ని కోర్సులకు కలిపి సింగిల్ విండో ఆన్‌లైన్ సేవలనందిస్తున్నట్లు చెప్పారు. కొన్ని కోర్సులకు తరగతి గది బోధనను రద్దు చేసి ఆన్‌లైన్ వీడియో బోధనను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు పుస్తకాల స్థానంలో ఈ-బుక్స్‌ను అందజేయనున్నట్లు చెప్పారు. వ్యయాన్ని తగ్గించి విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యనందించే లక్ష్యంతో మార్పులు చేసినట్లు భట్టాచార్యులు వెల్లడించారు.

ఈనాడు
మంగళవారం జూన్ 30, 2026

# బోధన రుసుములకు నెలకు రూ.250 కోట్లు

● జూన్ నెలకు జమ చేసిన సర్కారు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు ఇకపై వారి వ్యక్తిగత ఖాతాల్లో బోధన రుసుంలు జమ చేసేందుకు ప్రభుత్వం నెలనెలా రూ.250 కోట్లను సంక్షేమ శాఖలకు విడుదల చేయనుంది. ఫీజులు, ఉపకార వేతనాల కొత్త నిబంధనల మేరకు 2026-27 ఏడాదికి నిర్ణీత షెడ్యూలు ప్రకారం విడుదల చేసేందుకు అవసరమైన నిధులను అందుబాటులో ఉంచనుంది. జూన్ నెలకు ఇప్పటికే రూ.250 కోట్లు ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం... ఇదే తరహాలో ప్రతినెలా చెల్లిస్తామని సంక్షేమ శాఖలకు తెలిపినట్లు సమాచారం. తొలివిడతగా ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు స్వీకరించిన దరఖాస్తులకు అవసరమైన నిధులను ఆగస్టు 15న విద్యార్థుల ఖాతాల్లో జమచేయాలని ఇటీవల ఎస్సీ సంక్షేమ శాఖతో నిర్వహించిన సమావేశంలో తెలిపింది.

## ఏడాదికి నాలుగుసార్లు చెల్లింపులు

◆ 2026-27 విద్యాసంవత్సరానికి ఇప్పటికే ఫ్రెషర్, రెన్యువల్ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసింది. విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలు, మార్గదర్శకాలు ఈ-పాస్ వెబ్‌సైట్లో పొందుపరిచింది. బోధన రుసుంల కొత్త విధానం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల ఖాతాల్లో ఏడాదికి నాలుగు విడతలుగా జమ చేస్తామంది. ఈ మేరకు విద్యార్థుల ఖాతాల్లో తొలి విడత నిధులు ఆగస్టు 15న విడుదలవుతాయి. రెండో విడతలో ఆగస్టు 1 నుంచి నవంబరు 30 వరకు స్వీకరించిన దరఖాస్తులకు అవసరమైన నిధులను డిసెంబరు 30న, మూడోవిడతలో డిసెంబరు 1 నుంచి జనవరి 31 వరకు స్వీకరించిన దరఖాస్తులకు అవసరమైన నిధులను ఫిబ్రవరి 28న విద్యార్థుల ఖాతాల్లో జమచేస్తుంది. ఇక నాలుగో విడతలో... సెట్‌లు, కౌన్సెలింగ్‌లో జాప్యం, ఇతర కారణాల నేపథ్యంలో ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు స్వీకరించిన దరఖాస్తులకు 75 రోజుల్లోగా నిధులు జమ చేస్తుంది.

◆ ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా 40% విడుదల చేస్తే... కేంద్రం 60% వాటా ఇస్తుంది. అలాగే ఎస్టీ విద్యార్థులకు రాష్ట్రం 25% విడుదల చేసిన వెంటనే కేంద్రం 75% నిధులు సమకూర్చుతుంది. బీసీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు పూర్తి వాటాను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.

మన తెలంగాణ
మంగళవారం 30, జూన్ 2026

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో ముగిసిన సర్టిఫికెట్ వెరిఫికేషన్

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సోమవారం నాటికి 92,983 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, అందులో 87,447 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 60,694 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. అందులో ఒక విద్యార్థి అత్యధికంగా 961 ఆప్షన్లు ఎంపిక చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం(జూన్ 29)తో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా, విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల జులై 1 వరకు అవకాశం కల్పించారు. జులై 4న మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు తర్వాత జులై 5,6 తేదీలలో వెబ్ ఆప్షన్ల మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. జులై 7వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు.

నవతెలంగాణ

మంగళవారం 30 జూన్ 2026




# డిగ్రీ దండగ కాదు..పండుగ

**నూతన సిలబస్‌తో విద్యార్థులకు మెరుగైన భవిష్యత్**

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.కిష్టారెడ్డి**

నవతెలంగాణ - నక్కలగుట్ట

'డిగ్రీ దండగ కాదు.. పండుగ' అని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.కిష్టారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హంటర్ రోడ్‌లోని మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన డిగ్రీ, పీజీ సిలబస్‌పై అధ్యాపకులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రెండు దశాబ్దాలు విద్యారంగానికి అత్యంత కీలకమని అన్నారు. కాలానుగుణంగా కొత్త కోర్సులు, ట్రెండింగ్ సబ్జెక్టులను ప్రవేశపెడుతున్నామని, అధ్యాపకులు నూతన సిలబస్‌పై పూర్తి అవగాహన పెంపొందించుకుని ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మెన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. అధ్యాపకులు ఎప్పటికప్పుడు సిలబస్‌లో వచ్చిన మార్పులను తెలుసుకుని విద్యార్థులను ఉద్యోగావకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, కొత్త కోర్సులు ప్రవేశపెట్టిన ప్రతిసారీ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నూతన సిలబస్ రూపకల్పనలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ప్రోలరామ్, కళాశాల జనరల్ సెక్రటరీ సంగంరెడ్డి అచ్యుత్‌రాజ్, విశ్వరాజ్, ధనరాజ్, లక్ష్మీనరసింహారావు, సూర్యనారాయణ, ధనలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్, అశోక్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
29.06.2026
www.v6velugu.com

# హయ్యర్ ఎడ్యుకేషన్‌లో మార్పుల కోసం విదేశీబాట

- జర్మనీ, స్విట్జర్లాండ్‌కు 35 మంది ఉన్నత స్థాయి బృందం
- యోగితా రాణా నేతృత్వంలో వీసీలు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు
- అంతర్జాతీయ విద్యా ప్రమాణాలపై స్టడీ చేయనున్న టీమ్




**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని హయ్యర్ ఎడ్యుకేషన్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లోని విద్యా విధానాలను, నైపుణ్యాభివృద్ధి పద్ధతులను స్టడీ చేసేందుకు 35 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఆదివారం తెల్లవారుజామున బయలుదేరి వెళ్లింది. జూన్ 28 నుంచి జులై 6 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. సీఎం రేవంత్ రెడ్డి గ్లోబల్ విజన్‌కు అనుగుణంగా, విదేశీ వర్సిటీలతో విద్యా భాగస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు ఈ పర్యటన దోహదపడనుంది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా నేతృత్వంలోని ఈ టీమ్‌లో విద్యాశాఖ అదనపు కార్యదర్శి సైదా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, ఓయూ వీసీ కుమార్ సహా వీసీలు జీఎన్ శ్రీనివాస్, అల్తాఫ్ హుస్సేన్, ఉమేశ్ కుమార్, ప్రతాప్ రెడ్డి సహా పలువురు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, అధికారులు ఉన్నారు. జర్మనీలో అమలవుతున్న డ్యూయల్ అప్రెంటిస్‌షిప్ విధానాన్ని ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సిలబస్‌లో మార్పులు, స్కిల్ డెవలప్‌మెంట్, విద్యార్థుల మార్పిడి ప్రోగ్రామ్‌లు వంటి అంశాలపై అక్కడి నిపుణులతో చర్చించనున్నారు. ఈ క్రమంలో ఆర్ డబ్ల్యూటీహెచ్ ఆచెన్ వర్సిటీ, టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ మ్యూనిచ్ గాట్టింజెన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలను సందర్శిస్తారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా స్టట్‌గార్ట్‌లోని మెర్సిడెస్‌బెంజ్ తయారీ కేంద్రాన్ని సందర్శించి, పరిశ్రమలువిద్యాసంస్థల మధ్య సమన్వయం ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోనున్నారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లోనూ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 27 జూన్ 2026

# ఐదేళ్లలోనే బీటెక్, ఎంఎస్!

» **జేఎన్‌టీయూ విదేశీ కోర్సుల నోటిఫికేషన్ విడుదల**

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లలోనే బీటెక్‌తో పాటు విదేశీ విద్యాలయాల నుంచి మాస్టర్స్ (ఎంఎస్) పూర్తిచేసే అవకాశాన్ని జేఎన్‌టీయూ హైదరాబాద్ కల్పిస్తోంది. ఈ మేరకు జర్మనీలోని రౌట్లింగన్ వర్సిటీతో పాటు స్వీడన్‌లోని బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఎంవోయూ కుదుర్చుకున్న జేఎన్‌టీయూ.. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ అండ్ మాస్టర్ ప్రోగ్రాం (ఐఐబీఎంపీ), ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రాం (ఐడీడీఎంపీ)లలో ప్రవేశాలకు తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. బీటెక్ తరవాత విదేశాల్లో ఎంఎస్ చేసేందుకు అయ్యే ఖర్చుతో పోల్చితే తక్కువ వ్యయంతో ఈ డిగ్రీలను పూర్తి చేయవచ్చు. ఆయా కోర్సులు పూర్తిచేసిన వారికి విదేశీ వర్సిటీల నుంచి ఎంఎస్ సర్టిఫికెట్ ఇస్తుండగా, జేఎన్‌టీయూ బీటెక్‌తో పాటు ఎంటెక్ సర్టిఫికెట్ కూడా అందిస్తుండడం విశేషం. ఐఐబీఎంపీ ప్రోగ్రాం కింద సీఎస్ఈ, ఈసీఈ కోర్సుల్లో 120 సీట్లు అందుబాటులో ఉండగా, ఐడీడీఎంపీ ప్రోగ్రాంలో నాలుగు కోర్సుల్లో కలిపి 80 సీట్లున్నాయి. 30 శాతం సీట్లను జేఈఈ మెయిన్ ర్యాంకర్లకు, 70శాతం సీట్లను టీజీఎప్‌సెట్ ర్యాంకర్లకు కేటాయించామని, మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఐఐబీఎంపీ కోర్సులో చేరే విద్యార్థులు మూడేళ్లు జేఎన్‌టీయూలో, రెండేళ్లు జర్మనీలో చదవాల్సి ఉంటుంది. జేఎన్‌టీయూలో చదివే మొదటి మూడేళ్ల పాటు సెమిస్టర్‌కు రూ.1.25 లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఐడీడీఎంపీ విద్యార్థులు మూడున్నరేళ్ల పాటు జేఎన్‌టీయూలో, ఏడాదిన్నర పాటు స్వీడన్‌లో చదవాలి. ఇక్కడ చదివే మూడున్నరేళ్ల పాటు నిర్ణీత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. విదేశాలకు వెళ్లిన తర్వాత అక్కడి నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు కనీస వయసు 16 ఏళ్లు నిండి ఉండటంతో పాటు ఇంటర్మీడియట్ 60శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి గల వారు జూలై 10లోగా దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
27.06.2026
www.v6velugu.com

# డిగ్రీ, పీజీలో ఇక ఫీల్డ్ వర్క్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్రంలోని డిగ్రీ, పీజీసహా పలు కోర్సుల్లో ప్రస్తుత చదువులు సమాజ, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా లేవనే విమర్శలు ఉన్నాయి. ఈ గ్యాప్‌ను పూడ్చేందుకే ఎక్స్ పీరియెన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్‌ను విద్యాశాఖ డిజైన్ చేసింది. విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టులను సమాజంలోని సమస్యలతో అనుసంధానం చేయడం దీని ప్రధాన ఉద్దేశమని అధికారులు చెప్తున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ)లోనూ ఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్ వర్క్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించడంతో.. దానికి తగ్గట్టుగా టీజీసీహెచ్ఈ (ఉన్నత విద్యామండలి) చర్యలు చేపట్టింది. ఇందులో అనుభవాత్మక విద్యలో భాగంగా ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్ వర్క్, కమ్యూనిటీ సర్వీస్ తోపాటు ఫీల్డ్ వర్క్ తదితర అంశాలను చేర్చారు. స్టూడెంట్ల కోసం 38 రకాల లెర్నింగ్ మార్గాలను టీజీసీహెచ్ఈ సూచిస్తోంది. గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలు చూడడం, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల పనితీరు గమనించడం, మున్సిపల్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడంలాంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు స్టార్టప్ ఐడియాలు, హ్యాకథాన్స్, కమ్యూనిటీ సర్వీస్ ద్వారా కూడా క్రెడిట్లు సాధించవచ్చు. ఇది విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్‌తోపాటు సామాజిక బాధ్యతను పెంచుతుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలు, అఫిలియేటెడ్ కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ విధానం అమలు కానున్నది.

**నిర్వహణకు స్పెషల్ వింగ్..**

ప్రతి విద్యాసంస్థలో ఈ విధానం సజావుగా సాగేందుకు ఒక ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ సెల్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనికి ఒక సీనియర్ ఫ్యాకల్టీ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. డిపార్ట్‌మెంట్ స్థాయిలో కోఆర్డినేటర్లు ఉంటారు. ప్రతి విద్యార్థికి ఒక ఫ్యాకల్టీ మెంటార్‌తోపాటు క్షేత్రస్థాయిలో వారు పని చేసే సంస్థ నుంచి ఒక సూపర్ వైజర్ ఉంటారు. వీరు విద్యార్థి పనితీరును ఎప్పటికప్పుడు గమనిస్తూ గైడ్ చేస్తారు. ఈ విధానంలో సంప్రదాయంగా ఉండే రాత పరీక్షలు ఉండవు. విద్యార్థి క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అంశాలను రిఫ్లెక్టివ్ జర్నల్ (అనుభవాల డైరీ) రూపంలో రాయాల్సి ఉంటుంది. చేసిన పనికి సంబంధించిన ఫొటోలు, రిపోర్టులు, వీడియోలతో ఒక డిజిటల్ పోర్ట్‌ఫోలియో సిద్ధం చేయాలి. దీనిపై వైవా, ప్రజెంటేషన్ ఆధారంగా ఫ్యాకల్టీ కమిటీ మార్కులు, క్రెడిట్లు కేటాయిస్తారు. త్వరలోనే యూనివర్సిటీలవారీగా ఫ్యాకల్టీకి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అకడమిక్ క్యాలెండర్‌లో దీనికి తగిన స్థానం కల్పించనున్నారు.

### సొసైటీకి కనెక్ట్ చేసేందుకే



**విద్యార్థులను సొసైటీకి కనెక్ట్ చేసేందుకు ఈ విధానం తీసుకొస్తున్నాం. డిగ్రీ పూర్తైన వెంటనే ఉద్యోగం సాధించడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ విధానం తొలగిస్తుంది. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టు ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉండటంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. టెక్నికల్, మేనేజ్‌మెంట్ విద్యార్థులే కాకుండా ఆర్ట్స్, సైన్స్ స్టూడెంట్లకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. రెగ్యులర్ పాఠాలకు డిస్టర్బ్ కాకుండా దీన్ని అమలు చేస్తాం. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈవిధానానికి ప్రాధాన్యత ఉంది.**

**- ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి,**
**టీజీసీహెచ్ఈ చైర్మన్**

# పీజీలో మరో నాలుగు కొత్త కోర్సులు

- **సీపీగెట్ ఫస్ట్ ఫేజ్‌లో అందుబాటులోకి**
- **మొత్తం 8 కోర్సులకు టీజీసీహెచ్ఈ గ్రీన్ సిగ్నల్**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో పీజీ అడ్మిషన్లలో మరో నాలుగు కొత్త కోర్సులు రానున్నాయి. ఈ ఏడాది సీపీగెట్ ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్‌లోనే నాలుగు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఎంఏ కోర్సులో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్ కేర్ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్, డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, ఏవియేషన్ గవర్నెన్స్ వంటి ప్రొఫెషనల్ గ్రూపులను అందుబాటులోకి తెచ్చింది. మొత్తం 8 కొత్త కోర్సులకు విద్యామండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, ప్రస్తుతానికి ఈ నాలుగింటిని ప్రాధాన్యత క్రమంలో అందుబాటులోకి తెచ్చారు. ఈ కోర్సుల నిర్వహణపై టీజీసీహెచ్ఈ ఇప్పటికే ఆయా యూనివర్సిటీలకు లేఖలు రాసింది. సంబంధిత వర్సిటీలు తమ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాల్లో వీటికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. మారుతున్న మార్కెట్ అవసరాలు, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సంప్రదాయ కోర్సుల కంటే స్కిల్ ఆధారిత కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపుతుండటంతో, వచ్చే విడతల్లో మిగిలిన నాలుగు కోర్సులను కూడా అందుబాటులోకి తెచ్చేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.

ప్రభాత వెలుగు
శనివారం | హైదరాబాద్
27.06.2026
www.v6velugu.com

## డిగ్రీ, పీజీలో ఇక
# ఫీల్డ్ వర్క్ తప్పనిసరి

### ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ పేరుతో కొత్త పాలసీ

- స్టూడెంట్ల కోసం 38 రకాల లెర్నింగ్ మార్గాలు ..15 నుంచి 20 శాతం క్రెడిట్ల కేటాయింపు
- స్టార్టప్ ఐడియాలు, హ్యాకథాన్స్, కమ్యూనిటీ సర్వీస్‌కు కూడా క్రెడిట్స్
- రెగ్యులర్ పాఠాలకు ఆటంకం కలగకుండా నిర్వహణ.. ఫీల్డ్‌వర్క్ చేస్తేనే చేతికి పట్టా
- మార్కెట్ అవసరాలకు తగ్గట్టు స్టూడెంట్లను రెడీచేసే పనిలో విద్యాశాఖ
- ఈ విద్యాసంవత్సరం నుంచే అమల్లోకి..



**హైదరాబాద్, వెలుగు:**
పుస్తకాల్లోని పాఠాలకు, సమాజంలోని పరిస్థితులకు మధ్య ఉన్న అగాధాన్ని పూడ్చేం దుకు సర్కారు రెడీ అయింది. కేవలం 4 గోడలకే పరిమితమైన మూస చదువులకు స్వస్తి పలుకుతూ.. సమాజమే క్లాస్ రూమ్‌గా, ప్రపంచమే ల్యాబ్‌గా మార్చేలా కొత్త విధానం తీసుకొస్తున్నది. రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఇకపై కేవలం క్లాస్ రూమ్ చదువులే కాదు.. ఫీల్డ్‌వర్క్ కూడా తప్పనిసరి కానుంది. ఆయా కోర్సుల్లో ఎక్స్ పరియెన్షియల్ లెర్నింగ్ (అనుభవాత్మక విద్య) పేరుతో కొత్త విధానాన్ని ఉన్నత విద్యా మండలి తీసుకొస్తున్నది. థియరీ నాలెడ్జ్‌ను ప్రాక్టికల్ స్కిల్స్‌తో జోడించి, కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా విద్యార్థులను 'ఇండస్ట్రీ రెడీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు చేయబోతున్నది.

మిగతా 2లో

### నిర్ణీత క్రెడిట్లను సాధించాల్సిందే..


కొత్త విధానం ప్రకారం కోర్సు పూర్తయ్యేలోపు విద్యార్థులు నిర్ణీత క్రెడిట్లను సాధించాలి. ఎన్ఈపీ గైడ్‌లైన్స్ ఆధారంగా యూజీ, పీజీ విద్యార్థులకు 15 నుంచి 20 శాతం క్రెడిట్స్ పెడుతున్నారు. వీటన్నింటినీ ఫీల్డ్ వర్క్, ప్రాజెక్టుల ద్వారానే సంపాదించాల్సి ఉంటుంది. అవి చేయకపోతే విద్యార్థులకు పట్టా అందదు. వీటిని అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ) లో కూడా నమోదు చేస్తారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రతీ సెమిస్టర్ చివర్లో దీన్ని అమలు చేయబోతున్నారు. ఈ కొత్త విధానంతో రెగ్యులర్ పాఠాలకు ఎలాంటి ఆటంకం కలగదు. ఇది ఒక కొనసాగింపు ప్రక్రియలా సాగుతుంది. సెమిస్టర్ల మధ్యలో వచ్చే సెలవులు, నిర్ణీత సమయాల్లో విద్యార్థులు ఫీల్డ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. దీనికోసం విద్యార్థులు పైసా ఖర్చు చేయాల్సిన పని లేదు. కాలేజీలే స్థానిక పరిశ్రమలు, ప్రభుత్వ ఆఫీసులు, ఆస్పత్రులు, ఎన్జీవోలతో ఒప్పందాలు కుదుర్చుకొని స్టూడెంట్లకు అవకాశం కల్పిస్తాయి.

### పీజీలో మరో నాలుగు కొత్త కోర్సులు

**సీపీగెట్ ఫస్ట్ ఫేజ్‌లో అందుబాటులోకి**

**మొత్తం 8 కోర్సులకు టీజీసీహెచ్ఈ గ్రీన్ సిగ్నల్**

02



### నేటి నుంచి పాలిసెట్ ఇంటర్నల్ స్లైడింగ్

- 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం

**హైదరాబాద్, వెలుగు:** పాలిటెక్నిక్ కాలేజీల్లో సీట్లు పొంది ఇప్పటికే రిపోర్ట్ చేసిన విద్యార్థులు తమ బ్రాంచ్ మార్చుకునేందుకు టెక్నికల్ ఎడ్యుకేషన్ అవకాశం కల్పించింది. టీజీ పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటర్నల్ స్లైడింగ్ షెడ్యూల్‌ను కన్వీనర్ ఎ.శ్రీదేవసేన శుక్రవారం విడుదల చేశారు. విద్యార్థులు చేరిన కాలేజీలోనే ఇతర బ్రాంచ్‌ల్లో ఖాళీగా ఉన్న సీట్లను పొందేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడనుంది. ఇంటర్నల్ స్లైడింగ్ కింద బ్రాంచ్ మార్చుకోవాలనుకునే ఈనెల 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఆప్షన్లు ఇచ్చుకున్న విద్యార్థులకు మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా జూన్ 30 వరకు సీట్లను కేటాయించనున్నారు.

శనివారం । 27 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీ సీపీజీఈటీ-2026 షెడ్యూల్ విడుదల

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీ సీపీజీఈటీ)-2026 పరీక్షల షెడ్యూల్‌ను శుక్రవారం రాత్రి విడుదల చేసినట్లు టీజీసీపీజీఈటీ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు. జూలై 8 నుంచి 15 వరకు రోజూ పలు సబ్జెక్టుల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోజుకు మూడు సెషన్లలో ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్‌లోనే పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 9-30 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2-30 గంటల వరకు, సాయంత్రం 4-30 నుంచి 6 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కాకతీయ.ఏసీ.ఇన్‌లో చూసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

**టీజీసీపీజీఈటీకి 52,928 దరఖాస్తులు**

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల నుంచి 45 కోర్సులకు 52,928 దరఖాస్తులు వచ్చినట్లు టీజీసీపీజీఈటి కన్వీనర్ కె.రాజేందర్ తెలిపారు. 40,748 మంది అభ్యర్థులు కొందరు రెండు, మూడు చొప్పున కూడా దరఖాస్తు చేశారని ఆయన పేర్కొన్నారు.

# DOST-2026 Phase-III seat allotment results declared

## 93,516 students allotted, 1.07 lakh admissions confirmed across Telangana

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Council of Higher Education (TSCHE) has released the Phase-III seat allotment results under the Degree Online Services Telangana (DOST) 2026 admissions on Thursday.

A total of 93,516 students have been allotted seats, including 14,019 candidates, who opted for better choices from earlier phases.

Of the total allotments, 65,466 students confirmed their seats, while 28,050 were allotted seats in upgraded colleges. However, 13,768 students did not report to their allotted institutions. In Phase III, 90,652 candidates registered, of whom 86,017 completed OTP verification successfully, and while 4,291 were verified through DOST helpline centres and 344 through college principals. The cumulative admissions across Phases I, II, and III now stand at 1, 07,284 students, including those who opted for better choices in earlier rounds.

District-wise allotments show significant participation: 37,510 seats in Hyderabad, 21,942 in Medchal, 16,751 in Rangareddy, and 17,245 in other districts, with smaller numbers in rural areas.

Students have been informed that the allotment details will be communicated via SMS and WhatsApp. Candidates allotted seats in Phase-III must report to their respective colleges between June 26 and July 2 with the required documents and pay the admission fee of Rs 500 or Rs 1,000, depending on the course.

The Council clarified that students, who fail to report within the stipulated time, will forfeit their allotment. Colleges have been instructed to strictly verify documents and confirm admissions only after fee payment.

Additionally, students, who received allotments in Phases I, II, and III, must complete the college reporting process between June 27 and July 4, 2026. OTP-based confirmation remains mandatory for all admissions.

ప్రభాత వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
26.06.2026
www.v6velugu.com

# దోస్త్ మూడో విడతలో 93,516 మందికి సీట్లు

- మొత్తం మూడు విడతల్లో 1.56 లక్షల అడ్మిషన్లు
- జులై 2 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న 'దోస్త్' మూడో విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఇప్పటి వరకు 93,516 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. ఈ మేరకు దోస్త్ సీట్ల అలాట్మెంట్ వివరాలను హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం రిలీజ్ చేశారు. సీట్లు పొందిన అభ్యర్థులు జులై 2 వరకూ ఆన్ లైన్‌లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని సూచించారు. మరోపక్క, తొలి మూడు విడతల్లో సీట్లు పొంది ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులందరూ జూన్ 27 నుంచి జూలై 4వ తేదీ లోపు సంబంధిత కాలేజీలకు వెళ్లి నేరుగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని బాలకిష్టారెడ్డి చెప్పారు.

**మూడు విడతల్లో 1.56 లక్షల అడ్మిషన్లు**

దోస్త్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 780 డిగ్రీ కాలేజీలు ఉండగా, 3,70,509 సీట్లున్నాయి. మూడు విడతల కౌన్సెలింగ్ ముగిసే సమయానికి మొత్తం 1,56,531 మంది విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందారు. కోర్సుల వారీగా చూస్తే ఈ ఏడాది కూడా కామర్స్ హవా కొనసాగుతోంది. మొత్తం అడ్మిషన్లలో బీకామ్‌లో అత్యధికంగా 52,167 మంది చేరారు. ఆ తర్వాత బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 34,194 మంది, బీఎస్సీ లైఫ్ సైన్సెస్‌లో 28 వేలు మంది, బీఏలో 22,704 మంది, బీబీఏలో 11,969 మంది, బీఎస్సీ గ్రూపులో 2,059 మంది చేరారు.

**సర్కారీ 'అటానమస్' కాలేజీలకే జై..**

రాష్ట్రంలోని డిగ్రీ ప్రవేశాల్లో సర్కారు అటానమస్ కాలేజీల సీట్లు హాట్ కేకుల్లా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా 116 సర్కారు కాలేజీల్లో 50,940 సీట్లుంటే.. 26,016 మంది విద్యార్థులు సీట్లు పొందారు. మరో పక్క 36 ప్రభుత్వ అటానమస్ కాలేజీల్లోనే 45,060 సీట్లుంటే, ఏకంగా 39,098 మంది సీట్లు పొందారు. ఇక 580 ప్రైవేట్ కాలేజీల్లో 2,47,040 సీట్లు ఉంటే, 70,471 మంది, ప్రైవేటు అటానమస్ ఐదు కాలేజీల్లో 7,490 సీట్లుంటే 4,612 సీట్లు లభించాయి. మూడు విడతల కౌన్సెలింగ్ ముగిసినా రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 2,13,978 సీట్లు భర్తీ కాలేదు. సుమారు 58 శాతం సీట్లు ఇంకా ఖాళీగానే ఉన్నాయి.

# వచ్చే నెల 5 నుంచి లాసెట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

- 16 నుంచి వెబ్ ఆప్షన్లు.. 24న సీట్ల అలాట్

**హైదరాబాద్, వెలుగు:** టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. విద్యార్థులు జులై 5 నుంచి 10 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఎన్‌సీసీ, క్యాప్, పీహెచ్, స్పోర్ట్స్ కేటగిరీల అభ్యర్థులకు జులై 6 నుంచి 9 వరకు ఓయూలోని అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుంది. జులై 16 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జులై 24న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుందని, సీట్లు పొందిన వారు అదే నెల 25 నుంచి 28 మధ్య సంబంధిత కాలేజీల్లో రిపోర్టు చేయాలన్నారు. ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ జులై 27 నుంచి ప్రారంభం కానుంది.

ఈనాడు
శుక్రవారం జూన్ 26, 2026

# ఇంజినీరింగ్ ఫీజుల వివాదంపై మధ్యంతర ఉత్తర్వులు

● 30 వరకు జీవోలో 4 నిబంధనల అమలు నిలిపివేతకు హైకోర్టు ఆదేశం



ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులకు సంబంధించిన మార్గదర్శకాలతో ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 9లోని 4 నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 30న ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వ న్యాయవాది గడువు కోరిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజు వసూలుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కాలేజీలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్‌లలో అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, కౌంటర్లు దాఖలు చేయడానికి మరికొంత గడువు కావాలని కోరారు. ఈ దశలో పిటిషనర్ల తరఫు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ పిటిషన్‌లపై విచారణ ముగిసేదాకా గత ఉత్తర్వులకు విరుద్ధంగా ప్రస్తుత జీవోలో ఉన్న అంశాలను నిలిపివేయాలని కోరారు. ఇందులో ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో విద్యాసంస్థల అర్హత, విద్యార్థుల ఖాతాలో జమ చేసిన తరువాత వారు కాలేజీలకు చెల్లించడం, ఈ విధానానికి కాలేజీలు అంగీకరించాలన్న నిబంధనలు ప్రస్తుత అడ్మిషన్‌లకు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. గతంలో ఈ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకొని న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. మరోవైపు ఫీజులు చెల్లించనవసరంలేదన్న ప్రభుత్వ హామీతో కాలేజీల్లో చేరామని, ఫీజులు చెల్లిస్తేనే తరగతులకు అనుమతిస్తామంటూ కాలేజీలు ఒత్తిడి చేస్తుండటంతో ఇబ్బందులెదుర్కొంటున్నామని కొందరు విద్యార్థులు ఇంప్లీడయ్యారు. వీటన్నింటిపై విచారణను 30కి వాయిదా వేశారు.

## 5 నుంచి లాసెట్ కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్ఎల్‌బీలో ప్రవేశానికి జులై 5 నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ మేరకు లాసెట్ ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి షెడ్యూల్‌ను గురువారం విడుదల చేశారు. జులై 16-19వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. వారికి 24న సీట్లు కేటాయిస్తారు. ఇక ఎల్ఎల్ఎంలో ప్రవేశానికి జులై 27-31వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆగస్టు 1-2వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని, వారికి 5న సీట్లు కేటాయిస్తామని ప్రవేశాల కన్వీనర్ తెలిపారు.

## దోస్త్ మూడో విడతలో 93,516 మందికి సీట్లు

ఈనాడు, హైదరాబాద్: దోస్త్ మూడో విడతలో 93,516మంది సీట్లు పొందారు. గురువారం సీట్లు కేటాయించగా.. అందులో అత్యధికంగా 37,510మందికి కామర్స్ కోర్సుల్లో.. 21,942 మందికి ఫిజికల్ సైన్సెస్‌లో సీట్లు దక్కాయి. మూడో విడతలో 1,07,284 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా 13,768 మందికి సీట్లు లభించలేదు. సీట్లు పొందిన వారు ఈ నెల 26 నుంచి జులై 2వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. మూడు విడతల్లో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తిచేసిన విద్యార్థులంతా ఈ నెల 27 నుంచి జులై 4వరకు సంబంధిత కళాశాలలకు హాజరై తమ ప్రవేశాన్ని ధ్రువీకరించుకోవాలి.

## తెలంగాణ వర్సిటీ ఇంజినీరింగ్ ఫీజు పెంపు

ఈనాడు, హైదరాబాద్: నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కోర్సుల ఫీజు స్వల్పంగా పెరిగింది. గత ఏడాది రూ. 50 వేలు ఉండగా.. ఈసారి దాన్ని రూ.55 వేలకు పెంచారు. ఆ వర్సిటీలో నాలుగు కోర్సులుండగా.. 240 బీటెక్ సీట్లున్నాయి. వాటికి ఈడబ్ల్యూఎస్ సీట్లు 24 అదనం. మరోవైపు 11 ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు సంబంధించిన హైకోర్టు ఉత్తర్వులను ఎప్‌సెట్ ప్రవేశాల వెబ్‌సైట్లో ఉంచారు. న్యాయస్థానం తుది ఆదేశాల మేరకు ఫీజు పెరిగితే వాటిని చెల్లించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రభాత
**వెలుగు**
శుక్రవారం | హైదరాబాద్
26.06.2026
www.v6velugu.com

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# ప్రైవేటు కాలేజీలకు ఊరట

### జీవో9లోని నాలుగు నిబంధనలపై హైకోర్టు మధ్యంతర స్టే

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేటు వృత్తివిద్యా కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫీజుల వసూలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం ఈ నెల ప్రారంభంలో జారీ చేసిన జీవో నంబర్ 9లోని నాలుగు కీలక నిబంధనల అమలుపై హైకోర్టు మధ్యంతర సస్పెన్షన్ విధించింది. ఈ ఉత్తర్వులు ఈ నెల 30వ తేదీ మంగళవారం వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఎలాంటి చర్యలు తీసుకుంది? బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారు? చెప్పాలని ప్రశ్నించింది.

**ఏజీ అన్ని అంశాలపై స్పష్టత ఇస్తారు..**

ప్రభుత్వం తరపున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదిస్తూ, జీవోలో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 15 నాటికి కొంత మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. అడ్మిషన్లు పూర్తై దరఖాస్తుల ప్రక్రియ ముగిసే సమయానికి ఆగస్టు 1 వస్తుందని, ఆ తర్వాత 15 రోజుల్లోగా ఫీజుల విడుదల జరుగుతుందని జీవోలో



స్పష్టంగా పేర్కొన్నట్లు వివరించారు. ఈ వ్యవహారంపై అడ్వకేట్ జనరల్ పూర్తి వివరణ ఇస్తారని కోర్టుకు తెలిపారు. దీనిపై పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్యం శ్రీరామ్, న్యాయవాది తరణ్ జీ రెడ్డి వాదనలు వినిపిస్తూ, అప్పటి వరకు జీవో9లోని అభ్యంతరకర నిబంధనలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పేరా 5.2(ఈ), 10.2, 10.4, 12.1(ఏ) అమలుపై సస్పెన్షన్ విధించాలని కోరగా, ధర్మాసనం అందుకు అంగీకరించి మంగళవారం వరకు మధ్యంతర సస్పెన్షన్ మంజూరు చేసింది. ప్రభుత్వం ఆగస్టు 15లోపు బకాయిలన్నీ చెల్లిస్తే పిటిషన్ల ఉపసంహరణపై ఆలోచిస్తామని తెలిపారు.

**జీవో 7ను కూడా సవాల్ చేసిన కాలేజీలు**

రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 29న జారీ చేసిన జీవో నంబర్ 7లోని ఒక క్లాజ్‌ను కూడా పలు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు సవాల్ చేశాయి. విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవచ్చని గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు ఆ క్లాజ్ విరుద్ధంగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నాయి. జీవో 7 ప్రకారం ఫీజుల కోసం విద్యార్థులపై కళాశాలలు ఒత్తిడి చేయరాదని ప్రభుత్వం పేర్కొంది.

**ప్రభుత్వం, కాలేజీల మధ్య నష్టపోతున్నాం: స్టూడెంట్స్**

ఈ కేసులో పలువురు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం, కాలేజీల మధ్య తాము నష్టపోతున్నామని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వారి తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. రెండు, మూడు, నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని కళాశాలలు ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుందనే నమ్మకంతో వారు కాలేజీల్లో చేరారని, ఇప్పుడు ఫీజుల కోసం ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి, మంగళవారం అన్ని పక్షాల వాదనలు విని తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ, అప్పటి వరకు జీవో 9లోని నాలుగు నిబంధనల అమలుపై మధ్యంతర సస్పెన్షన్ విధించారు.

# విద్యాశాఖ కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

- **నోటీసులు ఇచ్చినా స్పందించరా? అంటూ యోగితారాణాను నిలదీసిన ధర్మాసనం**
- **రిపీట్ అయితే సహించేది లేదని వార్నింగ్**

**హైదరాబాద్, వెలుగు:** కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోరాదో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను హైకోర్టు ఆదేశించింది. ఈ నోటీసులపై ఆమె స్పందించకపోడంతో ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా..? అంటూ నిలదీశారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలుసా? అంటూ ప్రశ్నించింది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే సహించబోమని హెచ్చరించింది. కారుణ్య నియామకానికి సంబంధించి 2023లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ మహబూబ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కోర్టు ధిక్కరణ కింద వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాల్సిన యోగితారాణా.. హాజరుకాకపోవడంతోపాటు హాజరు మినహాయింపు కోరకపోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజామాబాద్‌లో ఉండటంలో హాజరుకాలేకపోతున్నారని వాయిదా వేయాలని కోరగా నిరాకరిస్తూ మధ్యాహ్నం హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో నిజామాబాద్‌లో ఉన్న యోగితారాణా మధ్యాహ్నం ఆన్‌లైన్‌లో హాజరై సమాచార లోపం వల్ల ఇది జరిగిందన్నారు. ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించలేదన్నారు. శాఖకు అందిన నోటీసులు తన దృష్టికి రాలేదని, ఈరోజు ఉదయమే తెలిసిందన్నారు. సమాచార లోపం వల్ల ఇది జరిగిందని భవిష్యత్‌లో పునరావృతం కాదంటూ బేషరతు క్షమాపణ చెప్పారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ నోటీసు అందిన తరువాత న్యాయవాది అయినా కోర్టుకు రావాలి కదా..? అని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల అమలు చేశారా? అన్న ప్రశ్నకు అధికారి సమాధానమిస్తూ కలెక్టర్‌కు సూచనలు ఇచ్చామని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ కలెక్టర్ దగ్గర ఉందంటూ మీరు, మీరు తేల్చాలంటూ ఒకరిపై ఒకరు చెబుతూ పిటిషనర్ జీవితంతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాల అమలుతోపాటు కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేయాలంటూ 3 వారాలకు వాయిదా వేశారు.

శుక్రవారం । 26 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## అంబేడ్కర్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష

- హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ కోర్సులకు ప్రవేశం

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబీఏ అండ్ ఎంబీఏ (హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్) ఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 5 అని విశ్వవిద్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

**ఆగస్టు 23న పరీక్ష :** అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ (ఏఐహెచ్‌సీఎం), కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్), దారూసలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (డీఈటీ), రెనోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (ఆర్ఐహెచ్‌సీఎం), ఆర్‌వీఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఆర్‌వీఎం), ఎంబీఏ (హాస్పిటల్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్)లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఆగస్టు 23న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు అర్హత పరీక్షను నిర్వహిస్తారని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్‌పోర్టల్‌ను www.braouonline.in లేదా www.braou.ac.in లో సంప్రదించవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 040–23680333/ 555లలో సంప్రదించవచ్చని విశ్వవిద్యాలయా. దికారులు తెలియచేశారు.

## యాజమాన్య కోటా సీట్ల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- జూలై 15 నుంచి ఇంజనీరింగ్ దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తు ఫీజు వెయ్యి రూపాయలు
- కోటా భర్తీకి మండలి మార్గదర్శకాలు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కాలేజీల్లో యాజమాన్య కోటా సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అన్ని కాలేజీలు ఈ నెల 29న దినపత్రికల్లో నోటిఫికేషన్ ఇస్తాయి. వచ్చే నెల 15 నుంచి యాజమాన్య కోటా సీట్లకు దరఖాస్తులు స్వీకరించి, జూలై 28 లోగా ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. యాజమాన్య కోటా సీటుకు దరఖాస్తు చేసే విద్యార్థులు వెయ్యి రూపాయల ఫీజు చెల్లించాలి. ఎన్ని కాలేజీలకు దరఖాస్తు చేసినా ప్రతి దరఖాస్తుకూ ఫీజు ఉంటుంది. దీనిపై విద్యార్థి సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి.

**కోటా మార్గదర్శకాలు!**

మేనేజ్‌మెంట్ కోటా కింద విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి కొన్ని మార్గదర్శకాలను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. మొత్తం సీట్లల్లో 30 శాతం యాజమాన్య కోటా కిందకు వస్తాయి. ఇందులో 15 శాతం ఎన్ఆర్ఐ సిఫార్సులకు కేటాయిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లను ర్యాంకు ఆధారంగానే తీసుకోవాలని మండలి తెలిపింది. ఏప్‌సెట్, జేఈఈ ర్యాంకు ఆధారంగా మెరిట్ విద్యార్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత ఇంటర్ మార్కుల మెరిట్‌ను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ ● శుక్రవారం 26 జూన్ 2026



# ఫీజులు వసూలు చేసుకోవచ్చు!

ప్రైవేటు కాలేజీలకు హైకోర్టు ఆదేశాలు

ప్రభుత్వం ఇచ్చిన తాజా జీవో 9పై స్టే

గతంలో తాము ఇచ్చిన ఉత్తర్వులను బైపాస్ చేసేలా జీవో తీసుకురావడం ఏంటని ప్రశ్న

హైకోర్టు అధికారాల్ని కించపరిచేలా జీవో తెచ్చారన్న పిటిషన్‌దారులు

నగదు బదిలీ మార్గదర్శకాల కోసమే జీవో.. ప్రభుత్వం వాదన

స్టే విధించవద్దని.. కేంద్రం నిధులు ఆగిపోతాయని విజ్ఞప్తి

అంగీకరించని ధర్మాసనం

పలు క్లాజులపై స్టే

తదుపరి విచారణ 30కి వాయిదా

హైదరాబాద్, జూన్ 25 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సంబంధం లేకుండా నేరుగా విద్యార్థుల నుంచి ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు పునరుద్ఘాటించింది. విద్యార్థుల ఖాతాలో ఫీజు రీయింబర్స్ జమ చేసే వరకు ప్రైవేటు కాలేజీలు ఫీజులను వసూలు చేయరాదని పేర్కొంటున్న జీవో 7పై స్టే విధించిన తర్వాత.. మళ్లీ అదే తరహా నిబంధనలతో ప్రభుత్వం జీవో 9 విడుదల చేయడం ఏమిటని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది తమ ఉత్తర్వులను బైపాస్ చేసేలా (దాటవేసేలా) ఉందని తెలిపింది. ఈ మేరకు జీవో 9లోని 5(2)(ఈ), 10(2), 10(4), 12(1)(ఏ) క్లాజులపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ

మిగతా 10వ పేజీలో...

## ఫీజులు వసూలు చేసుకోవచ్చు!

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. జీవో 9పై స్టే విధించాలని ఇంజినీరింగ్ తదితర ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్ల మీద గురువారం జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ కొనసాగించారు. పిటిషనర్ల తరుపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వ ఉత్తర్వులతో సంబంధం లేకుండా నేరుగా ప్రైవేటు కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీచేసిన తర్వాత.. వాటిని బైపాస్ చేసే విధంగా ప్రభుత్వం మళ్లీ కొత్త జీవో తీసుకురావడం అక్రమమని పేర్కొన్నారు. ఇది హైకోర్టు అధికారాన్ని కించపర్చడమేనని, నేరుగా చేయలేని పనిని చాటుగా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పాత నిబంధనలనే మార్గదర్శకాల రూపంలో మళ్లీ జారీ చేయడం న్యాయసమీక్షకు నిలువదని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు గత ఉత్తర్వులను జీవో 9 తక్కువ చేయడం లేదని.. విద్యార్థులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకాన్ని ఎలా అమలు చేయాలో వివరిస్తూ ఇచ్చిన మార్గదర్శకాలు మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కేసులో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తారని.. మంగళవారం వరకు గడువు ఇవ్వాలని కోరారు. జీవో 9పై స్టే విధిస్తే విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. నగదు బదిలీ పథకంలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉందని.. స్టే ఇస్తే కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఖాతాలో నేరుగా జమ చేసే నిధులు ఆగిపోతాయని తెలిపారు. పిటిషన్‌లో ఇంప్లీడ్ అయిన పలువురు విద్యార్థుల తరపు న్యాయవాదులు వాదిస్తూ.. అటు ప్రభుత్వం ఇటు ప్రైవేటు కాలేజీల మధ్య నలిగి పోతున్నామని, ఫీజు కట్టాలని కాలేజీలు వేధిస్తున్నాయని పేర్కొన్నారు. ఫీజు కట్టాలని ముందే తెలిస్తే అడ్మిషన్లు తీసుకోకుండా ఉండేవాళ్లమన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. జీవో 9లోని పలు క్లాజులపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది.

## జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీలకు ఊరట.!

» కాంట్రాక్టు అధ్యాపకుల నియామకానికి నోటిఫికేషన్ జారీ


హైదరాబాద్ సిటీ, జూన్ 25 (ఆంధ్రజ్యోతి): బోధనా సిబ్బంది కొరతతో ఇక్కట్లు పడుతున్న జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీలకు తాత్కాలికంగా ఊరట లభించనుంది. వర్సిటీ పరిధిలోని ఖమ్మం(పాలేరు), మహబూబాబాద్, జగిత్యాల, మంథని, సుల్తాన్‌పూర్ లలో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. జేఎన్‌టీయూకు ఉన్న బ్రాండ్‌తో విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నప్పటికీ, గత కొన్నేళ్లుగా సిబ్బంది నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడంతో బోధన ప్రశ్నార్థకంగా మారింది. మరో నెలరోజుల్లో కొత్తగా బీటెక్, బీఫార్మసీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు రానుండడంతో కళాశాలల నిర్వహణ ప్రిన్సిపాళ్లకు కత్తి మీద సాములా మారింది. ఈ క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన 67 పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన ఫ్యాకల్టీని భర్తీ చేయాలని వర్సిటీ నిర్ణయించింది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29లోగా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వయంగా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.

సాక్షి హైదరాబాద్ । శుక్రవారం । జూన్ । 26 । 2026

# ఫీజు వసూళ్లపై కాలేజీలకు ఊరట

**జీఓ 9లో అభ్యంతరకర నిబంధనలను నిలిపివేసిన హైకోర్టు ● బకాయిల చెల్లింపుపై స్పష్టత ఇవ్వకపోవడంతో మధ్యంతర ఉత్తర్వులు**

- 30వ తేదీన ఏజీ హాజరై వివరాలు తెలియజేస్తారన్న స్పెషల్ జీపీ
- అప్పటివరకు జీఓలోని 4 పేరాలు నిలిపేయాలన్న పిటిషనర్ల న్యాయవాదులు
- సమ్మతించిన న్యాయమూర్తి జస్టిస్ శ్రీదేవి.. 4 పేరాలను 30 వరకు నిలిపివేత
- తమ ఇబ్బందులను తెలియజేస్తూ పలువురు విద్యార్థుల ఇంప్లీడ్ పిటిషన్




సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు కళాశాలలకు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫీజు వసూలు, రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం ఈ నెల తొలివారంలో జారీ చేసిన జీఓ నంబర్ 9లోని నాలుగు మార్గదర్శకాలపై మధ్యంతర స్టే విధించింది. వచ్చే మంగళవారం (30వ తేదీ) వరకు మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. బకాయిల చెల్లింపు, కొత్త ఫీజులకు బడ్జెట్‌లో ఎంత కేటాయించారని, బడ్జెట్ సెషన్ కూడా ముగిసినట్టుంది కదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పెండింగ్ బకాయిల చెల్లింపుపై స్పష్టత వచ్చిందా అని స్పెషల్ జీపీని అడిగింది. ప్రస్తుతం తను ఎలాంటి వాదనలు వినిపించలేనని, అడ్వొకేట్ జనరల్ హాజరై వాదనలు వినిపిస్తారని, మంగళవారం వరకు సమయం ఇవ్వాలని ఆయన కోరారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్యం శ్రీరామ్, న్యాయవాది తరణ్ జీ రెడ్డి జోక్యం చేసుకొని.. అప్పటివరకు జీఓ 9లోని ఫీజులకు సంబంధించిన పేరా 5.2(ఈ), 10.2, 10.4, 12.1(ఏ)లను సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి న్యాయమూర్తి సమ్మతిస్తూ విచారణ వాయిదా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 29న జారీ చేసిన జీఓ 7లోని ఓ క్లాజ్‌ను సవాల్ చేస్తూ పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవాలని న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులకు ఈ క్లాజ్ విరుద్ధమని పేర్కొన్నాయి. ఈ క్లాజ్ ప్రకారం ప్రవేశ సమయంలో ట్యూషన్ ఫీజు సహా ఇతర ఫీజుల కోసం విద్యార్థులను కాలేజీలు ఒత్తిడి చేయడానికి వీలులేదు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది.

## అన్ని అంశాలపై ఏజీ స్పష్టత ఇస్తారు..

ప్రభుత్వం తరఫున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఆగస్టు 15న కొంతమేర చెల్లింపులు చేస్తామని జీఓ ఉందన్నారు. అడ్మిషన్లన్నీ పూర్తయి, అప్లికేషన్లు పంపే వరకు ఆగస్టు 1 వస్తుందని, పదిహేను రోజుల్లో ఫీజులు విడుదల చేస్తామని ఉత్తర్వులో చెప్పారన్నారు. ఈ పిటిషన్లలో అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి హాజరై వాదనలు వినిపిస్తారని, అన్ని అంశాలపై స్పష్టత ఇస్తారని చెప్పారు. ప్రస్తుతం తాను ఎలాంటి వాదనలు వినిపించలేనన్నారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు సుబ్రహ్మణ్యం శ్రీరామ్, తరణ్ జీ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఏజీ హాజరయ్యే వరకు జీఓ 9లోని అభ్యంతరకర నిబంధనలపై సస్పెన్షన్ విధించాలన్నారు. ఆగస్టు 15 లోపు బకాయిలు చెల్లిస్తే పిటిషన్ల ఉపసంహరణపై ఆలోచిస్తామన్నారు. మరోవైపు విద్యార్థులు తమ ఇబ్బందులను తెలియజేస్తూ ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. కళాశాలలు, ప్రభుత్వానికి మధ్య తాము నలిగిపోతున్నామన్నారు. వారి తరఫు న్యాయవాదు లు వాదిస్తూ.. 2, 3, 4 సంవత్సరాల విద్యార్థులను ఫీజు చెల్లించాలని కాలేజీలు ఒత్తిడి చేస్తున్నాయన్నారు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తుందంటేనే వారు కాలేజీల్లో చేరారని, ఇప్పుడు ఇలా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. చాలా మంది పేద విద్యార్థులున్నారని, తొలి ఏడాది విద్యార్థులకే ఫీజు చెల్లింపు ఉత్తర్వులు అమలు చేసేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశా రు. వాదనలు విన్న న్యాయమూర్తి.. మంగళవారం అందరి వాదనలు విని నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటివరకు నాలుగు పేరాలపై మధ్యంతర సస్పెన్షన్ విధించారు.

### ఆ నాలుగు మార్గదర్శకాలు ఇవే..

**5.2(ఈ): మెరిట్ ఆధారంగా పారదర్శక అడ్మిషన్లు**

అర్హత కలిగిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా, పూర్తి పారదర్శక విధానంలో కన్వీనర్ కోటా సీట్ల ద్వారా ప్రవేశాలు కల్పించాలి. విద్యార్థులకు మంజూరయ్యే స్కాలర్‌షిప్ మొత్తాన్ని వారి ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన తర్వాత, అదే మొత్తంతో ట్యూషన్ ఫీజుతోపాటు ఇతర ఫీజులను ఆయా విద్యాసంస్థలకు చెల్లించాలి. ఆగస్టు 15, డిసెంబర్ 30, ఫిబ్రవరి 28.. ఇలా నిర్దేశించిన గడువుల ప్రకారం ఈ ఫీజుల చెల్లింపులు పూర్తి చేయాలి.

**10.2: 7 రోజుల్లో ఫీజు చెల్లింపు..**

డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో విద్యార్థులకు ప్రభుత్వం జమ చేస్తుంది. ఆ తర్వాత 7 పనిదినాల్లోపు ఆయా విద్యాసంస్థలకు ఫీజులు చెల్లించాలి. నిర్ణీత గడువులో చెల్లింపులు పూర్తి చేయడం విద్యార్థుల బాధ్యత.

**10.4: ఫీజు చెల్లింపు హామీతోనే అడ్మిషన్..**

అర్హత కలిగిన విద్యార్థులకు విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పించేటప్పుడు ఈ జీఓలోని మార్గదర్శకాల ప్రకారం ఫీజుల చెల్లింపు జరిగేలా నిర్ధారించుకోవాలి. స్కాలర్‌షిప్ ఆధారంగా ఫీజు చెల్లింపు జరుగుతుందనే ప్రాతిపదికపైనే కాలేజీలు విద్యార్థుల అడ్మిషన్లు మంజూరు చేయాలి.

**12.1(ఏ): డీబీటీ విధానం తప్పనిసరి..**

ప్రతీ విద్యాసంస్థ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి. అర్హత ఉన్న విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే సమయంలో ట్యూషన్, హాస్టల్ ఫీజును కూడా విద్యార్థులే తమ ఖాతాల్లో జమయ్యే స్కాలర్‌షిప్ మొత్తంతో విద్యాసంస్థలకు చెల్లించే విధానాన్ని గౌరవించాలి.

నవతెలంగాణ
శుక్రవారం 26 జూన్ 2026

# దోస్త్ మూడో దశలో 93,516 మంది సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దోస్త్ మూడో దశలో 93,516 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కామర్స్ లో 37,510, ఫిజికల్ సైన్సెస్ లో 21,942 మంది, లైఫ్ సైన్సెస్ లో 16,751 మంది, ఆర్ట్స్ లో 17,245 మంది, ఇతరులు 68 మంది ఉన్నారు. అభ్యర్థులు వాట్సప్ ద్వారా కేటాయించిన సీట్ల వివరాలను తెలుసుకోవచ్చు. సీటు పొందిన అభ్యర్థులు అవసరాన్ని బట్టి దోస్త్ లాగిన్ లో రూ.500 లేదా రూ.1,000 చెల్లించి ఈ నెల 26 నుంచి జూలై 2 వరకు ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి తమ సీటును రిజర్వ్ చేసుకోవాలని సూచించారు. పేజ్ 2లో వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీటు పొంది ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థి మూడో దశలో సవరించిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా మరో సీటు పొందితే, ఆ సీటును కూడా ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా రిజర్వ్ చేసుకోవాలి. మూడు దశల్లో ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులందరికి వారి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా సందేశం పంపబడుతుంది. మూడు దశల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులందరూ ఈ నెల 27 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు సంబంధిత కళాశాలకు హాజరై తమ ప్రవేశాన్ని ధృవీకరించుకోవాలి. రిపోర్ట్ చేయడంలో విఫలమైతే కేటాయించిన సీటును కోల్పోతారని వారు తెలిపారు.

**లాసెట్, పీజీఎల్ సెట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల**

టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ -2026 అడ్మిషన్స్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు గురువారం సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 26న (నేడు) నోటిఫికేషన్ విడుదల కానుంది. టీజీ లాసెట్ కు సంబంధించి ఆన్ లైన్ నమోదు వెరిఫికేషన్ ప్రక్రియ జూలై 5న, టీజీ పీజీఎల్ సెట్ కు జూలై 27న ప్రారంభం కానుంది. మరిన్ని వివరాల కోసం https;//lawcetad-m.tgche.ac.in చూడొచ్చు.

**ఎస్సెస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షఫలితాలు విడుదల**

**82.61 శాతం ఉత్తీర్ణత**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సెస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం హైదరాబాద్ లోని పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయంలో ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కె.లింగయ్య తదితర అధికారులు ఫలితాలను విడుదల చేశారు. 27,857 మంది పరీక్షలు రాయగా 23.013 మంది ఉత్తీర్ములయ్యారు. 17,568 మంది బాలురు పరీక్ష రాయగా, 14,281 (81.29 శాతం), 10,289 మంది బాలికలు పరీక్ష రాయగా 8,732 మంది (84.87 శాతం) ఉత్తీర్ణులయ్యారు. జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు జిల్లాలు వంద శాతం ఫలితం సాధించగా, వికారాబాద్ జిల్లా 44.43 శాతంతో చివరి స్థానంలో నిలిచింది.

# అప్లికేషన్ ఫీజు రూపంలో దోపిడీ

- నివారణకు చర్యలు తీసుకోండి
- ఉన్నత విద్యా మండలికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య కోటా ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియలో అప్లికేషన్ ఫీజు రూపంలో జరగుతున్న దోపిడీ నివారణకు చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లో ఆ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నాయకులు ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలను అతిక్రమించి పబ్లిక్ కోటా సీట్లను భర్తీ చేస్తున్నాయని వారు తెలిపారు. యాజమాన్య కోటా సీట్ల ధరలను ఇష్టానుసారంగా పెంచుతూ సంస్థాగత ప్రాస్పెక్టస్/డైరెక్షన్ ఫారమ్‌ల ధరను రూ. 2,000 నుంచి రూ. 5,000/- మధ్య నిర్ణయించడంతో సహా, అక్రమంగా వేల రూపాయలు వసూలు చేస్తున్నారని వారు వాపోయారు. దీంతో మెరిట్ ఆధారంగా సీటు కోరుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీల విద్యార్థులపై అన్యాయమైన ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. వెంటనే జోక్యం చేసుకుని ఎప్ సెట్ -2026 మేనేజ్‌మెంట్ కోటా దరఖాస్తు ఫీజులను నియంత్రించాలని, మేనేజ్‌మెంట్ కోటా దరఖాస్తుల అనధికారిక విక్రయాన్ని నిలిపివేయాలనీ, మేనేజ్‌మెంట్ కోటా నిబంధనలను ఉల్లంఘిస్తున్న సంస్థలపై జరిమానా విధించాలనీ వారు డిమాండ్ చేశారు.

మన తెలంగాణ
శుక్రవారం 26, జూన్ 2026

# ఆగస్టు 15లోగా ఫీజుల చెల్లింపు

• హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం • జీఓ 9లోని కొన్ని నిబంధనలపై 30వరకు స్టే ఇచ్చిన న్యాయస్థానం

మన తెలంగాణ/హైదరాబాద్: హైకోర్టులో ప్రయివేట్ కళాశాలల కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 9లోని కొన్ని మార్గదర్శకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నెల 30 వరకు ఈ మార్గదర్శకాలు కొనసాగుతాయని ఉత్వర్తులు జారీ చేసింది. గురువారం విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ శ్రీదేవి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన కోట్ల రూపాయల బకాయిలు నిలిచిపోవడం వల్ల కాలేజీల మనుగడ సాగడం కష్టంగా మారిందని, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి జీతాలు చెల్లించడం కూడా యాజమాన్యాలకు భారం అవుతోందని అభిప్రాయపడింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు విడుదల చేయలేదని ప్రభుత్వాన్ని హైకోర్టు ధర్మాసనం అడిగింది. పెండింగ్ బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని విడుదల అవుతాయని ప్రభుత్వ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు. దీనిపై ప్రయివేటు కళాశాలల తరపు న్యాయవాది స్పందిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బకాయిలు చెల్లిస్తే దాఖలైన పిటిషన్లను ఆ రోజే ఉపసంహరించుకుంటామని కోర్టుకు తెలిపారు. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని విద్యార్థుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 సంవత్సరాల విద్యార్థులు నష్టపోకుండా చూడాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. తదుపరి విచారణలో అడ్వకేట్ జనరల్ పూర్తి స్థాయి వాదనలు వినిపిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనల విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది.

# దోస్త్ ఫేజ్-3 సీట్ల కేటాయింపు పూర్తి

## 93,516 సీట్లు భర్తీ

మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సేవలు (దోస్త్) 2026–27 విద్యాసంవత్సరానికిగాను మూడో దశ సీట్ల కేటాయింపు ప్ర క్రియ పూర్తి అయింది. ఆ వివరాలను ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ క న్వీనర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశఆఖ కమీషనర్ దేవసేన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మూడవ దశలో మొత్తం 93,516 మంది సీట్లు కేటాయించగా, ఇందులో 65,466 మంది తమ మొదటి ప్రాధాన్యత ద్వారా, 28,050 మంది రెండో ప్రాధాన్యత ద్వారా సీట్లు పొందినట్లు తె లిపారు. కాగా తక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 13,768 మంది అ భ్యర్థులకు సీట్లు కేటాయించలేదని పేర్కొన్నారు. దోస్త్ ఫేజు 3 లో మొత్తం 90,652 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వీరిలో 86,017 మంది ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా ఒటిపి సహాయంతో న మోదు చేసుకోగా, 4,291 మంది దోస్త్ యాప్ ద్వారా, 344 మంది మీ సేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానంలో నమోదు చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఫ్యాకల్టీ వారీగా కామర్స్ విభాగంలో అత్యధికంగా 37,510 సీట్లు, ఫిజికల్ సైన్సెస్‌లో 21,942, లైఫ్ సైన్సెస్ లో 16,751, ఆర్ట్స్‌లో 17,245 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఫేజ్ 3లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి జూలై 2 వరకు ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసి తమ సీటును రిజర్వ్ చేసుకోవాలని, ఫేజ్ 1, 2లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి జూలై 4 మధ్య సంబంధిత కళాశాలలో హాజరై తమ సీటు నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుందని, నిర్ణీత గడువులోగా రిపోర్ట్ చేయనిపక్షంలో వారికి కేటాయించిన సీట్లు రద్దు అవుతాయన్నారు.

నమస్తే తెలంగాణ

# 'ఫీజు'లపై సర్కార్‌కు ఎదురుదెబ్బ

## రీయింబర్స్‌మెంట్ రూల్స్ నిలిపివేసిన హైకోర్టు

**ఇంజినీరింగ్ ఫీజుల వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు**

**జీవో-9లోని 4 నిబంధనల అమలు నిలిపివేత**

**ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు తాత్కాలిక ఊరట**

**బకాయిలు ఎప్పుడిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ధర్మాసనం**

**అడ్వొకేట్ జనరల్ వాదిస్తారని చెప్పిన ప్రభుత్వ న్యాయవాది**



హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల వసూళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన జీవో-9లోని నాలుగు కీలక మార్గదర్శకాల అమలును నిలిపివేస్తూ హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ నెల 30 వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టంచేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం, కొత్త విద్యా సంవత్సరంలో ఫీజుల వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను సవాలు చేస్తూ పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం

11వ పేజీలో

'ఫీజు'లపై సర్కార్‌కు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి...

ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇచ్చిందని ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిల చెల్లింపుతోపాటు కొత్త విద్యాసంవత్సరానికి ఎంతమేరకు నిధులను కేటాయింపులు చేశారని ప్రభుత్వాన్ని నిలదీసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని ప్రశ్నించింది. ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ఎస్ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఈ వ్యవహారంలో అడ్వొకేట్ జనరల్ స్వయంగా హాజరై పూర్తిస్థాయి వాదనలు వినిపిస్తారని, ఈ నెల 30 వరకు గడువు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆగస్టు మధ్య నాటికి తొలి విడత ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు ప్రారంభమవుతాయని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యే సమయానికి నిధుల విడుదల ఉంటుందని చెప్పారు. దీనిపై పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు సుబ్రహ్మణ్యం శ్రీరామ్, తరణ్‌జీరెడ్డి వాదనలు వినిపిస్తూ జీవో- 9లోని పేరా 5.2(ఈ), 10.2, 10.4, 12.1(ఏ) నిబంధనలు గతంలో హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, వారు ఏడు రోజుల్లోపు కళాశాలలకు చెల్లించాలనే విధానం, ఆ విధానాన్ని తప్పనిసరిగా అంగీకరించాలనే షరతులు ప్రస్తుత అడ్మిషన్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వాదించారు. ఈ నిబంధనల కారణంగా విద్యాసంస్థల ఆర్థిక నిర్వహణ దెబ్బతింటున్నదని, ప్రవేశాల ప్రక్రియలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ఆగస్టు 15లోపు పెండింగ్ బకాయిలన్నీ చెల్లిస్తే పిటిషన్ల ఉపసంహరణపై కూడా ఆలోచిస్తామని తెలిపారు. ఇదే సమయంలో కొందరు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేసి తమ ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తుందని చెప్పడంతో తాము కళాశాలల్లో చేరామని, ఇప్పుడు కళాశాలలు ఫీజులు చెల్లిస్తేనే తరగతులకు అనుమతిస్తామని ఒత్తిడి చేస్తున్నాయని కోర్టుకు విన్నవించారు. ముఖ్యంగా 2, 3, 4వ సంవత్సరం చదువుకొంటున్న విద్యార్థుల నుంచి ఫీజుల కోసం ఒత్తిడి పెరుగుతున్నదని చెప్పారు. ప్రభుత్వం-కళాశాలల మధ్య నెలకొన్న వివాదంలో తాము నష్టపోతున్నామని వాపోయారు. పేద విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రక్షణ కల్పించాలని కోరారు. అన్ని పక్షాల వాదనల తర్వాత హైకోర్టు.. ప్రభుత్వం తరచూ గడువు కోరుతున్న నేపథ్యంలో ఈ నెల 30న అడ్వొకేట్ జనరల్ పూర్తిస్థాయి వాదనలు వినిపించే వరకు జీవో-9లోని గత మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్న నాలుగు నిబంధనల అమలును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. తదుపరి విచారణను ఈ నెల 30కు వాయిదా వేసింది.

### స్టే విధించిన నాలుగు నిబంధనలు

హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసిన జీవో- 9లోని నిబంధనల్లోని పేరా 5.2 (ఈ) ప్రకారం.. ప్రభుత్వం స్కాలర్‌షిప్ మొత్తాన్ని విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. పేరా 10.2 ప్రకారం.. విద్యార్థులు ఏడు పని దినాల్లోపు కళాశాలలకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. పేరా 10.4 ప్రకారం.. కళాశాలలు అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. పేరా 12.1(ఏ) ప్రకారం ప్రతి విద్యాసంస్థ డీబీటీ విధానాన్ని తప్పనిసరిగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ నాలుగు నిబంధనల అమలుపైనే హైకోర్టు జూన్ 30 వరకు మధ్యంతర నిలుపుదల ఉత్తర్వులు జారీ చేసింది.

# దోస్త్ మూడో దశ సీట్ల కేటాయింపు

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్-2026 మూడో విడత సీట్ల కేటాయింపును రాష్ట్ర ఉన్నత విద్యామండలి గురువారం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 93,516 మందికి సీట్లు కేటాయించారు. విద్యార్థులు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు పంపిన ఎస్ఎంఎస్ ద్వారా అభ్యర్థి లాగిన్‌తో వాట్సాప్ ద్వారా సీట్ల కేటాయింపు వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు శుక్రవారం నుంచి వచ్చే నెల 2 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వ్ చేసుకోవాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసినవారు శనివారం నుంచి జూలై 4 వరకు కళాశాలలకు హాజరై సీసీ ఓటీపీని సమర్పించి ప్రవేశాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు.

## జూలై 8 నుంచి సీపీగెట్

హనుమకొండ రస్తా, జూన్ 26 : తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ సీపీజీఈటీ-2026 షెడ్యూల్‌ను కన్వీనర్ ఆచార రాజేందర్ కట్ల శుక్రవారం విడుదలచేశారు. జూలై 8 నుంచి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రతిరోజూ మూడు సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. పరీక్షల తేదీలు, సెషన్ల వారీ షెడ్యూల్ తదితర వివరాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్ సైట్ www.kakatiya.ac.inలో పరిశీలించాలని సూచించారు.

గురువారం । 25 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## జూలై 2 నుంచి టీజీ పీజీఈ సెట్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్, ఎం ఫార్మసీ, ఫార్మా డి కోర్సుల్లో ప్రవేశానికి జూలై 2 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. కాగా కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. జూలై 2 నుంచి 9 వరకూ ఎంఈ, ఎంఆర్క్, ఎంటెక్ కోర్సులకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌కు అవకాశం ఇస్తారు. అలాగే 13 నుంచి 15 వరకూ వెబ్ ఆప్షన్లు ఇవ్వొచ్చు. 19న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఎం ఫార్మసీ, ఫార్మా డీకి జూలై 29 నుంచి 31 వరకూ స్లాట్ బుకింగ్, ఆగస్టు 4 నుంచి వెబ్ ఆప్షన్లు, ఇదే నెల 10న సీట్ల కేటాయింపు ఉంటుంది.

# జేఎన్‌టీయూలో విద్యార్థులపై నిఘా

- విద్యార్థి సంఘాల కదలికలపై ఆరా
- ప్రత్యేక బృందం ఏర్పాటు ఆలోచన
- ఆందోళనల చరిత్ర ఉంటే చర్యలు
- కొత్త రిజిస్ట్రార్‌కు బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) క్యాంపస్ విద్యార్థులపై ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్ణయించారు. వైస్ చాన్స్‌లర్ స్థాయిలో ఓ బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన రిజిస్ట్రార్ దీనికి నేతృత్వం వహించాలని వీసీ ఆదేశించినట్లు సమాచారం.

**అణచివేత ఆలోచన**

విద్యార్థి సంఘాలకు ఉన్నతాధికారులకు కొంతకాలంగా పొసగడం లేదు. వీసీ చాంబర్ వద్ద ఆందోళనకు దిగడం పరిపాటైంది. వీసీకి అనుయాయులుగా ఉంటున్న కొందరు ప్రైవేటు కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చే విషయంలో లాబీయింగ్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై విద్యార్థి సంఘాల నేతలు ఇటీవల వీసీ చాంబర్ వద్ద ఆందోళన చేశారు. ఈ మొత్తం సమాచారం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరింది. ఈ నేపథ్యంలో యూనివర్శిటీలో ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్నదెవరు, పాల్గొంటున్నదెవరు? అనే వివరాలపై వీసీ దృష్టి పెట్టినట్టు. ఈ చర్యలను ఉక్కుపాదంతో అణిచివేయాలని కొత్తగా వచ్చిన రిజిస్ట్రార్‌కు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. విద్యార్థులపై నిఘా, కదలికలను ఆరా తీయాలనే నిర్ణయాన్ని జేఎన్‌టీయూహెచ్ విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# TG PGECET 2026 admissions counselling schedule announced

## TELANGANA COUNCIL OF HIGHER EDUCATION FINALISES REGISTRATION DATES AND WEB OPTIONS TIMELINE FOR POSTGRADUATE PROFESSIONAL COURSES

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana PGECET-2026 Admission Committee, chaired by V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education, has finalised the schedule for admissions into M.E., M.Tech., M.Arch., M.Pharm., and Pharm.D (P.B.) programmes for the academic year 2026–2027. The official notification released on Wednesday said the TG PGEC / TG PGECET-2026 Admissions Counselling notification will be released on Thursday, June 25 with detailed updates available on the official portal.

As per the schedule, online registration and certificate verification for M.E., M.Tech., and M.Arch. programmes will be held from July 2 to July 9, 2026. Special category certificate verification for NCC, CAP, PH, and Sports is scheduled for July 7 to July 9, 2026, at the Directorate of Admissions, Osmania University, Hyderabad. The verified list of eligible candidates will be displayed on July 12, 2026, followed by Phase I web options from July 13 to July 15, 2026. Editing of web options will be allowed on July 16, 2026, with the provisional list of selected candidates published on July 19, 2026. Students must report to their allotted colleges between July 20 and July 24, 2026, for physical certificate verification and tuition fee payment.




For M.Pharm. and Pharm.D (P.B.) programmes, online registration will take place from July 26 to July 31, 2026, with special category verification scheduled from July 29 to July 31, 2026. The verified list will be displayed on August 3, 2026, and Phase I web options will be exercised from August 4 to August 6, 2026. Web option editing is permitted on August 7, 2026, while the provisional list of selected candidates will be published on August 10, 2026. Students must report to their respective colleges between August 11 and August 14, 2026, to secure admissions.

## జులై 2 నుంచి ఎంటెక్, ఎంఆర్క్ ప్రవేశాల కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: పీజీఈసెట్‌లో అర్హత పొందిన అభ్యర్థులు ఎంటెక్, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి జులై 2వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు పీజీఈసెట్ ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి బుధవారం షెడ్యూల్ జారీ చేశారు. జులై 2 నుంచి 9వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. 13-15వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. 19న తొలి విడత సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందినవారు జులై 20-24వ తేదీ వరకు నిజధ్రువీకరణ పత్రాల పరిశీలనకు, ఫీజు చెల్లించేందుకు ఆయా కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాలి. ఇక బీఫార్మసీ, ఫార్మా డి కోర్సుల్లో ప్రవేశానికి జులై 26-31వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఆగస్టు 4-6వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవాలి. 10న సీట్లు కేటాయిస్తారు.

## ఫీజు బకాయిలెప్పుడు చెల్లిస్తారో స్పష్టతివ్వండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద చెల్లించాల్సిన బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో స్పష్టతివ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బకాయిలు రూ.కోట్లలో ఉంటే కాలేజీల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించింది. ప్రభుత్వం చెల్లించకుండా, విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవద్దంటే ప్రస్తుత అడ్మిషన్‌లు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపునకు సంబంధించి పలు కాలేజీలు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ప్రభుత్వం రకరకాల జీవోలు జారీ చేసిందని, అంతేగాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే జమచేస్తామని చెప్పిందని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రీయింబర్స్‌మెంట్‌లో కేంద్రం వాటా కూడా ఉందని, అయితే ఆ నిధులను చెల్లించకుండా ముందుగా రాష్ట్ర ప్రభుత్వ వాటాను చెల్లించాలని అడుగుతోందన్నారు. తరువాత తమ వాటా విడుదల చేస్తామంటోందని, దీంతో మొత్తం బకాయిలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయడానికి రెండు వారాల గడువు కావాలని కోరారు. అంతగడువు ఇవ్వలేమని నిర్దిష్ట తేదీ చెప్పాలని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేశారు.

ఈనాడు

గురువారం జూన్ 25, 2026

# కౌన్సెలింగ్‌లో బీటెక్ సీట్లు 89,252

- యూనివర్సిటీ కళాశాలల్లో 6,046 మాత్రమే..
- నేటి నుంచి ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్లు




ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో ఈడబ్ల్యూఎస్ కోటా కలుపుకొని ఈ సారి 89,252 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురువారం నుంచి జులై 1వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ క్రమంలో కళాశాలలు, సీట్లు, కోర్సుల వివరాలను ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన బుధవారం వెల్లడించారు. ఈ సారి తొలి విడతకు మొత్తం 175 కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 81,620 సీట్లు ఉన్నాయని, వాటికి ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు 7,632 కలిపితే. మొత్తం 89,252 సీట్లు కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయని ఆమె వివరించారు.

## మొత్తం బీటెక్ సీట్లు 1,21,639

కన్వీనర్, ఈడబ్ల్యూఎస్, యాజమాన్య కోటా సీట్లు కలుపుకొని తొలి విడత నాటికి రాష్ట్రంలో బీటెక్ సీట్లు 1,21,639 ఉన్నాయి. కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను

...మిగతా 3లో

# కౌన్సెలింగ్‌లో బీటెక్ సీట్లు 89,252

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాది వరకు ప్రత్యేకంగా చూపిన అధికారులు.. ఈ సారి జేఎన్‌టీయూహెచ్‌లో కలిపి చూపారు. గత ఏడాది చివరి విడత నాటికి 178 కళాశాలలుండగా.. ఈ సారి వాటి సంఖ్య 175కు తగ్గింది. వాటిల్లో 22 వర్సిటీ కళాశాలలు, 2 ప్రైవేట్ వర్సిటీలు, 151 ప్రైవేట్. అనుబంధ కళాశాలలున్నాయి. చివరి విడత నాటికి కళాశాలలతో పాటు సీట్ల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత ఏడాది మొదటి విడతలో మొత్తం సీట్లు 83,054 మాత్రమే ఉండగా.. చివరి విడత నాటికి ఆ సంఖ్య 91,645కు పెరిగింది.

## తొలి 100 ర్యాంకర్లలో ఐదుగురే...

ఎప్‌సెట్‌లో టాప్ ర్యాంకర్లలో రాష్ట్రంలో చేరే వారు చాలా తక్కువగా ఉంటున్నారు. వారికి ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్లు వస్తుండటంతో ఆయా విద్యాసంస్థల్లోనే ప్రవేశాలు పొందుతుంటారు. ఈ సారి 1-100 ర్యాంకర్లలో ఐదుగురు మాత్రమే కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు స్లాట్ బుక్ చేసుకున్నారు. ఇక 101-500 వరకు 42 మంది, 501-1,000 వరకు 135 మంది స్లాట్ బుక్ చేసుకున్నట్లు శ్రీదేవసేన తెలిపారు. అంటే 1-1000 ర్యాంకర్లలో 182 మందే రాష్ట్రంలో చేరేందుకు ముందుకొచ్చారు. చివరికి వారిలో కూడా కనీసం 20 మంది చేరకపోవచ్చని అంచనా వేస్తున్నారు.

## 29 నుంచి ఇంజినీరింగ్ యాజమాన్య కోటా సీట్ల భర్తీ

రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో యాజమాన్య కోటా(బి కేటగిరీ) కింద 30% బీటెక్ సీట్ల భర్తీ ప్రక్రియ ఈ నెల 29వ తేదీ నుంచి చేపట్టవచ్చు.. నోటిఫికేషన్ జారీ నుంచి దరఖాస్తుల స్వీకరణకు కనీసం ఏడు పనిదినాల గడువు ఇవ్వాలి.. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం మార్గదర్శకాలు, షెడ్యూల్ జారీ చేసింది. నిబంధనల ప్రకారం యాజమాన్య కోటాకు సైతం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజునే వసూలు చేయాలి. కొన్ని కళాశాలలు యాజమాన్య కోటాలో సగం సీట్లను ఎన్ఆర్ఐ కోటా కింద భర్తీ చేస్తాయి. అందుకు ఏఐసీటీఈ నుంచి అనుమతులు తెచ్చుకుంటాయి. యాజమాన్య కోటా సీట్లను తొలుత జేఈఈ మెయిన్ ర్యాంకుల మెరిట్‌తో, ఆ తర్వాత ఎప్‌సెట్ ర్యాంకులు, చివరగా ఇంటర్ మార్కుల మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి.

### ఇదీ షెడ్యూల్..

| | |
|---|---|
| • నోటిఫికేషన్ జారీ | : ఈ నెల 29వ తేదీ నుంచి.. |
| • దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు | : జులై 15వ తేదీ |
| • ప్రవేశాల ముగింపు | : జులై 28వ తేదీ |
| • విద్యామండలికి జాబితా పంపే గడువు | : జులై 29 (అలస్య రుసుం లేకుండా) |

### వర్సిటీ కళాశాలలు.. సీట్లు ఇలా..

| వర్సిటీ | కళాశాలల సంఖ్య | సీట్లు |
|---|---|---|
| ఓయూ | 2 | 630 |
| జేఎన్‌టీయూహెచ్ | 9 | 3,150 |
| కాకతీయ | 2 | 780 |
| మహాత్మాగాంధీ | 1 | 293 |
| ఆర్కిటెక్చర్ వర్సిటీ | 1 | 160 |
| జయశంకర్ అగ్రి | 2 | 45 |
| వెటర్నరీ వర్సిటీ | 1 | 28 |
| పాలమూరు | 1 | 180 |
| శాతవాహన | 1 | 240 |
| ఎర్త్ సైన్స్ వర్సిటీ | 1 | 300 |
| తెలంగాణ వర్సిటీ | 1 | 240 |
| మొత్తం | 22 | 6,046 |

(★ ఈ సీట్లకు అదనంగా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా కలుస్తుంది)

### కన్వీనర్ కోటాలో ముఖ్యమైన బ్రాంచీల వారీగా సీట్లు..

| బ్రాంచీ | మొత్తం సీట్లు |
|---|---|
| సీఎస్ఈ | 27,431 |
| ఐటీ | 3,786 |
| సీఎస్ఈ(ఏఐ-ఎంఎల్) | 13,537 |
| సీఎస్ఈ(డేటా సైన్స్) | 7,479 |
| సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ) | 1,691 |
| ఏఐ అండ్ డేటా సైన్స్ | 1,130 |
| ఏఐ అండ్ ఎంఎల్ | 1,190 |
| ఈసీఈ | 10,851 |
| ఈఈఈ | 4,465 |
| సివిల్ | 3,339 |
| మెకానికల్ | 3,078 |

(★ ఆయా సీట్లకు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు అదనం. మైనారిటీ కళాశాలల్లో ఆ కోటా ఉండదు)

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
25.06.2026
www.v6velugu.com

# మీరు డబ్బులు ఇవ్వరు.. ఫీజులు వసూలు చేయొద్దంటే ఎట్లా?

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు**



**హైదరాబాద్, వెలుగు:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పటికి చెల్లిస్తారో స్పష్టంగా చెప్పాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయిన పరిస్థితిలో ఇంజినీరింగ్ కాలేజీలు ఎలా నడుస్తాయని ప్రశ్నించింది. ప్రభుత్వం ఒకవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేయకుండా, మరోవైపు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొద్దని చెబితే ప్రస్తుత అడ్మిషన్ల ప్రక్రియ ఎలా సాగుతుందని కోర్టు నిలదీసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పాటు విద్యార్థులపై ఒత్తిడి తేవొద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం విచారణ చేపట్టారు. కాలేజీల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, గతంలో తీసుకొచ్చిన జీవోను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం మళ్లీ కొత్త జీవో జారీ చేసిందని తెలిపారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ తరఫు న్యాయవాది రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, రీయింబర్స్‌మెంట్‌లో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉందన్నారు. అయితే కేంద్రం తన వాటా విడుదల చేయకుండా ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించాలని కోరుతోందని వివరించారు. దీంతో మొత్తం భారం రాష్ట్ర ప్రభుత్వంపైనే పడుతోందని చెప్పారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు రెండు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. అయితే అంత సమయం ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. బకాయిలు ఎప్పటికి చెల్లిస్తారో నిర్దిష్ట తేదీ చెప్పాలని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# జులై 2 నుంచి ఎంఈ, ఎంటెక్ రిజిస్ట్రేషన్లు

- **పీజీఈసెట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ షెడ్యూల్ రిలీజ్**
- **జులై 26 నుంచి ఎంఫార్మసీ కౌన్సెలింగ్ ప్రారంభం**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రైవేట్ కాలేజీల్లో ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్, ఎంఫార్మసీ, ఫార్మ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యాశాఖ షెడ్యూల్ ఖరారు చేసింది. పీజీఈసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ చేశారు. కోర్సుల వారీగా కౌన్సెలింగ్ తేదీలను వేర్వేరుగా ప్రకటించారు. ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ అభ్యర్థులకు జులై 2 నుంచి 9 వరకు రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్ల అప్‌లోడ్ ప్రక్రియ కొనసాగనుంది. స్పెషల్ కేటగిరీ అభ్యర్థులకు ఓయూలో జులై 8,9 తేదీల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరగనుంది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జులై 13 నుంచి 15 వరకూ కొనసాగనుండగా, జులై 19న సీట్లను అలాట్‌మెంట్ చేయనున్నారు. మరోపక్క, ఎంఫార్మసీ, ఫార్మ్‌డీ అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ జులై 26 నుంచి 31 వరకు ఉంటుంది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఆగస్టు 4 నుంచి 6 వరకు కొనసాగనుండగా, ఆగస్టు 10న సీట్లు అలాట్‌మెంట్ చేయనున్నారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు https://pgecetadm.tgche.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని కన్వీనర్ సూచించారు.

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
25.06.2026
www.v6velugu.com

# ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీకి షెడ్యూల్ రిలీజ్

## ఈనెల 29 నుంచి కాలేజీల నోటిఫికేషన్లు.. జులై 15 వరకు అప్లికేషన్లు

- **30% మేనేజ్‌మెంట్, 15% ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీకి చర్యలు**
- **బీ- కేటగిరీ అడ్మిషన్ల గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన టీజీసీహెచ్ఈ**
- **అందుబాటులో 32,387 మేనేజ్‌మెంట్ కోటా సీట్లు**

**మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఇలా**

- **రెండు ప్రైవేట్ వర్సిటీల్లో 540 సీట్లు**
- **151 ప్రైవేట్ కాలేజీల్లో 31,847**

**మొత్తం 32,387 సీట్లు**
**(వీటికి ఎన్ఆర్ఐ కోటా 15% సీట్లు అదనం)**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ మైనారిటీ, నాన్‌మైనారిటీ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా (బీ కేటగిరీ) సీట్ల భర్తీకి షెడ్యూల్ ఖరారైంది. 30 శాతం మేనేజ్‌మెంట్ కోటా సీట్లతోపాటు 15 శాతం సూపర్ న్యూమరరీ కింద ఎన్ఆర్ఐ కోటా సీట్లను భర్తీ చేసేందుకు బుధవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) గైడ్ లైన్స్ రిలీజ్ చేసింది. ఈనెల 29 నుంచి కాలేజీలు నోటిఫికేషన్లు విడుదల చేయాలని, జులై 15 వరకు విద్యార్థుల నుంచి సీట్ల కోసం దరఖాస్తులను తీసుకోవాలని సూచించింది. 28 లోగా ఈప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. అడ్మిషన్ల ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించింది. ఈ మేరకు కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ వెబ్ సైట్ ద్వారా షెడ్యూల్ రిలీజ్ చేశారు.

మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీ నోటిఫికేషన్ ను ప్రతి కాలేజీ యాజమాన్యం కనీసం మూడు ప్రధాన దినపత్రికల్లో (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ) నోటిఫికేషన్ ఇవ్వాలని టీజీసీహెచ్ఈ స్పష్టం చేసింది. దీనిలో బ్రాంచ్‌ల వారీగా అందుబాటులో ఉన్న సీట్లు, ట్యూషన్ ఫీజు, దరఖాస్తు విధానం, అప్లికేషన్ సమర్పించాల్సిన చివరి తేదీ వంటి వివరాలన్నీ పొందుపరచాల్సి ఉంటుంది. అభ్యర్థుల సౌకర్యార్థం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ (ఇన్‌పర్సన్) పద్ధతుల్లో దరఖాస్తులు స్వీకరించాలని, వెబ్‌సైట్ వివరాలను అందుబాటులో ఉంచాలని కౌన్సిల్ సూచించింది.

**భర్తీ ఇలా చేయాలి**

ఇంజినీరింగ్ బీ కేటగిరి సీట్లను, ఎన్ఆర్ఐ కోటాలో మిగిలిన సీట్లను మొదట జేఈఈ మెయిన్స్ మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఆ తర్వాత టీజీఈఏపీసెట్ ర్యాంకుకు అవకాశం ఇవ్వాలి. ఈ రెండు కేటగిరీల తర్వాత కూడా సీట్లు మిగిలితే ఇంటర్ మార్కుల మెరిట్ కనీసం 45% మార్కులు, రిజర్వ్డ్ కేటగిరీకి 40% మార్కుల ఆధారంగా భర్తీ చేయాలని కౌన్సిల్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎన్ఆర్ఐ సీట్లు ఇంటర్ గ్రూప్ సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారికే ఫస్ట్ ప్రయార్టీ ఇవ్వాలని సూచించింది.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**

మేనేజ్‌మెంట్ కోటా అడ్మిషన్లలో కాలేజీలు ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదని టీజీసీహెచ్ఈ హెచ్చరించింది. అడ్మిషన్ పొందిన విద్యార్థుల వివరాలను, ఒరిజినల్ సర్టిఫికెట్లను గడువులోగా కౌన్సిల్ కు సమర్పించి ఆమోదం పొందాలని తెలిపింది. అడ్మిషన్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘిస్తే యాజమాన్యాలే బాధ్యత వహించాలని, జులై 29లోగా వివరాలు అందించాలని సూచించింది. ఆగస్టు 5 వరకు ఒక్కో అభ్యర్థికి రూ.3 వేల ఫైన్‌తో కలిపి మొత్తం రూ.4 వేలు చెల్లించి అప్‌లోడ్ చేసేందుకు అవకాశం ఉంది.

… 1.14 లక్షల సీట్లు

## కన్వీనర్ కోటా కింద అందుబాటులో 81,620 సీట్లు

కంప్యూటర్ సైన్స్ గ్రూపుల్లోనే 58 వేల సీట్లు

నేటి నుంచే ఎప్ సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ

జులై 1 వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం



## మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీకి షెడ్యూల్ రిలీజ్

- ఈ నెల 29 నుంచి కాలేజీల నోటిఫికేషన్లు.. జులై 15 వరకు అప్లికేషన్లు
- 30% మేనేజ్‌మెంట్, 15% ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీకి చర్యలు
- బీ- కేటగిరీ అడ్మిషన్ల గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన టీజీసీహెచ్ఈ
- అందుబాటులో 32,387 మేనేజ్‌మెంట్ కోటా సీట్లు

05

# ఇంజినీరింగ్‌లో 1.14 లక్షల సీట్లు

## కన్వీనర్ కోటా కింద అందుబాటులో 81,620 సీట్లు

- కంప్యూటర్ సైన్స్ గ్రూపుల్లోనే 58 వేల సీట్లు
- నేటి నుంచే ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ
- జులై 1 వరకు ఆప్షన్ల నమోదుకు చాన్స్



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది. టీజీఎప్‌సెట్ అడ్మిషన్ల ప్రక్రియలో అత్యంత కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు గురువారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో మొత్తం 1,14,007 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దీనిలో కన్వీనర్ కోటా కింద 81,620 సీట్లను భర్తీ చేయనున్నారు. విద్యార్థులు జూన్ 25 నుంచి జూలై 1 వరకు తమకు నచ్చిన కాలేజీలు.

ప్రైవేట్ కాలేజీలు 151 ఉన్నాయి. సర్కారు, యూనివర్సిటీ కాలేజీల్లో 6,046 సీట్లు ఉన్నాయి. వీటన్నింటినీ కన్వీనర్ కోటాలోనే భర్తీ చేయనున్నారు. 151 ప్రైవేట్ కాలేజీల్లో 1,06,701 సీట్లు, రెండు ప్రైవేటు వర్సిటీల్లో 1,800 సీట్లున్నాయి. ప్రైవేటు కాలేజీల్లో 74,314, ప్రైవేటు వర్సిటీల్లో 1,260 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. కాగా, జేఎన్టీయూహెచ్ పరిధిలోని 133 ప్రైవేటు కాలేజీల్లో 65 వేలకు పైగా కన్వీనర్ సీట్లు ఉన్నాయి. ఓయూ పరిధిలో 14 కాలేజీలు ఉండగా, 7,833 సీట్లు, కేయూ పరిధిలో నాలుగు ప్రైవేటు కాలేజీలు ఉండగా 1,103 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. కాగా, గతేడాది మొత్తం కన్వీనర్ కోటాలో 91,640 సీట్లుండగా, గతంతో పోలిస్తే పది వేల వరకు తగ్గాయి. అయితే, ఇంకా కొన్ని కోర్సుల్లో సీట్లతో పాటు కొత్త కోర్సుల సీట్లు యాడ్ కావాల్సి ఉందని అధికారులు చెప్తున్నారు.

**కంప్యూటర్ సైన్స్ సీట్లే 81వేలు..**

ఇంజినీరింగ్ కాలేజీల్లో దాదాపు మెజార్టీ సీట్లు కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ బ్రాంచ్‌ల్లోనే ఉన్నాయి. ఆయా కోర్సుల్లో మొత్తం 81,768 సీట్లు ఉండగా, దానిలో 58,038 సీట్లు కన్వీనర్ కోటాలోనే ఉన్నాయి. దీంట్లో సీఎస్ఈ బ్రాంచ్ లోనే కన్వీనర్ కోటాలో ఏకంగా 27,431 సీట్లు ఉండడం గమనార్హం. ఆ తర్వాత ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ విభాగంలో కన్వీనర్ కోటాలో 15,795 సీట్లు, సివిల్, మెకానికల్ వంటి కోర్ గ్రూపుల్లో కేవలం 6,871 సీట్లు, ఇతర గ్రూపుల్లో మరో 916 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**జాగ్రత్తగా ఆప్షన్లు ఇవ్వాలి**

మెరుగైన కాలేజీలో సీటు సాధించాలంటే అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లు ఇవ్వాలని అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. కాలేజీ కోడ్, బ్రాంచ్ కోడ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి మాన్యువల్ ఆప్షన్ ఫామ్‌ను నింపుకున్నాకే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఎవరికీ ఇవ్వొద్దని, సెక్యూరిటీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరిన్ని వివరాలకు https://tgeapcet.nic.in వెబ్ సైట్ చూడాలని కోరారు.

[illegible] .. 10 వేల లోపు ర్యాంకు సాధించిన వారిలో దాదాపు 6,700 మంది ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నారు. వందలోపు ఐదుగురు, ఐదు వందల లోపు ర్యాంకులున్న వారు 47 మంది, వెయ్యిలోపు 182 మంది మాత్రమే స్లాట్ బుక్ చేసుకున్నారు.

**టాప్ టెన్ సీట్లున్న కోర్సులు**

| కోర్సు పేరు | సీట్ల సంఖ్య (కన్వీనర్ కోటా) |
|---|---|
| సీఎస్ఈ | 27,431 |
| సీఎస్ఈ (ఏఐఎంఎల్) | 13,537 |
| ఈసీఈ | 10,851 |
| సీఎస్ఈ డేటాసైన్స్ | 7,479 |
| ఈఈఈ | 4,465 |
| ఐటీ | 3,786 |
| సివిల్ | 3,339 |
| మెకానికల్ | 3,078 |
| సైబర్ సెక్యూరిటీ | 1,691 |
| ఏఐఎంఎల్ | 1,190 |

# బీటెక్ కన్వీనర్ కోటాలో 81వేల సీట్లు

- కంప్యూటర్‌సైన్స్ సీట్లే 71శాతం
- కోర్ బ్రాంచీల్లో సీట్ల సంఖ్య 23వేలే
- నేటి నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : బీటెక్ కన్వీనర్ కోటా సీట్లు ఖరారయ్యాయి. ఈ విద్యాసంవత్సరం ఈ కోటాలో 81,620 సీట్లు భర్తీచేయనున్నారు. 175 కాలేజీల్లో మొత్తంగా 1,14,007 సీట్లను సర్కార్ ఖరారు చేసింది. 30% సీట్లను యాజమాన్య కోటాలో భర్తీచేసుకునే అవకాశముండగా, 70% సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీచేస్తారు. ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ ఇప్పటికే ప్రారంభంకాగా, ఈ నెల 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు. వెబ్ ఆప్షన్ల నమోదు గురువారం నుంచి ప్రారంభంకానున్నది. విద్యార్థులు జూలై 1 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభంకానున్న నేపథ్యంలోనే ఈ విద్యాసంవత్సరం భర్తీచేసే సీట్ల వివరాలు అధికారులు ప్రకటించారు. ఓయూ జేఎన్టీయూతో కలిపి 22 కాన్‌స్టియంట్ కాలేజీలున్నాయి. వీటిల్లో 6,046 సీట్లున్నాయి. మరో రెండు ప్రైవేట్ యూనివర్సిటీలున్నాయి. వీటిల్లో 1,800సీట్లుండగా, కన్వీనర్ కోటాలో 1,260 సీట్లు భర్తీచేయనున్నారు. ఇంజినీరింగ్ సీట్లల్లో 71% కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) బ్రాంచీలోనే ఉన్నాయి. కన్వీనర్ కోటాలో 81,768 సీట్లుంటే వీటిలో 58,038 సీట్లు ఒక్క సీఎస్ఈ, ఐటీ బ్రాంచీలోనే ఉన్నాయి. కోర్ బ్రాంచీలన్నింటిలోనూ 23,730 సీట్లు మాత్రమే ఉండటం గమనార్హం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) జోరుతో ఐటీ ఉద్యోగాలు ఊడుతున్నాయి. ప్రముఖ కంపెనీలే లే ఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. మన దగ్గర సీఎస్ఈ జోరు సాగుతుండటం మంచిదికాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరం అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) 18వేలకు పైగా కొత్త సీట్లకు అనుమతి ఇచ్చింది. దీంట్లో కన్వర్షన్ సీట్లు సైతమున్నాయి. ఈ కొత్త సీట్లకు జేఎన్టీయూహెచ్, ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. పాత సీట్లనే కౌన్సెలింగ్‌కు అనుమతించాయి.

## బ్రాంచీలవారీగా సీట్లు

| కోర్సు | మొత్తం సీట్లు | కన్వీనర్ కోటాసీట్లు |
|---|---|---|
| సీఎస్ఈ, ఐటీ | 81,768 | 58,038 |
| ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ | 21,896 | 15,795 |
| సివిల్ మెకానికల్ | 9,310 | 6,871 |
| ఇతర బ్రాంచీల్లో | 1,033 | 916 |

## యూనివర్సిటీలవారీగా సీట్ల వివరాలు

| యూనివర్సిటీ | కాలేజీలు | మొత్తం ఇన్‌టేక్ | కన్వీనర్‌కోటా సీట్లు |
|---|---|---|---|
| ఉస్మానియా | 14 | 11,190 | 7,833 |
| జేఎన్టీయూహెచ్ | 133 | 93,396 | 65,378 |
| కాకతీయ | 04 | 1,575 | 1,103 |
| కాన్‌స్టియంట్ కాలేజీలు, ప్రైవేట్ యూనివర్సిటీలు | 24 | 7,846 | 7,306 |
| మొత్తం | 175 | 1,14,007 | 81,620 |

దిశ గురువారం, జూన్ 25, 2026




# నేటి నుంచి వెబ్ ఆప్షన్లు

- **29 వరకు ఈఏపీసెట్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్**

**దిశ, తెలంగాణ బ్యూరో:**

టీజీ ఈఏపీసెట్-2026 ఇంజినీరింగ్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో నేటి నుంచి జూలై 1 వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, కౌన్సెలింగ్ కన్వీనర్ ఎ.శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జూన్ 29 వరకు అవకాశం కల్పించారు. కౌన్సెలింగ్ కోసం ఇప్పటివరకు 84,002 మంది అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. వీరిలో 36,393 మంది అభ్యర్థులు ఇప్పటికే సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. టాప్ 5,000 ర్యాంకుల్లో 2,793 మంది, 5,001 నుంచి 20,000 ర్యాంకుల లోపు 11,841 మంది అభ్యర్థులు స్లాట్ బుక్ చేసుకున్న వారిలో ఉన్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చే సమయంలో విద్యార్థులు తమ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్, ఓటీపీ, మొబైల్ నంబర్ వివరాలను ఎవరికీ చెప్ప కూడదని అధికారులు సూచించారు. మొదటి విడతలోనే మంచి కాలేజీలో సీటు సాధించడానికి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లను ఎంచుకోవాలని, ఆన్‌లైన్‌లో ఆప్షన్లు నమోదు చేసే ముందు, అభ్యర్థులు 'మాన్యువల్ ఆప్షన్స్ ఎంట్రీ ఫామ్' పూర్తి చేసి కాలేజ్ కోడ్, బ్రాంచ్ కోడ్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అధికారిక వెబ్‌సైట్ https://tgeapcet.nic.in లో కాలేజీల ప్రొఫైల్‌ను సరిచూసుకుని, ఆప్షన్లను ప్రాధాన్యత క్రమంలో అమర్చుకోవాలని సూచించారు.

# కౌన్సెలింగ్ షెడ్యూల్ రిలీజ్

- **జూలై 2 నుంచి టీజీ పీజీఈసెట్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు**

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలో ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్, ఎంఫార్మసీ, ఫార్మ్ డీ కోర్సుల్లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను టీజీ పీజీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన అడ్మిషన్ల కమిటీ సమావేశంలో ఈ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. అధికారిక నోటిఫికేషన్ నేడు విడుదల కానున్నట్లు టీజీ సెట్స్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://pgecetadm.tgche.ac.in ను సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఎన్‌సీసీ, క్యాప్, పీహెచ్, స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు స్లాట్ బుకింగ్ ద్వారా ఓయూలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కేంద్రంలో హాజరై తమ సర్టిఫికెట్లను వెరిఫై చేయించుకోవాల్సి ఉంటుంది. ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్ల అప్‌లోడింగ్‌కు జూలై 2 నుంచి 9 వరకు అవకాశం కల్పించారు. జూలై 13 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు(ఫేజ్1), జూలై 19న మొదటివిడత సీట్ల కేటాయింపు ఉండనుంది. ఎంఫార్మసీ, ఫార్మ్ డీ(పీబీ) ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్ల అప్‌లోడింగ్‌కు జూలై 26 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. ఆగస్టు 4 నుంచి 6 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు(ఫేజ్1), ఆగస్టు10న మొదటివిడత సీట్ల కేటాయింపు జరగనుంది.

మన తెలంగాణ
గురువారం 25, జూన్ 2026

# కన్వీనర్ కోటాలో 81,620 ఇంజినీరింగ్ సీట్లు

**కొనసాగుతున్న ఇంజినీరింగ్ కౌన్సెలింగ్**
**నేటి నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం**

**మన తెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం 1,14,007 సీట్లు అందుబాటులో ఉండగా, కన్వీనర్ కోటాలో 81,620 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయని సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది. ఈ విద్యాసంవత్సరం 24 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో 7846 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. 9 జెఎన్‌టియుహెచ్ కాలేజీల్లో 3150 సీట్లు అందుబాటులో ఉండగా, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని రెండు కాలేజీల్లో 630 సీట్లు, 2 కెయు ఇంజనీరింగ్ కాలేజీల్లో 780 సీట్లు, ఒక మహాత్మాగాంధీ వర్సిటీ కాలేజీలో 293 సీట్లు, ఒక జెఎన్‌ఎఎఫ్‌ఎయు కాలేజీలో 160 సీట్లు,2 ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజీలో 45, పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ఒక కాలేజీలో 28 సీట్లు, ఒక పాలమూరు యూనివర్సిటీ కాలేజీలో 180 సీట్లు, శాతవాహన యూనివర్సిటీ కాలేజీలు 240 సీట్లు, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో 300 సీట్లు, ఒక తెలంగాణ యూనివర్సిటీలో 240 సీట్లు అందుబాటులో ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ తెలిపింది. 22 యూనివర్సిటీ కాలేజీల్లో 6046 సీట్లు ఉన్నట్లు పేర్కొంది. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 1800 సీట్లు అందుబాటులో ఉండగా, కన్వీనర్ కోటా కింద 1260 సీట్లు ఉన్నాయని వెల్లడించింది.

## అత్యధిక సీట్లు సిఎస్‌ఇలోనే

బి.టెక్ కోర్సులలో అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సిఎస్‌ఇ)లో 27,431 సీట్లు అందుబాటులో ఉండగా, సిఎస్‌ఇ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్)లో 13,537 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్(ఇసిఇ)లో 10,851 సీట్లు ఉన్నట్లు సాంకేతిక విద్యాశాఖ వెల్లడించింది. అలాగే సిఎస్‌ఇ(డాటా సైన్స్)లో 7479 సీట్లు, సిఎస్‌ఇ(సైబర్ సెక్యూరిటీ)లో 1691 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డాటా సైన్స్‌లో 1130 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్‌లో 1190 సీట్లు, సిఎస్‌ఇ (సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ)లో 168 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.

## నేటి నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం

రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభం కానున్నది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు జులై 1వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా బుధవారం నాటికి 84002 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 36393 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 28 వరకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకుని, ఈ నెల 29 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరుకావచ్చు. జులై 7వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 10 నుంచి 14 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. రాష్ట్రంలో గత ఏడాది నుంచి జోసా పద్ధతిలోనే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ మాక్ కౌన్సిలింగ్‌ని నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతిలో ఎంపిక చేసుకున్న కళాశాలల నుంచి సీట్లను కేటాయించనున్నారు. విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ఆధారంగా కళాశాలలు, బ్రాంచీలు ఎంపిక చేసుకుంటే వారికి ఏ కళాశాలలో సీటు వస్తుందో మాక్ కౌన్సెలింగ్ ద్వారా అవగాహన వస్తుంది. జులై 4న మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు తర్వాత జులై 5,6 తేదీలలో వెబ్ ఆప్షన్ల మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

దిశ బుధవారం, జూన్ 24, 2026

# ఈసెట్‌లో 8,829 మందికి సీట్లు

- మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి
- 27లోగా ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్‌కు చాన్స్

**దిశ, తెలంగాణ బ్యూరో:**

టీజీఈసెట్ మొదటి విడత ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల వెబ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. డిప్లొమా, బీఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ కౌన్సెలింగ్ వివరాలను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, కన్వీనర్ ఎ.శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈసెట్‌లో మొత్తం 17,768 మంది అర్హత సాధించగా 11,576 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అందులో 11,172 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. 14,890 సీట్లకు గానూ, మొదటి విడతలో 8,829(59 శాతం) సీట్లు కేటాయించారు. ఈడబ్ల్యూఎస్ కోటా కింద 460 మందికి సీట్లు లభించాయి. స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటా సీట్లను తుది విడత కౌన్సెలింగ్‌లో కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజును జూన్ 27 లోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఫీజు చెల్లించిన తర్వాత https://tgecet.nic.in లో సెల్ఫ్ రిపోర్టింగ్ సిస్టం ద్వారా జాయినింగ్ రిపోర్ట్ ప్రింట్ తీసుకోవాలి. తుది విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత జూలై 10 నుంచి 13 లోపు కేటాయించిన కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఆన్‌లైన్‌లో, కాలేజీలో యాంటీ డ్రగ్ అఫిడవిట్ డిక్లరేషన్‌ను సమర్పించడం తప్పనిసరి.

మన తెలంగాణ
బుధవారం 24, జూన్ 2026

# ఇసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన టిజిఇసెట్ 2026 కౌన్సెలింగ్‌లో మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఇంజనీరింగ్‌లో 168 కళాశాలల్లో 13,610 సీట్లు అందుబాటులో ఉండగా, 8,799 సీట్లు (65 శాతం) సీట్లు కేటాయించారు. ఫార్మసీలో 123 కాలేజీల్లో 1,199 సీట్లు అందుబాటులో ఉండగా, 30 సీట్లు (2 శాతం) కేటాయించారు.

సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 27 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని టిజిఇసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. తుది విడత సీట్ల కేటాయింపు తర్వాత విద్యార్థులు జులై 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని పేర్కొన్నారు.

హైదరాబాద్ ● బుధవారం 24 జూన్ 2026 ఆంధ్రజ్యోతి

## కార్పొరేట్ విద్యాసంస్థకు
# రూ.8 లక్షల జరిమానా

- జేఈఈ-అడ్వాన్స్‌డ్ ఫలితాలపై తప్పుడు ప్రకటన ఇచ్చిన విద్యా సంస్థపై కొరడా
- కేంద్ర వినియోగదారుల పరిరక్షణ సంస్థ చర్యలు
- యాడ్‌లో విద్యార్థుల ర్యాంకులే గానీ వారు చదివిన కోర్సుల వివరాలు లేవు
- ఇటువంటి ప్రకటనలతో లక్షలాదిమంది విద్యార్థులపై ప్రభావం
- ఇకపై పూర్తి వివరాలతో ప్రకటనలు ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 23: జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల ఫలితాలకు సంబంధించి విద్యార్థులను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇచ్చినందుకుగాను తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓ ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ సంస్థ (సీసీపీఏ) రూ.8 లక్షల జరిమానా విధించింది. చీఫ్ కమిషనర్ నిధి ఖరే, కమిషనర్ అనుపమ్ మిశ్రాలతో కూడిన బెంచ్ ఈ నెల 11న జారీ చేసిన ఈ ఆదేశాల వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షల ఫలితాల్లో తమ విద్యార్థులు సాధించిన విజయాల పేరిట సదరు సంస్థ తమ వెబ్‌సైట్‌లో, సోషల్ మీడియాలో, పత్రికల్లో విడుదల చేసిన ప్రకటనలను సీసీపీఏ సుమోటోగా తీసుకొని ఈ విచారణ జరపటం విశేషం. విద్యార్థుల పేర్లను, ర్యాంకులను ప్రముఖంగా వెల్లడించిన ఈ ప్రకటనలు.. ఆ విద్యార్థులు ఆ విద్యాసంస్థలో ఏ కోర్సుల్లో శిక్షణ తీసుకున్నారన్నదానిని వెల్లడించలేదని సీసీపీఏ పేర్కొంది. ఫుల్‌టైమ్ క్లాస్‌రూం కోచింగ్, డిస్టెన్స్ లెర్నింగ్, షార్ట్‌టైం కోర్సుల్లో దేనిని ఆ విద్యార్థులు ఎంపిక చేసుకున్నారన్న వివరాలు లేవని గుర్తు చేసింది. అడ్వర్టైజ్‌మెంట్‌లో స్థలాభావం కారణంగా ఆ వివరాలు పేర్కొనలేదన్న విద్యాసంస్థ వాదనను తిప్పికొడుతూ.. వెబ్‌సైట్‌లో స్థలాభావం సమస్య లేనప్పటికీ, అక్కడ కూడా కోర్సుల వివరాలు వెల్లడించలేదని తెలిపింది. 'ఏఐఆర్ 1' అంటూ చేసిన ప్రకటనలో ఆ ర్యాంకు ఏ క్యాటగిరీలో వచ్చిందన్న వివరాలు లేవని పేర్కొంది. ఇటువంటి తప్పుడు ప్రకటనల వల్ల లక్షలాది మంది ఐఐటీ-జేఈఈ విద్యార్థుల మీద ప్రభావం పడుతుందని, కాబట్టే, జరిమానా విధిస్తున్నామని స్పష్టం చేసింది. భవిష్యత్తులో జారీ చేసే అన్ని ప్రకటనల్లోనూ విద్యార్థుల పేర్లు, ర్యాంకులతో సమానంగా పూర్తి వివరాలు కూడా ప్రముఖంగా వెల్లడించాలని పేర్కొంది. తప్పుడు ప్రకటనలను తక్షణం నిలిపివేయాలని, తీసుకున్న చర్యలపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని సదరు కార్పొరేట్ విద్యాసంస్థను సీసీపీఏ ఆదేశించింది.

# ఎప్‌సెట్ కౌన్సెలింగ్ స్లాట్ల పెంపు

- ప్రతి కేంద్రంలో రోజుకు 160 అదనపు స్లాట్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్లు దొరక్క ఇబ్బందిపడుతున్న విద్యార్థులకు సాంకేతిక విద్యామండలి ఊరటనిచ్చింది. అభ్యర్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్లాట్ల సంఖ్యను పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రతి హెల్ప్‌లైన్ కేంద్రంలో రోజుకు అదనంగా 160 అదనపు స్లాట్లు పెంచారు. జేఎన్‌టీయూ కేంద్రంలో ఇప్పటివరకు రోజుకు 640 స్లాట్లు ఉండగా, మంగళవారం నుంచి దానిని 800 స్లాట్లకు పెంచారు. ఎప్‌సెట్‌లో 1.44 లక్షల మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ప్రస్తుతం 1.20 లక్షల స్లాట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. ఒకవేళ అభ్యర్థుల నుంచి డిమాండ్ ఇంకా పెరిగితే, అందుకు అనుగుణంగా అప్పటికప్పుడు మరిన్ని స్లాట్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని క్యాంప్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ కేంద్రాలు ఉండగా, హైదరాబాద్‌లో ఏడు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల నగరంలోని అభ్యర్థులకు స్లాట్లు దొరక్క జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పెద్ద ఉపశమనం లభించినట్లయింది.

# ఈసెట్ తొలి విడత సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: ఈసెట్ తొలి విడత సీట్లను మంగళవారం కేటాయించారు. బీటెక్‌లో 8,799 మంది, బీఫార్మసీలో 30 మంది సీట్లు పొందారు. బీటెక్‌లో 13,610 సీట్లు అందుబాటులో ఉండగా.. అందులో 65 శాతం సీట్లు నిండాయని, బీఫార్మసీలో 1280 సీట్లకు కేవలం 30 మాత్రమే భర్తీ అయ్యాయని ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 27వ తేదీలోపు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని తెలిపారు.

# ఫీజులు కడితేనే.. సర్టిఫికెట్లు!

**విదేశీ చదువులు, ఫారిన్ స్కాలర్‌షిప్‌లకు దూరమవుతున్న విద్యార్థులు**

**ఉన్నత చదువులపైనా ప్రభావం.. ఉద్యోగాలకు పోటీపడలేని దుస్థితి**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయని రేవంత్ సర్కార్**

**పాత బకాయిలపైనా మొండికేస్తున్న వైనం.. ససేమిరా అంటున్న కాలేజీలు**

**సొంతంగా ఫీజులు కట్టలేక.. సర్టిఫికెట్లు తెచ్చుకోలేక విద్యార్థుల అవస్థలు**

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ) : ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై గంపెడాశతో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. బంగారు భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న వారి పరిస్థితి ప్రశ్నార్థకమవుతున్నది. సర్కార్ ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం.. చదువులు పూర్తికావడం.. సర్టిఫికెట్లు చేతికందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు బకాయిల విషయంలో కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను మోసం 6వ పేజీలో

# ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు!

మొదటిపేజీ తరువాయి...

చేసింది. దారుణాతిదారుణంగా వంచించింది. పాత బకాయిలు చెల్లించబోమంటూ చెబుతున్నది. పాత బకాయిలతో సంబంధం లేదని మొండికేస్తున్నది. చివరగా విద్యార్థులే చెల్లించుకోవాల్సిన పరిస్థితి తీసుకొచ్చింది. సర్కార్ తీరుతో విద్యార్థులు రోడ్డెక్కుతున్నారు. తాజాగా విద్యార్థులు కాలేజీకి తాళాలువేసి ఆందోళనకు దిగారు.

**కాలేజీల జులుం..**

ఫీజు బకాయిలు భారీగా పేరుకుపోవడంతో కాలేజీ యాజమన్యాలు దూకుడు పెంచుతున్నాయి. కొన్ని ప్రముఖ కాలేజీలైతే ఫీజు బాకీలు చెల్లించే వరకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. ముఖ్యంగా పరీక్షలప్పుడు విద్యార్థులను తెగ ఇబ్బందులు పెడుతున్నాయి. కోర్సు పూర్తైనా.. విద్యాసంవత్సరం ముగిసినా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు.

**విదేశీ చదువులపై ఎఫెక్ట్..**

ఫీజు బకాయిలతో విద్యార్థులకు మూడు రకాల ఇబ్బందులు తప్పడంలేదు. విదేశీ చదువులు.. కొలువులు.. పై చదువులను అందిపుచ్చుకోలేని పరిస్థితులున్నాయి. కొందరు విద్యార్థులు విదేశీ చదువులు, ఫారిన్ స్కాలర్‌షిప్‌లను కోల్పోయిన ఉదంతాలున్నాయి. విదేశీ చదువులకు వీసా ప్రాసెసింగ్‌కు సర్టిఫికెట్లు తప్పనిసరి. అనేక విదేశీ వర్సిటీలు మెరిట్ స్కాలర్‌షిప్‌లిస్తున్నాయి. కొన్ని వర్సిటీలు మెమోలు, మార్కుల పర్సంటేజీ ఆధారంగానే స్కాలర్‌షిప్‌లిస్తాయి. వీటిని విద్యార్థులు దూరం చేసుకోవాల్సి వస్తున్నది. విదేశీ విద్యా రుణాలు పొందిన వారు.. దీనికి తోడు మళ్లీ అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. ఎడ్యుకేషన్ లోన్ల కోసం అపసోపాలు పడ్డ విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం మళ్లీ అప్పులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. కొలువులో చ్చిన వారు సర్టిఫికెట్లు లేకపోవడం, కొలువు చేజారనుండటంతో అప్పులు తెచ్చి కడుతున్నారు. లక్షల్లో ఫీజు బకాయిలుండటం.. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు చేతికందే పరిస్థితి ఉండటంతో విద్యార్థుల్లో ఆ ఆనందం కనిపించడంలేదు. ఇక పై చదువులు, ఉన్నత చదువుల కోసం కూడా సర్టిఫికెట్లు కావాల్సి ఉండటంతో విద్యార్థులకు పోరాటం తప్పడంలేదు.

**కొన్ని ఉదాహరణలు..**

- రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్‌లోని న్యూ చైతన్య కాలేజీలో విద్యార్థులు డీఆర్‌డీఏ ద్వారా ఉచిత ప్రవేశాలు పొందారు. ఇంటర్ చదువులు పూర్తయ్యాక సదరు కాలేజీ యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. ఫీజులు కడితేనే ఇస్తామంటూ చెప్పింది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాల్సిన విద్యార్థులకు సర్టిఫికెట్లు చేతికందలేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం.. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అవకాశం చేజారడంతో విద్యార్థుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. కాలేజీ యాజమాన్యం దిగి రాకపోవడంతో విద్యార్థులు కాలేజీకి తాళాలు వేసి రోడ్డుపై బైఠాయించారు.
- వరంగల్ ఎస్‌వీఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో సెమిస్టర్ పరీక్షలు రాయాలంటే విద్యార్థుల చేత బాండ్ పేపర్ రాయించుకోవడమే కాకుండా బ్లాంక్ చెక్కులు తీసుకుంటున్నారు. సగం ఫీజు మొత్తాన్ని కట్టించుకుంటున్నారు.
- ఓ విద్యార్థి కోఠికి సమీపంలోని ప్రైవేట్ కాలేజీలో మూడేండ్ల లా కోర్సు పూర్తి చేశాడు. మొత్తం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ యాజమాన్యం చెప్పగా, చేసేదేమీ లేక విద్యార్థి వెనుదిరగాల్సి వచ్చింది.
- కొన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు సైతం సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు.
- సర్టిఫికెట్లు ఇప్పించండి.. అంటూ విద్యార్థులు మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమభవన్, ఉన్నత విద్యామండలి, నాంపల్లిలోని కళాశాల విద్య కమిషనరేట్, ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. రోజుకు ఐదు నుంచి పది మంది ఈ ఆఫీసుల ముందు కనిపిస్తున్నారు.

**ఇంత ఫీజు కట్టేదెలా..?**

విద్యార్థులు ఒక వేళ ఫీజులు కడుతామన్నా.. కట్టలేనంత ఫీజులున్నాయి. మూడు, నాలుగేండ్ల ఫీజును కట్టాలంటే విద్యార్థులు వణికిపోతున్నారు. రాష్ట్రంలో 33-40 వరకు కాలేజీల్లో బీటెక్ ఫీజు లక్ష దాటింది. నాలుగేండ్లకు ఈ కాలేజీల్లోని విద్యార్థులు నాలుగులక్షలపైగా ఫీజు కట్టాల్సిందే. బీ ఫార్మసీ ఫీజులు కూడా లక్షల్లో ఉన్నాయి. వీటిని కట్టాలంటే విద్యార్థులు అప్పులు చేయాల్సిందే. గండిపేటలోని ఓ కాలేజీలో ఫీజు రూ.1.60లక్షలుంది. మరో కాలేజీ ఫీజు 1.40లక్షలుంది. ఈ కాలేజీల్లోని విద్యార్థులు రూ. 6లక్షలు కట్టాల్సిన పరిస్థితులున్నాయి. ఇంత మొత్తం ఎక్కడి నుంచి తెచ్చేది.. ? ఎలా కట్టేది.. ? అన్న టెన్షన్‌తో విద్యార్థులు కుమిలిపోతున్నారు.

**సాక్షి**

బుధవారం
24-6-2026

# ఆన్‌లైన్ స్కిల్‌కు అదనపు బాదుడు!

**నైపుణ్యం మెటీరియల్ కింద ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి నుంచి రూ.750 వసూలు**

- సాఫ్ట్ స్కిల్ సంస్థతో జేఎన్‌టీయూహెచ్ ఒప్పందం
- ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరికీ వర్తింపు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే విద్యార్థులకూ మినహాయింపు లేదంటున్న అధికారులు
- రూ.3 వేలు వసూలుకు సిద్ధమవుతున్న ప్రైవేటు కాలేజీలు!



సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్యం పేరుతో ఈ ఏడాది నుంచి అదనపు బాదుడు వేసేందుకు రంగం సిద్ధమైంది. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) ఈ దిశగా ఓ ప్రైవేటు సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఎంవోయ ప్రకారం దక్షిణాదికి చెందిన సాఫ్ట్ స్కిల్ అనే సంస్థ ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే మెటీరియల్‌ను సరఫరా చేస్తుంది. ఇది అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సంస్థ అని జేఎన్‌టీయూహెచ్ చెబుతోంది. అయితే ఎలాంటి క్లాసులు నిర్వహించకుండా కేవలం పీడీఎఫ్ రూపంలోనే ఇది స్టడీ మెటీరియల్‌ను అందిస్తుంది. ఈ మెటీరియల్ చదవడం వల్ల అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు. అయితే ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థ మాత్రం ఇలాంటి భరోసా

మిగతా 7వ పేజీలో ▶

# అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

**ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపునకు ఆగస్టు 7 గడువు**

బంజారాహిల్స్ (హైదరాబాద్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ, డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2026-27 విద్యా సంవత్సరం అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైనట్లు వర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (బీఏ/బీకామ్/బీఎస్సీ) కోర్సులు, ఎంఏ (తెలుగు, ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ, అర్థశాస్త్రం, చరిత్ర, ప్రభుత్వ పాలనా శాస్త్రం, సమాజశాస్త్రం, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్), ఎంకాం, ఎమ్మెస్సీ (వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, పర్యావరణ శాస్త్రం కోర్సులు), ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను www.braouonline.in లేదా www.braou.ac.in వెబ్‌సైట్‌లో పొందవచ్చని అధికారులు వెల్లడించారు. డిగ్రీ కోర్సులో అడ్మిషన్ పొందడానికి ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత, లేదా పదో తరగతి తర్వాత ఏదైనా రెండేళ్ల కోర్సు, డిప్లొమా, ఐటీఐ, పాలిటెక్నిక్, ఓపెన్ స్కూల్‌లో ఇంటర్ పూర్తి చేసిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ఇప్పటికే ఆయా కోర్సుల్లో చేరి ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును ఆగస్టు 7వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. పూర్తి సమాచారం, ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై విశ్వవిద్యాలయ హెల్ప్‌లైన్ నంబర్లు 73829 29570, 040-23680222/333/555 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అడ్మిషన్ ఫీజును నెట్‌బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు లేదా టీఎస్ ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చన్నారు.

# ఆన్‌లైన్ స్కిల్‌కు అదనపు బాదుడు!

▶ మొదటి పేజీ తరువాయి

ఏదీ ఇవ్వలేదు.

## ప్రైవేటు కాలేజీలకు వరం!

స్టడీ మెటీరియల్ కోసం ప్రతి విద్యార్థి నుంచి రూ.750 వసూలు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ కాలేజీల్లోనే కాదు.. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో చదివే విద్యార్థులూ ఈ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకునే విద్యార్థులకూ ఈ మొత్తం తప్పదని అధికారులు చెబుతున్నారు. అయితే జేఎన్‌టీయూహెచ్ చేసుకున్న ఈ ఒప్పందం ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు వరంగా మారనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్టడీ మెటీరియల్ పేరుతో ప్రతి విద్యార్థి నుంచి రూ.3 వేలు వసూలు చేసేందుకు కాలేజీలు సిద్ధమవుతున్నట్టు సమాచారం. కన్వీనర్ కోటా అడ్మిషన్లు పూర్తయి, విద్యార్థి కాలేజీలో చేరిన తొలిరోజే ఈ ఫీజును వసూలు చేస్తామని కొన్ని కాలేజీలు చెబుతున్నట్లు తెలిసింది. యాజమాన్య కోటా కింద ఇప్పటికే అనధికారికంగా ప్రవేశాలు ఖరారు చేసుకుంటున్న విద్యార్థుల నుంచి ముందే వసూలు చేస్తున్నాయి. పైగా దీనికి ఎలాంటి రసీదు ఇవ్వడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్‌లో 90 వేల మందికి పైగా చేరుతున్నారు. జేఎన్‌టీయూహెచ్ నిర్దేశించిన ఫీజు రూ.750 వసూలు చేసినా, 90 వేల మంది విద్యార్థులకు దాదాపు రూ.6.75 కోట్లు ప్రతి ఏటా ఊరూపేరూ లేని సంస్థకు చెల్లించాల్సి ఉంటుందని విద్యారంగ నిపుణులు విమర్శిస్తున్నారు. ఇక ప్రైవేటు కాలేజీలు ముక్కుపిండి వసూలు చేసే ఫీజు రూ.3 వేలు పరిగణనలోకి తీసుకుంటే విద్యార్థులపై భారం మరింత అధికంగా ఉంటుందని అంటున్నారు. వర్సిటీ పాలకమండలిలో చర్చించకుండానే ఆదరాబాదరాగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొందరు ఉన్నతాధికారులూ తప్పుబడుతుండటం గమనార్హం.

## ముడుపుల ఆరోపణలు

వాస్తవానికి సాఫ్ట్ స్కిల్ సంస్థతో ఒప్పందాన్ని జేఎన్‌టీయూ బాధ్యులు కొందరు వ్యతిరేకించారు. ఈ సంస్థ ఎక్కడా ఎలాంటి ఉద్యోగాలు ఇప్పించలేదని తెలిపారు. అది అందించే మెటీరియల్‌లో కూడా ఏమాత్రం నాణ్యత లేదని వీసీ దృష్టికి తెచ్చినట్టు తెలిసింది. ఇది పేద విద్యార్థులకు భారమని, ఇది సదరు సంస్థకు కోట్లు కట్టబెట్టడమే అవుతుందంటూ ఈ ఫైల్‌పై సంతకం పెట్టేందుకు కొంత మంది అధికారులు నిరాకరించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే వారిని ఇటీవల కీలక బాధ్యతల నుంచి తప్పించారనే చర్చ జరుగుతోంది. ఈ సంస్థ యూనివర్సిటీలోని ఓ ప్రొఫెసర్‌తో ఏడాదిగా రాయబేరాలు నడిపినట్టు జేఎన్‌టీయూ వర్గాలు చెబుతున్నాయి. చివరకు ఒప్పందం ఖరారు కావడం వెనుక ముడుపుల బాగోతం ఉందని కూడా ఆ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారని, పాలక మండలి కూడా సీరియస్‌గా ఉన్నట్టు సమాచారం.

## స్కిల్‌తో ఉద్యోగాలు వస్తాయి

సాఫ్ట్‌స్కిల్ సంస్థ అంతర్జాతీయంగా పేరున్న కంపెనీ. ఇది విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు తీసుకున్న నిర్ణయం. స్కిల్ ఇవ్వడం వల్ల ఉద్యోగాలు వస్తాయి. విద్యార్థి నుంచి రూ.750 మాత్రమే వసూలు చేస్తారు. ప్రైవేటు కాలేజీ విద్యార్థులూ చెల్లించాల్సి ఉంటుంది.

– ప్రొఫెసర్ టీకేకే రెడ్డి, వీసీ, జేఎన్‌టీయూహెచ్

వెలుగు
బుధవారం | హైదరాబాద్
24.06.2026
www.v6velugu.com

## జనరల్

### ఈసెట్‌లో 8,829 మందికి సీట్లు

- ఇంజినీరింగ్‌లో 65 శాతం, ఫార్మసీలో 2 శాతం భర్తీ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో లేటరల్ ఎంట్రీ (డిప్లొమా, బీఎస్సీ గ్రాడ్యుయేట్స్) ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈసెట్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 14,890 సీట్లు అందుబాటులో ఉండగా.. 8,829 (59 శాతం) మందికి సీట్లు కేటాయించినట్టు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. మొత్తం 13,610 ఇంజినీరింగ్ సీట్లకుగానూ 8,799 (65%) సీట్లు భర్తీ అయ్యాయి. ఫార్మసీ కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపలేదు. మొత్తం 1,280 ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. కేవలం 30 (2%) సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 460 మందికి సీట్లు కేటాయించారు. స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటా సీట్లను తుది విడతలో కేటాయించనున్నట్టు అధికారులు తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 27వ తేదీలోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, వెబ్‌సైట్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

# ఇంజినీరింగ్ ఫీజులపై మళ్లీ గందరగోళం

- చివరి దాకా ఉత్కంఠే.. హైకోర్టుకు 18 ఇంజినీరింగ్ కాలేజీలు
- పాత బ్లాక్ ఫీజులే వసూలు చేయాలని కోర్టు మధ్యంతర ఆదేశాలు
- సానుకూల తీర్పు రావడంతో మరో 10 కాలేజీలు కోర్టుకు..
- కౌంటర్‌కు సిద్ధమవుతున్న సాంకేతిక విద్యాశాఖ



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన టైమ్‌లో ఫీజుల వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. అడ్మిషన్ల కౌన్సెలింగ్ సమయంలో ఫీజులపై స్పష్టత లేకపోవడంతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. తాజాగా 18 ఇంజినీరింగ్ కాలేజీలు తమ ఫీజుల పెంపు కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో ఈ గందరగోళం మొదలైంది. కోర్టు ఆదేశాలతో అడ్మిషన్ల పోర్టల్‌లో ఫీజుల వివరాలను మార్చాల్సి రావడంతో అసలు ఏ కాలేజీలో ఎంత ఫీజు ఉంటుందో తెలియక స్టూడెంట్లు అయోమయంలో పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 157 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, వాటిలో 2025-26 నుంచి 2027-28 విద్యాసంవత్సరాల వరకూ కొత్త ఫీజులను ప్రభుత్వం ఈ ఏడాది ఖరారు చేసింది. దీంట్లో 70 కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ 2022లో నిర్ణయించిన ఫీజులే అమలు కానున్నట్టు ప్రకటించింది. అయితే..19 కాలేజీల్లో ఫీజులు తగ్గగా, మరో 63 కాలేజీల్లోనే ఫీజులను పెంచారు. ఫీజుల పెంపుపై 18 కాలేజీలు ముందుగా హైకోర్టును ఆశ్రయించగా, ధర్మాసనం ఈ వ్యవహారాన్ని తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ)కి రిఫర్ చేసింది. దీంతో మరోసారి మేనేజ్‌మెంట్లతో కమిటీ హియరింగ్ నిర్వహించి, పాత ఫీజులే కొనసాగుతాయని స్పష్టం చేసింది. దీంతో సదరు విద్యాసంస్థలు మళ్లీ హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. తుది తీర్పు వచ్చే వరకు గత బ్లాక్ పీరియడ్‌లో ఉన్న ఫీజులనే వసూలు చేసుకోవాలని కాలేజీలకు వెసులుబాటు కల్పించింది.

**వెబ్‌సైట్‌లో ఉండాల్సిందే..**

ఇదే సమయంలో హైకోర్టు మరో కీలక ఆదేశం జారీ చేసింది. ఈ బ్లాక్ పీరియడ్ ప్రారంభంలో టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదించిన (టెంటేటివ్) పెరిగిన ఫీజులు కూడా అమలులోకి వచ్చే అవకాశం ఉందని, ఈ విషయాన్ని కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని అడ్మిషన్ల కన్వీనర్‌ను ఆదేశించింది. అంటే.. ఇప్పుడు పాత ఫీజు కట్టినప్పటికీ, కోర్టు తీర్పు మేనేజ్‌మెంట్లకు అనుకూలంగా వస్తే విద్యార్థులు పెరిగిన ఫీజును అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో సీటు కేటాయింపు నుంచి కాలేజీలో చేరే వరకు ఫీజుపై ఉత్కంఠ కొనసాగనున్నది. 18 కాలేజీలకు కోర్టులో ఊరట లభించడంతో, మంగళవారం మరో 10 ఇంజినీరింగ్ కాలేజీలు కూడా హైకోర్టు గడప తొక్కాయి. అదే బాటలో మరిన్ని కాలేజీలు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. దీంతో మెజారిటీ కాలేజీల్లో ఫీజుల పెంపు వివాదం నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.

**కౌంటర్‌కు సిద్ధమైన ఆఫీసర్లు**

మరోవైపు మేనేజ్‌మెంట్ల తీరుపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన ఫీజులే ఫైనల్ అని, వీటిని సవాల్ చేస్తూ కాలేజీలు కోర్టుకు వెళ్లడంపై కౌంటర్ దాఖలు చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ అధికారులు రెడీ అయ్యారు. కమిటీ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకునే ఫీజులు ఖరారు చేసిందని, దీనిపై కోర్టులో బలమైన వాదనలు వినిపిస్తామని వారు చెబుతున్నారు.

మంగళవారం | హైదరాబాద్
23.06.2026
www.v6velugu.com
వెలుగు

# 26న లాసెట్ అడ్మిషన్లకు నోటిఫికేషన్!

- వచ్చేనెల 2 నుంచి దరఖాస్తులు స్వీకరణ
- 25న పీజీఈసెట్ నోటిఫికేషన్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే లాసెట్ అడ్మిషన్ నోటిఫికేషన్ ఈనెల 26న రిలీజ్ చేయనున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫీస్ లో సోమవారం చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లాసెట్, పీజీఈసెట్ అడ్మిషన్స్ సెట్స్ చర్చించారు. రిజల్ట్ వచ్చిన ఆయా సబ్జెక్టులకు మాత్రమే అడ్మిషన్ల ప్రక్రియ తొలుత ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈనెల 26న లాసెట్ నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నారు. మూడేండ్లు, ఐదేండ్ల ఎల్ఎల్బీ కోర్సులకు జులై 2 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఎల్ఎల్బీ రిజల్ట్ ఇంకా రాకపోవడంతో ఎల్ఎల్ఎం అడ్మిషన్ల ప్రక్రియను జులై నెలాఖరులో చేపట్టాలని డిసైడ్అయ్యారు.



**25న పీజీఈసెట్ నోటిఫికేషన్..**

ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ఈనెల 25న నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నారు. బీటెక్ రిజల్ట్స్ రావడంతో వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభంకానున్నది. అయితే, బీఫార్మసీ ఫలితాలు ఇంకా పెండింగ్ లో ఉండటంతో ఎంఫార్మసీ అడ్మిషన్ల ప్రక్రియను జులై చివరి వారంలో ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు.

# స్థానికత నిర్ధారణకు భిన్న పోకడలా?

- రాజ్యాంగ సంస్థగా స్థిరమైన ప్రమాణాలు పాటించాలి
- అవి చట్టబద్ధ నియమావళికి అనుగుణంగానే ఉండాలి
- టీజీపీఎస్సీ తీరును తప్పుబట్టిన హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: ఉద్యోగ నియామకాల్లో స్థానికత నిర్ధారణకు టీజీపీఎస్సీ అనుసరిస్తున్న భిన్నపోకడలను హైకోర్టు తప్పుబట్టింది. ఒక్కో సందర్భంలో వరుసగా నాలుగేళ్లు చదవలేదన్న కారణంగా తిరస్కరిస్తూ, ఇంకో సందర్భంలో 1 నుంచి 7వ తరగతి వరకు తెలంగాణేతర ప్రాంతంలో చదివారనే కారణంతో తిరస్కరిస్తూ భిన్నమైన వైఖరిని అనుసరిస్తోందని ఆక్షేపించింది. ప్రతికూలమైన ఫలితాన్ని సమర్థించుకోవడానికి ఇలాంటి కారణాలను ముందుకు తీసుకురావడం కమిషన్ ఆలోచనా రాహిత్యాన్ని తెలియజేస్తుందని వ్యాఖ్యానించింది. చట్టబద్ధమైన పద్ధతిలో నిర్ధారిత మార్గదర్శకాలను పాటించకపోవడం కమిషన్ వైఫల్యమేనని పేర్కొంటూ.. ఇలాంటి వైఖరిని హైకోర్టు అనుమతించదని తేల్చిచెప్పింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018లో పేరా 7లోని నిబంధనలను విడివిడిగా కాకుండా కలిపి చదవాలని నిర్దేశించింది. నిబంధనలతోపాటు వాటికున్న వ్యాఖ్యానాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. రాష్ట్రపతి ఉత్తర్వులను అందరికీ ఏకరీతిగా అమలుచేయాలనే నిబంధనకు టీజీపీఎస్సీ చర్యలు విరుద్ధంగా ఉన్నాయంది. రాజ్యాంగ నియామక సంస్థగా స్థానికతకు సంబంధించి స్థిరమైన ప్రమాణాలను పాటించాలని హితవు పలికింది. ఏఈఈల నియామకం కోసం 2022లో జారీచేసిన నోటిఫికేషన్‌లో.. 1 నుంచి 7వ తరగతి వరకు ఏపీలో చదివారనే కారణంతో స్థానికతను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ పి.నిశాంత్ అనే అభ్యర్థి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి.. 'పిటిషనర్‌ను స్థానికుడిగా పరిగణనలోకి తీసుకోవాలంటూ' ఇచ్చిన తీర్పును సవాలుచేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ పి.శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావులతో కూడిన ధర్మాసనం విచారించి ఇటీవల తీర్పు వెలువరించింది.

'స్థానికత నిర్ధారణకు 1 నుంచి 7వ తరగతి వరకు స్థానికంగా చదివి ఉండాలనే నిబంధనను పరిగణనలోకి తీసుకుంటున్నట్లయితే.. అన్ని నియామకాలకు దాన్నే ప్రామాణికంగా తీసుకోవాల్సి ఉంటుంది. అలా తీసుకున్న పక్షంలో.. డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల ఆధారంగా జరిగే నియామకాల్లో రాష్ట్రంలో ఉన్నత విద్యనభ్యసించిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంది. తద్వారా నియామకాల్లో నిబంధనల లక్ష్యం దెబ్బతింటుంది. తెలంగాణలో ఉన్నత విద్య అభ్యసించిన వారిని.. ఇతర ప్రాంతాల్లో ప్రాథమిక విద్య అభ్యసించారనే కారణంతో తిరస్కరించడం సముచితం కాదు' అని హైకోర్టు పేర్కొంది. ప్రస్తుత కేసులో ఒక అభ్యర్థికి వ్యతిరేకంగా.. అనవసరంగా ప్రతికూల వైఖరి అవలంబించినట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. పిటిషనర్ స్థానికతకు సంబంధించి టీజీపీఎస్సీ ఇచ్చిన వివరణను తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. పిటిషనర్ స్థానికత నిర్ధారణలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ టీజీపీఎస్సీ అప్పీలును కొట్టివేసింది.

### జాప్యం.. న్యాయ వివాదాలకు తావివ్వడం సరికాదు

స్థానికత నిర్ణయం పరిపాలనా సౌలభ్యం కోసం కాకుండా చట్టబద్ధ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. రకరకాల కారణాలతో అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించిన సందర్భాల్లో బాధితులు న్యాయ పోరాటం కొనసాగించడం వల్ల.. వారి కెరీర్‌తో పాటు ప్రజావనరులు, కోర్టు సమయం వృథా అవుతుంది. నియామకాల్లో అనవసరమైన జాప్యం జరిగేలా.. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఇవ్వడం సరైంది కాదు. - హైకోర్టు ధర్మాసనం

## 25న పీజీఈసెట్.. 26న లాసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్

ఈనాడు, హైదరాబాద్: ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 25న పీజీఈసెట్... ఎల్ఎల్‌బీలో ప్రవేశానికి 26న లాసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ జారీ చేయాలని విద్యామండలి నిర్ణయించింది. పీజీఈసెట్, లాసెట్ ప్రవేశాల కమిటీల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ మేరకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాద్ • మంగళవారం 23 జూన్ 2026 ఆంధ్రజ్యోతి

## టెక్నికల్, ప్రొఫెషనల్ పోస్టుల్లో స్థానికతకు

# ఏడో తరగతి ప్రామాణికం కాదు

- ఆ నిబంధన ప్రతి పోస్టుకూ బెంచ్ మార్కు కాదు
- దానిని అన్నింటికీ అప్లై చేయలేం..
- అర్హత కోర్సు ఎక్కడ చదివారో అక్కడే స్థానికులు
- రాష్ట్రపతి ఉత్తర్వుల్ని టీఎస్‌పీఎస్సీ సంకుచితంగా అర్థం చేసుకుని సందర్భరహితంగా అమలు చేస్తోంది
- స్థానికత ఏడో తరగతితోనే నిర్ధారణ అయితే అది అన్యాయమైన ఫలితాలకు దారి తీస్తుంది: హైకోర్టు



జస్టిస్ నర్సింగ్‌రావు, జస్టిస్ శ్యాంకోషీ

హైదరాబాద్, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): టెక్నికల్, ప్రొఫెషనల్ డిగ్రీలు అర్హతగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల స్థానికతను నిర్ణయించడానికి 'ఏడో తరగతి వరకూ ఎక్కడ చదివారు?' అనే అంశం ప్రామాణికం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. సదరు పోస్టుకు అర్హతగా నిర్ణయించిన కోర్సు ఎక్కడ చదివారో మాత్రమే చూడాలని.. సంబంధిత అర్హత కోర్సు తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానికులుగా గుర్తించాలని తేల్చిచెప్పింది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంటకు చెందిన పల్లా నిషాంత్.. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పోస్టుకు దరఖాస్తు చేయగా అతడు ఏడో తరగతి వరకూ నాలుగేళ్లపాటు తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో చదివాడని.. ఈ మేరకు అతడికి స్థానికత లేదని టీఎస్‌పీఎస్సీ తిరస్కరించింది. దీనిపై అతడు కోర్టును ఆశ్రయించగా.. సింగిల్ జడ్జి పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. ఆ తీర్పుపై టీఎస్‌పీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలు చేసింది. దానిపై జస్టిస్ శ్యాంకోషీ, జస్టిస్ నర్సింగ్‌రావుతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం.. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 (జీవో నంబర్ 124)లోని 7వ పేరాను క్షుణ్నంగా విశ్లేషించింది. ఈ కేసుకు సంబంధించిన పోస్టులకు.. ఆ పేరాలోని రెండు షరతుల్లో ('ఏడో తరగతి వరకు ఎక్కడ చదివారు'/ 'సంబంధిత అర్హత పరీక్ష ఎక్కడ ఉత్తీర్ణులయ్యారు?') దేన్ని ప్రామాణికంగా తీసుకోవాలి అనేది చూడాలని పేర్కొంది. 'ఏడో తరగతి వరకూ ఎక్కడ చదివారు' అనే నిబంధనను యాంత్రికంగా అమలు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఇక్కడ టీఎస్‌పీఎస్సీ రాష్ట్రపతి ఉత్తర్వులను సంకుచిత దృష్టితో అర్థంచేసుకుంటోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాష్ట్రపతి ఉత్తర్వుల మొత్తం ఉద్దేశాన్ని అర్థం చేసుకోకుండా కేవలం 'ఏడో తరగతి వరకు ఎక్కడ చదివారు' అనే షరతును సందర్భరహితంగా టీఎస్‌పీఎస్సీ అమలు చేస్తోందని ఆక్షేపించింది. దీన్ని టెక్నికల్, ప్రొఫెషనల్ పోస్టులకు అలాగే అప్లై చేస్తే సదరు పేరా 7 (1)(ఏ) అర్థం లేకుండా మారిపోతుందని తెలిపింది. 'ఏడో తరగతి వరకూ ఎక్కడ చదివారు' అనే నిబంధన ప్రతి పోస్టుకూ బెంచ్ మార్క్ కాదని.. సదరు పోస్టుకు ఉన్న కనీస అర్హత ఏంటో తెలుసుకోకుండా అన్నింటికీ అప్లై చేయలేమని తెలిపింది. పేరా 7 (1)(ఏ) లో పేర్కొన్న రిలవెంట్ క్వాలిఫైంగ్ ఎగ్జామినేషన్ (సంబంధిత అర్హత పరీక్ష) అనేది చాలా ముఖ్యమైనదని.. ఒక అభ్యర్థి సంబంధిత అర్హత పరీక్షకు సంబంధించిన కోర్సును వరుసగా నాలుగేళ్లు స్థానికంగా చదివాడా? లేదా? అనేది చూడాలని పేర్కొంది. 'స్థానికత అనేది ఏడో తరగతిలోనే నిర్ధారణ అయితే పెద్ద పెద్ద అర్హతలు కలిగిన ప్రొఫెషనల్ పోస్టుల్లో 'సంబంధిత అర్హత పరీక్ష' అనే పదానికి అర్థం లేకుండా పోతుంది. స్థానికత ఏడో తరగతిలోనే నిర్ధారణ అయితే అది అన్యాయమైన ఫలితాలకు దారితీస్తుంది. ఉన్నత విద్య మొత్తం తెలంగాణలోనే చదివినప్పటికీ ప్రాథమిక దశలో పాఠశాల విద్య ఇక్కడ చదవలేదనే కారణంతో నాన్ లోకల్ అంటే ఎలా? కాబట్టి.. రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పేరా 7 (1)(ఏ) లో పేర్కొన్న సంబంధిత అర్హత పరీక్ష అనే నిబంధనను పోస్టులవారీగా సహేతుక పద్ధతిలో అమలు చేయాలి' అని ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ.. టీఎస్‌పీఎస్సీ అప్పీల్‌నుకొట్టేసింది.

మంగళవారం । 23 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# జేఎన్‌టీయూహెచ్ పరిణామాలపై సీఎంవో ఆరా

- రిజిస్ట్రార్, రెక్టార్‌ను తీసేయడంపై డిప్యూటీ సీఎం ఆగ్రహం
- రిజిస్ట్రార్‌తో సంప్రదింపులు జరిపిన భట్టి.. ఆ తర్వాత సీఎంకు వివరణ



సాక్షి, హైదరాబాద్: జవహర్‌లాల్ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీ యూహెచ్) పరిణామాలపై సీఎం కార్యాలయం ఆరా తీస్తోంది. ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి నివేదిక కోరింది. వీసీ తీరుపై సీఎం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలిసింది. యూనివర్సిటీలో ఏం జరుగుతోందో సమగ్ర వివరాలు అందించాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను కోరినట్లు తెలిసింది. అవసరమైతే వీసీని పిలిపించి మాట్లాడతానని ముఖ్యమంత్రి అన్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జేఎన్‌టీయూహెచ్‌లో ఇటీవల కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్‌ను ఒకే రోజు వీసీ తీసివేశారు. వారి స్థానంలో కొత్తవారిని నియమించారు. అంతటితో ఆగకుండా ఈ ఇద్దరిపై ఆరోపణలు వచ్చాయంటూ, దానిపై విచారణ చేపట్టాలని కొంతమందితో కమిటీ వేసినట్లు తెలిసింది. తొలగించిన రిజిస్ట్రార్ ఉప ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గానికి చెందిన వ్యక్తి. దీంతో అసలేం జరిగిందో తెలుసుకునేందుకు ఇటీవల ఆయనను పిలిపించినట్లు, ప్రైవేటు కాలేజీల అఫ్లియేషన్ల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, దీన్ని అడ్డుకున్నందుకే తనను తీసివేశారని ఆయన డిప్యూటీ సీఎంకు చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. విషయం విన్న సీఎం వీసీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం కూడా ముఖ్యమంత్రి వద్ద వీసీల సమావేశానికి వచ్చినప్పుడు ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. చాంబర్‌లో ఆయన చేసిన వ్యాఖ్యల సీసీ ఫుటేజ్‌ని కూడా సీఎం ముందుకు తెచ్చారని, వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని వీసీ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవాలనేది అధికారులతో చర్చిస్తానని ఆయన అన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, యూనివర్సిటీ పరిణామాలపై సీఎం కార్యాలయం వీసీని ఫోన్‌లో సంప్రదించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా వివాదాస్పదమవుతున్నాయి. 'వాళ్ళను తీసివేసే అధికారం నాకుంది. రాజకీయ ప్రోద్బలంతో మళ్ళీ పెడితే నేను వీసీ పదవికి రాజీనామా చేస్తా'అని ఆయన సీఎంవోను హెచ్చరించినట్లు సమాచారం. ఈ పరిణామంపై అవాక్కయిన సీఎంవో అధికారులు విషయాన్ని సీనియర్ అధికారి ద్వారా ముఖ్యమంత్రికి చేరవేసినట్లు తెలిసింది. మరోవైపు ఇంటెలిజెన్స్ అధికారులు యూనివర్సిటీ పరిణామాలపై స్వయంగా వచ్చి ఆరా తీసినట్లు , త్వరలో రికార్డుల తనిఖీ ఉండొచ్చని యూనివర్సిటీ వర్గాలు చెబుతున్నాయి.

దిశ శుక్రవారం, జూన్ 19, 2026

# ఎప్‌సెట్ స్లాట్ బుకింగ్

- నేటి నుంచి ఈ నెల 28 వరకు అవకాశం



**దిశ, తెలంగాణ బ్యూరో:** టీజీఈఏపీసెట్-2026 మొదటి విడత ఇంజినీరింగ్, ఫార్మసీ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, టీజీఈఏపీసెట్ కన్వీనర్ ఎ.శ్రీదేవసేన కౌన్సెలింగ్ వివరాలను గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులు తమకు నచ్చిన కాలేజీలు, కోర్సులను ఎంచుకునేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 37 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నేటి నుంచి ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ కోసం నేటి నుంచి ఈ నెల 28 వరకు అవకాశం కల్పించారు. ఈ నెల 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఈ నెల 25 నుంచి జూలై 1 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, జూలై 4న లేదా అంతకంటే ముందు మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. వెబ్ ఆప్షన్ల సవరణలకు జూలై 5 నుంచి 7 వరకు అవకాశం ఉంది. మొదటి విడత సీట్ల కేటాయింపు జూలై 10న లేదా అంతకుముందు ఉంటుంది. మంచి కాలేజీలు, కోర్సుల్లో సీటు పొందేందుకు అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లను ఎంచుకోవాలని కన్వీనర్ కోరారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ https://tgeapcet.nic.inను సంప్రదించాలని సూచించారు.

ఈనాడు

# క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో 2 తెలంగాణ విద్యాసంస్థలు

- ఐఐటీహెచ్ పైపైకి.. హెచ్‌సీయూ కిందకి
- ఈసారి ఉస్మానియా స్థానం గల్లంతు

ఈనాడు, హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక 'క్యూఎస్ ప్రపంచ ర్యాంకింగ్స్-2027'లో ఈసారి తెలంగాణ నుంచి రెండు విద్యాసంస్థలకు స్థానం దక్కింది. విశ్వవిద్యాలయాల్లో వివిధ అంశాల బోధన తీరుతెన్నులపై సర్వే నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఉన్నతవిద్య నెట్‌వర్క్ సంస్థ క్వాకరెల్లీ సైమండ్స్ (క్యూఎస్) భారత్ సహా విదేశీ విద్యాలయాల ర్యాంకులను గురువారం ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 1,500లకు పైగా విద్యాసంస్థలకు ర్యాంకింగ్స్ కేటాయించగా.. తెలంగాణలో ఐఐటీ హైదరాబాద్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) చోటు దక్కించుకున్నాయి. ఐఐటీహెచ్ ర్యాంకు మెరుగుపడగా, హెచ్‌సీయూ స్థానం తగ్గింది. ఏపీ నుంచి ఒక్క విద్యాసంస్థకూ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కలేదు.

### వర్సిటీల పరిస్థితి విపులంగా..

ఐఐటీహెచ్ 2025లో ర్యాంకింగ్స్‌లో 681-690 మధ్య ఉండగా 2026లో 664వ స్థానంలో నిలిచింది. తాజాగా 588వ ర్యాంకు సాధించింది. పరిశోధనలో ఉత్తమ పనితీరు, ఆచార్యుల సైటేషన్ల సూచీలో సంస్థ స్కోర్ 86.80కి పెరగడంతో ఈ ర్యాంకు సాధ్యమైంది. 2025, 2026లలో 801-850 మధ్య ర్యాంకుల్లో నిలిచిన హెచ్‌సీయూ ఈసారి 851-900 పరిధికి పడిపోయింది. భవిష్యత్తులో మెరుగైన ర్యాంకు సాధించేందుకు వివిధ స్థాయుల్లో చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ జె.అనురాధ తెలిపారు. రెండేళ్లుగా 1,201-1,400 పరిధిలో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఈసారి 1,500లలో కూడా స్థానం దక్కలేదు. వీసీ ఆచార్య ఎం.కుమార్‌ను వివరణ కోరగా.. చోటు దక్కకపోవడంపై సమీక్షించుకుంటామన్నారు. హైదరాబాద్‌లో క్యాంపస్‌లు ఉన్న డీమ్డ్ వర్సిటీ బిట్స్-పిలానీ ర్యాంకు మెరుగుపరుచుకొని 668 నుంచి 575కు చేరుకోగా.. అమిటీ వర్సిటీ 901-950 పాయింట్ల మధ్య స్థానం దక్కించుకుంది.

### 52 ఉన్నత విద్యాసంస్థలకు చోటు

దిల్లీ: క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2027లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. మన దేశానికి చెందిన 52 విశ్వవిద్యాలయాలకు ర్యాంకింగ్స్ జాబితాలో చోటు లభించింది. దీంతో అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ తర్వాత ప్రపంచంలో అత్యధిక ప్రాతినిధ్యం ఉన్న ఉన్నత విద్యా వ్యవస్థగా భారతదేశం నిలిచింది.

★ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ దిల్లీ.. 118వ ర్యాంకు సాధించి, అత్యున్నత స్థానం పొందిన భారతీయ విద్యాసంస్థగా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. గత ఏడాది 123వ స్థానంలో ఉన్న ఈ సంస్థ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుంది.

# నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- రాష్ట్రవ్యాప్తంగా 37 సహాయ కేంద్రాలు
- కొత్తగా హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సెంటర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈ నెల 19వ తేదీ నుంచి స్లాట్ బుక్ చేసుకోవచ్చు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి కొత్తగా శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు.

### ఇదీ షెడ్యూల్...

- ➡ జూన్ 19–28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడం
- ➡ 22–29: ధ్రువపత్రాల పరిశీలన
- ➡ జూన్ 25–జులై 1: వెబ్ ఆప్షన్ల ఎంపిక
- ➡ జులై 4వ తేదీలోపు: మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు
- ➡ జులై 5–7: అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం.. లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్
- ➡ జులై 10లోపు: మొదటి విడత సీట్ల కేటాయింపు

### 24వ తేదీ నాటికి స్పష్టత..

ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించిన వారు 1,44,704 మంది. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉండనున్నాయి. సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.

### వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్

కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తుంది. తహసీల్దారు ఇచ్చిన తాజా ఆదాయ సర్టిఫికెట్‌ను ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే బోధనా రుసుములు పొందేందుకు విద్యార్థులు అర్హులు. గ్రామీణ, పట్టణ, నగర.. అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను ప్రభుత్వమే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది.

శుక్రవారం । 19 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఫస్ట్.. లీనియర్ ఆల్జీబ్రా

- కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో తొలి ఏడాది నుంచి ప్రాధాన్యం ఇవ్వాలన్న ఏఐసీటీఈ
- రెండో ఏడాది డేటా స్ట్రక్చరే కీలకం.. కోర్ గ్రూపులకు డేటా విజువలైజేషన్
- మూడో ఏడాది బిగ్ డేటా అనాలసిస్
- ఎమర్జింగ్ కోర్సుల్లో చేరిన సరికొత్త సిలబస్
- యూనివర్సిటీలకు ఏఐసీటీఈ మార్గదర్శకాలు



సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా 12.53 లక్షల మంది ఇంజనీరింగ్‌లో చేరుతున్నారు. వీరిలో 3.9 లక్షల మంది కంప్యూటర్ కోర్సుల్లో చేరేవారే. తెలంగాణలో 1.16 లక్షల సీట్లలో 70 శాతం కంప్యూటర్ సైన్స్ బ్రాంచీలోనే చేరుతున్నారు. డేటా సైన్స్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ కోర్సులపై విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. అయితే, కోర్ గ్రూపు విద్యార్థులు వీటిని ఓ పేపర్‌గా ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిలబస్‌పై అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) కసరత్తు చేసి మారుతున్న కాలానికి అనుకూలంగా వీటిని తీర్చిదిద్దాలని దేశంలోని అన్ని యూనివర్సిటీలకు సూచించింది.

## లీనియర్ ఆల్జీబ్రాపై ఫోకస్

కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో మొదటి ఏడాది నుంచి లీనియర్ ఆల్జీబ్రాకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీటీఈ సూచిస్తోంది. ప్రస్తుతం ఏఐ, ఎంఎల్, డేటాసైన్స్, గ్రాఫిక్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాలన్నింటికీ లీనియర్ ఆల్జీబ్రానే పునాది వంటిది. ఏఐఎంఎల్‌లో వాడే టేబుల్స్, ఇమేజ్‌లు, వీడియోలు అంకెల రూపంలో ఉంటాయి. కంప్యూటర్ డేటాను మ్యాట్రిక్స్, వెక్టర్ల రూపంలో నిల్వచేసి ప్రాసెస్ చేసేదే ఈ లీనియర్ ఆల్జీబ్రా. జీపీఎస్, డ్రోన్లు, రోబోటిక్స్, గ్రాఫిక్స్, ఏఐలో డేటా ప్రాతినిధ్యానికిది కీలకం. ఇందులో మరో కీలకమైన ఈజెన్ వ్యాల్యూస్, ఈజెన్ వెక్టర్స్ సరిగ్గా ప్రాక్టీస్ చేస్తేనే ఫేస్ రికగ్నైజేషన్, గూగుల్ సెర్చ్ అల్గారిథమ్, ఇమేజ్ కంప్రెషన్, ఏఐ మోడల్స్‌పై పట్టు దొరుకుతుంది. అయితే, అకడమిక్ అధ్యాపకులు దీన్ని థియరీగానే అందిస్తారు. దీనివల్ల ఏఐపై సరైన పట్టు రావడం లేదు. క్యాంపస్ సెలెక్షన్స్‌లో విద్యార్థులు వెనుకబడి ఉండటానికి లీనియర్ ఆల్జీబ్రాపై పట్టు లేకపోవడమేనని తేలింది. ఈ నేపథ్యంలో సాఫ్ట్‌వేర్ నిపుణుల చేత పార్ట్‌టైం బోధన చేయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఏఐసీటీఈ సూచించింది.

## కోర్ గ్రూపులపైనా విజువల్

సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి కోర్ గ్రూపుల వారూ ఇప్పుడు ఏఐ పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంది. భవన నిర్మాణం, యంత్ర పరికరాల తయారీ మొత్తం ఏఐపైనే నడుస్తోంది. ఈ కారణంగా కోర్ గ్రూపులను అప్‌డేట్ చేయాలని ఏఐసీటీఈ సూచించింది. కోర్ గ్రూపుల్లో ఏఐ, డేటా మైనింగ్, డేటా విజువలైజేషన్ వంటి సబ్జెక్టులను ప్రవేశ పెడుతున్నారు. మూడో ఏడాది విద్యార్థులకు డీప్ లెర్నింగ్‌పై చాప్టర్లు ఉంటాయి. బిగ్ డేటా అనాలసిస్ చేసేలా అవసరమైన రీఇన్‌ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ విధానం అవసరమని ఏఐసీటీఈ చెబుతోంది. జనరేటివ్ ఏఐ, లాంగ్ లెర్నింగ్ మాడ్యూల్స్ వంటివి నాల్గో సంవత్సరంలో కీలకం చేశారు. అయితే, ప్రతీ కాలేజీలోనూ పైథాన్ ప్రోగ్రామింగ్ ల్యాబ్, మెషీన్ లెర్నింగ్ లేబొరేటరీ డేటా అనలిటిక్స్ ల్యాబ్, కంప్యూటర్ విజన్ ల్యాబ్, ఏఐ ప్రాజెక్టు ల్యాబ్ ఉండాలని చెబుతోంది. ఇలాంటి మౌలిక వసతులపై ప్రతీ వర్సిటీ దృష్టి పెట్టాలని, ఇవన్నీ ఉన్నప్పుడే అనుబంధ గుర్తింపు ఇవ్వడం మంచిదని అంటోంది.

## 'దోస్త్' గడువు పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి దోస్త్ గడువును పెంచినట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడో దశ కౌన్సెలింగ్‌కు ఈ నెల 21 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. వెబ్ ఆప్షన్లు 22 వరకూ ఇవ్వొచ్చు. మూడో దశ సీట్ల కేటాయింపు ఈ నెల 25న చేపడతారని ఆయన తెలిపారు.

## పర్యాటకం, లాజిస్టిక్స్‌లో
# సర్టిఫికెట్ కోర్సులు!

» త్వరలో ప్రారంభించనున్న మహాత్మా గాంధీ వర్సిటీ

» ఆన్‌లైన్ విద్యావకాశాలకు టీ-శాట్‌తో ఎంవోయూ

హైదరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన ఆన్‌లైన్ విద్య, ఉపాధి నైపుణ్యాల శిక్షణ అందించేందుకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) త్వరలోనే కొత్త కోర్సులను ప్రవేశపెట్టబోతోంది. ఎంజీయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం, తెలంగాణ స్కిల్ అండ్ అకడమిక్ ట్రైనింగ్ (టీ-శాట్) మధ్య ఈ మేరకు అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా ప్రస్తుతం కొనసాగుతున్న ఆన్‌లైన్ తరగతులను విస్తరించడంతో పాటు కొత్త సర్టిఫికెట్ కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. గురువారం ఎంజీయూ ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీ-శాట్ సీఈవో బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక, భౌగోళిక పరిమితులతో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే టీ-శాట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. వర్సిటీలతో భాగస్వామ్యాల ద్వారా మార్కెట్ అవసరాలకు అనుగుణమైన ప్రత్యేక సర్టిఫికెట్ ప్రోగ్రాములను రూపొందించి, విద్యార్థుల్లో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పర్యాటక నిర్వహణ, లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ వంటి ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. లైవ్ లెక్చర్లు, రికార్డెడ్ క్లాసులు, అసైన్మెంట్లు, వర్క్‌షాప్‌లతో రూపొందించిన శిక్షణా మాడ్యూల్స్‌కు విద్యార్థుల నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ ఎంవోయూతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గ్రామీణ, పరిమిత వనరులున్న ప్రాంతాల్లోని యువతకు ఈ ఆన్‌లైన్ కోర్సులు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఇప్పటికే కొనసాగుతున్న టూరిజం ఆన్‌లైన్ తరగతులను మరింత విస్తరించడంతో పాటు కొత్త సర్టిఫికెట్ కోర్సులనూ ఈ ఒప్పందం ద్వారా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# ఐఐటీహెచ్ @ 588

## క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో విద్యాసంస్థ స్థానమిదీ..



- జాబితాలోని టాప్-200 విద్యాసంస్థల్లో మనదేశానికి చెందిన మూడింటికే చోటు
- 851-900 బ్యాండ్‌లో హెచ్‌సీయూ
- మొత్తం 1504 విద్యాసంస్థల్లో మనవి 52
- దేశంలోని 20ఐఐటీల్లో పన్నెండింటికి చోటు

కంది, హైదరాబాద్ సిటీ, హైదరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థల జాబితా(క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్)లో.. సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్ 588వ గ్లోబల్ ర్యాంకు సాధించింది. అలాగే.. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం 851-900 బ్యాండ్‌లో చోటు దక్కించుకుంది. ప్రపంచ స్థాయి

మిగతా 7వ పేజీలో..

# ఐఐటీహెచ్ @ 588

(మొదటిపేజీ తరువాయి)

విద్యాప్రమాణాలు, కరిక్యులమ్, నాణ్యమైన విద్య వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులు ప్రకటిస్తారు. ఐఐటీహెచ్ ర్యాంకు ఈసారి నిరుటి కంటే 76 స్థానాలు మెరుగుపడిందని (2026 ర్యాంకింగ్స్‌లో 664వ స్థానంలో నిలిచింది) వర్సిటీ అధికారులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే.. పరిశోధనల్లో గ్లోబల్ రేంజ్‌లో ఐఐటీ హైదరాబాద్‌కు 123వ స్థానం దక్కిందని పేర్కొన్నారు. 2008లో ప్రారంభమైన ఐఐటీ హైదరాబాద్ 17 ఏళ్లలోనే దేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థల్లో ఒకటిగా ఎదిగిందని సంస్థ డైరెక్టర్ బీఎస్ మూర్తి పేర్కొన్నారు. ఈ పురోగతి తమ పరిశోధన, డీప్‌టెక్ ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి గుర్తింపు అని ఆయన గుర్తుచేశారు. ఈ విజయం అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, యాజమాన్యం సమష్టి కృషి ఫలితమని క్యూఎస్ ర్యాంకింగ్ సమన్వయకర్త డాక్టర్ సౌరభ్ శాండిల్య పేర్కొన్నారు. ఇక.. ఈ జాబితాలో చోటు సాధించడం, తమ ర్యాంకు నిలకడగా ఉండడం.. తమ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల అవిశ్రాంత అంకితభావానికి నిదర్శనమని హెచ్‌సీయూ వీసీ అనూరాధ అన్నారు. కాగా.. క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ జాబితాలోని టాప్-200 విద్యాసంస్థల్లో ఐఐటీ ఢిల్లీ (118వ ర్యాంకు), ఐఐటీ బాంబే (134వ ర్యాంకు), ఐఐటీ మద్రాస్ (170వ ర్యాంకు) మాత్రమే ఉన్నాయి. వీటిలో ఐఐటీ ఢిల్లీ గత ఏడాది 123వ స్థానంలో నిలవడం గమనార్హం. దేశంలోని మొత్తం 20 ఐఐటీల్లో పన్నెండు ఈ జాబితాలో స్థానం సంపాదించాయి. అమెరికాలోని మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ) ప్రపంచస్థాయిలో 1వ స్థానాన్ని వరుసగా 15వసారి నిలబెట్టుకుంది. ఇంపీరియల్ కాలేజ్ లండన్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీలు ఉమ్మడిగా 2వ స్థానంలో నిలిచాయి. మొత్తం 1504 విద్యాసంస్థలకు ర్యాంకులు ప్రకటించగా.. అందులో అత్యధికంగా అమెరికాకు చెందిన 184 విద్యాసంస్థలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.. యూకే (93), చైనా (85), జర్మనీ (60) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మన దేశానికి చెందిన 52 విద్యాసంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో 26 గత ఏడాది కంటే తమ స్థానాలను మెరుగుపరుచుకోగా.. తొమ్మిది విద్యాసంస్థలు గత ఏడాది ర్యాంకులనే సాధించాయి. 15 విద్యాసంస్థల ర్యాంకులు నిరుటి కన్నా తగ్గాయి. రెండు విద్యాసంస్థలు (ఐఐటీ ధన్‌బాద్, భారతీయార్ యూనివర్సిటీ) కొత్తగా ఈ జాబితాలో చోటు సాధించాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఎంప్లాయబిలిటీలో కార్పొరేట్ కంపెనీలు మెచ్చిన విద్యాసంస్థల విభాగంలో అమెరికాలోని అనేక దిగ్గజ వర్సిటీలను అధిగమించి మన దేశానికి చెందిన ఐఐటీ బాంబే 32వ స్థానంలో, ఐఐటీ ఢిల్లీ 39వ స్థానంలో నిలవడం గమనార్హం. ప్రపంచ ఓవరాల్ ర్యాంకింగుల్లో భారత వర్సిటీలు/విద్యాసంస్థలు టాప్-100లో లేకున్నా.. పరిశోధనలు, ఉద్యోగాల కల్పనలో మాత్రం టాప్-100 జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

**నమస్తే తెలంగాణ**
హైదరాబాద్
శుక్రవారం 19 జూన్ 2026
www.ntnews.com

# నేటి నుంచి ఎంసెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 18 (నమస్తే తెలంగాణ): రా ష్ట్రంలో 2026-27 విద్యాసంవత్సరానికి ఇంజి నీరిం గ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో అడ్మిషన్లకు తొలి వి డత కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానున్నది. ఈనెల 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు, స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నట్టు పేర్కొన్నది. 25 నుంచి జూలై 1వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని, 4 నుంచి సీట్ల కేటాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్షన్లలో మార్పులు, చేర్పులకు 5నుంచి 7వరకు అవకాశం కల్పించినట్టు వెల్లడించింది. 10లోగా సీట్ల అలాట్‌మెంట్ ప్రొవి జనల్ జాబితాను విడుదల చేస్తామని వివరించింది. 10నుంచి 14వరకు వెబ్‌సైట్ ద్వారా ట్యూషన్ ఫీజు, సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని సూచించింది. పూర్తి వివరాలకు https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరింది.

మన తెలంగాణ
శుక్రవారం 19, జూన్ 2026

# నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు శుక్రవారం(జూన్ 19) నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది. ఆగస్టు 15 వరకు మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ జరగనుంది. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా అర్హులైన విద్యార్థులు ఈ నెల 19 నుంచి 28 వరకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఈ నెల 22 నుంచి 29 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనునున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 25 నుంచి జులై 1 వరకు వెబ్ ఆప్షన్లనమోదు చేసుకోవాల్సి ఉంటుంది. జులై 7వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 10 నుంచి 14 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అయితే, రాష్ట్రంలో గత ఏడాది నుంచి జోసా పద్ధతిలోనే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ మాక్ కౌన్సిలింగ్‌ని నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతిలో ఎంపిక చేసుకున్న కళాశాలల నుంచి సీట్లను కేటాయించనున్నారు. విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ఆధారంగా కళాశాలలు, బ్రాంచీలు ఎంపిక చేసుకుంటే వారికి ఏ కళాశాలలో సీటు వస్తుందో మాక్ కౌన్సెలింగ్ ద్వారా అవగాహన వస్తుంది. జులై 4న మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు తర్వాత జులై 5,6 తేదీలలో వెబ్ ఆప్షన్ల మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
19.06.2026
www.v6velugu.com

# కంప్యూటర్ సైన్స్‌పై ఏఐ ఎఫెక్ట్

## సివిల్, మెకానికల్, ఈఈఈ వైపు స్టూడెంట్లు

**ఇంజినీరింగ్ కోర్ బ్రాంచ్‌ల్లో పెరుగుతున్న అడ్మిషన్లు**
**నేటి నుంచి ఎప్‌సెట్ అడ్మిషన్ కౌన్సెలింగ్**



**హైదరాబాద్, వెలుగు:** ఇంజినీరింగ్ అంటేనే 'కంప్యూటర్ సైన్స్' అన్నట్లుగా సాగిన దశాబ్ద కాలపు ట్రెండ్.. ఇప్పుడు యూటర్న్ తీసుకుంటోంది. ఐటీ రంగంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నీలి నీడలు కమ్ముకోవడం, అంతర్జాతీయ కంపెనీల్లో నిరంతర లేఆఫ్స్ కొనసాగుతుండటంతో పేరెంట్స్, స్టూడెంట్ల ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోంది. సాఫ్ట్‌వేర్ వైపు గుడ్డిగా వెళ్లడం కంటే.. ఎవర్ గ్రీన్ బ్రాంచ్‌లైన సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి సంప్రదాయ కోర్సుల్లో చేరడమే సేఫ్ అని అభ్యర్థులు భావిస్తున్నారు. కోర్ బ్రాంచ్‌లు తీసుకున్నా అవసరమైతే సాఫ్ట్ వేర్ వైపు వెళ్లొచ్చని, లేదంటే సర్కారు కొలువులు, ప్రైవేట్ జాబులు చేయవచ్చనే ఆలోచన మొదలైంది. ఈ క్రమంలో నేటి నుంచి ఎప్‌సెట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నాయి.

మిగతా 4లో



# కంప్యూటర్ సైన్స్‌పై ఏఐ ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 179 ఇంజినీరింగ్ కాలేజీల్లో 1.24 లక్షల సీట్లున్నాయి. వీటిలో 70శాతానికి పైగా సీట్లు కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులవే. మొత్తం సీట్లలో 70 శాతం కన్వీనర్ కోటాలో సర్కారు కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తుంది. కంప్యూటర్ సైన్స్‌కు ఉన్న క్రేజ్ కారణంగా గతంలో కోర్ బ్రాంచ్‌ల్లో సీట్లు మిగిలిపోయేవి. దీంతో చాలా కాలేజీలు కోర్ బ్రాంచీల సెక్షన్లు ఎత్తేశాయి. ప్రభుత్వం జోక్యం చేసుకొని భవిష్యత్ అవసరాల నేపథ్యంలో కోర్ గ్రూపులు ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. దీనికి అనుగుణంగా ప్రతి కాలేజీలో కోర్ బ్రాంచీలు ఉండాలని యూనివర్సిటీలు నిబంధనలు తెచ్చాయి. దీంతో ప్రతి కాలేజీలో కొన్ని కోర్సులు కంటిన్యూ చేస్తూ వస్తున్నారు.

**ఏఐ రాకతో అలర్ట్..**

ఏఐ టూల్స్ రాకతో సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రైమరీ స్థాయి ఉద్యోగాలు తగ్గిపోతాయనే అభిప్రాయాలు నెలకొన్నాయి. ఒకప్పుడు సీఎస్ఈలో సీటు దొరకడమే గొప్పగా స్టూడెంట్లు భావించేవారు. కానీ, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ కొలువుల్లో గ్యారంటీ లేదనే ఆందోళనతో.. అటు ప్రభుత్వరంగం, ఇటు ప్రైవేట్ తయారీ రంగంలో స్థిరమైన అవకాశాలు ఉండే కోర్ గ్రూపుల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లకు గతంలో ఉన్నంత పోటీ ఈ మధ్య కనిపించడం లేదు. నాలుగేళ్ల డేటాను పరిశీలిస్తే.. కోర్ గ్రూపుల్లో అడ్మిషన్ల శాతం పెరుగుతున్న విషయం స్పష్టమవుతుంది.

**సంప్రదాయ కోర్సులకు పూర్వవైభవం**

మూడేండ్ల డేటాను పరిశీలిస్తే.. సివిల్, మెకానికల్, ఈఈఈ విభాగాల్లో అడ్మిషన్లు పెరుగుతున్నాయి. ఇందుకు కోర్ బ్యాంచ్ లలో సీట్లు తగ్గడం, ఉన్న సీట్లకు డిమాండ్ పెరగడం ప్రధాన కారణాలు. 2022-23లో కేవలం 30.57 శాతంగా ఉన్న కోర్ అడ్మిషన్లు, 2024-25 నాటికి ఏకంగా 80.09 శాతానికి, 2025-26లో 63 శాతానికి చేరడం గమనార్హం.

## వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో

# దేశం నుంచి మూడు వర్సిటీలు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని టాప్ 200 యూనివర్సిటీల జాబితాలో భారత్ నుంచి మూడు ఐఐటీలకు చోటు దక్కింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీ ఢిల్లీ) అగ్రస్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకొని, 123వ ర్యాంకు నుంచి 118 గ్లోబల్ ర్యాంకుకు చేరుకుంది. మొత్తం 100కి 65.7 స్కోరును సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా యూనివర్సిటీల పనితీరును అంచనా వేసే క్యూఎస్ యూనివర్సిటీ వరల్డ్ ర్యాంకింగ్స్2027ను విడుదల చేసింది. ఐఐటీ ఢిల్లీ తర్వాత ఐఐటీ బాంబే 134వ స్థానం, ఐఐటీ మద్రాస్ 170వ స్థానంలో నిలిచాయి. పరిశోధనల నాణ్యతను ప్రతిబింబించే 'సైటేషన్స్ పర్ ఫ్యాకల్టీ' విభాగంలో ఐఐటీ ఢిల్లీ 97.3 స్కోరుతో అద్భుత ప్రదర్శన కనబరిచింది. దేశంలోనే రెండో అత్యుత్తమ స్థానంలో నిలిచిన ఐఐటీ బాంబే... సైటేషన్స్ పర్ ఫ్యాకల్టీలో 79.3 స్కోరు, మూడో స్థానంలో నిలిచిన ఐఐటీ మద్రాస్.. సైటేషన్స్ పర్ ఫ్యాకల్టీలో 95.3 స్కోరును సాధించింది.

# డిగ్రీలో కొత్త కోర్సులపై స్పష్టత

- మూడో విడత దోస్త్ నుంచి 64 కాలేజీల్లో అందుబాటులోకి..
- ఉస్మానియా పరిధిలో 17 కాలేజీల్లో బీకాం డిజిటల్ కామర్స్
- బీటెక్‌కు సమానంగా డాటా సైన్స్‌తో బీఎస్సీ నాలుగేళ్ల కోర్సు
- బీకాం, బీఎస్సీతో పాటు బీఏలో కూడా పలు కొత్త కోర్సులు

హైదరాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): డిగ్రీలో కొత్త కోర్సులపై ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. రాష్ట్రంలోని 5 యూనివర్సిటీల పరిధిలో ఈ కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించే కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి గత కొద్ది నెలలుగా కసరత్తు చేసిన సంగతి తెలిసిందే. పరిశ్రమ వర్గాలతో పలు సమావేశాలు నిర్వహించి కొత్త కోర్సులకు రూపకల్పన చేసింది. మూడేళ్ల డిగ్రీలో 30 కోర్సులు ప్రారంభించాలని భావించినప్పటికీ ఏఐసీటీఈ, యూజీసీ అనుమతులు లేవంటూ విద్యా శాఖ ఉన్నతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ తొలి రెండు విడతల్లో కొత్త కోర్సులను ప్రకటించలేదు. ఎట్టకేలకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడంతో దోస్త్ మూడో విడతలో ప్రదర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని 36 కాలేజీల్లో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో బీకాం (డిజిటల్ కామర్స్) అత్యధికంగా 17 కాలేజీల్లో ఉంది. ఈ కోర్సులో ఈ-కామర్స్, ఎం-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్ ప్రధాన సబ్జెక్టులుగా ఉన్నాయి. బీటెక్‌కు సమానంగా బీఎస్సీ (డేటా సైన్స్, ఏఐ, ఎంఎల్) నాలుగేళ్ల కోర్సు ప్రవేశపెట్టారు. ఇది 7 కాలేజీల్లో ఉంది. బీకాం (ఫైనాన్స్ టెక్నాలజీ) 7 కాలేజీల్లో, బీకాం (ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) 2 కాలేజీల్లో, బీఎస్సీ (డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ నాలుగేళ్ల కోర్సు, బీఏ (ల్యాండ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్), బీఏ (డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్) ఒక్కో కాలేజీలో ఉన్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని 8 కాలేజీల్లో బీఏ (సైబర్ సెక్యూరిటీ, సైబర్ గవర్నమెంట్), బీఏ (డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్) కోర్సులు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 8 కాలేజీల్లో, తెలంగాణ వర్సిటీ పరిధిలోని 6, పాలమూరు వర్సిటీ పరిధిలోని 6 కాలేజీల్లో బీఏ, బీకాం, బీఎస్సీలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, దోస్త్ మూడో విడత దరఖాస్తు గడువు ఈ నెల 21 వరకు ఉంది. ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండాలన్న లక్ష్యంగా ఈ కోర్సులను రూపొందించామని తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. దోస్త్ మూడో విడత కౌన్సెలింగ్ నుంచి ఈ కొత్త కోర్సుల్లో చేరవచ్చని పేర్కొన్నారు.

# పాలిసెట్ అభ్యర్థులకు పరేషాన్!

- సర్వర్ డౌన్‌తో తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియకు ఆటంకం
- హెల్ప్‌లైన్ కేంద్రాల్లో అభ్యర్థులు, తల్లిదండ్రుల పడిగాపులు

హైదరాబాద్ సిటీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : పాలిసెట్ తుది విడత కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులకు పరేషాన్ తప్పలేదు. మంగళవారం ఉదయం నుంచే సర్వర్ డౌన్ కావడంతో రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్ నిమిత్తం హెల్ప్‌లైన్ కేంద్రాలకు వచ్చిన అభ్యర్థులు గంటల తరబడి అక్కడే పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఉదయం పూట స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు సాయంత్రం వరకు ధ్రువపత్రాల వెరిఫికేషన్ పూర్తికాకపోవడం, మరోవైపు మధ్యాహ్నం స్లాట్‌లు బుక్ చేసుకున్న అభ్యర్థులు సైతం హెల్ప్‌లైన్ కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా సెంటర్లలో తీవ్ర రద్దీ ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా 70 హెల్ప్‌లైన్ కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో అభ్యర్థులతో పాటు వచ్చిన తల్లిదండ్రులు కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని కేంద్రాల్లో ఎంతకీ సర్వర్ పనిచేయకపోవడంతో వందల మంది అభ్యర్థులు ఉసూరుమంటూ ఇళ్లకు వెళ్లిపోయారు. కాగా తుది విడత కౌన్సెలింగ్‌లో భాగంగా మంగళవారం 3,381 మంది పాలిసెట్ అభ్యర్థులు తమ ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయించుకున్నారని సాంకేతిక విద్యా కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులు బుధవారంలోగా వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 20లోగా తుది విడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
17.06.2026
www.v6velugu.com

# ఇంజినీరింగ్‌లో కొత్తగా 15 వేల సీట్లు

## రాష్ట్రంలో 179 కాలేజీలకు ఏఐసీటీఈ అనుమతి

- మొత్తం సీట్లు 1.38 లక్షలు.. 70 శాతం కంప్యూటర్ కోర్సులే
- సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే కౌన్సెలింగ్‌లో అవకాశం
- ఈ నెల 19 నుంచి ఎప్ సెట్ అడ్మిషన్ల ప్రక్రియ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల్లో ఈ ఏడాది సీట్ల సంఖ్య పెంచుతూ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) నిర్ణయం తీసుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 15 వేల సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని 179 ఇంజినీరింగ్ కాలేజీలకు అనుమతులు మంజూరు చేసింది. వీటిలో మొత్తం 1.38 లక్షల సీట్లను ఏఐసీటీఈ అప్రూవ్ చేసింది. ఈ మేరకు తాజాగా టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారులకు ఏఐసీటీఈ వివరాలు పంపించింది. ఈ నెల 19 నుంచి ఎప్ సెట్ ఫస్ట్ ఫేజ్ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. గత ఏడాది విద్యాశాఖ అధికారులు 1.23 లక్షల సీట్లతో కౌన్సెలింగ్ నిర్వహించగా, అందులో దాదాపు లక్ష సీట్లు నిండాయి. ఈసారి ఏఐసీటీఈ కొత్తగా 15 వేల సీట్లను పెంచడంతో మొత్తం సీట్ల సంఖ్య 1.38 లక్షలకు చేరింది. వీటిలో కొన్ని



ప్రైవేటు వర్సిటీలకు సంబంధించిన ఆఫ్ క్యాంపస్ సీట్లు కూడా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. కొత్త సీట్లకు అనుమతులు వస్తే ఈ ఏడాది పోటీ మరింత తగ్గే అవకాశం ఉందని, ఎక్కువ మంది విద్యార్థులకు నచ్చిన కోర్సుల్లో సీట్లు దొరికే చాన్స్ ఉందని ఆఫీసర్లు చెప్తున్నారు. అయితే, ప్రస్తుతం ఇంజినీరింగ్ సీట్లలో 70శాతం సీట్లు కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సుల్లోనే ఉన్నాయి.

**పర్మిషన్ ఇస్తేనే కౌన్సెలింగ్‌లోకి..**

ప్రస్తుతం కొత్త సీట్లపై జేఎన్టీయూ, ఓయూ, కేయూ సహా పలు వర్సిటీలు ఆయా కాలేజీల్లో ఉన్న వసతులపై కసరత్తు చేస్తున్నాయి. ఏఐసీటీఈ అనుమతి ఇచ్చిన సీట్లకు తగ్గట్టుగా కాలేజీల్లో ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ, ఇతర మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేదా? అని అధికారులు పరిశీలించనున్నారు. వీటి ఆధారంగా నివేదికను ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే ఈ కొత్త సీట్లను కౌన్సెలింగ్‌లో చేర్చుతారు. ఇప్పటికే పలు వర్సిటీలు గత ఏడాది ఉన్న సీట్ల వివరాలను ఎప్ సెట్ కౌన్సెలింగ్ అధికారులకు అందజేశాయి. ప్రభుత్వం నుంచి కొత్త సీట్లకు అనుమతి లభిస్తే, వాటిని అదనంగా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయనున్నారు.

**కన్వీనర్, మేనేజ్‌మెంట్ సీట్లకు ఒకేసారి కౌన్సెలింగ్**

ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియలో ఈసారి విద్యాశాఖ కీలక మార్పు చేసింది. ప్రతి ఏటా రెండో విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే మేనేజ్‌మెంట్ కోటా భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అధికారులు, ఈసారి మాత్రం కన్వీనర్ కోటాతో పాటే మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీకి షెడ్యూల్ జారీ చేశారు. దీంతో ఈ నెల 19 నుంచే రెండు విభాగాల కౌన్సెలింగ్ ప్రక్రియలు ఒకేసారి సమాంతరంగా మొదలుకానున్నాయి. రాష్ట్రంలోని మొత్తం సీట్లలో 70 శాతం కన్వీనర్ కోటా కింద, మిగిలిన 30 శాతం మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ చేయనున్నారు. ఈ నిర్ణయంతో అడ్మిషన్ల ప్రక్రియ మరింత వేగంగా ముగిసే అవకాశం ఉంది.

బుధవారం । 17 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# అంత ఫీజులివ్వడం అనవసరమే

**పెంపునకు ఇంజనీరింగ్ కాలేజీలు ఆధారాలు చూపలేదు**

**ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న ఎఫ్ఆర్‌సీ కమిటీ**

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కాలేజీలకు నిర్ణయించిన ఫీజులకన్నా ఎక్కువ ఇవ్వడం సముచితం కాదని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్‌సీ) అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇవ్వాలని భావిస్తోంది. వారం రోజుల్లో ఈ ప్రక్రియ ముగించాలని నిర్ణయించింది. కోర్టు ఆదేశం మేరకు 12 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల అంశాన్ని కమిటీ తిరిగి పరిశీలించింది. ఆ కాలేజీలకు ఫీజుల తగ్గింపుపై యాజమాన్యాలు భిన్న వాదనలు చేశాయి. ఆడిట్ లెక్కలను కమిటీ ముందుంచాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ విచారణలో రోజుకు 6 కాలేజీల చొప్పున కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా పలు ప్రశ్నలు కూడా వేసింది. ఫీజుల పెంపునకు ఉన్న అర్హతలేంటో చెప్పాలని కోరగా కాలేజీలు తగిన ఆధారాలు చూపలేకపోయినట్లు తెలిసింది. అధ్యాపకులకు వేతనాలు పెంచినట్లు కాలేజీలు పేర్కొనగా ఏయే అధ్యాపకులకు వేతనాలు చెల్లించారో వారి బ్యాంకు ఖాతాల వివరాలు సమర్పించాలని కమిటీ సూచించింది. దీంతో కొన్ని కాలేజీలు ఈ వివరాలు అందించగా మరికొన్ని కాలేజీలు ఆధారాలు ఇవ్వలేదు. లేబొరేటరీలు, ప్రమాణాల పెంపునకు అదనంగా చేసిన ఖర్చుపైనా కమిటీ కోరిన వివరాలను కాలేజీలు సమర్పించలేదు. ఈ నేపథ్యంలో ఫీజుల పెంపు ఎలా సాధ్యమని కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తనిఖీ నివేదికల్లో వెల్లడైన అంశాలు, మూడేళ్లుగా కాలేజీలకు వచ్చిన జాతీయ ర్యాంకులు, కాలేజీలో చదివిన విద్యార్థులకు లభించిన ఉపాధిని ప్రామాణికంగా తీసుకొనే గతంలో ఫీజులు నిర్ణయించినట్లు కమిటీ సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఫీజుల పెంపునకు అదనంగా ఏ ఒక్క అర్హత లేదని ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది.



# దోస్త్ థర్డ్ ఫేజ్ గడువు పెంపు

- **16 నుంచి 22 వరకు వెబ్‌ఆప్షన్లు.. 25న సీట్ల కేటాయింపు**

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ మేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కాలేజీ విద్య కమిషనర్ ఎ.శ్రీదేవసేన సంయుక్తంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలో చేరేందుకు అవకాశం కల్పించాలని విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్లు పేర్కొన్నారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. మూడో విడత రిజిస్ట్రేషన్లు(రూ.400 ఫీజుతో) ఈ నెల 15 నుంచి 21 వరకు చేసుకోవచ్చు. వెబ్ ఆప్షన్లు ఈ నెల 16 నుంచి 22 వరకు, ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ 22న యూనివర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్లలో నిర్వహిస్తారు. 25న మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ 26 నుంచి జూలై 2 వరకు చేయాలి. ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లలో సీట్లు ఖరారు చేసుకున్న విద్యార్థులందరూ ఈ నెల 27 నుంచి జూలై 4లోపు సంబంధిత కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థుల ఓరియంటేషన్ జూలై 3, 4 తేదీల్లో, మొదటి సెమిస్టర్ తరగతులు జూలై 6 నుంచి ప్రారంభం కానున్నాయి.

# ఇంజినీరింగ్ కళాశాలల గుర్తింపు ప్రక్రియ పూర్తి

## ఉన్నత విద్యామండలికి జాబితాను అందజేసిన జేఎన్‌టీయూ

ఈనాడు, హైదరాబాద్-న్యూస్‌టుడే, కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. తొలివిడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ఈ నెల 19 నుంచి జరగనున్న నేపథ్యంలో గుర్తింపు లభించిన 134 కళాశాలల జాబితాను జేఎన్‌టీయూ అధికారులు రాష్ట్ర ఉన్నత విద్యామండలికి అందజేశారు. ఇందులో 11 కళాశాలలకు ప్రిన్సిపాళ్లు లేరని, 16 కళాశాలల్లో సరైన ఫ్యాకల్టీ లేరని నిజనిర్ధారణ కమిటీ సభ్యులు నివేదించారు. వీలైనంత వేగంగా ప్రిన్సిపాళ్లను నియమిస్తామంటూ యాజమాన్యాల నుంచి లిఖితపూర్వక అభ్యర్థనలను తీసుకున్న తర్వాత అనుబంధ గుర్తింపు ఇచ్చామని వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మరోవైపు ఏటా అనుబంధ గుర్తింపు ప్రక్రియపై ఆరోపణలు వినిపిస్తుండగా.. ఈసారి మరింత ఎక్కువయ్యాయి. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ముగ్గురు అధికారులు, కొందరు సభ్యులు కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో లోపాలున్నా 'సర్దుబాటు' చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, JUNE 16, 2026

# DOST III deadline extended to June 22

TIMES NEWS NETWORK

**Hyderabad:** After series of representations from students seeking an extension of the phase III deadline, the Telangana Council of Higher Education (TGCHE) has extended the last date for registration under the Degree Online Services, Telangana (DOST) until June 22.

The council said the decision was taken to accommodate students who recently passed the Intermediate supplementary examinations and wish to pursue undergraduate courses.

"This decision has been taken to accommodate students who recently passed the Intermediate supplementary examinations and wish to pursue undergraduate courses," said V Balakista Reddy, convenor, DOST.

As per the revised schedule, students can register for phase III of DOST until June 22, while seat allotment will be conducted on June 25.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
TUESDAY 16.06.2026

# DOST Phase III registration deadline extended till June 22

EXPRESS NEWS SERVICE
@Hyderabad

THE Telangana Council of Higher Education (TGCHE) and the Commissioner of Collegiate Education (CCE) extended the last date for Phase III registrations and web options under the Degree Online Services, Telangana (DOST) for the academic year 2026-27 to June 22, 2026.

According to officials, the extension is expected to benefit students who recently cleared the Intermediate Supplementary Examinations and wish to pursue undergraduate courses in colleges across Telangana.

According to the revised schedule, Phase III registrations will continue until June 21, while web options can be exercised until June 22.

Verification of special category certificates will be conducted on June 22 at University Help Line Centres.

The Phase III seat allotment results will be declared on June 25. Students allotted seats must complete online self-reporting between June 26 and July 2.

Physical reporting to colleges for all confirmed students in Phases I, II, and III is scheduled from June 27 to July 4.

Semester-I classes will commence on July 6.

## University of Waikato delegation meets TGCHE chairman

Hyderabad: A delegation from the University of Waikato, New Zealand, led by Sharon Calvert, Assistant Vice-Chancellor, International Engagement and Partnership, met with Prof V Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education (TGCHE), to explore strategic academic collaborations. During the meeting, the delegation highlighted the University of Waikato's standing as a globally connected public institution, ranked number one for research in New Zealand, with a reputation for academic excellence, industry engagement, and student success. Prof Reddy briefed the visitors on Telangana's thriving higher education ecosystem and invited the University of Waikato to establish an off-campus centre in the upcoming Bharat Future City, an ambitious government project featuring a dedicated zone for world-class institutions. He also outlined the Telangana Vision 2047 framework, conceptualised by Chief Minister A Revanth Reddy.

ఈనాడు
మంగళవారం జూన్ 16, 2026

# మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీకి వినియోగదారుల కమిషన్ జరిమానా

ఈనాడు, హైదరాబాద్: కోర్సు మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థి ఒరిజినల్ సర్టిఫికెట్లను తమవద్దే ఉంచుకొని.. అదనపు ఫీజు కడితేనే ఇస్తామంటూ వేధించిన మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-1 జరిమానా విధించింది. ఆ విద్యార్థికి రూ.లక్ష పరిహారంతోపాటు రూ.10,000 కోర్టు ఖర్చులు చెల్లించాలని ఆదేశించింది. నాంపల్లికి చెందిన రాకేష్‌వర్మ కుమారుడు 2021 అక్టోబరులో మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ (ఏఐ, మెషిన్ లెర్నింగ్) కోర్సులో చేరారు. మొదటి సంవత్సరం ట్యూషన్ ఫీజు కింద రూ.80 వేలు చెల్లించారు. అడ్మిషన్ సమయంలో అతని పదో తరగతి, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్లను కాలేజీ సిబ్బంది తీసుకున్నారు. తర్వాత ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో కుటుంబ పరిస్థితుల కారణంగా మొదటి సెమిస్టర్ పూర్తయిన తర్వాత విద్యార్థి చదువును కొనసాగించలేకపోయారు. దీంతో ఒరిజినల్ సర్టిఫికెట్లు తిరిగివ్వాలని విద్యార్థి, అతని తండ్రి కాలేజీ చుట్టూ తిరిగారు. అదనంగా రూ.80 వేలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యం పేర్కొంది. దీంతో విద్యార్థికి నాలుగు విద్యా సంవత్సరాలు వృథా అయ్యాయి. కాలేజీ వేధింపులపై ఆ విద్యార్థి గతేడాది సెప్టెంబరులో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. అయితే కమిషన్ నుంచి నోటీసులు అందిన వెంటనే.. కాలేజీ యాజమాన్యం విద్యార్థి సర్టిఫికెట్లను తిరిగిచ్చేసి, కేసును కొట్టేయాలని కోరింది. యాజమాన్యం వైఖరి వల్ల విద్యార్థి తీవ్ర మానసిక క్షోభకు గురయ్యాడని పేర్కొన్న కమిషన్, 45 రోజుల్లో రూ.1.10 లక్షలను చెల్లించాలని.. లేని పక్షంలో 9% వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

ప్రభాత వెలుగు
మంగళవారం | హైదరాబాద్
16.06.2026
www.v6velugu.com

## డిగ్రీ దోస్త్ వెబ్ ఆప్షన్ల
# గడువు పెంపు

- **నేటి నుంచి 22వ తేదీ వరకు వెసులుబాటు**

**హైదరాబాద్, -వెలుగు:** డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ మూడో విడత గడువును ఈ నెల 22 వరకూ పొడగించినట్లు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇటీవల ఇంటర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ ఫలితాలు రిలీజ్ కావడంతో..వాటిలో పాసైన విద్యార్థుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించారు. తాజా నిర్ణయంతో మూడో విడత రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల గడువు ఈ నెల 22 వరకు పెరిగింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 15 నుంచి 21 వరకు కొనసాగుతుంది. దీనికోసం విద్యార్థులు రూ.400 ఫీజు చెల్లించాలి. వెబ్ ఆప్షన్ల నమోదుకు జూన్ 16 నుంచి 22 వరకు వెసులుబాటు కల్పించారు.

నవతెలంగాణ మంగళవారం 16 జూన్ 2026

# దోస్త్ మూడో దశ నమోదు గడువు పొడిగింపు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

దోస్త్ మూడో దశ నమోదు, వెబ్ ఆప్షన్ల కోసం గడువును పొడిగించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, కాలేజీ విద్య కమిషనర్ ఎ.శ్రీదేవసేన తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 21 వరకు రిజిస్ట్రేషన్ చేసేందుకు, వెబ్ ఆప్షన్లను ఎంచుకునేందుకు 22వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఈ నెల 25న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి జులై 2 వరకు ఆన్ లైన్ లో స్వీయ రిపోర్టింగ్ చేయాల్సి ఉంది. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు మూడు దశల్లో సీట్లు కేటాయించబడి, ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన అభ్యర్థులు తమకు కేటాయించబడిన కాలేజీల్లో స్వయంగా రిపోర్ట్ చేయాలని తెలిపారు.

**నేటి నుంచి టెట్**

ఈ నెల 16 నుంచి టీజీటెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 22వ తేదీ వరకు మొత్తం 10 సెషన్స్ లలో పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా 16 జిల్లాల్లో 61 సెంటర్లను ఏర్పాటు చేసినట్టు టెట్ కన్వీనర్ జి.రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్ 1 కోసం 50,113 మంది, పేపర్ 2 కోసం 1,03,639 మంది, మొత్తం 1,53,752 మంది దరఖాస్తు చేసుకున్నారు. మరిన్ని వివరాల కోసం 70937 08883 లో సంప్రదించవచ్చు.16న పాలిసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్నేడు టీజీ పాలిసెట్ తుది దశ అడ్మిషన్ల కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్ 16, 17 తేదీల్లో ఆప్షన్ల ఎంపికకు అవకాశమిచ్చారు. జూన్ 20 లేదా అంత కంటే ముందు సీట్లను కేటాయించనున్నట్టు పాలిసెట్ కన్వీనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మన తెలంగా
మంగళవారం 16, జు 026

# టిజిఇసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

## ఈనెల 18 వరకు రిజిస్ట్రేషన్లకు గడువు

మనతెలంగాణ/హైదరాబాద్.: రాష్ట్రంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్, బి.ఫార్మసీలో ప్రవేశాల కోసం టిజిఇసెట్ కౌన్సెలింగ్ సోమవారం ప్రారంభమైంది. తొలిరోజు 3,233 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నట్లు టిజిఇసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 18 వరకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఈ నెల 17 నుంచి 19 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 17 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 24వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

## టీజీ ఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ షురూ

### 19వరకు కొనసాగనున్న ధ్రువపత్రాల పరిశీలన

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశపరీక్ష-2026లో ర్యాంకులు పొందిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. తొలి రోజు 3,233 మంది అభ్యర్థులు వివిధ హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని సాంకేతిక విద్యా కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ఈ నెల 19 వరకు, వెబ్ ఆప్షన్ల ఎక్సర్‌సైజ్ 21 వరకు కొనసాగుతుందన్నారు. 24వ తేదీలోగా తొలి విడత సీట్ల కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు.

## నేటి నుంచి పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్

**హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి):** పాలిసెట్-2026లో ర్యాంకులు పొందిన అభ్యర్థులకు మంగళవారం నుంచి తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన తెలిపారు. 16న అభ్యర్థులు తమ నివాసాలకు సమీపంలోని హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలని, బుధవారంలోగా తమకు నచ్చిన కాలేజీ/కోర్సులకు ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. ఈ నెల 20లోగా తుది విడత సీట్ల కేటాయింపు ఉంటుందని, అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం టీజీ పాలిసెట్ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని వెల్లడించారు.

## దోస్త్ గడువు పొడిగింపు

హైదరాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ మూడో విడత దరఖాస్తు గడువు పొడిగించారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 15తో ముగిసింది. దీన్ని ఈ నెల 21 వరకు పొడిగించారు. వెబ్ ఆప్షన్లు ఈ నెల 22 వరకు సమర్పించవచ్చు. ఈ నెల 25న సీట్ల కేటాయింపు ఉంటుందని దోస్త్ కన్వీనర్ తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిస్టారెడ్డి తెలిపారు. డిగ్రీ ప్రథమ సెమిస్టర్ తరగతులు జూలై 6 నుంచి ప్రారంభం అవుతాయని అన్నారు. మూడో విడత కౌన్సెలింగ్‌లో అనేక కాలేజీల్లో ఉద్యోగ అవకాశాలు అందించే కొత్త కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# University of Waikato explores academic partnerships with Telangana

HANS NEWS SERVICE
HYDERABAD

A high-level delegation from the University of Waikato, New Zealand, visited the Telangana Council of Higher Education (TGCHE) on Monday to explore academic partnerships with universities across Telangana. Sharon Calvert, Assistant Vice-Chancellor for International Engagement and Partnership, led the team.

During the meeting, the New Zealand delegation highlighted that the University of Waikato is a globally connected public university ranked number one in New Zealand for research and known for its academic excellence, innovation, industry collaboration, and student success. The team also shared that around 1,000 Indian students are currently pursuing various programmes at the university, reflecting its growing international footprint.

TGCHE Chairman Prof V Balakista Reddy briefed the delegation on Telangana's rapidly expanding higher-education ecosystem. He emphasised that the state has emerged as a hub for quality education, innovation, and global partnerships.

Prof Reddy invited the University of Waikato to establish an off-campus centre in the upcoming Bharat Future City, an ambitious project of the Government of Telangana.

He explained that Bharat Future City includes a dedicated University Zone, designed to host world-class institutions in an integrated "work-live-learn-play" environment. The initiative aims to attract top global universities and foster international academic collaboration.

Prof. Reddy also outlined the Telangana Vision 2047, conceptualised by Chief Minister A Revanth Reddy, who aligns with the national development agenda and aims to elevate Telangana to new heights in education, research, and innovation. He noted that international partnerships such as this one play a crucial role in achieving the state's long-term goals.

The University of Waikato delegation expressed appreciation for the warm reception and the detailed insights shared by TGCHE. They conveyed their interest in exploring future collaborations in areas of mutual academic and research interest.



# NZ VARSITY TEAM INVITED TO BHARAT FUTURE CITY

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 15

Telangana Council of Higher Education (TGCHE) chairman Prof. V. Balakista Reddy has invited the University of Waikato to establish an off campus centre in the proposed Bharat Future City, during talks on academic ties between the New Zealand institution and universities in the state.

A delegation led by Sharon Calvert, assistant vice chancellor for International Engagement and Partnership at Waikato, met Prof. Reddy in Hyderabad on Monday. They discussed collaboration with universities across Telangana. The delegation described Waikato as a "globally connected public university", ranked first in New Zealand for research, and noted that more than 1,000 Indian students were enrolled there.

Prof. Reddy briefed the visitors on Telangana's higher education system and asked Waikato to consider opening an off campus centre in Bharat Future City, where the state government has proposed a university zone for international institutions.TGCHE described the project as a place where institutions can "work, live, learn and play". No timeline or details were given for the proposed centre. Prof. Reddy also spoke about Telangana Vision 2047, saying the plan was aligned with the wider national vision and would guide the state's future.

# DOST PHASE III DEADLINE EXTENDED TO JUNE 21

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 15

The Telangana Council of Higher Education has extended the DOST 2026-27 Phase III registration deadline to June 21 and web options deadline to June 22, to accommodate students who passed the recent Intermediate supplementary examinations and wished to pursue undergraduate courses.

Verification of special category certificates (PH, CAP, NCC and Extra-Curricular Activities) at University Help Line Centres will be held on June 22. The Phase III seat allotment is scheduled for June 25, followed by online self-reporting from June 26 to July 2.

Students who have confirmed their seats through online self-reporting in Phases I, II and III must report to their allotted colleges between June 27 and July 4. Orientation programmes will be conducted on July 3 and 4, and Semester-I classes will commence on July 6.

మంగళవారం । 16 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఫీజులు ఎందుకు పెంచాలి?

- అన్ని ఖర్చులూ విద్యార్థుల నుంచే వసూలు చేస్తారా?
- ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు ఎఫ్ఆర్సీ ప్రశ్నలు
- ఆడిట్ రిపోర్టులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడి
- ఫీజులు పెంచకపోతే వేతనాలు ఇవ్వలేమంటున్న కాలేజీలు

సాక్షి, హైదరాబాద్: మీరు కోరినంత ఫీజులు ఎందుకు పెంచాలి? అన్ని ఖర్చులూ విద్యార్థుల నుంచే వసూలు చేయడం సరైనదేనా? కాలేజీల్లో నాణ్యత ప్రమాణాలున్నాయని చెప్పేందుకు ఆధారాలేంటి? మూడేళ్లుగా కొత్తగా తీసుకొచ్చిన లేబొరేటరీలెన్ని? లైబ్రరీలెన్ని?.. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు రాష్ట్ర ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్సీ) వేసిన ప్రశ్నలివి. కోర్టు ఆదేశంతో కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల వ్యవహారంపై ఎఫ్ఆర్సీ సోమవారం విచారణ చేపట్టింది. తొలిరోజు ఆరు కాలేజీల ప్రతినిధులు హాజరయ్యారు. వాస్తవానికి ప్రతి మూడేళ్ళకోసారి ఇంజనీరింగ్ ఫీజులను కమిటీ సమీక్షిస్తుంది. ఈ మేరకు 2025-26 విద్యా సంవత్సరంలో ఫీజులను ఖరారు చేసింది. అయితే కాలేజీల ఆడిట్ రిపోర్టులపై ఆరోపణలు రావడంతో ప్రభుత్వం గత ఏడాది ఫీజుల ఖరారును నిలిపివేసింది. తిరిగి విచారణ చేపట్టిన అనంతరం కొన్ని కాలేజీలకు ఫీజులు పెంచారు. మరికొన్ని కాలేజీలకు తగ్గించారు. దీంతో ఫీజులు తగ్గించిన కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. విచారణ జరిపిన కోర్టు మరోసారి పరిశీలించాలని ఎఫ్ఆర్సీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా కాలేజీల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుండగా.. ప్రభుత్వం కోర్టుకు నివేదించనుంది.

## నిర్వహణ ఖర్చు పెరిగింది: కాలేజీలు

కాలేజీల నిర్వహణ ఖర్చు విపరీతంగా పెరిగిందని కాలేజీల యాజమాన్యాలు ఎఫ్ఆర్సీ ముందు వాదించాయి. తాజా ఆడిట్ రిపోర్టులను కమిటీకి అందించాయి. వీటిని పరిశీలించిన కమిటీ సభ్యులు పలు ఖర్చులపై అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఉద్యోగాల కోసం ఇచ్చే శిక్షణను, పాలనాపరమైన అవసరాలకు వెచ్చించే మొత్తాన్ని, జాతీయ ర్యాంకుల కోసం ఖర్చు చేసే వ్యయాన్ని ఆడిట్‌లో పొందుపర్చడం సరికాదని అభిప్రాయపడినట్టు తెలిసింది. జాతీయ ర్యాంకులే రాని కాలేజీలు, ఫ్యాకల్టీ కోసం ఎంతమాత్రం ఖర్చు చేయని కాలేజీల వైఖరిని ప్రశ్నించినట్టు సమాచారం. అయితే మూడేళ్లలో ఒకసారి ర్యాంకులు రానంత మాత్రాన దాన్ని కొలమానంగా తీసుకోవడం సరికాదని కాలేజీలు అంటున్నాయి. ప్రతి ఏటా బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలు పెంచుతున్నామని, ఫీజులు తగ్గించడం వల్ల వేతనాల్లో కోత పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెబుతున్నాయి. ఇప్పటికే నైపుణ్యం ఉన్న అధ్యాపకులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళారని కమిటీ దృష్టికి తెచ్చాయి.

## ప్రభుత్వానికి నివేదిస్తాం: ఎఫ్ఆర్సీ

కాలేజీల అభిప్రాయాలను తెలుసుకున్న ఎఫ్ఆర్సీ తమ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని యాజమాన్యాలకు తెలిపింది. ఆడిట్ నివేదికలను నిపుణుల పరిశీలనకు ఇవ్వాలని భావిస్తోంది. మంగళవారం మరికొన్ని కాలేజీల వాదన విన్న తర్వాత అన్నిటినీ నిపుణులకు అందజేయనుంది. అవసరమైతే అనుబంధ గుర్తింపు ఇచ్చే యూనివర్సిటీల ప్రతినిధులతో కలిసి కాలేజీలను తనిఖీ చేయాలని, మౌలిక వసతుల కల్పన, ఫ్యాకల్టీని పరిశీలించిన తర్వాత ఫీజులపై ఓ నిర్ణయానికి రావాలని ఎఫ్ఆర్సీ భావిస్తున్నట్టు తెలిసింది.

# అపరాధ రుసుముతోనే టీజీసీపీజీఈటీ-2026 గడువు

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరంలో (2026-27) ప్రవేశాలకు తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీసీపీజీఈటీ) 2026కు ఆన్‌లైన్‌లో అపరాధ రుసుముతోనే దరఖాస్తులకు గడువుందని టెస్ట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ కె.రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా సోమవారంతో గడువు ముగిసిందన్నారు. ఒక్కొక్క అభ్యర్థి రెండు, మూడు పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. త్వరలోనే ప్రవేశ పరీక్షల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

ఆదివారం జూన్ 14, 2026 ఈనాడు

# ఎంజీయూలో ఈ ఏడాది నుంచే బీఫార్మసీ, లా కోర్సులు

ఈనాడు, హైదరాబాద్: నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం(2026-27) నుంచి బీఫార్మసీ, ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే బీఫార్మసీకి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎల్ఎల్బీకి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతులు వచ్చాయని వర్సిటీ వీసీ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ శనివారం వెల్లడించారు. ఎంఏ ఉర్దూ కోర్సును ప్రారంభించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని, అనుమతి వస్తుందని భావిస్తున్నామని, ఆ సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. 'త్వరలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సును(బీపీఎడ్) కూడా ప్రవేశపెట్టాలని భావిస్తున్నాం. ఇప్పటికే విద్యార్థులు, ఆచార్యులకు బయో మెట్రిక్ హాజరును తప్పనిసరి చేశాం. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ గుర్తింపు హాజరును అమలు చేస్తాం' అని వీసీ వెల్లడించారు.


మన తెలంగాణ
శుక్రవారం 12, జూన్ 2026

# నేడు ఐసెట్ ఫలితాలు

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజిఐసెట్ ఫలితాలు శుక్రవారం(జూన్ 12) విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు చైర్మన్ బాలకిష్టారెడ్డి ఐసెట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు కన్వీనర్ అలువాల రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యాయ విద్య కోర్సులకు ఆదరణ

- ఎంసెట్ తర్వాత రెండో స్థానంలో లా సెట్
- ప్రతి ఏడాదీ పెరుగుతున్న దరఖాస్తులు
- బీకాం, బీటెక్ , బీఎస్సీ నుంచే ఎక్కువ దరఖాస్తులు




నవతెలంగాణ-ఉస్మానియా యూనివర్సిటీ

న్యాయ విద్య కోర్సులకు డిమాండ్ పెరుగుతోంది.. ఈ కోర్సులకు విద్యార్థుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఎంసెట్ తర్వాత అత్యధిక దరఖాస్తులు లాసెట్‌కు వస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న లాసెట్ ద్వారా మూడు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ, ఐదేండ్ల ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం ప్రవేశాలకు ప్రతి ఏడాదీ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇంజినీరింగ్, కామర్స్, సైన్స్ వంటి విభిన్న విద్యా నేపథ్యాల నుంచి విద్యార్థులు న్యాయ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు. ఇటు పురుషులతో సమానంగా, మహిళలు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

### ఆదరణకు కారణాలు ఇవే..

కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు, పరిశ్రమల్లో లీగల్ ఆఫీసర్లకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా న్యాయ విద్యకు ఆదరణ పెరుగుతోందని లాసెట్ కన్వీనర్ ప్రొ.విజయలక్ష్మి తెలిపారు. న్యాయ వృత్తిలో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ప్రతిభ, వాక్పటిమ, సమయస్ఫూర్తి ఉంటే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా న్యాయ విద్యా నిపుణులు ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి వ్యవహరిస్తుండటంతో ఈ దిశగా చర్యలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని విద్యావర్గాలు పేర్కొంటున్నాయి. నూతన కోర్సులు కూడా ప్రవేశ పెట్టటానికి ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఈ ఏడాది దరఖాస్తుల్లో బి.కాం, బి.టెక్, బీఎస్సీ విద్యార్థులే అధికంగా ఉన్నారు.

**విభాగాల వారీగా దరఖాస్తులు (2026)**

బి.కాం – 14,474
బి.టెక్ – 11,179
బీఎస్సీ – 10,825
బీఏ – 7,880
ఎంబీబీఎస్ – 140

**దరఖాస్తుల పెరుగుదల ఇలా..**

2024లో – 50,684 మంది
2025లో – 57,715 మంది
2026లో – 66,864 మంది

ఇవే కాకుండా ఎంఎస్‌డబ్ల్యూ, హోమియోపతి, హోటల్ మేనేజ్‌మెంట్, నేచురోపతి, యోగా సైన్స్ తదితర కోర్సుల విద్యార్థులు కూడా దరఖాస్తు చేశారు. మొత్తం 23 రకాల డిగ్రీల అభ్యర్థులు న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం.

### రాష్ట్రంలో 34 న్యాయ కళాశాలలు

రాష్ట్రవ్యాప్తంగా 34 న్యాయ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 10 ప్రభుత్వ, 24 ప్రయివేటు కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో ఒక ఎస్సీ, ఒక ఎస్టీ, రెండు బీసీ వెల్ఫేర్ కళాశాలలో ఈ కోర్సులు బోధిస్తున్నారు.

### అందుబాటులో ఉన్న సీట్లు

ప్రస్తుతానికి 2026 ప్రవేశాల్లో 3 సంవత్సరాల న్యాయ కోర్సుకు 6,300 సీట్లు , 5 సంవత్సరాల న్యాయ కోర్సులకు 2,640, ఎల్‌ఎల్‌ఎంలో 1050 సీట్లు, మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 9,990 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్లలో 80 శాతం కన్వీనర్ కోటాలో, 20 శాతం మేనేజ్మెంట్ కోటాలో భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే ఈఏపీసెట్ తర్వాత అత్యధిక దరఖాస్తులు అందుకుంటున్న ప్రవేశ పరీక్షగా లాసెట్ నిలిచింది.

## లా ను టెక్నాలజీతో అనుసంధానం



కొన్ని సంవత్సరాలుగా న్యాయ విద్యా ప్రవేశాలకు రెట్టింపు ఆదరణ.. విశేష స్పందన లభిస్తున్న నేపథ్యంలో న్యాయ విద్యను అధునిక సాంకేతికతతో అనుసంధానం చేయనున్నాం. వచ్చే విద్యా సంవత్సరంలో " ఏఐ "తో సిలబస్ లో మార్పులు తీసుకొస్తాం. ఇప్పటికే అన్ని లా కళాశాలల ప్రిన్సిపాల్స్ కు లెటర్స్ రాశాం. కమిటీ కూడా ఏర్పాటు చేశాం. బార్ కౌన్సిల్ నిబంధనలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడతాం. ప్రపంచీకరణ , సరళీకరణ విధానాలు వచ్చాక న్యాయ విద్యకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఆదరణ రెట్టింపైంది. ఈ నేపథ్యంలో ప్రత ఒక్కరూ లీగల్ ఎడ్యుకేషన్ పై దృష్టి సారిస్తూ అవగాహన పెంపొందించుకుంటున్నారు. ప్రత విద్యార్థీ న్యాయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

-తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్, న్యాయ నిపుణులు
ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి

దిశ
శుక్రవారం, జూన్ 12, 2026

# నేడు టీజీఐసెట్ ఫలితాలు

- మధ్యాహ్నం 3.30 గంటలకు రిలీజ్

**దిశ, తెలంగాణ బ్యూరో:** నేడు టీజీఐసెట్ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఫలితాలను హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రొ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేయనున్నారు. పూర్తి వివరాలకు అభ్యర్థులు https://icet.tgche.ac.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు. కాగా గత నెల 13, 14 తేదీల్లో టీజీ ఐసెట్ పరీక్షలు జరిగాయి.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శుక్రవారం 12 జూన్ 2026

# నేడు టీజీ ఐసెట్ ఫలితాలు విడుదల


రామగిరి, జూన్ 11: రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీజీ ఐసెట్-2026' ఫలితాలను శుక్రవారం విడుదల చేయనున్నట్టు టీజీ ఐసెట్ కన్వీనర్, ఎంజీయూ సీనియర్ ప్రొఫెసర్ అల్వాల రవి గురువారం తెలిపారు. హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంకులో గల తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేయనున్నట్టు పేర్కొన్నారు. ఫలితాల విడుదలకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఎంజీయూ వీసీ, టీజీ ఐసెట్ చైర్మన్ ప్రొఫెసర్ కాజా అల్తా హుస్సేన్ హాజరవుతున్నట్టు తెలిపారు.

# డిగ్రీలో అనుభవాత్మక విద్య

## ఈ ఏడాది నుంచి అన్ని యూజీ కోర్సుల్లో అమలు

- ప్రతీ సెమిస్టర్‌లో తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్.. 2 క్రెడిట్స్
- ఉన్నత విద్యామండలి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యలో ప్రతీ విద్యార్థికి ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా.. తెలంగాణ ఉన్నత విద్యామండలి చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచి అనుభవాత్మక విద్యను తప్పనిసరి చేసింది. బీఏ, బీకాం, బీఎస్సీ లాంటి మూడేళ్ల యూజీ కోర్సుల్లో చివరి సంవత్సరం ఇంటర్న్‌షిప్ చేయాలని నిబంధన ఉంది. అయితే తప్పనిసరి కాకపోవడం, దీనికి ప్రత్యేకంగా క్రెడిట్స్ కేటాయించకపోవడంతో విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఇక నుంచి దీనిని తప్పనిసరి చేస్తూ ఉన్నత విద్యామండలి అన్ని విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు జారీచేసింది. ఇది 2026-27 విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి రానుంది. డిగ్రీలో ఈ ఏడాది నుంచి కొత్తగా అమల్లోకి వచ్చిన కోర్సుల విద్యార్థులకు సైతం ఇది తప్పనిసరి కానుంది. కాగా ఇంటర్న్‌షిప్ విధానం ఇప్పటివరకు నాలుగేళ్ల ఇంజనీరింగ్‌లోనే అమలవుతోంది. ఇదే తరహాలో డిగ్రీలోనూ అమలుచేయాలని, దీంతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఆదేశించారు. దీనిపై అధ్యయనం చేసిన ఉన్నత విద్యామండలి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మూడేళ్ల డిగ్రీ విద్యార్థి 6 సెమిస్టర్లు అభ్యసించాల్సి ఉంది. ప్రతి సెమిస్టర్ ఆఖర్లో విద్యార్థి ఇంటర్న్‌షిప్/ప్రాజెక్ట్ స్టడీ/ఫీల్డ్ వర్క్‌లలో ఏదో ఒకటి తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. పరిశ్రమలో ఇంటర్న్‌షిప్‌తోపాటు స్థానిక సమస్యలపై అధ్యయనం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలపై నివేదిక రూపొందించడం వంటివి చేయొచ్చు.



విద్యార్థులకు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, సమస్యలు గుర్తించి పరిష్కారాలు కనుగొనేలా ప్రోత్సహించడం ఈ నూతన విధానం లక్ష్యమని తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిస్టారెడ్డి తెలిపారు. దీనికోసం ప్రతి సెమిస్టర్‌లో 2 క్రెడిట్స్ కేటాయించారు. ప్రతి యునివర్సిటీ, ప్రతి కళాశాల పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి బీఏ (సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నమెంట్), బీఏ (డిఫెన్స్, సెక్యూరిటీ స్టడీస్), బీఏ (ల్యాండ్, అగ్రికల్చరల్, రూరల్ డెవలప్‌మెంట్) తోపాటు బీకాం, బీఎస్సీలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈ కోర్సులు తీసుకున్న విద్యార్థులు సైతం కొత్త విధానాన్ని అమలుచేయాలని అన్ని యునివర్సిటీలను ఆదేశించింది.

# విద్యార్థుల సర్టిఫికెట్లు ఇచ్చేసేలా చూడండి

- ఫీజు రీయింబర్స్‌మెంట్ ఫిర్యాదులపై పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయండి.. ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాలేదనే నెపంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రైవేటు కాలేజీలు అట్టిపెట్టుకోకుండా, ఇచ్చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం మానవ హక్కుల సంఘం, హైకోర్టును ఆశ్రయిస్తున్న నేపథ్యంలో వారి సమస్యలపై ప్రత్యేకంగా వివాద పరిస్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. తమ సమస్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నందున కచ్చితమైన వివాద పరిష్కార వ్యవస్థ ఉండాలని పేర్కొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై వెనుకబడిన వర్గాలు, ఇస్లామిక్ విద్యార్థుల సామాజిక, ఆర్థిక సాధికార సంస్థ (అసీమ్) దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై గురువారం చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. ఫీజు బకాయిలు కేవలం మైనార్టీ విద్యార్థుల సమస్య మాత్రమే కాకుండా అన్ని వర్గాలకు సంబంధించినదని తెలిపారు. దీనిపై ఇతర సంక్షేమ శాఖల వాదనలు వినాలని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. వివిధ సంక్షేమశాఖలను ఇంప్లీడ్ చేయాలని పేర్కొంటూ విచారణను మూడువారాలకు వాయిదా వేసింది.

ఈనాడు శుక్రవారం జూన్ 12, 2026

# పరీక్ష తీరు మారాల్సిందే!

**ఇటీవల సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ జరిగిన విధానం, అందులో అడిగిన ప్రశ్నలపై పెద్దయెత్తున విమర్శలు వచ్చాయి. యూపీఎస్సీ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాలూ ఆందోళన వ్యక్తంచేయడంతో యూపీఎస్సీ ఛైర్మన్ కూడా ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని బహిరంగంగా అంగీకరించారు. పేపర్‌ను ఈ విధంగా ఎందుకు రూపొందించారో అర్థం చేసుకోవడానికి మనం ప్రిలిమినరీ పరీక్ష మూలాల్లోకి వెళ్లాలి.**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1978 వరకు సివిల్స్‌లో కేవలం వివరణాత్మక (డిస్క్రిప్టివ్) రాత పరీక్ష, ఇంటర్వ్యూ మాత్రమే ఉండేవి. ఆశావహుల సంఖ్య ఏటేటా పెరుగుతుండటంతో, భారతదేశంలో 10+2+3 విద్యా విధానాన్ని సిఫార్సు చేసిన కొఠారి నేతృత్వంలో యూపీఎస్సీ ఒక కమిటీని నియమించింది. ఆయన సిఫార్సు మేరకు ఆషామాషీ అభ్యర్థులను తొలగించడానికి ప్రిలిమినరీ పరీక్షను ప్రారంభించారు. 2010 వరకు ఈ పరీక్షలో 300 మార్కులకు ఒక ఆప్షనల్ పేపర్ ఉండేది. దీన్ని చాలా విశ్వవిద్యాలయాలలో బోధించే అంశాల ఆధారంగా రూపొందించేవారు. దరఖాస్తుదారుడికి సబ్జెక్టుపై ఉన్న జ్ఞానం, గ్రహణ, తార్కిక విశ్లేషణ శక్తి, ఆలోచనా స్పష్టతను పరీక్షించేలా ప్రశ్నపత్రాన్ని తయారుచేసేవారు. పదో తరగతి వరకు సాధారణంగా ఉండే సబ్జెక్టుల నుంచి రూపొందించిన ప్రశ్నలతో 150 మార్కుల జనరల్ స్టడీస్ పేపర్ కూడా ఉండేది. ఇది ఏటా కఠినంగా మారుతున్నప్పటికీ, ఆప్షనల్‌కు ఎక్కువ వెయిటేజీ ఉండటం వల్ల సీరియస్ ఆశావహులు ఒకే ప్రయత్నంలో ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించగలిగేవారు. ఈ విధానంలో పరీక్ష అన్యాయంగా జరిగిందనే ఫిర్యాదులేవీ రాలేదు. యూపీఎస్సీ పరీక్షను విశ్వవిద్యాలయ విద్యా విధానంతో అనుసంధానించాలని కొఠారి సూచించారు. పరీక్షకు అంచనా వేయదగిన స్వభావం (ప్రెడిక్టబిలిటీ) ఉండటంతో ఆశావహులు సివిల్స్‌లో నెగ్గడానికి ప్రణాళికాబద్ధంగా శ్రమించేవారు. ఫలితంగా దేశానికి ఉత్తమ సివిల్ సర్వెంట్లు లభించారు.




## తొందరపాటు మార్పు ఫలితం!

అలఘ్ కమిటీ 2000 సంవత్సరంలో సివిల్స్ ఆశావహుల యోగ్యత, సామర్థ్యాలను ప్రిలిమినరీ ద్వారా పరీక్షించాలని సూచించింది. ప్రభుత్వం ఈ కమిటీ నివేదికను ఆమోదించినా దాని అమలుపై మౌనం వహించింది. 2009లో ఎస్.కె.ఖన్నా కమిటీ ప్రిలిమినరీ పరీక్షను ఉమ్మడి పేపర్‌తో ఆప్టిట్యూడ్ టెస్ట్‌గా మార్చాలని సిఫార్సు చేసింది. 2011లో కమిటీ నివేదిక ఆధారంగా ఆప్షనల్ పేపర్ స్థానంలో ఉమ్మడి పేపర్‌ను ప్రవేశపెట్టారు. ప్రిలిమినరీ పరీక్షను రెండు పేపర్లుగా పునర్ వ్యవస్థీకరించారు. అభ్యర్థి ప్రతిభను నిర్ధారించడానికి రెండు పేపర్లలోని ఉమ్మడి మార్కులను పరిగణనలోకి తీసుకున్నారు. కానీ, ఈ మార్పు ప్రిలిమినరీ పరీక్షను విశ్వవిద్యాలయ వ్యవస్థతో వేరు చేసింది. హ్యుమానిటీస్ లేదా న్యాయశాస్త్ర విద్యార్థులు మినహా, మిగిలిన వారంతా పేపర్-1 పరీక్ష కోసం కొత్తగా సిద్ధం కావాల్సి వచ్చింది. రెండేళ్ల తర్వాత ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు రోడ్లపైకి వచ్చారు. దీంతో పేపర్-2ను అర్హత (క్వాలిఫైయింగ్) పేపర్‌గా మార్చారు. అప్పటి నుంచి అభ్యర్థులు పేపర్-2లో అర్హత మార్కులు సాధించాల్సి వస్తుంటే- ప్రతిభను నిర్ధారించడానికి మాత్రం పేపర్-1 మార్కులను పరిగణనలోకి తీసుకుంటున్నారు. తొందరపాటుతో తీసుకువచ్చిన ఈ ఏకపక్ష మార్పే నేటి సమస్యకు కారణం.

హ్యుమానిటీస్ పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు తగ్గడం వల్ల చాలామంది విద్యార్థులు డిగ్రీస్థాయిలో ఇంజినీరింగ్‌ను ఎంచుకుంటున్నారు. వారే ఎక్కువగా సివిల్స్ రాస్తున్నారు. జనరల్ స్టడీస్ పేపర్‌లో కేవలం హ్యుమానిటీస్ సబ్జెక్టులే ఉండటంతో పలువురు ఆశావహులు ఆ సబ్జెక్టులను కొత్తగా నేర్చుకోవాల్సి వస్తోంది. కేవలం ఒకే ఒక సంవత్సరంలో జనరల్ స్టడీస్ సబ్జెక్టుపై లోతైన అవగాహన పొందడం కష్టతరమవుతోంది. మరోవైపు ఆశావహుల సంఖ్య ఏటా పెరుగుతోంది. వారిని వడపోయడం కోసం ప్రశ్నపత్రాలను యూపీఎస్సీ మహా కఠినంగా రూపొందించసాగింది. ఎంపిక చేయడం కంటే తిరస్కరించడమే ఇందులోని ప్రధాన ఉద్దేశం. కొవిడ్ తర్వాత ఆశావహులకు ఉచిత లేదా చవక ఆన్‌లైన్ అధ్యయన వనరులు బాగా అందుబాటులోకి వచ్చాయి. కేవలం రెడీమేడ్ మెటీరియల్‌తో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించవచ్చనే అభిప్రాయాలు ప్రబలమయ్యాయి. కానీ, ఎంపికైన అభ్యర్థుల్లో నాణ్యత క్షీణిస్తోందని, ఉత్తమమైన వారిని ఎంచడానికి పరీక్ష ఉపయోగపడటం లేదని గుర్తించారు. దీంతో యూపీఎస్సీ 2023లో ప్రశ్నపత్రాన్ని ఇంకా కఠినంగా మార్చింది. దీనిపై విమర్శలు రావడంతో 2024, 2025లలో ప్రశ్నలను కొంత సరళంగా రూపొందించారు.

## సంస్కరణలు అత్యావశ్యకం

సుప్రీంకోర్టు నిరుటి ఆదేశాల ప్రకారం యూపీఎస్సీ మరింత పారదర్శకతకు, కీ (సమాధానాలు) విడుదలకు కట్టుబడింది. కీని ఎవరైనా సవాలు చేసే అవకాశం ఉన్నందున, ఈ సంవత్సరం ప్రామాణిక వనరులు, ప్రభుత్వ వెబ్‌సైట్ల నుంచి తీసుకున్న సమాచారంతో యూపీఎస్సీ ప్రశ్నపత్రాన్ని రూపొందించినట్లు కనిపిస్తోంది. కరెంట్ అఫైర్స్ ప్రశ్నలకు పెద్దపీట వేసింది. మొదటిసారిగా కేస్ స్టడీ ఆధారిత ప్రశ్నలను ప్రవేశపెట్టింది. మునుపటి నమూనాలనే అనుసరిస్తారని ఊహించిన అభ్యర్థులు ఈ ప్రశ్నపత్రాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వారి ప్రిపరేషన్‌కు, ప్రశ్నలకు ఎటువంటి సంబంధం లేనట్లు భావించారు. దీంతో సోషల్ మీడియాలో నిరసనలు వెల్లువెత్తాయి.

గందరగోళాన్ని తొలగించడానికి రెండు మార్గాలున్నాయి. యూపీఎస్సీ పరీక్ష సరళిని మార్చి, దాన్ని విద్యావ్యవస్థతో అనుసంధానించడం ఇందులో మొదటిది. అనూహ్య మార్పులను పరిహరించి అన్ని కోర్సుల పట్టభద్రులూ సమంగా పోటీపడగలిగిన విధంగా పరీక్షను నిర్వహించాలి. ఇందుకు తగిన సూచనలు చేయడానికి కేంద్రం ఒక కమిటీని నియమించాలి. రెండోది పోటీపరీక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ విద్యావ్యవస్థల్లో మార్పుచేర్పులు చేయాలి. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు గ్రాడ్యుయేషన్ స్థాయిలో సివిల్స్, ఇతర పరీక్షల్లో కవర్ అయ్యే అంశాలతో తప్పనిసరి బ్రిడ్జ్ కోర్సులను ప్రవేశపెట్టాలి. తెలుగు విద్యార్థులకు ప్రారంభ స్థాయిలోనే ఇంగ్లీష్ నైపుణ్యాన్ని పెంచడంపై శ్రద్ధ పెట్టాలి. సైన్స్ ఎంచుకునే విద్యార్థులకు హ్యుమానిటీస్‌లో బ్రిడ్జ్ కోర్సులు, హ్యుమానిటీస్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ కోర్సులు ఉండాలి. దీనివల్ల జాతీయ స్థాయి పరీక్షల్లో మన విద్యార్థుల ప్రాతినిధ్యం పెరుగుతుంది.



గోపాలకృష్ణ.వి

డైరెక్టర్, బ్రెయిన్ ట్రీ, హైదరాబాద్

# కోర్ కుంటున్నారు..!

## • ఇంజినీరింగ్‌లో కోర్ బ్రాంచీల వైపు విద్యార్థుల చూపు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్‌లో ఈ సారి కోర్ బ్రాంచీలకు డిమాండ్ మరింత పెరగనుందా..? కృత్రిమ మేధ ప్రభావం కారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో అనిశ్చితి నెలకొంటున్న పరిస్థితుల్లో విద్యార్థులు ఆ బ్రాంచీల వైపు మొగ్గుచూపుతున్నారా..? ఫలితంగా సీఎస్ఈ, ఐటీ సంబంధిత బ్రాంచీలకు కొంత గిరాకీ తగ్గనుందా..? అంటే అవుననే అంటున్నారు కళాశాలల నిర్వాహకులు, ఇంజినీరింగ్ నిపుణులు. వాస్తవానికి గత రెండేళ్ల నుంచి కోర్ బ్రాంచీలకు కొంత డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ఈ సారి అది మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. యాజమాన్య కోటాలో చేరే వారు సైతం ఈసీఈ గురించి ఎక్కువగా ఆరా తీస్తున్నారని కళాశాలల యజమానులు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఇంజినీరింగ్‌లో చేరే వారి సంఖ్య గత కొన్నేళ్లుగా పెరుగుతుండగా.. అందులో 75 శాతానికిపైగా కంప్యూటర్ సైన్స్, ఐటీ సంబంధిత బ్రాంచీల్లోనే చేరుతున్నారు. ఆ కోర్సులు చదివితే మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు దక్కుతాయని, విదేశాలకూ సులభంగా వెళ్లొచ్చని గత కొన్నేళ్లుగా విద్యార్థులు భావిస్తూ వచ్చారు. ఫలితంగా 2015-16 వరకు అధికంగా డిమాండ్ ఉన్న ఈసీఈ బ్రాంచీకి కూడా ఆదరణ తగ్గుతూ వచ్చింది. ఇక కోర్ బ్రాంచీల్లో ప్రధానంగా చెప్పుకొనే ఈఈఈ, సివిల్, మెకానికల్‌లలో చేరే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. అనేక కళాశాలలు ఫీజునూ తగ్గిస్తూ వచ్చాయి. టాప్



కళాశాలల్లో సైతం పదుల సంఖ్యలో సీట్లు మిగిలిపోతున్న పరిస్థితి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు సంబంధించి కొంత సందిగ్ధ పరిస్థితి నెలకొనడం.. గత ఏడాది నుంచి కృత్రిమ మేధ దూసుకురావడంతో ముఖ్యంగా ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలు భవిష్యత్తులో ఉండవని, వాటిని ఏఐనే చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'ప్రపంచవ్యాప్తంగా ఏఐ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపై ప్రభావం.. పలు కంపెనీలు ఉద్యోగాల్లో కోత విధించడం తదితర అంశాలపై నిత్యం చర్చ జరుగుతోంది. అందుకే ఏఐ ప్రభావం లేని కోర్సులు ఏమున్నాయన్న ప్రశ్న తల్లిదండ్రుల్లో వస్తోంది. ఈ క్రమంలోనే ముఖ్యంగా ఈసీఈ గురించి ఎక్కువ మంది అడుగుతున్నారు' అని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ రవీందర్‌రెడ్డి చెప్పారు. 'ఈఈఈ, సివిల్ బ్రాంచీలపై కూడా ఈ సారి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు' అని గ్రామీణ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాల సంఘం ఛైర్మన్ రవికుమార్ తెలిపారు. ఈసీఈ చదివితే సాఫ్ట్‌వేర్ రంగంలోకి కూడా సులభంగా వెళ్లొచ్చన్న భావన ఉండటంతో దాని వైపు చూస్తున్నారని చెప్పారు.

**గత కొన్నేళ్లుగా బీటెక్ ప్రవేశాలు**

| సంవత్సరం | కళాశాలలు | మొత్తం సీట్లు | భర్తీ శాతం |
|---|---|---|---|
| 2022-23 | 176 | 1,08,715 | 75.72 |
| 2023-24 | 178 | 1,17,528 | 77.42 |
| 2024-25 | 175 | 1,18,989 | 90.06 |
| 2025-26 | 176 | 1,17,257 | 88.42 |

**ఈఈఈ, సివిల్, మెకానికల్ బ్రాంచీల్లో ప్రవేశాలు ఇలా...**

| విద్యా సంవత్సరం | మొత్తం సీట్లు | భర్తీ |
|---|---|---|
| 2020-21 | 27,445 | 12,094 |
| 2021-22 | 26,341 | 9,010 |
| 2022-23 | 20,992 | 6,417 |
| 2023-24 | 17,501 | 6,528 |
| 2024-25 | 11,710 | 9,378 |
| 2025-26 | 15,135 | 9,622 |

'సీఎస్ఈలో గత దశాబ్దం నుంచి పెద్ద మొత్తంలో విద్యార్థులు చేరారు. దీంతో డిమాండ్ కంటే సరఫరా ఎక్కువైంది. దానికితోడు ఏఐ మరింత భయపెడుతోంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఆటోమొబైల్, రక్షణ రంగంలో కూడా ఎలక్ట్రానిక్స్ ప్రాధాన్యం పెరిగింది. భారత్‌లో సైతం సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి చెందుతోంది. దానివల్ల ఈసీఈకి డిమాండ్ పెరుగుతోంది' అని ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగాధిపతి ఆచార్య పెరుమాళ్ల నవీన్ అభిప్రాయపడ్డారు. ఈసీఈలో 2023-24లో 16,772 సీట్లకు 13,178 భర్తీ అయ్యాయి. 2024-25లో 15,634 సీట్లకు 14,233 సీట్లు నిండాయి. అంటే ఈసీఈ సీట్లు తగ్గగా.. భర్తీ మాత్రం పెరగడం గమనార్హం. కాకపోతే గత విద్యా సంవత్సరం(2025-26)లో 15,540 సీట్లకు 12,990 సీట్లే భర్తీ అయ్యాయి.

ఈనాడు
శుక్రవారం జూన్ 12, 2026

# ఆ మూడు శాఖలనూ ప్రతివాదులుగా చేయండి

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల వ్యవహారంపై పిటిషనర్‌కు హైకోర్టు సూచన

ఈనాడు, హైదరాబాద్: విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలకు సంబంధించి విద్యామండలి, మైనారిటీ, సాంఘిక సంక్షేమ శాఖలనూ ప్రతివాదులుగా చేర్చాలంటూ పిటిషనర్‌కు హైకోర్టు సూచించింది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంపై అసీమ్(అసోసియేషన్ ఫర్ సోషియో ఎకనమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ది మార్జినలైజ్డ్), స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... గతంలో హైకోర్టు ఆదేశాలు జారీచేసినా స్కాలర్‌షిప్‌ల కోసం ఎన్ని నిధులు విడుదల చేశారన్న సమాచారాన్ని వెల్లడించలేదన్నారు. బకాయిల కారణంగా విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదన్నారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. బకాయిల కోసం సర్టిఫికెట్లను ఉంచుకోరాదని కాలేజీలకు ఆదేశాలిచ్చామన్నారు. దీనిపై ఆర్థికశాఖ కౌంటర్ దాఖలు చేసిందని, 2024-25 సంవత్సరానికి రూ.300 కోట్ల బడ్జెట్ కేటాయించగా ఇంకా రూ.125 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వివిధ శాఖల పరిధిలో కాలేజీలున్నందున ఉన్నత విద్యాశాఖ, సాంఘిక, మైనార్టీ సంక్షేమ శాఖలు కూడా స్పందించాల్సి ఉందని, అయితే అవి ఇందులో ప్రతివాదులుగా లేవని తెలిపారు. దీనికి ఏకీభవించిన ధర్మాసనం ఆయా శాఖలను ప్రతివాదులుగా చేర్చాలని పిటిషనర్‌కు సూచిస్తూ విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# నేడు ఐసెట్ ఫలితాల విడుదల

ఈనాడు, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదలవుతాయని ఐసెట్ కన్వీనర్ ఆచార్య అలువాల రవి గురువారం ప్రకటనలో తెలిపారు. www.icet.tgche.ac.in, www.eenadu.net, www.eenaduprati-bha.netలలో ఫలితాలు తెలుసుకోవచ్చు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. 1,31,128 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయగా, 64,639 మంది(49.29%) ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 1,72,056 మంది, ఒకేషనల్‌లో 11,986 మంది ఉత్తీర్ణత సాధించారు. మార్కుల జాబితా(మెమో)లను ఆన్‌లైన్‌లో ఆయా కళాశాలలకు పంపామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి సైతం డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. మెమోలలో పొరపాట్లు ఉంటే పది రోజులలోపు ప్రిన్సిపాళ్ల ద్వారా తమకు తెలియజేయాలని సూచించారు. జవాబుపత్రాల పునఃలెక్కింపు, పునఃపరిశీలన కోసం ఈ నెల 12-18 తేదీల మధ్య బోర్డు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

శుక్రవారం | హైదరాబాద్
12.06.2026
www.v6velugu.com
ప్రభాత వెలుగు

## స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్

# బకాయిలపై హైకోర్టు విచారణ

- సంబంధిత శాఖలను ప్రతివాదులుగా చేర్చాలని పిటిషనర్‌కు ఆదేశం




**హైదరాబాద్, వెలుగు:** అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల వ్యవహారంలో సంబంధిత ప్రభుత్వ శాఖలను ప్రతివాదులుగా చేర్చాలని పిటిషనర్‌కు హైకోర్టు సూచించింది. ఉన్నత విద్యామండలి, మైనారిటీ సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని పేర్కొంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ 'అసీమ్' (అసోసియేషన్ ఫర్ సోషియో ఎకనమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ది మార్జినలైజ్డ్), 'స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్' సంస్థలు హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశాయి. దీనిపై చీఫ్ జస్టిస్ అలియాస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, స్కాలర్‌షిప్ బకాయిలను ఏ మేరకు విడుదల చేశారో ప్రభుత్వం వెల్లడించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల ఉండడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను తిరిగి ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపిస్తూ.. బకాయిల పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయరాదని కళాశాలలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.300 కోట్ల బడ్జెట్ కేటాయించామని, ఇందులో ఇంకా రూ.125 కోట్ల బకాయిలు ఉన్నాయని కోర్టుకు వివరించారు. విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వివిధ శాఖల పరిధిలో కళాశాలలు ఉన్నందున ఉన్నత విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖలు కూడా తమ అభిప్రాయాలను తెలియజేయాల్సి ఉంటుందని, అయితే ప్రస్తుతం అవి ఈ కేసులో ప్రతివాదులుగా లేవని ధర్మాసనం పేర్కొంది. అందుకే ఆయా శాఖలను ప్రతివాదులుగా చేర్చాలని పిటిషనర్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

శుక్రవారం | హైదరాబాద్
12.06.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# వీసీని తొలగించాలని జేఎన్టీయూ స్టూడెంట్స్ ధర్నా

**కూకట్‌పల్లి, వెలుగు**: జేఎన్టీయూ వీసీని తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో వీసీ ఛాంబర్ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇదేమని అడిగితే అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని నిరసన తెలిపారు. దళిత, గిరిజన విద్యార్థులను కించపరుస్తున్నాడని ఫోరం నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్‌నాయక్ తెలిపారు. వీసీ తన వైఖరిని మార్చుకోవాలని, లేదంటే ప్రభుత్వం వెంటనే స్పందించి వీసీపై చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. సాగర్‌నాయక్, దుర్గాప్రసాద్, సుజయ్, శ్రీనికేతన్, ఆనంద్, ఆదిత్య, చక్రవర్తి, శ్రీకాంత్, వసంత్ పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

- **ఫస్టియర్‌లో 68.84%, సెకండియర్‌లో 49.29% మంది పాస్**
- **రీవెరిఫికేషన్‌కు ఈ నెల 12 నుంచి 18 వరకు చాన్స్**

**హైదరాబాద్, వెలుగు**: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో పరీక్షల విభాగం అధికారులు రిజల్ట్స్‌ను రిలీజ్ చేశారు. ఫస్టియర్‌లో 68.84 శాతం మంది, సెకండియర్‌లో 49.29 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సప్లిమెంటరీలోనూ బాలికలే పైచేయి సాధించారు. మే, జూన్ నెలలో జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌లో మొత్తం 2,67,331 మంది పరీక్ష రాయగా.. 1,84,042 మంది (68.84%) పాసయ్యారు. బాలికలు 1,23,974 మంది హాజరు కాగా, 94,343 (76.10%) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 1,43,356 మందికి గాను 89,698 (62.57%) మంది మాత్రమే పాసయ్యారు. గ్రూపుల వారీగా చూస్తే ఎంపీసీలో అత్యధికంగా 78.57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**సెకండియర్‌లో సగం మంది ఫెయిల్..**

సెకండియర్‌లో ఉత్తీర్ణత శాతం తక్కువగా నమోదైంది. మొత్తం 1,31,128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా.. 64,639 (49.29%) మంది మాత్రమే పాస్



అయ్యారు. మిగిలిన సగం మంది ఫెయిలయ్యారు. సెకండియర్‌లోనూ అమ్మాయిలదే హవా కొనసాగింది. అమ్మాయిలు 52.56 శాతం మంది పాస్ కాగా, అబ్బాయిలు 47.45 శాతానికే పరిమితమయ్యారు. కాగా, జిల్లాల వారీగా జనరల్ సెకండియర్‌లో ములుగు జిల్లా (88.33%) టాప్‌లో నిలవగా, జయశంకర్ భూపాలపల్లి (86.77%) రెండో స్థానంలో నిలిచింది.

**రీవెరిఫికేషన్‌కు 18 వరకు గడువు..**

ఫలితాల్లో సందేహాలుంటే విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని బోర్డు తెలిపింది. రీకౌంటింగ్ కోసం పేపర్‌కు రూ.100, రీవెరిఫికేషన్ కమ్ స్కాన్డ్ కాపీ కోసం రూ.800 చెల్లించాలి. ఈ నెల 12 నుంచి 18 వరకు అధికారిక వెబ్‌సైట్ https://tgbie.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించవచ్చు. విద్యార్థులు తమ షార్ట్ మెమోలను ఈ నెల 12న సాయంత్రం 5 గంటల నుంచి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

12 కాలేజీల్లో ఫీజులపై

# టీఏఎఫ్ఆర్సీ మళ్లీ హియరింగ్

- **ఈ నెల 15, 16 తేదీల్లో వ్యక్తిగత విచారణలు**

**హైదరాబాద్, వెలుగు**: రాష్ట్రంలోని 12 ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల పున:పరిశీలన కోసం ఈ నెల 15,16 తేదీల్లో విచారణ (హియరింగ్) చేపట్టాలని రాష్ట్ర అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) నిర్ణయించింది. గతంలో ప్రభుత్వం ఖరారు చేసిన ఫీజు స్ట్రక్చర్‌ను సవాల్ చేస్తూ పలు కాలేజీలు హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఫీజులను పున:పరిశీలించేందుకు కమిటీ సానుకూలత వ్యక్తం చేసింది. ఈ కమిటీ కొత్తగా షెడ్యూల్ రిలీజ్ చేసింది. దాని ప్రకారం.. జూన్ 15న మధ్యాహ్నం 3 గంటలకు నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, విద్యాజ్యోతి, అనురాగ్ యూనివర్సిటీ, గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్, గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నవాబ్ షా ఆలం ఖాన్ కాలేజీల ప్రతినిధులు హాజరుకావాల్సి ఉంటుంది. అలాగే, జూన్ 16న ఉదయం 11 గంటలకు మెథడిస్ట్, స్టాన్లీ, మహవీర్, ఆర్ మహవీర్, సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు ఇస్లామియా లా కాలేజీ యాజమాన్యాలతో కమిటీ భేటీ కానుంది.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • గురువారం 11 జూన్ 2026

## టీజీసీపీగేట్-26 దరఖాస్తు గడువు పెంపు

కేయూ క్యాంపస్, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీసీపీగేట్- 26 ఆన్‌లైన్ దరఖాస్తు గడువును పొడిగించినట్లు కన్వీనర్ కె.రాజేందర్ తెలిపారు. తాజా నిర్ణయం ప్రకారం.. అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కన్వీనర్ కె. రాజేందర్ కోరారు.

# ఓయూలో మూల్యాంకనం ఓ మాయ!

### పేపర్లు దిద్దుతున్నారా అని అనుమానాలు

**ఎల్ఎల్‌బీ లేబర్ లా-1 సబ్జెక్ట్‌లో ఏకంగా 1,500 మంది ఫెయిల్**

**ఫస్ట్‌క్లాస్ వచ్చేవాళ్లూ ఉత్తీర్ణులు కాలేదు**

**రీవాల్యూయేషన్‌కు 1,000 మంది దరఖాస్తు .. అందరూ పాస్**

**8 మందికి ఫస్ట్ గ్రేడ్**

**మూల్యాంకనంలో తప్పిదాలతో విద్యార్థుల జీవితాలపై ప్రభావం**



హైదరాబాద్ సిటీ, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీలోని న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ రెండో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి పదో తరగతి, ఇంటర్, డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఎల్ఎల్‌బీ ఫస్ట్ సెమిస్టర్‌లో కూడా ఏ గ్రేడ్ సాధించాడు. రెండో సంవత్సరం మొదటి సెమిస్టర్ అన్ని పరీక్షల్లో ఏ గ్రేడ్ సాధించినా 'లేబర్ లా-1' సబ్జెక్ట్‌లో మాత్రం ఫెయిలైనట్లు వచ్చింది. దాంతో ఆ విద్యార్థి పునర్ మూల్యాంకనం (రీ వాల్యూయేషన్) కోసం దరఖాస్తు చేసుకోగా ఏ గ్రేడ్‌లో పాసైనట్లు ప్రకటించారు. ఇలా ఎల్ఎల్‌బీ రెండో సంవత్సరం లేబర్ లా-1 సబ్జెక్ట్‌లోనే దాదాపు 1,500 మంది ఫెయిలైనట్లు తెలిసింది. ఇందులో 1,000మంది వరకు రూ.700 చెల్లించి రీ వాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలో పేపర్లు గుడ్డిగా దిద్దుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఏదైనా సబ్జెక్ట్‌లో ఫెయిలైనా, మార్కులు తక్కువగా వచ్చినా రీవాల్యూయేషన్ పెట్టుకుంటే నాలుగైదు మార్కులకు మించి పెరగవు. కానీ ఉస్మానియా ఎల్ఎల్‌బీ లేబర్ లా-1లో ఫెయిలైన విద్యార్థుల్లో రీవాల్యూయేషన్‌తో 8మంది ఏ గ్రేడ్, 141మంది బీ గ్రేడ్, 158మంది సీ గ్రేడ్, 93మంది డీ గ్రేడ్‌లో ఉతీర్ణత సాధించారు. మూల్యాంకనంలో తప్పిదాలు విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపుతున్నాయి. ఎల్ఎల్‌బీ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించే విద్యార్థులు జూనియర్ జడ్జి, సివిల్ జడ్జి లాంటి పోస్టులకు అర్హత సాధిస్తారు. అయితే, వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల పలువురు విద్యార్థుల గ్రేడ్‌లు పడిపోతున్నాయి. ఎల్ఎల్‌బీయే కాకుండా పలు కోర్సుల్లో కూడా మూల్యాంకనంలో తప్పిదాలు చోటు చేసుకుంటున్నాయి. రీవాల్యూయేషన్ చేయించుకున్న విద్యార్థులు పాస్ అవుతుండగా చేయించుకోని విద్యార్థులు నష్టపోవాల్సిందేనా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్‌లో జరిగిన తప్పిదాలపై విద్యార్థులు వీసీకి, రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేశారు. ఉస్మానియా, అనుబంధ లా కళాశాలల్లో ఎల్ఎల్‌బీ మూడేళ్ల కోర్సును దాదాపు 2,500 మంది చదువుతున్నారు. ఎల్ఎల్‌బీ రెండో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరిలో జరగ్గా ఫలితాలను ఏప్రిల్ 16న విడుదల చేశారు. ఫలితాలను 35-40 రోజుల్లో విడుదల చేయాల్సి ఉండగా రెండు నెలలకు పైగా తీసుకుంటున్నారు.

నవతెలంగాణ

గురువారం 11 జూన్ 2026

# దోస్త్ పోర్టల్‌లోకి 8 కొత్త కోర్సులు

## వెబ్ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు మరిన్ని ఆప్షన్లు...బీఓఎస్ ఆమోదంతో పోర్టల్‌లోకి చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దోస్త్ పోర్టల్‌లోకి ఎట్టకేలకు కొత్త కోర్సులు చేరాయి. వివిధ యూనివర్సిటీల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) నుంచి అనుమతులు రావడంతో, మొత్తం 8 రకాల నూతన కోర్సులను వెబ్ కౌన్సెలింగ్‌లో అందుబాటులోకి ఉంచారు. ప్రస్తుతం మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ నడుస్తుండటంతో, విద్యార్థులు తమకు నచ్చిన కొత్త కోర్సులను ఎంచుకునే అవకాశం లభించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక విద్యా విధానాలను అందించాలనే లక్ష్యంతో ఉన్నత విద్యామండలి రాష్ట్రంలోని ఐదు ప్రధాన యూనివర్సిటీల పరిధిలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ కోర్సుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 67 కళాశాలలు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత వర్సిటీల బీఓఎస్ లు వీటికి ఆమోదం తెలిపాయి. పాలమూరు, శాతవాహన, తెలంగాణ, కాకతీయ యూనివర్సిటీల పరిధిలోని కోర్సులు రెండు రోజుల క్రితమే పోర్టల్‌లో చేరగా, తాజాగా ఉస్మానియా యూనివర్సిటీ కోర్సులు కూడా విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి.

ఉస్మానియా వర్సిటీ పరిధిలోని బీకామ్ - ఫైనాన్స్ టెక్నాలజీ; బీకామ్ - ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్; బీకామ్ - ఈ కామర్స్, ఎం.కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ అందుబాటులో ఉండగా, కాకతీయ వర్సిటీ పరిధిలో బీఏ - సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్, బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ ఉన్నాయి.

పాలమూరు వర్సిటీ పరిధిలో బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, బీకామ్ - ఈకామర్స్, ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్, బీకామ్ - ఫైనాన్స్ టెక్నాలజీ కోర్సులు కొత్తగా చేరాయి. శాతవాహన వర్సిటీ, తెలంగాణ వర్సిటీ పరిధిలో బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, బీకామ్ - ఈకామర్స్, ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్, బీఎస్సీ - డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ కోర్సులో అందుబాటులోకి వచ్చాయి.

దోస్త్ మూడో విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు ఈ నెల 16వ తేదీ వరకు గడువు ఉంది. ఇప్పటికే మొదటి రెండు విడతల్లో వేరే కోర్సుల్లో సీట్లు పొందిన విద్యార్థులు కూడా, ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త కోర్సులపై ఆసక్తి ఉంటే వాటిని ఎంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చారు. అయితే, మూడు ఫేజ్‌ల ప్రక్రియ ముగిసిన తర్వాత మాత్రమే కోర్సులు మార్చుకునే వెసులుబాటును అధికారులు కల్పించనున్నారు. కౌన్సిలింగ్ చివరి దశలో ఈ కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో విద్యార్థుల నుంచి ఎలాంటి ఆదరణ లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

మన తెలంగాణ
గురువారం 11, జూన్ 2026

# వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయం

- ఉద్యాన పంటల్లో పంట యాజమాన్య పద్ధతులు
- ప్రత్యేక బులిటెన్ విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి
- హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి



మన తెలంగాణ / రాజేంద్రనగర్ : ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 202627 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

గురువారం । 11 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# దోస్త్‌లో కొత్త కోర్సులు..

- సీఎం చొరవతో ముగిసిన పంచాయితీ
- డిగ్రీలో భారీగా ఆప్షన్లు ఇస్తున్న విద్యార్థులు
- మూడో దశ కౌన్సెలింగ్‌లో 16వ తేదీ వరకు ఆప్షన్లు ఇచ్చే అవకాశం



సాక్షి, హైదరాబాద్: డిగ్రీలో కొత్త కోర్సులను దోస్త్‌లోకి తేవడంలో ఎట్టకేలకు ఉన్నత విద్యామండలి విజయం సాధించింది. మూడోదశ కౌన్సెలింగ్‌లోకి వీటిని చేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ఈ కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సులకు ఆప్షన్లు ఇస్తున్నారు. ఇప్పటికే 67 కాలేజీలు డిమాండ్ లేని కోర్సుల్లో సీట్లు తగ్గించుకొని, కొత్త కోర్సుల నిర్వహణకు ఆమోదం తెలిపాయి. చదువుతోపాటు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఉండేలా ఉన్న కాలేజీలకు అనుమతించాలని ఉన్నత విద్యామండలి ఆదేశించింది. కొత్తగా ప్రవేశపెడుతున్న కోర్సులు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి భావిస్తున్నారు. ఇందుకోసం ఒక బృందాన్ని కూడా రూపొందించే ప్రక్రియలో ఉన్నారు.

### మండలిదే పైచేయి...

ఏడాది పాటు కసరత్తు చేసిన పలు కొత్త కోర్సులను విద్యాశాఖ ఉన్నతాధికారులు, సాంకేతిక విద్యామండలి అధికారులు అడ్డుకోవడం వివాదాస్పదమైంది. దాదాపు రూ.25 లక్షలు వెచ్చించి నిపుణుల చేత సిలబస్ కూడా రూపొందించారు. కోర్సులను ప్రవేశపెట్టేందుకు అన్ని యూనివర్సిటీలూ తొలుత ఆమోదం తెలిపాయి. ఇంజనీరింగ్‌కు సమాంతరంగా ఉన్న కోర్సులు కావడంతో ప్రైవేట్ కాలేజీలు విద్యాశాఖ ఉన్నతాధికారుల వద్ద లాబీయింగ్ చేశాయి. దీంతో వర్సిటీలు బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) ఇవ్వకుండా నిలిపివేశాయి. ఈ కారణంతో సాంకేతిక విద్యామండలి దోస్త్‌లోకి కొత్త కోర్సులను రానివ్వకుండా అడ్డుకుంది. దోస్త్ రెండు దశల కౌన్సెలింగ్‌లోనూ ఆప్షన్లలో ఇవి రాకుండా చేశారు. ఈ విషయాన్ని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగలిగారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. మూడోదశ కౌన్సెలింగ్‌లోకి కొత్త కోర్సులను చేర్చాలని సీఎంఓ ఆదేశించడంతో సమస్య పరిష్కారమైంది.

### భారీగా ఆప్షన్లు

ప్రస్తుతం దోస్త్ మూడో దశ కౌన్సెలింగ్ నడుస్తోంది. ఈ నెల 16వ తేదీ వరకూ ఆప్షన్లు ఇచ్చేందుకు గడువు ఉంది. అవసరమైతే ఈ గడువును పొడిగించాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే కొత్త కోర్సుల వైపు విద్యార్థులు భారీగా దృష్టి పెట్టారు. ఇప్పటికే సీట్లు వచ్చిన విద్యార్థులు కూడా ఆప్షన్లు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. అవసరమైతే కాలేజీల్లో అంతర్గత స్లైడింగ్ ద్వారా కొత్త కోర్సులను ఎంచుకునే ఆలోచనలో ఉన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ సంబంధిత కోర్సులపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఆఖరి దశ కౌన్సెలింగ్‌లోకి వీటిని చేర్చడంతో ఆప్షన్ల గడువు పెంచాలని విద్యార్థులు ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను స్వయంగా కలిసి, కొంతమంది ఫోన్ల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఇవీ కొత్త కోర్సులు..

**ఉస్మానియా వర్సిటీలో**
బీకామ్–ఫైనాన్స్ టెక్నాలజీ
బీకామ్– ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
బీకామ్– ఈ కామర్స్ ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

**కాకతీయ వర్సిటీలో**
బీఏ–సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్
బీఏ – డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్

**పాలమూరు వర్సిటీలో**
బీఏ–డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్– ఈకామర్స్, ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీకామ్– ఫైనాన్స్ టెక్నాలజీ

**శాతవాహన వర్సిటీలో**
బీఏ – డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్– ఈ కామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ – డిజిటల్ ఫోరెన్సిక్స్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ

**తెలంగాణ వర్సిటీలో**
బీఏ– డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్ – ఈ కామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ – డిజిటల్ ఫోరెన్సిక్స్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ

నమస్తే తెలంగాణ                హైదరాబాద్, గురువారం 11 జూన్ 2026

# ఫీజు బకాయిలు ఇక ఇవ్వనట్టే!



**2026-27 నుంచి ఫీజులపై జీవో-9 జారీ**

**సుమారు రూ.10 వేల కోట్లకు పైగా పెండింగ్**

**దాదాపు 14 లక్షల మందికి పైగా ఎదురుచూపు**

**నిధుల కోసం కాలేజీ యాజమాన్యాల డిమాండ్**

**రెండున్నరేండ్లుగా రేవంత్ సర్కార్ పూటకోమాట**

**ఈ ఏడాది నుంచి విద్యార్థులకే చెల్లించేలా నిర్ణయం**

**కోర్సులు పూర్తయినా సర్టిఫికెట్లివ్వని కాలేజీలు**

**ప్రభుత్వం, కాలేజీల మధ్య స్టూడెంట్స్ సతమతం**

హైదరాబాద్, జూన్10 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కార్ చర్యల మూలంగా ఇక ఫీజు బకాయిలు ఇవ్వనట్టేనని తెలుస్తున్నది. తాజాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించిన చెల్లింపుల అంశంపై ప్రభుత్వం జీవో-9 విడుదల చేసింది. ఈ జీవో ద్వారా కేవలం 2026-27విద్యా సంవత్సరం నుంచి ఫీజు చెల్లింపుల విధానాన్ని మాత్రమే ప్రకటించింది. కానీ, రూ.10వేల కోట్లకుపైగా ఉన్న బకాయిల సంగతిపై మాత్రం ప్రభుత్వం ఊసెత్తడం లేదు. ఇప్పటివరకు బకాయిల చెల్లింపుపై పూటకోమాటతో రెండున్నరేండ్లుగా నాన్చుతూ వచ్చిన సర్కార్, తాజాగా వాటిని చెల్లించేది లేదని తెగేసి చెబుతున్నదని కాలేజీ యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. వెరసి ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని 8వ పేజీలో

# ఫీజు బకాయిలు ఇక ఇవ్వనట్టే!

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులపై ఒత్తిడిపెంచుతున్నాయి. ఇటు సర్కార్, అటు కాలేజీల వ్యవహారంతో చదువు పూర్తయినా సర్టిఫికెట్లు చేతికందక.. ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలను కోల్పోవాల్సి వస్తుందని బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు వాపోతున్నారు.

### రూ.10 వేల కోట్లకుపైగా పెండింగ్

రాష్ట్రంలో ఇంటర్ నుంచి పీజీ, వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి దాదాపు 2,500లకు పైగా విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయా ప్రైవేట్ కాలేజీల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను ప్రభుత్వం అమలుచేస్తున్నది. ఉపకారవేతనాలూ చెల్లిస్తున్నది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకానికి సంబంధించిన నిధుల విడుదల పూర్తిగా నిలిపేసింది. వాస్తవంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు 3 నెలలకు ఒకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా ప్రభుత్వం గతంలో మార్గదర్శకాలు తీసుకొచ్చింది. దాని ప్రకారం విద్యా సంవత్సరం ప్రారంభంలో 25శాతం, మధ్యలో 50శాతం, చివర్లో మరో25 శాతం చెల్లించాల్సి ఉన్నది. కానీ, ప్రభుత్వం ఆ విధానానికి పూర్తిగా తిలోదకాలిచ్చింది. 30 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాలేజీ యాజమాన్యాల ఒత్తిడి, విద్యార్థి సంఘాలు రోడ్డెక్కడం, ప్రతిపక్ష బీఆర్ఎస్ నిలదీతలతో స్కీమ్‌కు సంబంధించి నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు మాత్రం ఇస్తున్నది. ఇలా సుమారు రూ.2,200కోట్లకు పైగా విడుదల చేస్తున్నట్టుగా బీఆర్వోలు జారీ చేసింది. కానీ, వాస్తవంగా ఆ నిధుల్లో రూ.300కోట్లకు మించి ఆయా శాఖల ఖాతాల్లో జమకాని దుస్థితి నెలకొన్నది. కాలేజీలకు విడుదల చేసింది అంతకన్నా లేకుండా పోయింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సంబంధించి ఒక్క ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు కలిపి దాదాపు రూ.10వేల కోట్లకుపైగా బకాయిలు ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం విడుదల చేసినట్టు చెప్పుకొంటున్న నిధులు పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా రూ.12వేల కోట్లకుపైగా బకాయిలు చేరాయని తెలుస్తున్నది.

**క్యాటగిరీ వారీగా ఫీజు బకాయిలు..**

| క్యాటగిరీ | బకాయిలు(కోట్లలో) |
|---|---|
| ఎస్సీ | రూ.1,571.27 |
| ఎస్టీ | రూ.764.75 |
| బీసీ | రూ.5,482.11 |
| ఈబీసీ | రూ.680.68 |
| మైనారిటీ | రూ.1,579.38 |
| దివ్యాంగులు | రూ.0.72 |
| మొత్తం | రూ.10,078.91 |

### బకాయిలు చెల్లించేది లేదు!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీసీ సంఘాల నేతలు, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. నిరుడు బకాయిల కోసం యాజమాన్యాలు కాలేజీల బంద్ చేపట్టాయి. కులసంఘాలు, విద్యార్థుల ఒత్తిడితో సర్కార్ సైతం నిధులు చెల్లిస్తామని బుజ్జగించింది. 2024-25 విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను రెగ్యులర్‌గా విడుదల చేస్తామని, బకాయిలను మాత్రం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద చెల్లిస్తామని 2024లో జేఎన్టీయూ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించారు. అయినప్పటికీ ఆ హామీని నిలబెట్టుకోలేదు. దీంతో కాలేజీ యాజమాన్యాలు మరోసారి ప్రభుత్వ పెద్దలను కలిసి నిధుల కోసం మొరపెట్టుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఉన్నత విద్యా శాఖ అధికారులను కలిసి వేడుకున్నాయి. 2025-26 విద్యాసంవత్సరం ముగింపు దశకు చేరుతున్నా రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయలేదు. చేసేది లేక కాలేజీ యాజమాన్యాలు మరోసారి ఏకంగా డిగ్రీ పరీక్షలనే బహిష్కరించాయి. దీంతో నిధులు విడుదల చేస్తున్నట్టు ప్రభుత్వం టోకెన్లు జారీ చేసి మభ్యపెట్టింది. ఆ తరువాత మాటమార్చి ట్రస్ట్ ద్వారా, సీఎస్ఆర్ ఫండ్‌తో ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను నిర్వహిస్తామంటూ ప్రగల్భాలు పలికింది. ట్రస్ట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు 2024 నవంబర్‌లో ఆయాశాఖల అధికారులు, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు కలిపి 13మందితో ప్రత్యేక కమిటీని నియమించింది. 3 నెలల్లో సమర్పించాలని మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ, ఇప్పటికీ అతీగతీ లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పొందుతున్న అన్ని కాలేజీల్లో తక్షణం తనిఖీలు నిర్వహించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, హయ్యర్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్లకు ప్రభుత్వం 2025 ఏప్రిల్‌లో ఉత్తర్వులు జారీ చేసింది. తనిఖీలు చేపట్టి నివేదికను సమర్పించడంతోపాటు నోడల్ ఏజెన్సీతో కలిసి స్కీమ్‌కు సంబంధించి ప్రత్యేకంగా సిఫార్సులు చేయాలని విజిలెన్స్ డీజీని సర్కార్ ఆదేశించింది. అయినప్పటికీ అది కూడా జాడలేదు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి మాత్రమే నిధులు విడుదల చేస్తామంటూ తాజాగా జీవో-9 విడుదల చేసింది.


### చదువు పూర్తయినా చేతికందని సర్టిఫికెట్లు

ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడం మూలంగా నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల ద్వారా దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఏటా 14 లక్షల మందికిపైగా విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందనే ఆశతోనే అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికి ముందుకువస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో వారంతా తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారు. ఫీజులు చెల్లించనిదే ప్రైవేట్ యాజమాన్యాలు పరీక్షలు రాయనివ్వడం లేదు. అప్పులు చేసి కొందరు కాలేజీలకు ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొన్నది. ఆ స్థోమత లేనివారు మధ్యలోనే విద్యకు స్వస్తిపలుకుతున్నారు. 2024, 2025లో బీటెక్, బీ ఫార్మసీ తదితర కోర్సులు పూర్తిచేసిన వాళ్లకు ఇప్పటికీ కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చిన తరువాతనే సర్టిఫికెట్లు ఇస్తామని తెగేసి చెప్తున్నాయి. సర్టిఫికెట్లు అందకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలను పొందలేని దుస్థితి నెలకొన్నది. ప్రభుత్వం, ప్రైవేట్ యాజమాన్యాల నడుమ బలవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బుధవారం । 10 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్ ఫీజులపై మళ్లీ మొదటికి

- 12 కాలేజీలతో తిరిగి మంతనాలు... ఫీజుల తగ్గింపుపై కోర్టుకెళ్లిన కాలేజీలు
- కోర్టు ఆదేశంతో ఫీజుల నియంత్రణ కమిటీ పరిశీలన
- ఎఫ్ఆర్సీ సమావేశంలో ఏకాభిప్రాయం




సాక్షి, హైదరాబాద్: కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల వ్యవహారాన్ని మళ్లీ పరిశీలించాలని రాష్ట్ర ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఎఫ్ఆర్సీ) నిర్ణయించింది. ఈ ప్రక్రియను ఈ నెల 15 నుంచి చేపట్టాలని తీర్మానించింది. ఎఫ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన పాల్గొన్నారు. ఎఫ్ఆర్సీ ప్రతీ మూడేళ్ల కోసారి కాలేజీల ఫీజుల అంశాన్ని పరిశీలిస్తుంది. ఈ క్రమంలో గత ఏడాది 2025-26 నుంచి మూడేళ్ల కాలపరిమితికి ఫీజులను నిర్ణయించింది. అయితే ఇది తీవ్ర వివాదాస్పదమైంది. ఎఫ్ఆర్సీ ఖరారు చేసిన ఫీజులపై ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని వేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు నిర్ణయించిన ఫీజుల్లో కొన్ని కాలేజీలకు తగ్గించారు. మరికొన్ని కాలేజీలకు పెంచారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 12 కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. ఫీజుల నిర్ణయంలో ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోందని కాలేజీలు ఆరోపిస్తున్నాయి. ఫీజుల నిర్ణయంపై మరోసారి సమీక్ష జరపాలని ఎఫ్ఆర్సీకి సూచించింది.

## ఆడిట్ రిపోర్టే కీలకం

కోర్టుకెళ్లిన 12 కాలేజీలను విచారణకు పిలవాలని ఎఫ్ఆర్సీ నోటీసులు ఇవ్వనుంది. ఒక్కో కాలేజీతో ఎఫ్ఆర్సీ సభ్యులు విడివిడిగా మంతనాలు చేపట్టనున్నారు. అయితే, కాలేజీల మూడేళ్ల ఆడిట్ రిపోర్టులే కీలకంగా తీసుకోవాలని భావిస్తున్నారు. కాలేజీలు మూడేళ్లల్లో ఖర్చు చేసిన మొత్తం, ఇందులో విద్యార్థుల కోసం ఏ మేర ఖర్చు చేశారు అనేది ఆడిట్ రిపోర్టులో చూస్తారు. కోర్సుల నాణ్యత పెంచే దిశగా లేబొరేటరీలు, లైబ్రరీ, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ నియామకం ప్రామాణికంగా తీసుకుంటా రు. ప్రభుత్వం నియమించిన ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి కమిటీ ఫీజుల పెంపునకు కొన్ని సిఫార్సులు చేసింది. ఇంజనీరింగ్ కాలేజీల్లో మౌలిక వసతుల కల్పన, కాలేజీలకు జాతీయస్థాయిలో వచ్చిన ర్యాంకులు, ఆ కాలేజీ నుంచి మూడేళ్లుగా ఎంతమంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు అనే అంశాలను ప్రధానంగా పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై కూడా ఎఫ్ఆర్సీ దృష్టి పెట్టాలని నిర్ణయించింది.

మన తెలంగాణ
బుధవారం 10, జూన్ 2026

# డీమ్డ్ వర్సిటీల బాటలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు

- హోదా లభిస్తే సీట్ల భర్తీ, ఫీజుల నిర్ణయం వర్సిటీలదే
- నామమాత్రంగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ




మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలలు డీమ్డ్ యూనివర్సిటీలుగా మారేందుకు ప్రయత్నిస్తున్నాయి.కొత్త కోర్సులు, ఫీజుల నిర్ణయం, సీట్ల పెంపు, ప్రవేశాల్లో పూర్తి స్వేచ్ఛ ఉండటం ప్రైవేట్ కాలేజీలు వర్సిటీలుగా మారేందుకు ప్రేరేపిస్తున్నాయి. ప్రభుత్వంలో ఫీజులు తక్కువగా ఉండడం, రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో కొన్ని కళాశాలలు డీమ్డ్ వర్సిటీలుగా మార్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. అయితే రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. డీమ్డ్ వర్సిటీగా మారితే సీట్ల పెంపు, భర్తీ, కొత్త కోర్సులను ప్రవేశపెట్టుకునే అవకాశం ఆయా విద్యాసంస్థలకు ఉంటుంది. వీటిపై రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉంటుంది. అయితే ఏదైనా సమస్య వచ్చినప్పుడు మాత్రం విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌ఒసి) జారీ చేసిన తర్వాత డీమ్డ్ యూనివర్సిటీలపై ఎలాంటి అధికారం, పర్యవేక్షణ ఉండటం లేదు. విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకున్నప్పటికీ విద్యాశాఖ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుంది.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో డీమ్డ్‌వర్సిటీలకు అనుమతులు ఇవ్వొద్దని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, కొన్ని కళాశాలలు ఇప్పటికే డీమ్డ్ వర్సిటీగా మార్చుకునేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకోగా, మరికొన్ని దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి.

## ఫీజుల నిర్ణయం.. బకాయిలే డీమ్డ్‌గా మారేందుకు కారణమా?

ఇంజినీరింగ్ కాలేజీలు డీమ్డ్ వర్సిటీలుగా మారేందుకు ప్రయత్నించడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కళాశాలగా ఉంటే ఫీజులను తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ(టిఎఎఫ్‌ఆర్‌సి) ఖరారు చేస్తుంది. గతంలో కొన్ని ప్రముఖ కాలేజీలు తమ ఫీజులను పెంచాలని కోరినప్పటికీ ఆ కాలేజీల ఫీజు ఆశించినంతగా పెరగలేదు. చివరకు న్యాయస్థానాలను ఆశ్రయించి ఫీజులను పెంచుకున్నారు. కాలేజీకి డీమ్డ్ యూనివర్సిటీగా మారితే ప్రభుత్వ నియంత్రణ తగ్గడంతోపాటు ఫీజుల నిర్ణయం, రీయింబర్స్‌మెంట్ విధానం వీటికి వర్తించవు. వారే స్వయంగా ఫీజులను నిర్ణయించుకుని వసూలు చేసుకుంటారు. డీమ్డ్ యూనివర్సిటీ హోదా లభిస్తే ప్రవేశాల నుంచి పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్ల జారీ వరకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేసుకునే అవకాశం విద్యాసంస్థకు ఉంటుంది. డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ప్రవేశాలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించుకుంటాయి. మౌలిక సదుపాయాలు, మానవ వనరుల ఆధారంగా సీట్లను అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఎఐసిటిఇ) మంజూరు చేస్తుంది. ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వానికి ఎలాంటి నియంత్రణా ఉండదు. విద్యా సంవత్సరాన్నీ ప్రత్యేకంగా పాటిస్తున్నాయి. ఎప్‌సెట్, జెఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్ పూర్తి కాకుండానే డీమ్డ్ వర్సిటీలు దాదాపు అన్ని సీట్లను భర్తీ చేసుకుంటున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వాల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందటం లేదు. అదే డీమ్డ్ వర్సిటీలుగా మారితే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య ఉండదు.. ఫీజుల నిర్ణయం పూర్తిగా డీమ్డ్ వర్సిటీలకే ఉంటుంది. ఈ వర్సిటీలకు రీయింబర్స్‌మెంట్ విధానం వీటికి వర్తించవు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డిమాండ్‌ను బట్టి కొత్త కోర్సులు తీసుకువచ్చే వెలుసుబాటు ఉంటుంది. అర్హత ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ వర్సిటీలు మారేందుకే తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

# ఇక ఏడాది పొడవునా 'ఫీజుల' దరఖాస్తుల స్వీకరణ

- ముందు దరఖాస్తు చేసిన వారికి ముందు మంజూరు
- ఏడాది బోధన రుసుములు ఒకేసారి చెల్లింపు
- విద్యార్థుల ఖాతాల్లో జమ..
- వారంలో కళాశాలలకు చెల్లించాలి.. లేనట్లయితే రికవరీ
- రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో సంక్షేమ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకార వేతనాల మంజూరుకు ఇక నుంచి ఏడాది పొడవునా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించనుంది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు తాజా, రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవచ్చు. ఏడాదంతా దరఖాస్తుకు పోర్టల్ తెరిచే ఉంటుంది. అయితే ఆలస్యం చేసినకొద్దీ ఫీజుల విడుదల ఆలస్యమవుతుంది. ముందు దరఖాస్తుచేసిన వారికి ముందుగానే మంజూరు చేస్తారు. ఏడాది ఫీజు ఒకేసారి చెల్లించేలా ప్రభుత్వం బోధన రుసుముల నిబంధనలు జారీచేసింది. బోధన ఫీజుల చెల్లింపులపై గతంలో విడుదల చేసిన జీవో నం.7ను రద్దు చేసింది. ఆ స్థానంలో కొత్త నిబంధనలతో బోధన ఫీజుల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమశాఖ ఉత్తర్వులు (జీవో నం. 9) జారీ చేసింది. ఈ నిబంధనలు 2026-27 విద్యాసం వత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి.

✦ ఇకపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు.. ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) కింద విద్యార్థుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో ఫీజుల మొత్తాన్ని జమ చేస్తారు. ఎస్సీ విద్యార్థుల ఉపకార వేతనాల మంజూరులో కేంద్రం అమలుచేస్తున్న విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు చెల్లింపుల షెడ్యూలును కూడా ప్రకటించింది. ఫీజులను విద్యార్థుల ఖాతాల్లోకి విడుదల చేసిన వారం రోజుల్లో వాటిని కళాశాలలకు చెల్లించాలి. ఆ గడువులోగా చెల్లించకుంటే ఆ విద్యార్థి నుంచి చట్టంలోని నిబంధనల కింద రికవరీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రుసుముల చెల్లింపులు ఇలా..

ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రాష్ట్ర వాటాను ఆగస్టు 15 నాటికి ప్రభుత్వం విడుదల చేస్తుంది. కేంద్రం వాటా విడుదల చేసిన వెంటనే ఆ మొత్తాన్ని విద్యార్థుల ఖాతాలో జమ చేస్తుంది. బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు ఆగస్టు 15న చెల్లిస్తుంది. అలాగే ఆగస్టు 1 నుంచి నవంబరు 30 వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు డిసెంబరు 30 నాటికి.. డిసెంబరు 1 నుంచి జనవరి 31 వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఫిబ్రవరి 28న.. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు 75 రోజుల్లోగా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం షెడ్యూల్‌లో పేర్కొంది.

## కొత్త నిబంధనలు ఇలా..

2026-27 నుంచి ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఇక ఆటోమేటిక్ రెన్యువల్ వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. ఈ ఏడాది చేరినవారు వచ్చేఏడాదికి రెన్యువల్ చేయాల్సిన అవసరం లేదు.

✦ కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షల్లోపు ఉన్న విద్యార్థులు బోధన ఫీజులకు అర్హులు. రాష్ట్రంలో నివాసం ఉంటున్నవారే దరఖాస్తు చేయాలి.

✦ ఈ-పాస్ పోర్టల్‌లో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

✦ తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా బోధన ఫీజులు, ఉపకార వేతనాలు పొందిన విద్యార్థుల నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

✦ బోధన ఫీజులు, ఉపకార వేతనాలపై ప్రభుత్వం సోషల్ ఆడిట్ నిర్వహిస్తుంది. ఏడాదికోసారి థర్డ్ పార్టీ సంస్థతో మదింపు చేస్తుంది. ఇందుకుగాను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో 10 శాతం విద్యాసంస్థలు, విద్యార్థుల దరఖాస్తులు, హాజరు, అర్హతలను పరిశీలిస్తుంది.

✦ విద్యాసంస్థలు ఆధార్ ఆధారిత హాజరు వ్యవస్థ అమలుచేయడంతోపాటు ఆ వివరాలు ఈ-పాస్ పోర్టల్ ద్వారా నిర్వహించాలి.

# 6 రకాల కొత్త డిగ్రీ కోర్సులకు ప్రభుత్వం అనుమతి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఐదు వర్సిటీల పరిధిలో ఆరు రకాల కొత్త డిగ్రీ కోర్సులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు దోస్త్ మూడో విడతలో వాటిని చేర్చారు. ఓయూ, కాకతీయ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ విశ్వవిద్యాలయాల పరిధిలో ఆ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. బీఏ(డిఫెన్ అండ్ సెక్యూరిటీ స్టడీస్), బీఏ(సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్), బీకాం(ఈ-కామర్స్, ఎం-కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్), బీకాం(ఫైనాన్స్ టెక్నాలజీ), బీకాం(ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్), బీఎస్సీ( డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ ఆనర్స్)లను ప్రవేశపెట్టారు. ఈనెల 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మొదటి, రెండో విడతలో సీట్లు పొందిన వారు సైతం ఆప్షన్లు మార్చుకోవచ్చు. ఆయా వర్సిటీల బోర్డు ఆఫ్ స్టడీస్(బీఓఎస్)ల ఆమోదంతోపాటు ఆయా కళాశాలల తనిఖీ నివేదికలు అందిన తర్వాతే ప్రభుత్వం కొత్త కోర్సులకు పచ్చజెండా ఊపినట్లు తెలిసింది.

వెలుగు
బుధవారం | హైదరాబాద్
10.06.2026
www.v6velugu.com

# దోస్త్ పోర్టల్‌లోకి కొత్త కోర్సులు

- **వర్సిటీల బీఓఎస్ అనుమతితో వెబ్ కౌన్సెలింగ్‌లోకి**
- **ఈ నెల16 వరకు మూడో విడత వెబ్ ఆప్షన్లకు ఛాన్స్**

**హైదరాబాద్, వెలుగు:** ఎట్టకేలకు కొన్ని కొత్త డిగ్రీ కోర్సులు దోస్త్ పోర్టల్‌లోకి చేరాయి. యూనివర్సిటీల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) నుంచి అనుమతులు రావడంతో వాటిని వెబ్ కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ నడుస్తుండటంతో విద్యార్థులు తమకు నచ్చిన కొత్త కోర్సులను ఎంచుకునే అవకాశం లభించింది. రాష్ట్రంలోని ఐదు ప్రధాన యూనివర్సిటీల పరిధిలో మొత్తం 11 రకాల కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ కోర్సుల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 67 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. అయితే, ఓయూ మినహా మిగిలిన నాలుగు వర్సిటీల్లో రెండు రోజుల క్రితమే పోర్టల్‌లో పెట్టగా, ఉస్మానియా వర్సిటీలోని కోర్సులు మాత్రం మంగళవారం రాత్రి నుంచి అందుబాటులోకి వచ్చినట్టు అధికారులు తెలిపారు.

**16 వరకు గడువు**

ఇప్పటికే దోస్త్ మొదటి, రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. ప్రస్తుతం మూడో విడత కౌన్సెలింగ్ కొనసాగుతోంది. ఈ నెల 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు గడువు ఉంది. కొత్త కోర్సులపై అసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్న సమయంలో ఈ కోర్సులు అందుబాటులోకి రావడంతో విద్యార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.



**ఉస్మానియా వర్సిటీలో**
బీకామ్ - ఫైనాన్స్ టెక్నాలజీ
బీకామ్ - ఇంటర్నేషనల్ బ్యాకింగ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
బీకామ్ - ఈకామర్స్ ఎంకామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

**కాకతీయ వర్సిటీలో**
బీఏ - సైబర్ సెక్యూరిటీ అండ్ సైబర్ గవర్నెన్స్
బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్

**పాలమూరు వర్సిటీలో**
బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్ - ఈకామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీకామ్ - ఫైనాన్స్ టెక్నాలజీ

**శాతవాహన వర్సిటీలో**
బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్ - ఈకామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ - డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ

**తెలంగాణ వర్సిటీలో**
బీఏ - డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్
బీకామ్ - ఈకామర్స్, ఎం కామర్స్ అండ్ డిజిటల్ మార్కెటింగ్
బీఎస్సీ - డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
10.06.2026
www.v6velugu.com

# ఏడాదికి మూడుసార్లు ఫీజులు

## రీయింబర్స్‌మెంట్ విడుదలకు పక్కా షెడ్యూల్

- ఆగస్టు15, డిసెంబర్ 30, ఫిబ్రవరి 28న నిధుల జమ
- నేరుగా స్టూడెంట్స్ బ్యాంకు ఖాతాల్లోకే నగదు
- పైసలు పడ్డ వారం రోజుల్లో కాలేజీకి కట్టాల్సిందే
- లేకపోతే 'రికవరీ' చర్యలు తీసుకునే చాన్స్
- 75శాతం అటెండెన్స్ ఉంటేనే ఫీజు రీయింబర్స్ మెంట్
- మార్గదర్శకాలు విడుదల చేసిన సర్కార్






**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కష్టాలకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఇకపై ఏడాదికి మూడు నిర్ణీత సమయాల్లో నిధులను విడుదల చేసేలా సరికొత్త షెడ్యూల్‌ను ఖరారు చేసింది. అడ్మిషన్ల సమయాన్ని అనుసరించి ఏ విద్యార్థికి ఏ నెలలో ఫీజు అందుతుందో స్పష్టతనిస్తూ సర్కారు ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటిదాకా కాలేజీల అకౌంట్లలో వేస్తున్న ఫీజులను.. ఇకపై నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకే వేయనున్నది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులందరికీ ఈ కొత్త రూల్స్ వర్తించనున్నాయి. అయితే, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఏప్రిల్ 26న సర్కారు ఇచ్చిన జీవో 7ను రద్దు చేసి, కొత్త గైడ్‌లైన్స్ కోసం జీవోలు 8,9 తీసుకొచ్చారు.

### అడ్మిషన్ల ఆధారంగా మూడు విడతల్లో..

విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న గడువును బట్టి మూడు విడతల్లో ప్రభుత్వం నిధులను రిలీజ్ చేస్తుంది. మొదటి విడతలో ఏప్రిల్ 1 నుంచి జూలై 31 మధ్య అడ్మిషన్లు పొంది దరఖాస్తు చేసుకున్న వారికి ఆగస్టు 15న ఫీజు డబ్బులు విడుదలవుతాయి. రెండో విడతలో ఆగస్టు 1 నుంచి నవంబర్ 30 లోపు అప్లై చేసుకున్న వారికి డిసెంబర్ 30న నిధులు జమ చేస్తారు. మూడో విడతలో డిసెంబర్ 1 నుంచి జనవరి 31 లోపు దరఖాస్తు చేసిన వారికి ఫిబ్రవరి 28న ఫీజు అందుతుంది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో లేట్ అడ్మిషన్లు పొందిన వారికి దరఖాస్తు చేసిన 75 రోజుల్లోపు నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

### కాలేజీకి ఫీజు చెల్లిస్తేనే మెయింటెనెన్స్

సర్కారు నేరుగా విద్యార్థి బ్యాంకు ఖాతాలో డబ్బులు వేయనుండటంతో, ఆ ఫీజును కాలేజీకి కట్టే బాధ్యతను విద్యార్థులకే అప్పగించింది. ఆధార్ లింక్ అయిన అకౌంట్‌లో డబ్బులు పడిన ఏడు పనిదినాల్లోపు విద్యార్థి సంబంధిత కాలేజీకి ఫీజు చెల్లించాలి. ఒకవేళ ఆ డబ్బులను విద్యార్థులు కాలేజీకి కట్టకుండా ఇతర అవసరాలకు వాడుకుంటే, వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని సర్కార్ హెచ్చరించింది. ఫీజు కట్టినట్టు విద్యార్థి కన్ఫర్మ్ చేస్తేనే తదుపరి విడుత మెయింటెనెన్స్ ఫీజు నిధులు ఖాతాలో పడతాయి. అయితే, రెండో ఏడాది నుంచి స్కాలర్‌షిప్ రెన్యూవల్ చేసుకోవడం గతంలో పెద్ద ప్రహసనంగా ఉండేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, 2026 - 27 నుంచి ఒకసారి రిజిస్టర్ చేసుకుంటే చాలు.. తర్వాతి ఏడాదికి ఆటోమేటిక్‌గా రెన్యూవల్ అయ్యేలా ఆటోరెన్యూవల్ సిస్టమ్ తీసుకొచ్చారు.

### ఆదాయ పరిమితి రూ.2.50 లక్షల లోపు

కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం.. స్కాలర్‌షిప్ కావాలంటే విద్యార్థికి బయోమెట్రిక్ హాజరు 75 శాతం ఉండాల్సిందే. ఫేక్ అడ్మిషన్లకు అడ్డుకట్ట వేయడానికి ఈ నిబంధన తెచ్చారు. ఇక ఆదాయ పరిమితి విషయానికొస్తే.. అన్ని కేటగిరీల విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉండాలి. ఈపాస్ పోర్టల్ ద్వారా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొత్తం ఆన్‌లైన్‌లోనే (ఆటోవెరిఫికేషన్) పూర్తవుతుంది. దీంతో విద్యార్థులు కాలేజీల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగే పని ఉండదు. కాలేజీల్లో ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించి ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది.

### ఎంటీఎఫ్ కూడా ఖరారు

హాస్టల్ ఖర్చులు, ఇతర అవసరాల కోసం ఇచ్చే మెయింటెనెన్స్ ఫీజు (ఎంటీఎఫ్) రేట్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రొఫెషనల్ కోర్సులు, పీజీ చదివే వారికి కాలేజీ అటాచ్‌డ్ హాస్టల్‌లో ఉంటే నెలకు రూ.1,500, డే స్కాలర్లకు రూ.650 చొప్పున ఇస్తారు. డిగ్రీ విద్యార్థులకు హాస్టల్ అయితే రూ.1,000, డే స్కాలర్లకు రూ.500.. ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ అయితే రూ.750, డే స్కాలర్లకు రూ.500 చొప్పున పది నెలల పాటు ఈ మొత్తాన్ని ఇస్తారు. ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులకు అన్ని కేటగిరీల్లో అదనంగా మరో 10 శాతం మొత్తాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 9 జూన్ 2026

## సమాంతరంగా ఏ, బీ క్యాటగిరీ సీట్ల భర్తీ

- 19 నుంచి బీటెక్ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్
- ఆగస్టు ఒకటి నుంచి బీటెక్ ఫస్టియర్ క్లాసులు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : బీఈ, బీటెక్ సీట్ల భర్తీకి నిర్వహించే ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. ఈ ఏడాది కన్వీనర్ కోటా సీట్లకు సమాంతరంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లను భర్తీచేస్తారు. ఇదివరకు బీ క్యాటగిరీ సీట్లను కాస్త ఆలస్యంగా భర్తీచేయగా, ఈసారి సమాంతరంగా భర్తీ చేయబోతున్నారు. కన్వీనర్ కోటాలో సీటు వచ్చిన వారు మేనేజ్‌మెంట్ కోటాలో.. బీ క్యాటగిరీ సీటు ఖరారు చేసుకున్న వారికి ఏ క్యాటగిరీలో సీట్లు రావడంతో ఆయా సీట్లను రద్దుచేసుకోవడం, కొన్ని సీట్లు మిగిలిపోవడం జరుగుతున్నది. దీనికి చెక్‌పెడుతూ రెండు కౌన్సెలింగ్‌లను సమాంతరంగా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. బీటెక్ ఫస్టియర్ సీట్లను ఈసారి మొత్తం మూడు విడతల్లో భర్తీచేస్తారు. ఈ నెల 19 నుంచి మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభంకానున్నది. జూలై 17 నుంచి రెండో విడత, జూలై 31 నుంచి తుది విడత సీట్లను భర్తీ చేయనున్నారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇతర అధికారులు పాల్గొని ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఖరారుచేసి విడుదల చేశారు. రెండో విడత సీట్ల కేటాయింపు తర్వాత విద్యార్థులంతా కాలేజీల్లో తప్పనిసరిగా రిపోర్ట్‌చేయాలి. ఒరిజినల్ టీసీ, సర్టిఫికెట్ల జిరాక్స్‌లు కాలేజీల్లో సమర్పించాలి. రిపోర్ట్‌చేయకపోతే ఫైనల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లకు అనుమతించరు. మూడు విడతల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత ఆగస్టు 16న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేస్తారు. తుది విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత సీట్లు రద్దుచేసుకోవడం ఉండదు. ఆగస్టు ఒకటి నుంచి బీటెక్ ఫస్టియర్ క్లాసులు ప్రారంభంకానున్నాయి.

## రెండు విడతల్లో ఈసెట్ వెబ్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : బీటెక్ సెకండియర్‌లో సీట్లను భర్తీ చేసే ఈసెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. ఈనెల 15 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. రెండు విడతల్లో సీట్లను భర్తీచేస్తారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన ఈసెట్ ప్రవేశాల కమిటీ సమావేశంలో వెబ్‌కౌన్సెలింగ్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రెండు విడతల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత జూలై 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూలై 14లోగా అడ్మిషన్ల వివరాలను కాలేజీలు అప్‌డేట్ చేయాలి. జూలై 14న స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేస్తారు. జూలై 20లోపు స్పాట్ అడ్మిషన్లు పూర్తిచేయాల్సి ఉంటుంది.



**కౌన్సెలింగ్ షెడ్యూల్ :**

| | మొదటి విడత | తుది విడత |
|---|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 15-06-2026 నుంచి 18-06-2026 | 04-07-2026 నుంచి 05-07-2026 |
| సర్టిఫికెట్ వెరిఫికేషన్ | 17-06-2026 నుంచి 19-06-2026 | 06-07-2026 |
| వెబ్ ఆప్షన్లు | 17-06-2026 నుంచి 21-06-2026 | 06-07-2026 నుంచి 07-07-2026 |
| వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్ | 21-06-2026 | 07-07-2026 |
| సీట్ల కేటాయింపు | 24-06-2026లోపు | 09-07-2026లోపు |
| ఫీజు చెల్లింపు, సెల్ఫ్‌రిపోర్టింగ్ | 24-06-2026 నుంచి 27-06-2026 | 09-07-2026 నుంచి 12-07-2026 |

దిశ మంగళవారం, జూన్ 9, 2026

# 15 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

- జూన్ 18 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు ఛాన్స్

**దిశ, తెలంగాణ బ్యూరో:**



టీజీ ఈసెట్-2026 అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ఇంజినీరింగ్, బి.ఫార్మసీ కాలేజీల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. మొదటి విడత షెడ్యూల్ జూన్ 15 నుంచి 18 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు. జూన్ 17 నుంచి 21 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీజీఈసెట్ అడ్మిషన్ల కన్వీనర్ దేవసేన తెలిపారు. జూన్ 21 వెబ్ ఆప్షన్ల ఫ్రీజింగ్, జూన్ 24 మొదటి విడత తాత్కాలిక సీట్ల కేటాయింపు. జూన్ 24-27 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు. వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం. చివరి విడత షెడ్యూల్ జూలై 4-5 స్లాట్ బుకింగ్, 6,7 వెబ్ ఆప్షన్ల నమోదు. జులై 9 తుది విడత సీట్ల కేటాయింపు. 12 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం. జూలై 10 -13 వరకు కాలేజీల్లో రిపోర్ట్, జూలై 14 స్పాట్ అడ్మిషన్ల వివరాలను వెబ్‌సైట్ https://tgecet.nic.in (https://tgecet.nic.in)లో ఉంచుతారు. జూలై 20లోగా స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు.

# TGEAPCET

# టీజీఎప్‌సెట్ కౌన్సెలింగ్

- షెడ్యూల్ విడుదలచేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలో ఇంజినీరింగ్,. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీఈఏపీసెట్-2026 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన సోమవారం కౌన్సెలింగ్ తేదీలను ఖరారు చేశారు. ఈ ఏడాది కేటగిరీ 'ఏ', కేటగిరీ 'బీ' అడ్మిషన్ల ప్రక్రియను ఒకేసారి నిర్వహించనున్నారు. జూన్ 22 నుంచి 29 వరకు మొదటివిడత స్లాట్ బుకింగ్, ప్రాసెసింగ్ ఫీజుల చెల్లింపు. జూన్ 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్. జులై 10న మొదటివిడత సీట్ల కేటాయింపు. ఆగస్టు1 నుంచి తరగతులు ప్రారంభం. ఇంటర్నల్ స్లైడింగ్ ఆగస్టు16, 17న ఉంటుంది. 2వ విడత షెడ్యూల్ జూలై 17, సర్టిఫికేట్ వెరిఫికేషన్ జూలై 18, వెబ్ ఆప్షన్ల నమోదు జూలై 19, సీట్ల కేటాయింపు 22న లేదా అంతకంటే ముందు ఉండొచ్చు. ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ జూలై 22 నుంచి 24 వరకు. కాలేజీల్లో రిపోర్టింగ్ జూలై25 నుంచి 28 వరకు, సీట్ల రద్దుకు ఆఖరి తేదీ జూలై 28. చివరి విడత షెడ్యూల్ జూలై 31, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆగస్టు 1, వెబ్ ఆప్షన్ల నమోదు ఆగస్టు 1, 2 తేదీల్లో. సీట్ల కేటాయింపు ఆగస్టు 5 లేదా అంతకంటే ముందే. ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్, కాలేజీ రిపోర్టింగ్ ఆగస్టు 5 నుంచి 7 వరకు చేసుకోవచ్చు.

# 19 నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- 25 నుంచి జులై 1 వరకు వెబ్ ఆప్షన్లు
- జులై 10లోపు తొలి విడత సీట్ల కేటాయింపు
- కౌన్సెలింగ్‌తోపాటే బి కేటగిరీ సీట్ల భర్తీ
- ఆగస్టు 1వ తేదీ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం
- షెడ్యూల్ ఖరారు చేసిన ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ సీట్ల భర్తీ కోసం నిర్వహించే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మూడు విడతల్లో జరగనుంది. తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ జులై 14 నాటికి, రెండో విడత జులై 19 నాటికి, చివరి విడత కౌన్సెలింగ్ జులై 29 నాటికి ముగియనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కన్వీనర్, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సమావేశం అనంతరం ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన షెడ్యూల్‌ను విడుదల చేశారు.

**తొలి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇలా**

| అంశం | తేదీలు |
|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ | జూన్ 19 నుంచి 28 వరకు |
| ధ్రువపత్రాల పరిశీలన | 22- 29 వరకు |
| వెబ్ ఆప్షన్ల ప్రక్రియ | 25 నుంచి జులై 1 వరకు |
| మాక్ సీట్ల కేటాయింపు | జులై 4వ తేదీలోపు |
| వెబ్ ఆప్షన్లు మార్చుకునే అవకాశం | జులై 5-7 వరకు |
| సీట్ల కేటాయింపు | జులై 10వ తేదీలోపు |
| సెల్ఫ్ రిపోర్టింగ్, ఫీజు చెల్లింపు | జులై 18- 22 వరకు |

## ఒకేసారి కన్వీనర్, యాజమాన్య కోటా సీట్ల భర్తీ..

గతంలో కన్వీనర్ కోటా కింద కనీసం రెండు విడతల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత యాజమాన్య కోటా(బి కేటగిరీ) సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేవారు. దీనివల్ల తొలుత కన్వీనర్ కోటాలో చేరిన కొందరు.. తర్వాత తమకు టాప్ కళాశాలలో బి కేటగిరీలో సీటు వచ్చిందని పేర్కొంటూ వచ్చిన సీట్లు రద్దు చేసుకునేవారు. దీనివల్ల అనేక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కౌన్సెలింగ్‌తోపాటు బి కేటగిరీ సీట్లు భర్తీ చేసుకునేలా అనుమతి ఇవ్వనున్నారు.

## మిగిలిన విడతల కౌన్సెలింగ్ వివరాలిలా..

✦ రెండో విడత కౌన్సెలింగ్: జులై 17 నుంచి 28వ తేదీ వరకు

✦ చివరి విడత కౌన్సెలింగ్: జులై 31 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు. చివరి విడత తర్వాత డ్రాపౌట్/సీట్ల రద్దు ఉండదు.

✦ ఇంటర్నల్ స్లైడింగ్: ఆగస్టు 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు. విద్యార్థులు అప్పటికే చేరిన కళాశాలల్లో.. కోరుకున్న బ్రాంచీల్లో సీట్లు ఖాళీ ఉంటే మారొచ్చు. ఇలా మారినా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది.

✦ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 16వ తేదీన వెబ్‌సైట్‌లో ఉంచుతారు.

## రెండో విడత వరకూ సీట్లు రద్దు చేసుకోవచ్చు..

✦ తొలి విడతలో సీట్లు పొందిన వారు మెరుగైన కళాశాల, మెరుగైన బ్రాంచి కోరుకుంటే రెండో విడతలో మళ్లీ తాజాగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి.

✦ రెండో విడత సీట్ల కేటాయింపు తర్వాత తప్పనిసరిగా సీట్లు పొందిన కళాశాలలో విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. ఆ సమయంలో టీసీ మాత్రమే ఒరిజినల్‌ది సమర్పించాలి. మిగిలిన విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్‌వి ఇస్తే సరిపోతుంది.

✦ రెండో విడత వరకు సీట్లు రద్దు చేసుకోవచ్చు. చెల్లించిన ఫీజు మొత్తం వెనక్కి ఇస్తారు. చివరి విడతలో అలాంటి అవకాశం ఉండదు. ఫీజు వెనక్కి ఇవ్వరు.

✦ రెండో విడతలో సీట్లు పొందిన వారు ఆయా కళాశాలల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయని పక్షంలో.. చివరి విడతలో వెబ్ ఆప్షన్లు పెట్టుకోవడానికి అనుమతించరు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్తగా 8, 9 జీఓలు

ఈనాడు, హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు బోధనా ఫీజులకు సంబంధించి గతంలో ఎస్సీ సంక్షేమశాఖ జారీ చేసిన జీఓ 7ను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో ఈ నెల 6వ తేదీన జీఓ 8, 9లను జారీ చేసింది. అయితే ఆ జీఓల పూర్తి కాపీలను ఇప్పటివరకు ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. వాటి విడుదల కోసం వేచి చూడటం వల్లే పాలిసెట్ తొలి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 6వ తేదీన అర్ధరాత్రి కేటాయించినట్లు తెలిసింది. విద్యార్థులకు సీటు కేటాయింపు ఆర్డర్‌లో ఆ జీఓల ప్రకారమే బోధనా ఫీజులను చెల్లిస్తామని పొందుపరిచారు. తాజాగా ఎప్‌సెట్, ఈసెట్ ప్రవేశాల కమిటీ సమావేశంలోనూ ఫీజుల విషయంపై చర్చ సాగింది. జీఓలు జారీ అయ్యాయని ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన స్పష్టం చేసినట్లు సమాచారం.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
09.06.2026
www.v6velugu.com

# 15 నుంచి టీజీ ఈసెట్ కౌన్సెలింగ్

- ఈనెల 24న తొలి విడత సీట్ల కేటాయింపు
- జులై 20 నాటికి ముగియనున్న ప్రవేశాల ప్రక్రియ
- షెడ్యూల్ విడుదల చేసిన అడ్మిషన్ల కమిటీ

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో రెండో ఏడాదిలో నేరుగా చేరేందుకు నిర్వహించే 'టీజీ ఈసెట్' అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం హైదరాబాద్‌లో టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన నేతృత్వంలో అడ్మిషన్ల కమిటీ సమావేశమై ఈ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈనెల 15 నుంచి ఫస్ట్ ఫేజ్ అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నది. అభ్యర్థులు ఈ నెల 15 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో బేసిక్ వివరాలు నమోదు చేసి, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 17 నుంచి 19వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన, ఈ నెల 17 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించారు. ఈ నెల 24న తొలి విడత సీట్లను కేటాయించనుండగా.. సీట్లు పొందిన వారు 24 నుంచి 27వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని అధికారులు సూచించారు.

**జులై 4 నుంచి సెకండ్ ఫేజ్..**

సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ జులై 4 నుంచి ప్రారంభం కానుంది. మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు జులై 4, 5 తేదీల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. వీరికి జులై 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్, జులై 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్ల ఎంపికకు గడువు ఇచ్చారు. జులై 9న తుది విడత సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన అభ్యర్థులు జులై 9 నుంచి 12వ తేదీ లోగా ఆన్‌లైన్ రిపోర్టింగ్ పూర్తి చేసి, జులై 10 నుంచి 13వ తేదీ లోపు సంబంధిత కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్వయంగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం జులై 14న స్పాట్ అడ్మిషన్ల గైడ్‌లైన్స్ విడుదల చేస్తారు. జులై 20వ తేదీ నాటికి స్పాట్ అడ్మిషన్లతో సహా పూర్తి అడ్మిషన్ల ప్రక్రియను ముగించనున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ ఏ. శ్రీదేవసేన వెల్లడించారు.

# ముగిసిన ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియ

- ఈ నెల 11న గ్లోబల్ కేటగిరీ అడ్మిషన్లు

**నిర్మల్, వెలుగు**: నిర్మల్‌జిల్లా బాసరతోపాటు మహబూబ్‌నగర్‌లోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల్లో ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల కోసం నిర్వహించిన మొదటి విడత ప్రక్రియ సోమవారం ముగిసింది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల కోసం నిర్వహించిన ఈ అడ్మిషన్ల ప్రక్రియలో పదో తరగతి పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేశారు. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించారు. విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించిన అనంతరం సీట్లను ఖరారు చేశారు. ఈనెల 11న గ్లోబల్ కేటగిరీ అడ్మిషన్ల కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గోవర్ధన్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. మరో 10 రోజుల్లో రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా మొదలవుతుందని చెప్పారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో వివరాలను తెలుసుకోవాలన్నారు.

# 19 నుంచి టీజీ ఎప్‌సెట్ కౌన్సెలింగ్

- ఈనెల 25 నుంచి వెబ్ ఆప్షన్లు
- జులై 10న తొలి విడత సీట్ల కేటాయింపు
- మూడు విడతల్లో బీటెక్ ప్రవేశాల ప్రక్రియ
- ఆగస్టు 1 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు షురూ: విద్యాశాఖ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన 'టీజీ ఎప్‌సెట్' అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో టీజీ ఎప్ సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన నేతృత్వంలో జరిగింది. మొత్తం మూడు విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 19న ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ, ఆగస్టు రెండో వారంలో స్పాట్ అడ్మిషన్లతో ముగియనుంది. కాగా, ఆగస్టు 1వ తేదీ నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం కానున్నాయి.

**తొలి విడత షెడ్యూల్ ఇలా..**

మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 19న ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో బేసిక్ ఇన్ఫర్మేషన్ నమోదు చేసి, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 22 నుంచి 29 వరకు హెల్ప్ లైన్ సెంటర్లలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారు 25 నుంచి జులై 1 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. విద్యార్థుల సౌలభ్యం కోసం జులై 4న మాక్ సీట్ అలాట్‌మెంట్ ఉంటుంది. ఆ తర్వాత అవసరమైతే ఆప్షన్లలో మార్పులు చేసుకునేందుకు జులై 7 వరకు అవకాశం కల్పించారు. జులై 10న తొలి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన వారు జులై 14 లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

**రెండో విడత నుంచి ఫిజికల్ రిపోర్టింగ్ తప్పనిసరి**

తొలి విడతలో సీటు రాని వారు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోని వారి కోసం జులై 17 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. జులై 18న సర్టిఫికెట్ల వెరిఫికేషన్, జులై 18, 19 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తారు. జులై 22న రెండో విడత సీట్లను కేటాయిస్తారు. అయితే, ఈ విడతలో సీటు పొందిన అభ్యర్థులు జులై 25 నుంచి 28వ తేదీ లోపు తమకు కేటాయించిన కాలేజీకి వెళ్లి స్వయంగా (ఫిజికల్ రిపోర్టింగ్) హాజరుకావడం తప్పనిసరి. అలా రిపోర్ట్ చేయని వారు చివరి విడత కౌన్సెలింగ్‌కు అనర్హులవుతారని కమిటీ స్పష్టం చేసింది.

**ఆగస్టు 1 నుంచి కాలేజీలు..**

చివరి విడత కౌన్సెలింగ్ జులై 31న ప్రారంభమై, ఆగస్టు 5న సీట్ల కేటాయింపుతో ముగుస్తుంది. కాలేజీల్లో క్లాస్ వర్క్ ఆగస్టు 1 నుంచే ప్రారంభం కానుంది. కాలేజీల్లో అంతర్గతంగా బ్రాంచీలు మార్చుకునేందుకు (ఇంటర్నల్ స్లైడింగ్) ఆగస్టు 12, 13 తేదీల్లో అవకాశం కల్పించారు. మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఆగస్టు 16న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు. ఈసారి కౌన్సెలింగ్‌లో ఆప్షన్ల ఎంపికపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి విడతలోనూ కొత్తగా ఆప్షన్లు ఇచ్చుకోవడం తప్పనిసరి అని అధికారులు సూచించారు.

మన తెలంగాణ
మంగళవారం 9, జూన్ 2026

# మూడు విడతల్లో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

- 19 నుంచి రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్
- 22 నుంచి మొదటి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్
- 25 నుంచి జులై 1 వరకు వెబ్ ఆప్షన్లు నమోదుకు అవకాశం
- జులై 10న మొదటి విడత సీట్లు కేటాయింపు

**మన తెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. ఈనెల 19 నుంచి ఆగస్టు 15 వరకు మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ జరగనుంది. ఈ మేరకు సోమవారం ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా అర్హులైన విద్యార్థులు ఈ నెల 19 నుంచి 28 వరకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఈ నెల 22 నుంచి 29 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనునున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 25 నుంచి జులై 1 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. జులై 7వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 10 నుంచి 14 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అయితే రాష్ట్రంలో గత ఏడాది నుంచి జోసా పద్ధతిలోనే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ మాక్ కౌన్సిలింగ్‌ని నిర్వహిస్తున్నారు. ఈ పద్ధతిలో ఎంపిక చేసుకున్న కళాశాలల నుంచి సీట్లను కేటాయించనున్నారు. విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ఆధారంగా కళాశాలలు, బ్రాంచీలు ఎంపిక చేసుకుంటే వారికి ఏ కళాశాలలో సీటు వస్తుందో మాక్ కౌన్సెలింగ్ ద్వారా అవగాహన వస్తుంది. జులై 4న మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు తర్వాత జులై 5,6 తేదీలలో వెబ్ ఆప్షన్ల మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

## జులై 17 నుంచి రెండో విడత కౌన్సెలింగ్

ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ జులై 17 నుంచి మొదలవుతుంది. జులై 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి 18,19 తేదీలలో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. జులై 22న రెండో విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయించనున్నారు. జులై 31 నుంచి తుది విడత ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి 1,2 తేదీలలో తుది విడత వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఆగస్టు 5న ఇంజినీరింగ్ తుది విడత సీట్ల కేటాయిస్తారు. ఆగస్టు 5 నుంచి 7 వరకు కాలేజీల్లో చేరేందుకు అవకాశం కల్పించారు. ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహించనున్నారు. ఆగస్టు 16న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ కన్వీనర్ శ్రీదేవసేన ప్రకటించారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు 1 నుంచి క్లాస్ ప్రారంభించాలని పేర్కొన్నారు.

# రెండు విడతల్లో ఇసెట్ కౌన్సెలింగ్

## 15 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం

**మన తెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్, బి.ఫార్మసీలో ప్రవేశాల కోసం టిజిఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యుల్ విడుదలయ్యింది. ఈ నెల 15 నుంచి జులై 14 వరకు రెండు విడతల్లో కౌన్సెలింగ్ జరుగనున్నది. ఈ మేరకు సోమవారం టిజిఇసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా అర్హులైన విద్యార్థులు ఈ నెల 15 నుంచి 18 వరకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఈ నెల 17 నుంచి 19 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనునున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 17 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 24వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జులై 4 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ మొదలవుతుంది. జులై 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి 6,7 తేదీలలో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. జులై 9న రెండో విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 10 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి.

THE NEW INDIAN EXPRESS

HYDERABAD

HYDERABAD

MONDAY 08.06.2026

# New degree courses finally make it to DOST portal

MEGHNA NATH @Hyderabad

THE process of uploading newly introduced undergraduate courses has begun, enabling students to access them during the ongoing third phase of Degree Online Services Telangana (DOST), according to Telangana Council of Higher Education (TGCHE) officials.

For the 2026–27 academic year, the council has introduced several new programmes, according to official sources. These include a BA in Cybersecurity and Cyber Governance, a BBA in Airport, Airline, Airspace and Air Traffic Management, and a BBA in Hospital Administration and Health Management, among others.

These courses were not available during the first and second phases of DOST admissions due to approval delays and a dispute between the TGCHE and SBTET. Officials said procedural objections had delayed approvals despite recommendations from the DOST convener.

> **Most new courses across BCom, BA and BSc streams are already available to students. Only BBA courses are awaiting final approvals and will be uploaded shortly**
>
> Prof V Balakista Reddy, TGCHE chairman

The uploading process has now gained momentum, with Kakatiya, Palamuru and Telangana universities uploading course details. Despite initial delays due to technical issues and the summer vacation, most programmes are now available online.

Meanwhile, colleges that had secured approval to offer new programmes have begun publishing details of their courses. Officials said no fresh permissions are being considered as the admission notification process is nearing completion and said that pending issues would be resolved soon.

ఈనాడు ఆదివారం జూన్ 7, 2026

# పాలిటెక్నిక్‌ల్లో చదివితే పరిశ్రమల్లో పనిచేసినట్లే

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతిక విద్యాశాఖ ఎంఓయూ కుదుర్చుకుంది. ఫలితంగా రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల రూపురేఖలు మారనున్నాయి. మరో సంవత్సరంలో వాటిల్లో హైటెక్ హంగులు సమకూరనున్నాయి. వాటిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)లుగా మార్చనున్నారు. స్థూలంగా ఈ ప్రాజెక్టు లక్ష్యం...పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడమే.

### సగటున ఒక్కో కళాశాలకు రూ.54 కోట్లు...

రాష్ట్రంలోని 59 ప్రభుత్వ కళాశాలలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీలు)గా మార్చేందుకు సగటున ఒక్కోదానికి రూ.54 కోట్ల చొప్పున రూ.3,186 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. మొత్తం వ్యయంలో 85% అంటే రూ.2708.10 కోట్లను టీటీఎల్ సంస్థ భరిస్తుంది. మిగిలిన రూ.477.90 కోట్లను ప్రభుత్వం సమకూరుస్తుంది. తమిళనాడులో ఇప్పటికే ప్రభుత్వ కళాశాలలను ఆదునికీకరించగా... ఇటీవలే విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆధ్వర్యంలో అధికారుల బృందం రెండ్రోజులపాటు ఆ రాష్ట్రంలో పర్యటించి...పలు కళాశాలలను పరిశీలించింది.

### ల్యాబ్‌ల ఆధునికీకరణ...అధ్యాపకులకు శిక్షణ

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కళాశాలల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై కోర్సులను ప్రవేశపెడతారు.

◆ ల్యాబ్‌లను ఆధునికీకరిస్తారు. ప్రతి కళాశాలకు 75 కంప్యూటర్లు అందజేస్తారు. వాటిల్లో పరిశ్రమల్లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌ను కూడా సమకూరుస్తారు.

◆ రెండేళ్లపాటు అధ్యాపకులకు పరికరాలను వినియోగించడం, సాఫ్ట్‌వేర్‌ల వాడకంపై శిక్షణ ఇస్తారు.

◆ యంత్రాలను సమకూర్చడమే కాకుండా వాటికి ఐదేళ్ల వారంటీని టీటీఎల్ ఇస్తుంది.

◆ పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడమే కాదు...ప్రాంగణ నియామకాలకూ టీటీఎల్ సంస్థ సహకరిస్తుంది.

◆ 37 ప్రభుత్వ కళాశాలల్లో మెకానికల్ విభాగానికి సంబంధించిన ల్యాబ్‌ల కోసం 18 వేల చదరపు అడుగుల విస్తీర్ణం మేరకు షెడ్లు నిర్మిస్తారు. అందుకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది.

◆ గత ఏడాది వరకు 25 రకాల డిప్లొమా కోర్సులుండగా ఈ విద్యా సంవత్సరం(2026-27)లో ఐఐటీహెచ్, ఐఎస్‌బీ, సీఐఐ తదితర సంస్థల సహకారంతో 10 కొత్త కోర్సులను అందుబాటులోకి తెచ్చారు. అందులో ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ కోర్సులున్నాయి. వాటిల్లో ఏఐసీటీఈ ఆమోదించినవి ఐదు ఉన్నాయి.

# పీఈసెట్ ఫలితాల విడుదల

ఈనాడు, హైదరాబాద్: ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(పీఈసెట్) ఫలితాల్లో 94.32% మంది ఉత్తీర్ణులయ్యారు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఎడ్), డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్(డీపీఎడ్)లో కలిపి పీఈసెట్‌కు 2,449 మంది హాజరు కాగా. . 2,310 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శనివారం ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ ఉమేష్‌కుమార్, కన్వీనర్ రాజేష్‌కుమార్ తదితరులు విడుదల చేశారు. ఈ నెల 8 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియపై దృష్టి సారిస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో ఐసెట్ ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. రాజేష్‌కుమార్ మాట్లాడుతూ.. బీపీఎడ్‌లో నల్గొండ జిల్లా గుండ్లపల్లికి చెందిన నరిమల్ల ప్రవళ్లిక, డీపీఎడ్‌లో వనపర్తి జిల్లా గుండ్యానాయక్ తండాకు చెందిన నెనావత్ హేమలత ప్రథమ ర్యాంకు పొందారన్నారు.

★ శాతవాహన వర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరు కొత్త పీజీ కోర్సులను ప్రవేశపెడుతున్నామని వీసీ ఉమేష్‌కుమార్ తెలిపారు. ఎంబీఏ టూరిజం మేనేజ్‌మెంట్, ఎంకాం ఫైనాన్స్ అకౌంటింగ్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్(ఎంఎస్‌డబ్ల్యూ), ఎంఎస్ ఫోరెన్సిక్ సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఎంఏ జర్నలిజం కోర్సులు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • ఆదివారం 7 జూన్ 2026

# రీవాల్యుయేషన్ కూడా 'కోఎంప్ట్ ఎడ్యుటెక్' సంస్థతోనే

## సీబీఎస్ఈ వివాదాస్పద నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6: రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జవాబు పత్రాల స్కానింగ్ కోసం 'కోఎంప్ట్ ఎడ్యుటెక్' సంస్థనే కొనసాగించాలని సీబీఎస్ఈ నిర్ణయించింది. ఈ విషయాన్ని సీబీఎస్ఈ పోర్టల్‌లో సెక్యూరిటీ సమస్యలపై ఆడిట్ నిర్వహిస్తున్న ఓ ఐఐటీకి చెందిన అధికారి వెల్లడించారు. ఎంతో వివాదాస్పదమైన ఆ సంస్థనే కొనసాగించడాన్ని ఆయన సమర్థించారు కూడా. "ఆన్ స్క్రీన్ మార్కింగ్(ఓఎస్ఎం)లో భాగంగా దాదాపు 40కోట్ల పేజీలను స్కాన్ చేశారు. అందులో కేవలం 30వేల పేజీలతో మాత్రమే సమస్య వచ్చింది. అంటే ప్రతి 10వేల పేజీల్లో కేవలం ఒక్క పేజీనే సరిగ్గా స్కాన్ కాలేదన్నమాట. రీవాల్యుయేషన్‌లో ఆ పేజీలను మాత్రమే స్కాన్ చేయాల్సి ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇబ్బంది ఉండబోదని భావిస్తున్నాం" అని ఆ అధికారి అన్నారు. సీబీఎస్ఈ 12వ తరగతి బోర్డు పరీక్షల జవాబు పత్రాలను ఓఎస్ఎంలో భాగంగా కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థనే స్కానింగ్ చేసింది. అయితే, ఈ సంస్థ నిబంధనలను ఉల్లంఘించి ఫోన్లతో ఫొటోలు తీసిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే, సీబీఎస్ఈ రీవాల్యుయేషన్ కోసం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నెల 4వరకు ఈ పోర్టల్‌లో.. రీవాల్యుయేషన్ కోసం 63,119 మంది, మార్కుల రీవెరిఫికేషన్ కోసం 7,314మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇదిలా ఉండగా, రీవాల్యుయేషన్ పోర్టల్‌పై సైబర్‌దాడుల యత్నాల నేపథ్యంలో నిర్వహించిన భద్రతాపరమైన సమీక్ష అనంతరం సీబీఎస్ఈ కీలక చర్యలు చేపట్టింది. విద్యార్థుల ఓఎస్ఎం డేటా మొత్తాన్ని కోఎంప్ట్ సర్వర్ల నుంచి తన సొంత సర్వర్లలోకి బదిలీ చేసుకుంది. ఈ సైబర్ దాడుల యత్నాలు, భద్రతాపరమైన చర్యల బలోపేతంపై ఐఐటీ కాన్పూర్, ఐఐటీ మద్రాస్ నిపుణులు పనిచేస్తున్నారు.

సాక్షి
ఆదివారం 7-6-2026

# టీజీ పీఈసెట్-2026 ఫలితాలు విడుదల




ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీఈసెట్-2026) ఫలితాలను శనివారం విడుదల చేసినట్లు కన్వీనర్, ఓయూ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ తెలిపారు. ర్యాంక్ కార్డులను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో 1,760 సీట్లకు గత నెల 31 నుంచి ఈనెల 3 వరకు జరిగిన ప్రవేశ పరీక్షలకు 2,449 మంది అభ్యర్థులు హాజరుకాగా 2,310 (94.3%) మంది అర్హత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, శాతవాహన వర్సిటీ వీసీ ఉమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభాత వెలుగు
ఆదివారం | హైదరాబాద్
07.06.2026
www.v6velugu.com

# జూన్ 22 నుంచి యూజీసీ నెట్ ఎగ్జామ్స్

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్టీఏ
- రెండు షిఫ్టుల్లో నిర్వహణ.. 80కి పైగా సబ్జెక్టులు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్), పీహెచ్‌డీ ప్రవేశాల కోసం నిర్వహించే యూజీసీ నెట్ (జూన్ సెషన్) పరీక్షల షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. ఈ పరీక్షలను జూన్ 22 నుంచి జూన్ 30 వరకు దేశంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో పూర్తిగా సీబీటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) పద్ధతిలో నిర్వహించనున్నారు. తొమ్మిది రోజుల పాటు.. ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో పరీక్షలు ఉంటాయి. మొదటి షిఫ్ట్ ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు ఉంటుంది. మొత్తం 80కి పైగా సబ్జెక్టులకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సుమారు 8 నుంచి 10 రోజుల ముందే ఎగ్జామ్ రాయాల్సిన సిటీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని ఎన్టీఏ తెలిపింది. ఆ తర్వాత అభ్యర్థుల అడ్మిట్ కార్డులను (హాల్ టికెట్లను) విడుదల చేస్తారు. అభ్యర్థులు సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు, అడ్మిట్ కార్డులు,




మార్గదర్శకాలు, ఇతర ముఖ్యమైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ ugcnet.nta.nic.inను క్రమం తప్పకుండా చూడాలని అధికారులు సూచించారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 7 జూన్ 2026

# పీజీఈసెట్‌లో 94.32% పాస్

- ఫలితాలు విడుదల చేసిన అధికారులు

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్(పీజీఈసెట్) ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, శాతవాహన వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ ఫలితాలు విడుదల చేశారు. మొత్తంగా 3,298 మంది దరఖాస్తు చేసుకోగా, 2,449 మంది పరీక్షలకు హాజరయ్యారు. 2,310(94.32%) మంది క్వాలిఫై అయ్యారు. అయితే పురుషులు స్వల్ప ఆధిక్యత కనబరిచారు. బీపీఈడీలో పురుషులు 94.17%, మహిళలు 93.99% క్వాలిఫై కాగా, యూజీ డీపీఈడీలో పురుషులు 95.39%, మహిళలు 94.21% పాసయ్యారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, పీజీఈసెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్, ప్రొఫెసర్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 17 బీపీఈడీ కాలేజీలుండగా 1,760 సీట్లు, 3 యూజీ డీపీఈడీ కోర్సులుండగా 300 సీట్లున్నాయి.

**యూజీ డీపీఈడీ టాప్ -5 ర్యాంకర్లు**

| ర్యాంకు | పేరు | జిల్లా |
|---|---|---|
| 1 | ఎన్ హేమలత | వనపర్తి |
| 2 | ఎం రమ్య | వరంగల్ |
| 3 | ఏ వైష్ణవి | ఆదిలాబాద్ |
| 4 | జీ నిఖిత | నిజామాబాద్ |
| 5 | కే ఆదిత్య | ఖమ్మం |

**బీపీఈడీ టాప్ -5 ర్యాంకర్లు**

| ర్యాంకు | పేరు | జిల్లా |
|---|---|---|
| 1 | ఎన్ ప్రవళిక | నల్లగొండ |
| 2 | డీ సత్య | నిజామాబాద్ |
| 3 | ఏ నందు | వరంగల్ |
| 4 | బీ లక్ష్మి | జోగులాంబ గద్వాల |
| 5 | ఆర్ నరేందర్ | ఖమ్మం |

**క్వాలిఫై అయిన వారు**

| | పురుషులు | మహిళలు | మొత్తం(శాతం) |
|---|---|---|---|
| బీపీఈడీ | 1,017 | 672 | 1,689 (94.09) |
| యూజీ డీపీఈడీ | 393 | 228 | 621(94.95) |
| మొత్తం | 1,410 | 900 | 2,310 (94.32) |

# శాతవాహన వర్సిటీలో ఆరు కొత్త కోర్సులు

హైదరాబాద్, జూన్ 6 (నమస్తే తెలంగాణ) : శాతవాహన యూనివర్సిటీలో ఈ విద్యాసంవత్సరం ఆరు కొత్త కోర్సులు ప్రవేశపెట్టినట్టు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకరులతో ముచ్చటించిన ఆయన 2026-27 విద్యాసంవత్సరంలో కొత్త పీజీలో ఆరు కోర్సులు ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ ఫొరెన్సిక్ సైన్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఏ జర్నలిజం, ఎంబీఏ టూరిజం మేనేజ్‌మెంట్, ఎంకాం ఫైనాన్షియల్ అకౌంటింగ్ కోర్సులు ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ఎంబీఏలో ఐసెట్, మిగతా కోర్సుల్లో సీపీగెట్ ద్వారా సీట్లు భర్తీచేస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఎంపీఈడీ కోర్సు ప్రవేశపెట్టబోతున్నామని పేర్కొన్నారు. ఖేలో ఇండియా స్కీమ్‌లో భాగంగా రూ. 14 కోట్లకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. అమ్మాయిలు, అబ్బాయిల కోసం వర్సిటీలో ప్రత్యేకంగా హాస్టళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ
ఆదివారం 7 జూన్ 2026

# టీజీ పీఈసెట్లో 94.32 శాతం అర్హత

- త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల్ : ఫలితాల విడుదల చేసిన బాలకిష్టారెడ్డి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీల్లో రెండేండ్ల బీపీఎడీ, డీపీఎడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్-2026లో 94.32 శాతం అర్హత సాధించారు. పీఈసెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించింది. దరఖాస్తుదారులకు మే 31 నుంచి జూన్ 3 వరకు శారీరక పరీక్షలను నిర్వహించారు. వాటికి సంబంధించిన ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి శనివారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లో విడుదల చేశారు. బీపీఎడి కోర్సు కోసం 2,336 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,795 మంది హాజరయ్యారు. అందులో 1,689 మంది (94.09 శాతం) అర్హత సాధించారు. డీపీఎడీ కోసం 962 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 654 మంది హాజరయ్యారు. అందులో 621 మంది (94.95శాతం) అర్హత సాధించారు. పీఈసెట్ కు మొత్తం 3298 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,449 మంది హాజరయ్యారు. అందులో 2,310 మంది (94.32శాతం) అర్హత సాధించారు. త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల్ ను జారీ చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యు. ఉమేశ్ కుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్లు ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, పీఈసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నోట్.... ఫోటోలు హరి ఫోల్డర్ లో ఉన్నాయి.

మన తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం 7, జూన్ 2026
www.manatelangana.news

# టిజి పిఇసెట్‌లో 94.32 శాతం ఉత్తీర్ణత

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో బిపిఇడి, డిపిఇడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి పిఇసెట్‌లో 94.32 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ మేరకు శనివారం టిజి పిఇసెట్ 2026 ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యు.ఉమేష్‌కుమార్, పిఇసెట్ కన్వీనర్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, బిపిఇడిలో 94.09 శాతం, డిపిఇడిలో 94.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు. పిఇసెట్ పరీక్షకు 2,449 మంది హాజరు కాగా, 2,310 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

THE NEW SUNDAY EXPRESS
TELANGANA
HYDERABAD
SUNDAY 07.06.2026

# Over 2,300 qualify in TG PECET

EXPRESS NEWS SERVICE @ Hyderabad

THE Telangana Physical Education Common Entrance Test (TG PECET)-2026 recorded an overall pass percentage of 94.32%, according to results announced by Satavahana University, Karimnagar, under the aegis of the Telangana Council of Higher Education (TGCHE).

The examination, conducted from May 31 to June 3, is meant for admissions into the two-year B.P.Ed. and D.P.Ed. programmes offered by universities and affiliated colleges across Telangana for the 2026-27 academic year.

According to TGCHE officials, 3,298 candidates applied for the examination, of whom 2,449 appeared. A total of 2,310 candidates qualified, while 139 failed.

In the B.P.Ed. stream, 2,336 candidates applied and 1,795 appeared. Of them, 1,689 qualified, registering a pass percentage of 94.09%.

SUNDAY 7 JUNE 2026 | THE HANS INDIA | HYDERABAD

# TGPECET results: 94.32% candidates qualify for BPEd & DPEd admissions

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Physical Education Common Entrance Test (TG PECET 2026) results, released on Saturday, recorded a strong overall performance, with 94.32% of candidates qualifying. As per the official statistical report, 3,298 candidates applied, and 2,449 appeared for the physical efficiency and skill tests.

The results were announced by Prof V Balakista Reddy, Chairman of TGCHE here on Saturday.

The results pertain to admissions into BPEd and DPEd two year programmes for the academic year 2026-27, offered by universities and affiliated colleges across Telangana.

In the BPEd stream, 1,795 candidates attended, of whom 1,689 qualified, marking a 94.09% pass rate. This includes 1,017 men and 672 women. The DPEd course registered an even higher success rate of 94.95%, with 621 of 654 candidates clearing the test, including 393 men and 228 women.

Only 139 candidates failed across both programmes, reflecting strong preparation among aspirants. The reservation wise data shows significant representation across categories. In BPEd, the ST category recorded the highest number of qualifiers with 484, followed by BC D (305) and SC II (299). In DPEd, the ST category again led with 197 qualifiers, followed by BC D (108) and SC II (100).

Candidates can download their rank cards from the official website: https://pecet.tgche.ac.in. The counselling schedule for admissions into B.P.Ed and D.P.Ed programmes will be announced soon by the Telangana Council of Higher Education.

దిశ | శనివారం, జూన్ 06, 2026

# పీజీఈసెట్ ఫలితాలు రిలీజ్

- అమ్మాయిలు 94.31%, అబ్బాయిలు 91.02% క్వాలిఫై

**దిశ, తెలంగాణ బ్యూరో:**



ఇంజినీరింగ్, ఫార్మసీ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ పీజీఈసెట్ 2026 ఫలితాల్లో కంప్యూటర్ సైన్స్, ఫార్మసీ విభాగాలు అత్యధిక మంది అభ్యర్థులతో అగ్రస్థానంలో నిలిచాయి. టీజీ పీజీఈసెట్ ఫలితాలను శుక్రవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ.వి. బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్లు, జేఎన్టీయూ వీసీ, ఇతర ఉన్నతాధికారులు విడుదల చేశారు. అమ్మాయిలు 13,468 పరీక్ష రాయగా 12,702(94.31శాతం) మంది క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలు 10,169 మంది పరీక్ష రాయగా 9,256 (91.02) మంది క్వాలిఫై అయ్యారు. కోర్సుల వారీగా అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను త్వరలోనే కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని కన్వీనర్ తెలిపారు. ఈ ఏడాది ఫలితాల విశ్లేషణను పరిశీలిస్తే.. కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో అత్యధికంగా 8,972 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా, అందులో 8,367 మంది అర్హత సాధించారు. వీరిలో అమ్మాయిలు 4,511 మంది, అబ్బాయిలు 3,856 మంది ఉన్నారు. ఫార్మసీ విభాగంలో 7,977 మంది పరీక్ష రాయగా 7,753 మంది పీజీ ప్రవేశాలకు అర్హత సాధించారు. ఇందులో అబ్బాయిల(2,188) కంటే అమ్మాయిలే(5,565) అధిక సంఖ్యలో క్వాలిఫై అయ్యారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగంలో 2,372 మంది పరీక్షకు హాజరు కాగా, 1,976 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో 1,527 మంది పరీక్ష రాయగా 1,340 మంది అర్హత సాధించారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో 1,407 మంది హాజరు కాగా, 1,214 మంది అర్హత సాధించారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరీక్ష రాసిన 656 మందిలో 608 మంది క్వాలిఫై అయ్యారు. మరోవైపు టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగంలో కేవలం 9 మంది మాత్రమే పరీక్ష రాయగా వారందరూ అర్హత సాధించారు. ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో 20 మంది పరీక్ష రాయగా, 18 మంది క్వాలిఫై అయ్యారు.

# నేడు టీజీపీఈసెట్ రిజల్ట్స్

- మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, వాటి అనుబంధ కాలేజీల్లో రెండేళ్ల బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టీజీ పీఈసెట్-2026) ఫలితాలు నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. ఈ పరీక్షలను మే 31 నుంచి జూన్ 3 వరకు శాతవాహన యూనివర్సిటీ నిర్వహించింది. ఫలితాలు సాయంత్రం 4 గంటల తర్వాత అధికారిక వెబ్‌సైట్ http://pecet.tgche.ac.in లో అందుబాటులో ఉంటాయని పీఈసెట్ కన్వీనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ    హైదరాబాద్, శనివారం 6 జూన్ 2026

# కోస్గి ఇంజినీరింగ్ కాలేజీపై హ్యాండ్సప్!

- సీఎం సొంత నియోజకవర్గంలోని కాలేజీని నడుపలేని వైనం
- రెండేండ్లకే తమవల్ల కాదని చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి సర్కార్
- జేఎన్‌టీయూహెచ్‌కి బదలాయింపు

హైదరాబాద్, జూన్ 5 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ కోస్గి. రాష్ట్రంలోనే తొలి ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ. పైగా సీఎం నియోజకవర్గంలోని కాలేజీ ఇది. ఈ కాలేజీని నడుపలేమని, తమ వల్ల కాదని సర్కార్ చేతులెత్తేసింది. సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలోని ఈ కాలేజీని జేఎన్టీయూహెచ్‌కు బదలాయించేందుకు రంగం సిద్ధం చేసింది. కొత్త విద్యాసంవత్సరం నుంచి కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీగా వ్యవహరించనున్నారు. ఇదే జేఎన్టీయూ కాన్‌స్టియంట్ కాలేజీ పేరుతో సీట్లు భర్తీచేస్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని ప్రభుత్వం 2024లో ఏర్పాటు చేసింది. సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలి ఇంజినీరింగ్ కాలేజీ ఇదే. మరో 10 ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు సైతం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. కానీ కాలేజీల ఏర్పాటుకు బ్రేక్‌లు పడ్డాయి. ఆ తర్వాత ఉన్న ఒక్క కాలేజీని నడుపలేమంటూ సాంకేతిక విద్యాశాఖ అశక్తతను వ్యక్తంచేసింది. జేఎన్టీయూకు అప్పగించడంలో భాగంగా సర్కార్ జేఎన్టీయూహెచ్ నుంచి ప్రతిపాదనలు కోరింది. భవనాలు, ల్యాబ్స్, రూ. 100కోట్లు, 40 వరకు టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టులు మంజూరు చేయాలని జేఎన్టీయూ సర్కార్‌ను అభ్యర్థించింది. 516 పోస్టుల భర్తీకి అనుమతి ఇవ్వాలని కోరింది. జేఎన్టీయూ పాలేరు, మహబూబాబాద్, సిరిసిల్ల కాలేజీలు అనేక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

**చేరినవారు వెనక్కి..**

కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలో సీఎస్ఈ, సీఎస్ఈ ఏఐఎంఎల్, సీఎస్ఈ డాటా సైన్స్ వంటి మూడు కోర్సులు ప్రవేశపెట్టారు. ఒక్కో బ్రాంచిలో 60 చొప్పున 180 సీట్లున్నాయి. మొదటి బ్యాచ్‌లో 140 మంది చేరగా, రెండో బ్యాచ్‌లో విద్యార్థుల సంఖ్య 80కి పడిపోయింది. కొందరు కౌన్సెలింగ్‌లో సీట్లు పొంది.. ఆ తర్వాత రద్దుచేసుకుని, ఇతర కాలేజీల్లో చేరుతున్న ఉదంతాలున్నాయి.

## పీజీ ప్రవేశాల దరఖాస్తుకు 10 వరకు గడువు

హనుమకొండ చౌరస్తా, జూన్ 5: 2026-27 విద్యాసంవత్సరానికి వివిధ విశ్వ
విద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహి
స్తున్న 'టీజీ సీపీగెట్-2026' ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్న
దని టీజీ సీపీగెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ శుక్రవారం ఒక ప్రక
టనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ వరకు ఎలాంటి అపరాధ
రుసుము లేకుండా నిర్ణీత దరఖాస్తు రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు
కోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో,
18 వరకు రూ.2 వేల అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్న
దని సూచించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలుంటే queries-
tgcpget26@ gmail.comకు ఈ-మెయిల్ పంపవచ్చని, కార్యాలయ సమ
యాల్లో 0870-2934285 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు. ఇప్పటివ
రకు వివిధ పీజీ కోర్సులకు 23,916 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు
రాజేందర్ పేర్కొన్నారు.

నవతెలంగాణ శనివారం 6 జూన్ 2026

# పీజీ ఈసెట్-2026లో 92.66 శాతం అర్హత

## మహిళలు 94.31 శాతం, పురుషులు 91.02 శాతం అర్హత

### ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మెన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ ఈసెట్-2026 పరీక్షల్లో 92.66 శాతం మంది అర్హత సాధించారు. త్వరలోనే కాలేజీలకు అనుబంధ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం జేఎన్‌టీయు కూకట్‌పల్లి క్యాంపస్‌లో ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి బాలిష్టారెడ్డి పీజీ ఈ సెట్-2026 ఫలితాలను విడుదల చేశారు. పరీక్షల అనంతరం నాలుగో రోజునే ఫలితాలను విడుదల చేశారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీ ఈసెట్-2026 పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. 19 పీజీ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం వారిలో 23,637 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 21,958 మంది (92.66శాతం) మంది అర్హత సాధించారు. మహిళలు 13,468 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 12,702 మంది (94.31శాతం), పురుషులు 10,169 మందికి గానూ 9,256 మంది (91.02శాతం) అర్హత సాధించారు. జేఎన్‌టీయూ పరిధిలో 136 ఇంజినీరింగ్ కాలేజీలు, 72 ఫార్మసీ కాలేజీలు 2026-27 విద్యా సంవత్సరం అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్నాయని ఆ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. వాటిలో ఇప్పటికే తనిఖీల ప్రక్రియను ముగించామనీ, కాలేజీల్లో ఉన్న లోపాలను సరి చేసుకోవడానికి నేటి (జూన్ 6) వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఆయా కాలేజీల్లో ఉన్న లోపాలను సరి చేసుకుంటే ఆయా కాలేజీలకు 2026-27 విద్యా సంవత్సరానికి అనుబంధ గుర్తింపును ఇవ్వనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. కాలేజీల అనుబంధ గుర్తింపు ప్రక్రియ ముగిసిన వెంటనే కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, జేఎన్‌టీయు రెక్టార్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి, పీజీ ఈసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ టి. వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

మన తెలంగాణ
శనివారం 6, జూన్ 2026



# పిజిఇసెట్‌లో 92.89% ఉత్తీర్ణత

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎం.టెక్, ఎం.ఫార్మసీ. ఎం.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి పిజిఇసెట్ 2026లో 92.89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 26,077 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 23,637 మంది అభ్యర్థులు హాజరయ్యారు.అందులో 21,958 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 12,702 మంది మహిళలు, 9,256 మంది పురుషులు ఉన్నారు. కూకట్‌పల్లిలోని జెఎన్‌టియుహెచ్‌లో శుక్రవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్‌రెడ్డి, టిజి పిజిఇసెట్ కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఇటికాల పురుషోత్తం,మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జెఎన్‌టియుహెచ్ రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



TGCHE Chairman Prof V Balakista Reddy, JNTUH Vice-Chancellor Prof T Kishen Kumar Reddy and Rector Prof K Vijaya Kumar Reddy announcing the results in Hyderabad on Friday

# TG PGECET-2026 results declared

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Post Graduate Engineering Common Entrance Test (TG PGECET-2026) results declared on Friday show strong performance across engineering streams. In Computer Science & IT, 8,367 candidates qualified out of 8,972 who appeared. In Electronics & Communication Engineering, 1,976 candidates qualified, while in Civil Engineering, 1,340 qualified. The pharmacy recorded one of the highest participation levels, with 7,753 candidates qualifying.

TGCHE Chairman Prof V Balakista Reddy, JNTUH Vice-Chancellor Prof T Kishen Kumar Reddy and Rector Prof K Vijaya Kumar Reddy announced the results.

Gender-wise analysis indicates consistently high qualification percentages. Female candidates recorded a 94.31% qualification rate, while male candidates achieved 91.02%, reflecting strong performance across disciplines. Convener Dr K Venkateswara Rao said a total of 26,077 candidates registered for the examination, held from May 29 to June 1 across 31 test centres—23 in Hyderabad and eight in Warangal. Of these, 23,637 candidates appeared, marking an impressive 90.64% attendance. The Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) conducted the test on behalf of the Telangana Council of Higher Education (TGCHE). It served as the entrance exam for admissions to postgraduate courses.

# పీజీ ఇంజినీరింగ్ సెట్‌లో 21,958 మంది పాస్

- **ఉత్తీర్ణుల్లో 58% అమ్మాయిలే**
- **వచ్చే ఏడాది 19 సబ్జెక్టులకు కలిపి నాలుగు పేపర్లే**

ఈనాడు, హైదరాబాద్: ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన పీజీ ఇంజినీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(పీజీఈసెట్)లో 92.89% అభ్యర్థులు అర్హత సాధించారు. మొత్తం 19 సబ్జెక్టుల్లో 26,077 మంది దరఖాస్తు చేసుకోగా...23,637 మంది పరీక్ష రాశారు. 21,958 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో అమ్మాయిలు 12,702 మంది(58 శాతం), అబ్బాయిలు 9,256(42 శాతం) మంది ఉన్నారు. పీజీఈసెట్ ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, కన్వీనర్ కె.వెంకటేశ్వర్‌రావు తదితరులు జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, పరీక్ష పూర్తయిన నాలుగో రోజే ఫలితాలను ప్రకటించడం, ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు. "ప్రస్తుతం 19 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తుండగా...సీఎస్ఈ, ఫార్మసీ, ఈసీఈ తదితర ఏడెనిమిదికి తప్ప అధిక శాతం సబ్జెక్టులకు వందలోపే దరఖాస్తులు అందుతున్నాయి. త్వరలో దీనిపై సమీక్షించి వచ్చే ఏడాది కొత్త విధానాన్ని అమలు చేస్తాం. కొత్త విధానంలో ఫార్మసీకి మాత్రం ఇప్పటి మాదిరిగానే పరీక్ష నిర్వహిస్తాం. మిగిలిన 18 సబ్జెక్టులను బేసిక్ సైన్స్, సర్క్యూట్ బ్రాంచీలు, నాన్ సర్క్యూట్ బ్రాంచీలుగా విభజిస్తాం. ఆ ప్రకారం మొత్తం నాలుగు పేపర్లు మాత్రమే ఉంటాయి. అందరికీ ఉమ్మడిగా ఉండే సబ్జెక్టు నుంచి కొన్ని ప్రశ్నలు, ఆంగ్ల నైపుణ్యాలను పెంచేలా కొన్ని ప్రశ్నలు, అర్థమేటిక్, రీజనింగ్‌కు సంబంధించి కొన్ని ప్రశ్నలు ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం. పరీక్ష స్వరూపం మార్చే పక్షంలో..విద్యార్థులకు కొన్ని నెలలు ముందుగానే తెలియజేస్తాం' అని ఈ సందర్భంగా వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, ఓయూ ఇంజినీరింగ్ విభాగం డీన్ కృష్ణయ్య, ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్ మధుకర్, కోకన్వీనర్ టి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




ఫలితాల పాస్‌వర్డ్‌ను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కిషన్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకటేష్, విజయకుమార్‌రెడ్డి

**ప్రధాన సబ్జెక్టుల్లో ప్రథమ ర్యాంకర్ల వివరాలిలా..**

| సబ్జెక్టు | ర్యాంకర్ పేరు | సొంతూరు |
|---|---|---|
| సీఎస్ఈ | **అబ్రార్ అహ్మద్** | చందానగర్, హైదరాబాద్ |
| ఫార్మసీ | **న్యాలం మైత్రి** | జగిత్యాల |
| ఈసీఈ | **మనీషా సరయు** | దుండిగల్, హైదరాబాద్ |
| ఎలక్ట్రికల్ | **గజ్జెల్లి రేఖ** | పల్లెపహాడ్, భువనగిరి జిల్లా |
| సివిల్ | **అనుమట్ల మనోజ్** | కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా |
| మెకానికల్ | **బల్ల సందీప్** | నిజామాబాద్ |

శనివారం । 6 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## పీజీఈ సెట్‌లో 92.66 శాతం ఉత్తీర్ణత




ఫలితాలు విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎం ఆర్క్ తదితర పోస్టు-గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలో 92.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలుర కన్నా బాలికలే అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. బాలురు 91.02 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 94.31 శాతం ఉత్తీర్ణులయ్యారు. పీజీఈ సెట్ రాష్ట్రవ్యాప్తంగా మే 29 నుంచి జూన్ 1 వరకు జేఎన్టీయూహెచ్ నిర్వహించింది. ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టీకే రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, రెక్టార్ ప్రొఫెసర్ విజయకుమార్‌రెడ్డి, మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, మహమ్మూద్, మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 19 కోర్సులకు నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షకు బాలికలు 13,468 మంది హాజరయ్యారు. వీరిలో 12,702 మంది (94.31 శాతం) పాసయ్యారు. బాలురు 10,169 మంది హాజరైతే, వీరిలో 9,256 (91.02 శాతం) అర్హత సాధించారు.

## 'న్యాక్'కు జాతీయ ప్లాటినం అవార్డు

సాక్షి, న్యూఢిల్లీ: నిర్మాణ రంగంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. అత్యుత్తమ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకుగాను న్యాక్‌కు 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ అకాడమీ (ఇస్డా)'ప్లాటినం అవార్డును ప్రదానం చేసింది. అలాగే ఆర్అండ్‌బీ విభాగంలో ప్రభుత్వానికి అందించిన అత్యుత్తమ సేవలకుగాను న్యాక్ డైరెక్టర్ జనరల్, ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ సీఈ ఎం.శ్రీనివాసరెడ్డి గోల్డ్ అవార్డును అందుకున్నారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 'ఇస్డా'ఇన్‌ఫ్రాకాన్ నేషనల్ అవార్డ్స్ (ఐఐఎన్ఏ-2026) కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేశారు. జాతీయ స్థాయిలో న్యాక్‌కు, డీజీ శ్రీనివాసరెడ్డికి ప్రతిష్టాత్మక అవార్డులు రావడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, న్యాక్ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వేలాది మంది నిరుద్యోగ యువతకు విజయవంతంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన న్యాక్ డీజీ ఎం.శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
06.06.2026
www.v6velugu.com

# పీజీ ఈసెట్‌లో 21,958 మంది క్వాలిఫై

- 94.31 శాతంతో సత్తాచాటిన అమ్మాయిలు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఎం.టెక్, ఎం. ఫార్మసీ, ఎంఆర్క్ తదితర పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షలకు మొత్తం 23,637 మంది అభ్యర్థులు హాజరుకాగా.. వారిలో 21,958 (92.89 శాతం)మంది క్వాలిఫై అయ్యారు. శుక్రవారం జేఎన్‌టీయూలో వర్సీటీ వీసీ టీ.కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్( టీజీసీహెచ్‌ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి పీజీఈసెట్ రిజల్ట్ రిలీజ్ చేశారు. ఓవరాల్‌గా 19 సబ్జెక్టులకు నిర్వహించిన ఫలితాలు విడుదల చేశారు. అయితే, గతంలోలాగే ఈసారి కూడా ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలే పైచేయి సాధించారు. మొత్తం 13,468 మంది అమ్మాయిలు పరీక్ష రాయగా, వారిలో 12,702(94.31 ) మంది అర్హత సాధించారు. అబ్బాయిల 10,169 మంది పరీక్షకు హాజరుకాగా 9,256 మంది క్వాలిఫై అయ్యారు. కంప్యూటర్ సైన్స్ స్ట్రీములో 8,972 మందికిగానూ 8,367 మంది, ఫార్మసీలో 7,977 మందికి 7,753 మంది, ఈసీఈలో 2,372 మంది 1976 మంది క్వాలిఫై అయ్యారు. ఏరోస్పేస్ ఇంజినీరింగ్, మైనింగ్, నానో టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ వంటి విభాగాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ వంటి సబ్జెక్టుల్లో అబ్బాయిలు వంద శాతం క్వాలిఫై కాగా.. ఏరోస్పేస్, జియో ఇంజనీరింగ్‌లో అమ్మాయిలు వందశాతం రిజల్ట్స్ సాధించారు.



**టాపర్లు వీరే..**

| కోర్సు పేరు | టాపర్ పేరు | జిల్లా |
|---|---|---|
| సీఎస్ఈ | అబ్రార్ అహ్మద్ | రంగారెడ్డి |
| ఫార్మసీ | ఎన్. మైత్రి | జగిత్యాల |
| సివిల్ ఇంజనీరింగ్ | ఏ.మనోజ్ | కరీంనగర్ |
| ఈసీఈ | మనిషా సరయు | మేడ్చల్ |
| ఎలక్ట్రికల్ | జి.రేఖ | యాదాద్రి |

# జేఎన్టీయూలో పరిధిలోకి కోస్గి ఇంజినీరింగ్ కాలేజీ

**ఈ విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి**

**హైదరాబాద్, వెలుగు:** నారాయణపేట జిల్లాలోని కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఇకపై జేఎన్‌టీయూ హైదరాబాద్ పరిధిలోకి రానుంది. ఈ కాలేజీని నేరుగా వర్సిటీ కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కాలేజీగా రూరల్ ఏరియాలో ఉండటంతో విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఆసక్తి చూపకపోవడంతో అడ్మిషన్లు భారీగా పడిపోయాయి. కోస్గిలో సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఈ ఇంజినీరింగ్ కాలేజీని ప్రారంభించారు. ప్రస్తుతం ఇందులో మూడు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రారంభించిన నాటి నుంచి అడ్మిషన్ల కష్టాలు కాలేజీని వెంటాడుతున్నాయి. గవర్నమెంట్ కాలేజీ అనే ముద్ర ఉన్నా, సాంకేతిక విద్యాశాఖ పర్యవేక్షణలో ఉండటంతో విద్యార్థులు చేరేందుకు వెనకాడుతున్నారు. కాగా, ఈ విద్యాసంవత్సరం నుంచి జేఎన్టీయూ కాలేజీగానే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి.

# ప్రైవేట్ ప్రొఫెసర్లకూ గైడ్‌షిప్

- పీహెచ్‌డీ గైడ్‌లుగా ప్రైవేటు కాలేజీ ఫ్యాకల్టీ
- కీలక నిర్ణయం తీసుకున్న జేఎన్టీయూహెచ్
- రీసెర్చ్ సెంటర్లు ఉన్న కాలేజీలకే చాన్స్.. ఈ వారంలోనే నోటిఫికేషన్




**హైదరాబాద్, వెలుగు:** రీసెర్చ్ విభాగంలో కీలక మార్పులకు జేఎన్‌టీయూ శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు కేవలం సర్కారు ప్రొఫెసర్లకు మాత్రమే పరిమితమైన యూనివర్సిటీ పీహెచ్‌డీ గైడ్ షిప్ అవకాశాన్ని.. ఈ ఏడాది నుంచి ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లోని సీనియర్ ప్రొఫెసర్లకు కూడా కల్పించాలని నిర్ణయించింది. దీంతో వివిధ సబ్జెక్టుల్లో పరిశోధనలు పెరగడంతో పాటు ఎక్కువ మంది అభ్యర్థులకు పీహెచ్‌డీ చేసే అవకాశం దక్కుతుందని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి పీహెచ్‌డీ నోటిఫికేషన్‌ను ఈ వారంలోనే రిలీజ్ చేసేందుకు జేఎన్‌టీయూ సిద్ధమైంది. అయితే, వర్సిటీ పరిధిలోని అన్ని కాలేజీలకూ ఈ గైడ్ షిప్ అవకాశం ఇవ్వడం లేదు. ఏ కాలేజీల్లో అయితే పీహెచ్‌డీ పరిశోధనలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రీసెర్చ్ అండ్ డెవలప్ సెంటర్ సెల్ ఉన్నాయో వాటిని మాత్రమే జేఎన్‌టీయూ గుర్తించింది. ఇప్పటివరకు జరిపిన తనిఖీల్లో దాదాపు 88 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు రీసెర్చ్ సెంటర్లుగా అర్హత ఉన్నట్లు తేల్చింది. ఈ కాలేజీల్లో పనిచేసే అర్హులైన సీనియర్ ప్రొఫెసర్లు ఇకపై పీహెచ్‌డీ స్కాలర్లకు గైడ్‌లుగా వ్యవహరించవచ్చు. ప్రైవేటు కాలేజీల ప్రొఫెసర్లకు గైడ్ షిప్ ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో వర్సిటీ కొన్ని నిబంధనలు విధించింది. ప్రారంభంలో ఒక్కో ప్రొఫెసర్‌కు ఒక స్కాలర్‌ను మాత్రమే కేటాయించనున్నారు. రీసెర్చ్ నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో రీసెర్చ్ అవుట్‌పుట్, పనితీరును బట్టి స్కాలర్ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నారు. ఇక వారం రోజుల్లో విడుదలయ్యే పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో సీట్ల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 6 జూన్ 2026

# పీజీఈసెట్ ఫలితాల విడుదల..

- 94.30% ఉత్తీర్ణతతో అమ్మాయిలదే పైచేయి
- 7 సబ్జెక్టుల్లో 100శాతం పాస్.. 5రోజుల్లోనే ఫలితాల వెల్లడి

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పోస్ట్ గ్రాడ్యుయేటెడ్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీఈసెట్)- 2026 ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి శుక్రవారం విడుదల చేశారు. 94.30% ఉత్తీర్ణతతో అమ్మాయిలు పైచేయి సాధించగా, అబ్బాయిలు 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. మే 29 నుంచి జూన్ 1 వరకు మొత్తం 19 సబ్జెక్టుల్లో జరిగిన పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 23,637మంది హాజరయ్యారు. వారిలో 21,958 మంది (92.89శాతం) అభ్యర్థులు అర్హత సాధించారు. పరీక్షలు ముగిసిన ఐదు రోజుల్లోపే ఫలితాలను విడుదల చేసిన సెట్ నిర్వాహకులను బాలకిష్టారెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సెట్ కన్వీనర్ వెంకటేశ్వరరావు, కో కన్వీనర్ శ్రీకాంత్, జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు. మొత్తం 19సబ్జెక్టులకు గాను, ఏడు సబ్జెక్టుల్లో పరీక్షలు రాసిన అభ్యర్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రధాన సబ్జెక్టులైన కంప్యూటర్ సైన్స్‌లో 91.43 శాతం మంది, ఫార్మసీ విభాగంలో 97.48 శాతం మంది అభ్యర్థులు పాసయ్యారు. వచ్చే ఏడాది నుంచి 100 కంటే తక్కువ దరఖాస్తులు వచ్చే సబ్జెక్టులకు ప్రవేశపరీక్ష నుంచి మినహాయింపు ఇస్తామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీఈసెట్‌కు హాజరయ్యే అభ్యర్థుల కంటే కాలేజీల్లో ఎంటెక్ సీట్లే అధికంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఎప్‌సెట్ కౌన్సెలింగ్ వాయిదా.!

ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందని బాలకిష్టారెడ్డి చెప్పారు. ఎంబైపీసీ అభ్యర్థులు నీట్ పరీక్ష రాస్తున్నందున, వారు అవకాశాలు కోల్పోకుండా ఉండేందుకు జూన్‌లో ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌ను నిర్వహించే పరిస్థితి లేదని తెలిపారు. మరోవైపు జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వర్సిటీ పరిధిలో ఉన్న 136 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఇటీవల జరిగిన తనిఖీల్లో 80% కళాశాలల్లో ఫ్యాకల్టీ కొరత ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఆయా యాజమాన్యాలు తమ కాలేజీల్లోని లోపాలను సరిదిద్దుకునేందుకు శనివారం వరకు గడువు ఇచ్చామని వివరించారు.

# జేఈఈ-అడ్వాన్స్‌డ్ మార్కుల లీక్ అబద్ధం

- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదు: ఐఐటీ రూర్కీ

న్యూఢిల్లీ, జూన్ 5: లక్షలాది మంది జేఈఈ-అడ్వాన్స్‌డ్ అభ్యర్థుల కీలకమైన సమాచారం బహిర్గతమైందని, విద్యార్థుల అడ్మిట్ కార్డులు, మార్కుల వివరాలు లీక్ అయ్యాయన్న వార్తలను ఐఐటీ రూర్కీ ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అబద్ధమని స్పష్టం చేసింది. కానీ, విద్యార్థుల డేటాను భద్రపర్చిన క్లౌడ్ స్టోరేజీలో సాంకేతిక సమస్య వాస్తవమేనని అంగీకరించింది. జేఈఈ-అడ్వాన్స్‌డ్ పరీక్షను ఈ ఏడాది మే నెలలో ఐఐటీ రూర్కీ నిర్వహించింది. విద్యార్థుల డేటాను తాత్కాలికంగా క్లౌడ్ స్టోరేజీలో భద్రపర్చింది. అయితే, విద్యార్థుల అడ్మిట్ కార్డులు, మార్కులు ఉన్న ఈ క్లౌడ్ డేటాబేస్ లీక్ అయినట్లు, పాస్‌వర్డ్ లేకపోయినా వాటిని డౌన్‌లోడ్ చేయగలుగుతున్నట్లు అనిల్ అనే 16ఏళ్ల ఎథికల్ హ్యాకర్ గుర్తించి ఐఐటీ రూర్కీ దృష్టికి తీసుకువచ్చాడు. దీంతో, విద్యార్థుల మార్కులు లీక్ అయ్యాయని ప్రచారం జరిగింది. దీనిపై ఐఐటీ రూర్కీ శుక్రవారం వివరణ ఇచ్చింది. పరీక్ష ముగిసినప్పటికీ కొందరు విద్యార్థులు అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌కు ఇబ్బంది పడ్డారని, దీన్ని పరిష్కరిండచంతో పాటు, పరీక్ష ఫలితాలు వెలువడిన తర్వాత కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడం కోసం ఈ నెల 2న జేఈఈ-అడ్వాన్స్‌డ్ వెబ్‌సైట్‌లో సాంకేతిక మార్పులు(అప్‌డేట్) చేశామని, ఈ క్రమంలోనే క్లౌడ్ స్టోరేజీలో టెక్నికల్ ఇబ్బందులు వచ్చాయని వివరించింది. ఈ సమయంలో కేవలం 0.05%డేటా మాత్రమే బహిర్గతమైందని, ఎవరూ మొత్తం డేటాను డౌన్‌లోడ్ చేయలేదని ఐఐటీ రూర్కీ వెల్లడించింది. ఆ 0.05% సమాచారం కూడా రీడ్ ఓన్లీ(కేవలం చదవలగరు. మార్చడానికి వీలు ఉండదు) ఫార్మాట్‌లో ఉందని, దాన్ని ఎవరూ మార్చలేరని తెలిపింది. ఈ ప్రభావం ఫలితాలపై ఉండబోదని పేర్కొంది.

# పీజీఈసెట్ ఎంట్రెన్స్‌లో రీజనింగ్, అర్థమెటిక్

## కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ కూడా.. 19 సబ్జెక్టులకు మూడు పరీక్షలు ● ఉన్నత విద్యామండలికి జేఎన్టీయూహెచ్ ప్రతిపాదనలు

హైదరాబాద్, జూన్ 5 (నమస్తే తెలంగాణ) : ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్(పీజీఈసెట్) పరీక్ష విధానం సమూలంగా మారనున్నది. కొత్తగా అర్థమెటిక్ రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ సబ్జెక్టులను ఈ పరీక్షలో అంతర్భాగం చేయనున్నారు. పీజీఈసెట్ పరీక్ష రాసే వారంతా ఈ రెండు సబ్జెక్టులకు పరీక్షలు రాయాల్సిందే. ఒక్కో సబ్జెక్టుకు 25% చొప్పున వెయిటేజీ ఇవ్వనున్నారు. సంబంధిత సబ్జెక్టులకు 50% వెయిటేజీ ఉంటుంది. పీజీఈసెట్ పరీక్షల్లో కీలక సంస్కరణలను ప్రతిపాదిస్తూ జేఎన్టీయూహెచ్ ఉన్నత విద్యామండలికి ప్రతిపాదనలు పంపించింది. ఇవి త్వరలోనే సర్కార్‌కు చేరుతాయి. ఈ ప్రతిపాదనలను సర్కార్ ఆమోదిస్తే 2027-28 విద్యాసంవత్సరంలో కొత్త విధానం అమల్లోకి వస్తుంది.



- పీజీఈసెట్‌లో మొత్తం 19 సబ్జెక్టులున్నాయి. ఈ సబ్జెక్టులను ఒకే గొడుగు కిందికి తీసుకొస్తారు. మూడు లేదా నాలుగు సబ్జెక్టులుగా విభజిస్తారు.
- సీఎస్ఈ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ సబ్జెక్టులను సర్క్యూట్ సబ్జెక్టులుగా పరిగణిస్తారు. వీటిల్లోని కామన్ సబ్జెక్టులకు పరీక్షలుంటాయి.
- మెకానికల్, సివిల్, కెమికల్, మెటలర్జీ వంటి సబ్జెక్టులను నాన్ సర్క్యూట్ బ్రాంచిలుగా పరిగణిస్తారు. వీటిల్లోని కామన్ సబ్జెక్టులకు ఒకే కామన్ ఎగ్జామ్ ఉంటుంది.
- ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయోమెడికల్ సైన్స్ సహా సైన్స్ సబ్జెక్టులన్నింటికి ఒకే ఎగ్జామ్ ఉంటుంది. ఫార్మసీ విభాగానికి ప్రత్యేక పరీక్ష ఉంటుంది. పేపర్లను కుదించడం ద్వారా పీజీఈసెట్ పరీక్షలను రెండు రోజుల్లోనే పూర్తిచేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

### పీజీఈసెట్‌లో మహిళల హవా

హైదరాబాద్, జూన్ 5 (నమస్తే తెలంగాణ) : ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మహిళలు 13,468(94.31%) క్వాలిఫై అయ్యి సత్తాచాటారు. పురుషులు 10,169(91.02%) క్వాలిఫై అయ్యారు. ఈసారి ప్రాథమిక 'కీ' పై నాలుగు అభ్యంతరాలు రాగా, ఒక అభ్యంతరాన్ని పరిగణనలోకి తీసుకుని, ర్యాంకులు ఖరారుచేశారు. ఈ కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్, పీజీఈసెట్ కన్వీనర్ కే వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### విభాగాలవారీగా టాపర్లు

| విభాగం | టాపర్ |
| --- | --- |
| ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ | జీ రేఖ |
| మెకానికల్ ఇంజినీరింగ్ | బల్ల సందీప్ |
| సివిల్ ఇంజినీరింగ్ | అనుమట్ల మనోజ్ |
| ఈసీఈ | సరయు |
| ఏరోస్పేస్ ఇంజినీరింగ్ | నల్లా అభినంద్ |
| బయో టెక్నాలజీ | వింజ్రావత్ అనూష |
| ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ | మహ్మద్ సాద్ అలీ |
| ఫార్మసీ | న్యాలం మైత్రి |

# ఈవెనింగ్ బీటెక్ నాలుగేండ్లు

**మూడేండ్ల నుంచి నాలుగేండ్లకు పెంచే యోచన**

**జేఎన్టీయూ, ఓయూ పరిధిలో**

**11 కాలేజీల్లో 500 సీట్లు**

**వారం రోజుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్**

**తొలిసారిగా కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్**

హైదరాబాద్, జూన్ 5 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులు/వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం నిర్వహిస్తున్న ఈవెనింగ్ బీటెక్ కోర్సు వ్యవధిని పొడిగించాలని అధికారులు భావిస్తున్నారు. మూడేండ్ల వ్యవధి గల ఈ కోర్సులను నాలుగేండ్లకు పెంచాలన్న ఆలోచనలో ఉన్నారు. పాలిటెక్నిక్(డిప్లొమా) కోర్సులు పూర్తిచేసి, ఉద్యోగాల్లో స్థిరపడ్డ వారు బీటెక్ సెకండియర్‌లో అడ్మిషన్ పొందేందుకు బీటెక్ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోర్సులు నిర్వహిస్తున్నారు. వర్కిం గ్ డేస్‌లో సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు.. వారాంతాల్లో రోజంతా తరగతులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా, జేఎన్టీయూ పరిధిలోని 11 కాలేజీల్లో 500 సీట్లకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అనుమతి ఇచ్చింది. ఇందుకు జేఎన్టీయూ, ఓయూ అంగీకరించినట్టు ఓ సీనియర్ ప్రొఫెసర్ వెల్లడించారు. త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తామని సదరు అధికారి తెలిపారు. ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజీ, అబ్దుల్ కలాం, అనుబోస్, జయప్రకాశ్ నారాయణ, ఎంజీఐటీ, సిద్ధార్థ, సెయింట్ పీటర్స్, వీఎన్నార్ విజ్ఞాన జ్యోతి, ఎంవీఎస్సార్, మెథడిస్ట్, స్టాన్లీ కాలేజీల్లో ఈవెనింగ్ బీటెక్ కోర్సులు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుల్లోని సీట్ల భర్తీకి రాష్ట్రస్థాయిలో కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఇలా కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ ఎగ్జామ్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకి అప్పగించారు. ఈ ఎగ్జామ్ ఈసెట్ తరహాలో ఉంటుంది. 100 ప్రశ్నలకు నిర్వహించే ఎగ్జామ్‌లో 90% ప్రశ్నలు ఆయా సబ్జెక్టుల నుంచి, 10% గణితం నుంచి ఉంటాయి. వారంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని అధికారులు అంటున్నారు.

### ఉద్యోగుల కోరిక మేరకే..

ఈవెనింగ్ కోర్సుల్లో చేరినవారంతా ఉద్యోగులే కావడంతో అటు ఉద్యోగం.. ఇటు కోర్సులు పూర్తిచేయడం కష్టంగా మారింది. దీంతో వ్యవధి పెంపు విషయంలో కదలిక వచ్చింది. సివిల్, సీఎస్ఈ, ఈసీఈ, మెకానికల్, మెటలర్జీ కోర్సులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి సెమిస్టర్‌లో నాలుగు సబ్జెక్టులు పూర్తి చేయాల్సి ఉండగా, ప్రోగ్రామ్ వ్యవధి పొడిగింపు తర్వా త ప్రతి సెమిస్టర్‌కూ సబ్జెక్టుల సంఖ్యను మూడింటికి తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నారు. కోర్సుల వ్యవధిని పెంచినా ఫీజుల పెంపు ఉండదని అధికారులు అంటున్నారు.

FRIDAY 5 JUNE 2026 | THE HANS INDIA | HYDERABAD

# TG PGECET 2026 results to be released today

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Post Graduate Engineering Common Entrance Test results will be officially released at 3.30 PM on Friday, Convener TG PGECET 2026 K Venkateswara Rao, Registrar of Jawaharlal Nehru Technological University Hyderabad, announced. The results will be unveiled in the presence of V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education, T Kishen Kumar Reddy, Vice-Chancellor of JNTUH, and senior university officials.

The scores will be available on the official website at pgecet.tgche.ac.in. Password-protected result files will remain accessible for one hour. The comprehensive release includes rank lists, toppers, attendance figures, and consolidated data. TG PGECET is the state entrance examination for admission to postgraduate programmes in engineering, architecture, pharmacy, and technology across Telangana. All details will be fully accessible to candidates online following the formal announcement by the university authorities.

# TG PGECET 2026 RESULTS TO BE RELEASED AT 3.30 PM TODAY

DC CORRESPONDENT
HYDERABAD, JUNE 4

The results of the Telangana Postgraduate Engineering Common Entrance Test (TGPGECET) 2026 will be announced on June 5 at 3.30 pm at Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH), Kukatpally.

According to an official communication issued by the convener, the results will be released by Telangana Council of Higher Education (TGCHE) chairman V. Balakista Reddy in the presence of JNTUH vice chancellor T. Kishen Kumar Reddy and other university officials at the visitors lounge in the administrative building of JNTUH.

The result files will include candidates' marks, ranks and qualification status, along with topper details in each subject, attendance particulars and consolidated examination results.

Officials said a password protected results file will be made available to the media through a web link at 3.15 pm.

The password for accessing the file will be shared at 3.40 pm, after the formal declaration of results.

The entrance examination for admission to postgraduate engineering, technology, architecture and pharmacy programmes offered by institutions across Telangana.

● **OFFICIALS SAID** a password protected results file will be made available to the media through a web link at 3.15 pm. The password for accessing the file will be shared at 3.40 pm, after the formal declaration of results.

నవతెలంగాణ శుక్రవారం 5 జూన్ 2026




# లాసెట్, పీజీ లాసెట్‌లో 72.96 శాతం అర్హత

## మహిళల కంటే పురుషులే ఉత్తీర్ణతలో బెస్ట్

## గతేడాది 34 కాలేజీల్లో 10,691 సీట్లు

## త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల్ జారీ

## ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు లా కాలేజీల్లో మూడూ సంవత్సరాలు, 5 సంవత్సరాల కోర్సు, పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీలాసెట్-2026 పరీక్షల్లో 72.96 శాతం మంది అర్హత సాధించారు. పరీక్షలకు 54,374 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 39,673 మంది ఉత్తీర్ణులయ్యారు. లాసెట్, పీజీ లాసెట్-2026 ఫలితాలను గురువారం హైదరాబాద్ లో ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ విడుదల చేశారు. పరీక్షకు పురుషులు 36,117 హాజరు కాగా వారిలో 26,878 మంది (74.42శాతం), మహిళలు 18,248 మందికి గానూ 12,788 మంది (70.08శాతం) అర్హత సాధించారు. ట్రాన్స్ జెండర్లు 9 మంది పరీక్షలకు హాజరైతే వారిలో ఏడుగురు (77.78శాతం) అర్హత సాధించారు. 3 సంవత్సరాల లాసెట్ లో 29,327 మంది (76.65శాతం) 5 సంవత్సరాల లా కోర్సుల్లో 6,073 మంది (52.72శాతం), ఎల్ఎల్ఎంలో 4,273 మంది (93.03శాతం) అర్హత సాధించారు. గతేడాది 10 ప్రభుత్వ, 24 ప్రయివేటు కాలేజీలో మొత్తం 10,691 సీట్లు ఉన్నాయనీ, ఈ ఏడాది ఒకట్రెండు కాలేజీలు పెరిగే అవకాశముందని బాలకిష్టారెడ్డి తెలిపారు. త్వరలో కౌన్సిలింగ్ షెడ్యూల ను జారీ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్లు ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం, ఎన్ఎస్ మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్, లాసెట్, పీజీలాసెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

### లాసెట్ లో కేజీబీవీ విద్యార్థుల సత్తా

5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించిన తెలంగాణ స్టేట్ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. 27 మంది విద్యార్థులు అర్హత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం కేజీబీవీకి చెందిన బి.గాయత్రి 948 రాష్ట్ర ర్యాంకు సాధించగా, మిగిలిన 26 మంది అర్హత సాధించిన విద్యార్థినులు 5 వేలలోపు రాష్ట్ర ర్యాంకులను కైవసం చేసుకున్నట్టు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు.

మన తెలంగాణ
శుక్రవారం 5, జూన్ 2026

# లాసెట్‌లో 39వేల మంది ఉత్తీర్ణత

- మూడేళ్ల లా కోర్సులో 29,327 మంది, ఐదేళ్ల లా కోర్సులో 6,073 మంది • పిజిఎల్‌సెట్‌లో 4,273 మంది పాస్
- ఫలితాలు విడుదల చేసిన ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి




మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు నిర్వహించిన టిజి లాసెట్‌లో 72.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. లాసెట్, పిజిఎల్‌సెట్‌కు మొత్తం 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది హాజరయ్యారు. అందులో 39,673 మంది(72.96 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మూడేళ్ల లా కోర్సులో 38,261 మందికి గానూ 29,327 మంది(76.65 శాతం) ఉత్తీర్ణత సాధించగా, ఐదేళ్ల లా కోర్సులో 11,520 మందికిగానూ 6,073 మంది(52.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే పిజిఎల్‌సెట్‌లో 4,573 మందికిగానూ 4,273 మంది(93.03 శాతం) ఉత్తీర్ణలయ్యారు. ఈసారి లాసెట్‌కు 18 మంది ట్రాన్స్‌జెండర్లు దరఖాస్తు చేసుకోగా, అందులో తొమ్మిది మంది హాజరయ్యారు. అందులో ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. రాష్ట ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, లాసెట్ కన్వీనర్ బి.విజయలక్ష్మి లతో కలిసి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి లాసెట్, పిజిఎల్‌సెట్ ఫలితాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, లాసెట్ దరఖాస్తులు ఈసారి 10 వేలకుపైగా పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 34 లా కాలేజీలు ఉండగా, అందులో 24 ప్రైవేట్ కాలేజీలు, 10 యూనివర్సిటీ కాలేజీలు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది మొత్తం 9,990 సీట్లు అందుబాటులో ఉండగా, మూడేళ్ల లా కోర్సులో 6,300 సీట్లు, ఐదేళ్ల లా కోర్సులో 2,640 సీట్లు, ఎల్‌ఎల్‌ఎంలో 1,050 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. న్యాయ విద్యలో మొత్తం సీట్లలో 20 శాతం మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఏటా న్యాయ విద్య తరగతులు ఆలస్యమవుతున్నాయని, ఈసారి త్వరగా తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒయు వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ, లాసెట్‌కు ఎంబిబిఎస్, ఇంజనీరింగ్ సహా వివిధ డిగ్రీలు పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. క్రమంగా న్యాయ విద్యకు ప్రాధాన్యత పెరుగుతుందని తెలిపారు.

### టాపర్లు వీరే..

మూడేళ్ల లా కోర్సులో ఎపి విజయనగరంకు చెందిన మీసాల విజయదుర్గ 94.31 మార్కులతో మొదటి ర్యాంకు సాధించారు. కరీంనగర్‌కు చెందిన కొత్తిరెడ్డి సాయి మణిదీప్‌రెడ్డి 93.28 మార్కులతో రెండో ర్యాంకు, ఎపి నంద్యాలకు చెందిన తెలుగు కణిమిల మధు 92.74 మార్కులతో మూడో ర్యాంకు, మియాపూర్‌కు చెం దిన సౌరభ్ 91.74 మార్కులతో నాలుగో ర్యాంకు, జడ్చర్లకు చెందిన చిట్యా ల రాహుల్‌దీప్ 89.17 మార్కులతో ఐదవ ర్యాంకు సాధించారు. అలాగే ఐదేళ్ల లా కోర్సులో మల్కాజిగిరికి చెందిన అల్లూరి సానిత్‌రెడ్డి 85 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించగా, పటాన్‌చెరుకు చెందిన కొలుకూరి వర్షిణిరెడ్డి 80 మార్కులతో రెండో ర్యాంకు, బాలనగర్‌కు చెందిన వీరపు నాగలక్ష్మి 79 మార్కులతో మూడో ర్యాంకు, మహబూబ్‌నగర్‌కు చెందిన ఆర్యని గోరి 79 మార్కులతో నాలుగో ర్యాంకు, శేర్‌లింగంపల్లికి చెందిన సులామ్ నీరజ్ యాదవ్ 79 మార్కులతో ఐదవ ర్యాంకు పొందారు. అదేవిధంగా పిజిఎల్‌సెట్‌లో సరూర్‌నగర్‌కు చెందిన షెగూరి నిశిత 84 మార్కులతో మొదటి ర్యాంకు సాధించగా, హబ్సిగూడకు చెందిన రామిడి నవీన్‌కుమార్ 84 మార్కులో రెండో ర్యాంకు, డిడి కాలనీకి చెందిన యెడ్లపల్లి యజ్ఞ్యశ్రీ 83 మార్కులతో మూడో ర్యాంకు, గోదావరిఖనికి చెందిన అడప మౌనిక 83 మార్కులతో నాలుగో ర్యాంకు, సూర్యాపేటకు చెందిన అంకతి గాయత్రి 82 మార్కులతో ఐదవ ర్యాంకు సాధించారు.

# నేడు పిజిఇసెట్ ఫలితాలు

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎం. టెక్, ఎం.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పిజి ఇంజనీరింగ్ సెట్(టిజి పిజిఇసెట్) ఫలితాలు శుక్రవారం(జూన్ 5) విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 3.30 గంటలకు జెఎన్‌టియుహెచ్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి పిజిఇసెట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుహెచ్ వైస్ ఛాన్సలర్ టి. కిషెన్‌కుమార్‌రెడ్డి, రెక్టర్ విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని అన్నారు. మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 26,077 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 23,637 మంది

దిశ | శుక్రవారం, జూన్ 05, 2026

# 72.96 శాతం క్వాలిఫై..

- టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ ఫలితాలు విడుదల




**దిశ, తెలంగాణ బ్యూరో:**
టీజీ లాసెట్, టీజీ పీజీఎల్ సెట్ ఫలితాల్లో 72.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షల ఫలితాలను హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో విడుదల చేశారు. మూడు, ఐదేళ్ల లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టీజీ లాసెట్), పీజీ లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పీజీఎల్ సెట్) పరీక్షలను ఈ ఏడాది ఉస్మానియా యూనివర్సిటీ మే 18న నిర్వహించింది. ఈ పరీక్షలకు మొత్తం 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది హాజరయ్యారు. ఇందులో 39,673(72.96 శాతం) మంది క్వాలిఫై అయ్యారు. లాసెట్ మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులో ఏపీకి చెందిన మీసల విజయదుర్గ 94.31 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించింది. కరీంనగర్‌కు చెందిన కొత్తిరెడ్డి సాయి మణిదీప్ రెడ్డి 93.28 మార్కులతో సెకండ్ ర్యాంకు సాధించారు. పీజీఎల్ సెట్ ఎల్ఎల్ఎం రెండేళ్ల కోర్సులో రంగారెడ్డి జిల్లాకు చెందిన శేగూరి నిషిత 84 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించింది. హైదరాబాద్‌కు చెందిన రమిడి నవీన్ కుమార్ 84 మార్కులతో సెకండ్ ర్యాంకు సాధించారు. సాంప్రదాయ కోర్సులతో పాటు ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులూ ఈసారి భారీ సంఖ్యలో లాసెట్ వైపు మొగ్గు చూపడం విశేషం.

## లాసెట్‌లో కేజీబీవీ విద్యార్థినుల సత్తా..

టీజీ లాసెట్ ఫలితాల్లో కస్తూర్బా రాష్ట్రంలోని కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ లాకోర్సు అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేజీబీవీలకు చెందిన మొత్తం 27 మంది క్వాలిఫై అయ్యారు. వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారకగూడెం కేజీబీవీకి చెందిన విద్యార్థిని బి.గాయత్రి రాష్ట్రస్థాయిలో 948వ ర్యాంకు సాధించింది. క్వాలిఫై అయిన మిగతా 26 మంది విద్యార్థినులు కూడా 5వేల లోపు, సమీప ర్యాంకులు సాధించారు. విద్యార్థినుల అద్భుత ప్రతిభపై సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ నవీన్ నికోలస్ హర్షం వ్యక్తం చేశారు.

# నేడు పీజీఈసెట్ రిజల్ట్స్

- మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల

**దిశ, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణ పీజీఈసెట్ ఫలితాలు ఇవాళ మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొ. టి.కిషన్ కుమార్‌రెడ్డి, ఇతర వర్సిటీ అధికారులు సంయుక్తంగా ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు. అభ్యర్థులు తమ ఫలితాలను https://pgecet.tgche.ac.in వెబ్‌సైట్ ద్వారా చూసుకోవచ్చని టీజీ పీజీఈసెట్-2026 కన్వీనర్ డా. కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఈ పరీక్షలు మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగాయి.

ఈనాడు

శుక్రవారం జూన్ 5, 2026

# ఫలితాల విడుదలలో జేఎన్‌టీయూహెచ్ రికార్డు

- పరీక్షలు ముగిసిన నాలుగో రోజే పీజీఈసెట్ ర్యాంకులు
- నేడు సాయంత్రం 4 గంటలకు విడుదల

ఈనాడు, హైదరాబాద్: ప్రవేశ పరీక్షల ఫలితాలను అత్యంత వేగంగా విడుదల చేస్తూ జేఎన్‌టీయూహెచ్ రికార్డులు సృష్టిస్తోంది. ఎప్‌సెట్ పరీక్షలు గత నెల 11వ తేదీకి పూర్తికాగా...17వ తేదీ ఉదయమే ర్యాంకులు వెల్లడించి రికార్డు సృష్టించారు. కాగా ఈ నెల 1వ తేదీన పీజీఈసెట్ పరీక్షలు ముగిశాయి.. 5వ తేదీన వాటి ఫలితాలు విడుదల కానున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే ఫలితాలు వెలువరిస్తుండటం విశేషం. దీనిపై ప్రవేశ పరీక్షల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న వర్సిటీ రెక్టార్, ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తప్పులు లేని ప్రశ్నలు రూపొందించుకుంటూ.. వాటికి ప్రాథమిక కీ, అభ్యంతరాల గడువు తదితర వాటిని పరిగణనలోకి తీసుకొని ముందుగానే ప్రణాళిక ప్రకారం సమష్టి కృషి చేస్తున్నామని చెప్పారు. జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్, పీజీఈసెట్ కన్వీనర్ ఆచార్య కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..ప్రశ్నల్లో తప్పులు లేకుంటే...ప్రాథమిక కీపై అభ్యంతరాలు రావని అందువల్ల మరుసటి రోజే ఫలితాలిచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.

### పీజీఈసెట్ ఫలితాలు తెలుసుకోవాలంటే...

జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి తదితరులు హాజరై పీజీఈసెట్ ఫలితాలను విడుదల చేస్తారని కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఫలితాలు www.pgecet.tgche.ac.in వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

# లాసెట్‌లో 39,673 మంది పాస్

- అర్హత సాధించిన వారిలో 7,252 మంది బీటెక్ గ్రాడ్యుయేట్లు

ఈనాడు, హైదరాబాద్: లాసెట్ ప్రవేశ పరీక్షల్లో దాదాపు 73% మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రికార్డు స్థాయిలో ఈ సారి 66,864 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 54,374 మంది పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించి కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్, సెట్ కన్వీనర్ విజయలక్ష్మి తదితరులు గురువారం ఫలితాలు విడుదల చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ... "అభ్యర్థులు ఆయా కోర్సుల్లో చేరాక తప్పనిసరిగా కనీసం 75% హాజరు ఉండాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. లా కళాశాలల్లోనూ ముఖగుర్తింపు హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం" అని తెలిపారు. వీసీ కుమార్ మాట్లాడుతూ... 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది, ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించారని తెలిపారు. విజయలక్ష్మి మాట్లాడుతూ... "ఐదేళ్ల ఎల్ఎల్‌బీతోపాటు ఎల్ఎల్ఎంకు సంబంధించి తొలి 10 ర్యాంకర్లలో ఆరుగురు చొప్పున అమ్మాయిలు ఉన్నారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీలో విజయదుర్గ ప్రథమ ర్యాంకు సాధించగా.. మిగతా తొమ్మిది మంది అబ్బాయిలే. అర్హుల్లో 7,252 మంది బీటెక్ పూర్తి చేసినవారు ఉన్నారు" అని వివరించారు. కార్యక్రమంలో విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఓయూ లా డీన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. వివరాలు www.eenadu.net లో




ఫలితాల సీడీ పాస్‌వర్డ్ విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కుమార్. చిత్రంలో విజయలక్ష్మి, వెంకటేశ్, పురుషోత్తం, మహమూద్

### లాసెట్ గణాంకాలు

| కోర్సు | పరీక్ష రాసింది | ఉత్తీర్ణులు | శాతం | సీట్లు |
|---|---|---|---|---|
| ఎల్ఎల్‌బీ మూడేళ్లు | 38,261 | 29,327 | 76.65 | 6,300 |
| ఎల్ఎల్‌బీ ఐదేళ్లు | 11,520 | 6,073 | 52.72 | 2,640 |
| ఎల్ఎల్ఎం | 4,593 | 4,273 | 93.03 | 1,050 |

(✦ గమనిక: కన్వీనర్, బి కేటగిరీ కలిపి మొత్తం సీట్లు)

### మూడేళ్ల ఎల్ఎల్‌బీలో ప్రవేశానికి పరీక్షలు రాసిన వారి విద్యార్హతలు

| విద్యార్హత | పరీక్ష రాసింది | అర్హులు |
|---|---|---|
| బీటెక్ | 8,746 | 7,252 |
| బీబీఏ | 1,078 | 713 |
| బీఫార్మసీ | 626 | 500 |
| బీసీఏ | 290 | 211 |
| ఎంబీబీఎస్ | 101 | 93 |
| బీడీఎస్ | 62 | 56 |
| ఫార్మా డి | 60 | 44 |
| బీపీటీ | 42 | 33 |

# ఆన్ స్క్రీన్ మూల్యాంకనానికి ముఖ గుర్తింపు!

- ఎస్‌బీటెట్, ఓయూ యోచన
- ఒకరికి బదులు మరొకరు దిద్దకుండా చర్యలు

ఈనాడు, హైదరాబాద్: సీబీఎస్ఈ పరీక్షలకు ఆన్ స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలో గందరగోళం ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్రంలో ఇప్పటికే దాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ మండలి (ఎస్‌బీటెట్), ఉస్మానియా విశ్వవిద్యాలయాలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా ఓయూలో కంప్యూటర్లపై ఒకరికి బదులు మరొకరు జవాబుపత్రాలను దిద్దుతుంటారన్న ఆరోపణలున్నాయి. దీన్ని నిరోధించేందుకు మూల్యాంకనం చేసే ఆచార్యులు, అధ్యాపకులకు ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలని భావిస్తున్నారు. రాష్ట్రంలో తొలుత పాలిటెక్నిక్ జవాబుపత్రాల మూల్యాంకనానికి ఎస్‌బీటెట్ ఆన్ స్క్రీన్ డిజిటల్ ఎవాల్యుయేషన్ సిస్టమ్ (ఓఎస్‌డీఈఎస్)ను 2017-18లో అమలు చేసింది. ఎస్‌బీటెట్ పరిధిలో ప్రస్తుతం ఏటా 15 లక్షల జవాబుపత్రాలను కంప్యూటర్లపై దిద్దుతున్నారు. అధ్యాపకులు కళాశాలల్లోనే మూల్యాంకనం చేస్తారని, ఇళ్ల వద్ద చేయరని ఎస్‌బీటెట్ కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. అయినా ఆరోపణలు రాకుండా ముందస్తు చర్యగా.. నిర్దేశిత అధ్యాపకులే జవాబుపత్రాన్ని దిద్దేలా ఎఫ్ఆర్ఎస్‌ను అనుసంధానం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. పేపర్ కేటాయించిన అధ్యాపకుడు కంప్యూటర్ ముందు ఉంటేనే అది పనిచేస్తుందని, మరొకరు వస్తే ఆగిపోతుందని తెలిపారు. దీనిపై సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌తో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొందరు అధ్యాపకులు తమ శిష్యులు, కుటుంబ సభ్యులతో మూల్యాంకనం చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఓయూ వీసీ కుమార్‌ను ప్రశ్నించగా.. ఒకరికి బదులు మరొకరు పేపర్లు దిద్దకుండా అడ్డుకునేందుకు కంప్యూటర్ ద్వారా ముఖాన్ని గుర్తించే విధానాన్ని పరిశీలిస్తున్నామని, అందుకు త్వరలో నిపుణుల కమిటీని నియమిస్తామని చెప్పారు.

ఈనాడు
శుక్రవారం జూన్ 5, 2026

# దరఖాస్తు ఆమోదించిన నెలరోజుల్లో బోధన ఫీజుల చెల్లింపు

- బ్యాంకు ఖాతాలో జమయ్యాక.. వారంలో కళాశాలకు ఫీజు కట్టాలి
- లేదంటే విద్యార్థి నుంచి ఆ ఫీజు రికవరీ
- నేడో, రేపో ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకారవేతనాల చెల్లింపుల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2026-27) నుంచి విద్యార్థి దరఖాస్తు కళాశాల నుంచి సంక్షేమశాఖకు చేరిన నెలరోజుల్లో విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లో బోధన ఫీజులు, ఉపకారవేతనాలు వేయనుంది. విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో బోధన ఫీజులు జమ చేసిన వారం రోజుల్లో ఆ ఫీజును కళాశాలకు చెల్లించాలన్న షరతు పెట్టింది. లేదంటే ప్రభుత్వమే విద్యార్థి నుంచి ఆ మొత్తం ఫీజును రికవరీ చేసేలా నిబంధనలు చేర్చింది. తద్వారా విద్యార్థులకు, కళాశాలల యాజమాన్యాలకు మేలు చేకూర్చవచ్చని భావిస్తోంది. పదోతరగతి, ఆధార్‌లో పేరు ఒకేలా ఉండాలి. ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతాల్లో మాత్రమే నగదు జమ చేస్తారు. గతంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన బిల్లులు మరుసటి ఆర్థిక సంవత్సరంలో చెల్లించేవారు. ఇక 2026-27 నుంచి ఫీజులు విద్యా సంవత్సరం ముగిసేలోగా చెల్లించనుంది. దీనికోసం ప్రతి నెలా రూ.200 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేయనుంది. విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించేందుకు ఇటీవల జారీ చేసిన జీవో నం.7కు అనుబంధంగా నేడో రేపో కొత్త జీవోను జారీ చేయనుంది. ఉపకారవేతనాల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమశాఖ... అన్నిసంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై విధివిధానాలు రూపొందించింది. ఈ దస్త్రానికి ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆమోదం తెలిపారు. డిప్యూటీ సీఎం, సీఎం ఆమోదం తరువాత ఉత్తర్వులు వెలువడనున్నాయి. ముందుగా దరఖాస్తు చేసిన విద్యార్థులకే నిధుల విడుదలలో ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పించేలా నిబంధనలు పొందుపరిచింది. రాష్ట్రంలో ప్రవేశాలు జూన్ నుంచి డిసెంబరు వరకు జరుగుతున్నాయి. కేంద్ర సెట్‌లతో ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యమవుతున్నాయి. దీంతో దరఖాస్తు ప్రక్రియలోనూ జాప్యం జరుగుతోంది.

## ప్రవేశాలను నాలుగు కేటగిరీలుగా చేసి...

విద్యార్థి దరఖాస్తు చేయగానే ప్రభుత్వం నిధులు ఇవ్వదు. ఆ దరఖాస్తుకు సంబంధించి ఆధార్ ధ్రువీకరణ, కళాశాలల డిజిటల్ సిగ్నేచర్ పూర్తయి.. ఆన్‌లైన్లో సంబంధిత జిల్లా సంక్షేమాధికారికి వెళ్లాలి. సంక్షేమాధికారి వాటిని పరిశీలించి ఆమోదించిన తరువాత నెలరోజుల్లో విద్యార్థికి సంబంధించిన బోధన ఫీజులు, ఉపకారవేతనాలు విడుదలవుతాయి. కేంద్ర ఉపకారవేతనాల నిబంధనల ప్రకారం కొత్తగా ప్రవేశాలను నాలుగు కేటగిరీలుగా చేసి ఉపకారవేతనాలు ఇస్తుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పూర్తయిన ప్రవేశాలకు... మరుసటి త్రైమాసికం అంటే జులై నుంచి సెప్టెంబరు వరకు దరఖాస్తులు స్వీకరించి ఆమోదిస్తుంది. రెండో త్రైమాసికంలో పూర్తయిన వాటికి మూడు.. మూడులో పూర్తయిన వారికి నాలుగో త్రైమాసికంలో ఫీజులు మంజూరు చేస్తుంది. ఏదేని ప్రవేశాలు జనవరి నుంచి మార్చి వరకు కొనసాగితే వారికి ఆ ఏడాదిలోగా మంజూరు చేసే విషయాన్ని పరిశీలించేలా నిబంధనలు చేర్చినట్లు తెలిసింది. సెట్ వివరాలు సకాలంలో అప్‌డేట్ కాకపోవడంతో ప్రవేశాలు పూర్తయినా దరఖాస్తు చేయలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ అడ్డంకులు అధిగమించేందుకు వీలుగా విద్యాశాఖ సమాచారాన్ని ఈ-పాస్‌తో అనుసంధానం చేయనుంది. తద్వారా విద్యార్థుల సమగ్ర సమాచారం సంక్షేమ శాఖలకు అందుబాటులో ఉండటంతో దరఖాస్తులు వేగంగా పరిష్కరించేలా పోర్టల్‌లో మార్పులు చేయనుంది. విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు కనీసం 70% ఉండాలన్న నిబంధనను తప్పనిసరి చేసింది.

# లాసెట్‌లో దేవ్‌జీకి 349వ ర్యాంకు

కోరుట్ల, న్యూస్‌టుడే: మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి(దేవ్‌జీ) ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలో 349వ ర్యాంకు సాధించారు. గురువారం లాసెట్ ఫలితాలు విడుదల కాగా.. దేవ్‌జీ 57 మార్కులు సాధించి ఈ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన లొంగిపోయిన విషయం తెలిసిందే. 1980-82లో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్(ఎంపీసీ) చదివారు. ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో.. ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొంది మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్య చదవాలనే కోరికతో ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించారు.



దేవ్‌జీ

హైదరాబాద్, శుక్రవారం 5 జూన్ 2026

నమస్తే తెలంగాణ

# లాసెట్‌లో పురుషుల సత్తా

- పురుషులు 74.42శాతం, మహిళలు 70.08% అర్హత
- మూడేండ్ల కోర్సులో విజయదుర్గ, ఐదేండ్ల కోర్సులో ఏ సనిత్‌రెడ్డి, ఎల్ఎల్ఎంలో నిశిత టాపర్స్

హైదరాబాద్, జూన్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో న్యాయవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2026లో పురుష అభ్యర్థులు సత్తాచాటారు. 74.42% మంది అర్హత సాధించారు. మహిళలు 70.08% మంది క్వాలిఫై అయ్యారు. మూడేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులో ఏపీలోని విజయనగరం జిల్లా ఆత్మారాముని అగ్రహారం గ్రామానికి చెందిన మీసాల విజయదుర్గ 150 మార్కులకు 94.31 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ఐదేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరకు చెందిన ఏ సనిత్‌రెడ్డి, ఎల్‌ఎల్‌ఎంలో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన శేగూరి నిశిత ప్రథమస్థానం సాధించారు. మూడేండ్ల కోర్సులో టాపర్ మినహా తొలి పదిస్థానాల్లో 9 మంది పురుషులు నిలువడం గమనార్హం. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ జీ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ గురువారం ఫలితాలు విడుదల చేశారు. మూడేండ్ల, ఐదేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సులతోపాటు పీజీస్థాయి ఎల్‌ఎల్‌ఎం కోసం ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మే 18న పరీక్ష నిర్వహించారు. న్యాయ విద్య కోర్సులకు 66,864 మంది రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 54,374 మంది పరీక్ష రాయగా 39,673 మంది(72.96%) అర్హత సాధించారు. మూడేండ్ల కోర్సులకు 47,573 మంది దరఖాస్తు చేసుకోగా, 38,261 మంది పరీక్షలు రాశారు. వీరిలో 29,327 (76.65%)మంది అర్హత సాధించారు. ఐదేండ్ల లా కోర్సులకు 14,077 మంది దరఖాస్తు చేసుకోగా, 11,520 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 6,073 (52.72%) మంది క్వాలిఫై అయ్యారు. అలాగే పీజీస్థాయి ఎల్‌ఎల్‌ఎం కోర్సులకు 5,214 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారు. 4,593 మంది పరీక్ష రాశారు. 4,273 మంది (93.03%) అర్హత సాధించారు.




లాసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్

# లాసెట్‌లో మెరిసిన దేవ్‌జీ

- ఆరు పదుల వయస్సులో గన్ను వదిలి పెన్ను పట్టిన మావోయిస్ట్ మాజీ నేత
- గత నెల 18న లాసెట్‌కు హాజరు
- రాష్ట్ర స్థాయిలో 349వ ర్యాంకు



కోరుట్ల, జూన్ 4: సుదీర్ఘకాలంపాటు గన్ను పట్టి పోరాటాలు చేసిన మావోయిస్టు పార్టీ మాజీ అగ్రనేత, కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ లాసెట్‌లో మెరిశారు. విప్లవోద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి అడుగుపెట్టిన ఆయన, కృషి, పట్టుదల ఉంటే ప్రతిభకు వయస్సు అడ్డంకి కాదని నిరూపించారు. ఆరు పదుల వయసులో గత నెల 18న ఐదేండ్ల న్యాయవిద్యను అభ్యసించడానికి ప్రవేశ పరీక్ష రాశారు. గురువారం విడుదలైన ఫలితాల్లో 349వ ర్యాంకు సాధించి ఔరా అనిపించారు. ఇటీవలే మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జన జీవనంలోకి అడుగిడిన ఆయన, అసంపూర్తిగా మిగిలిపోయిన తన విద్యను పూర్తిచేయాలని సంకల్పించారు. ఆ క్రమంలోనే 43 ఏండ్ల క్రితం ఇంటర్మీడియట్‌లో మిగిలిన తెలుగు పేపర్‌ను, ఇంటర్ బోర్డు అనుమతితో గత నెల 13న కోరుట్లలోని ఓ ప్రైవేట్ కళాశాలలో రాశారు. లా చదివి పేదలకు న్యాయ సహాయం అందిస్తానని అప్పుడే మీడియాకు వెల్లడించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుదలైన లాసెట్ ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించారు.

ఆంధ్రజ్యోతి | హైదరాబాద్ ● శుక్రవారం 5 జూన్ 2026

# టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు విడుదల

కోరుట్ల/ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని న్యాయకళాశాలల్లో మూడు, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ రెగ్యులర్ కోర్సులతో పాటు రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్-2026 ఫలితాలను గురువారం విడుదలయ్యాయి. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్, టీజీ లాసెట్ కన్వీనర్, టీజీసీహెచ్ఈ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్షలకు మొత్తం 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది హాజరయ్యారు. వీరిలో 39,673 మంది అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 72.96గా నమోదైంది. ర్యాంక్ కార్డులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## మావోయిస్టు మాజీ అగ్రనేత దేవ్‌జీకి 349వ ర్యాంక్

మావోయిస్టు మాజీ అగ్రనేత దేవ్‌జీ లాసెట్ ఫలితాల్లో 349వ ర్యాంక్ సాధించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ఇటీవలే ఆయన పోలీసులకు లొంగిపోయారు. న్యాయవాది కావాలనే తన లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు.. 60ఏళ్ల వయస్సులో లాసెట్ రాసి ఉత్తమ ఫలితాన్ని సాధించారు. గత నెలలో ఆయన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష కూడా రాసయ్యారు.

# కొత్త కోర్సుల్లేవా దోస్త్?



- మండలి, సాంకేతిక విద్య అధికారుల పంచాయితీ
- డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులపై వర్సిటీల నుంచి అందని బీవోఎస్ అనుమతులు
- ఇంజనీరింగ్‌కు దీటుగా కోర్సుల రూపకల్పనపై వివాదం
- 'దోస్త్' గడువు సమీపిస్తుండటంతో విద్యార్థుల్లో అయోమయం

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన కొత్త కోర్సులు ఈ ఏడాది అందుబాటులోకి వచ్చే అవకాశం కన్పించడం లేదు. మండలి, సాంకేతిక విద్య అధికారుల మధ్య వివాదమే దీనికి ప్రధాన కారణం. ఇంజనీరింగ్ విద్యకు సమాంతరంగా మండలి రూపొందించిన కోర్సులను సాంకేతిక విద్య కమిషనరేట్ ఆపివేసింది. డిగ్రీ ద్వారా ఈ కోర్సులు చేయడం వల్ల అతి తక్కువ ఖర్చుతోనే అత్యధిక వేతనంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొందే వీలుంది. అంతర్జాతీయంగా బహుళ జాతి కంపెనీల్లోనూ పేద విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా రూపొందించారు. ఈ కోర్సులపై ఏడాదిగా ఉన్నత విద్యా మండలి విస్తృత ప్రచారం చేపట్టింది. రూ. లక్షలు వెచ్చించి ఇంజనీరింగ్‌లో యాజమాన్య కోటా సీటు పొందేకన్నా ఎమర్జింగ్ కోర్సులున్న డిగ్రీ విద్యను ఎంచుకోవాలని విద్యార్థులు సైతం ఆశపడ్డారు. వీటివల్ల బహుళజాతి సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు వస్తాయని భావించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నత విద్యా మండలి ద్వారా కోర్సుల వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆసక్తి చూపడంతో అన్ని విశ్వవిద్యాలయాల వీసీలతో మండలి చైర్మన్ సమావేశం ఏర్పాటు చేసి కోర్సుల నిర్వహణకు ఒప్పించారు.

### బీవోఎస్ అనుమతులు ఆపిందెవరు?

కొత్త కోర్సులు, సిలబస్‌ను రూపొందించేప్పుడు ప్రతీ యూనివర్సిటీ పరిధిలోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇందులో విశ్వవిద్యాలయం అధికారులతో పాటు బయట నుంచి పారిశ్రామిక నిపుణులు, వ్యాపారవేత్తలూ ఉంటారు. పరిశ్రమలకు అవసరమైన రీతిలో సిలబస్, కోర్సుల రూపకల్పనపై ఈ బోర్డు చర్చిస్తుంది. కోర్సులపై ఏడాదిగా కసరత్తు జరుగుతున్నా, యూనివర్సిటీలు మాత్రం బీవోఎస్ సమావేశాలు నిర్వహించలేదు. ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి కారణంగానే తాము ముందుకు వెళ్ళడం లేదని పలు వర్సిటీల వీసీలు తెలిపారు. ఈ విషయమై ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరంను వివరణ కోరగా బీవోఎస్‌లోని సభ్యులు వివిధ కారణాల వల్ల అందుబాటులో లేరని, అందుకే సమావేశం నిర్వహించలేదని తెలిపారు. ఇది సహేతుక కారణమే కాదని, సాంకేతిక విద్య అధికారుల ఒత్తిడే దీని వెనుక పని చేసిందని మండలి వర్గాలు అంటున్నాయి. అయితే కొన్ని వర్సిటీల నుంచి బీవోఎస్ అనుమతులు వచ్చాయని, వీటిని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపామని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. డిగ్రీ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే దోస్త్ రెండో ఫేజ్ ఇప్పటికే పూర్తయింది. మూడో విడత నడుస్తోంది. ఇది కూడా ఈ నెల 16తో ముగుస్తుంది. అయినా కొత్త కోర్సులపై పంచాయితీ ఇప్పటికీ తెగకపోవడం, ఆన్‌లైన్‌లోకి ఇవి రాకపోవడంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నారు.

### ఇంజనీరింగ్‌కు దీటుగా..

డేటాసైన్స్, ఏఐఎంఎల్, డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ (ఆనర్స్) వంటి కోర్సులను డిగ్రీలో ప్రతిపాదించారు. వీటి బోధన ప్రణాళిక మొత్తం ఇంజనీరింగ్ విద్యతో సమానంగా రూపొందించారు. శరవేగంగా దూసుకొస్తున్న ఇ–కామర్స్ కోసం ఫైనాన్స్ టెక్నాలజీతో పాటు, డిజిటల్ మార్కెటింగ్ వంటి కోర్సులను సైతం ప్రతిపాదించారు. ఈ మేరకు ఏడాదిగా కసరత్తు చేసిన ఈ కోర్సులను ఆపలేమని కౌన్సిల్ చెప్పడంతో సాంకేతిక విద్య ఉన్నతాధికారి బీవోఎస్ నివేదికలు ఇవ్వొద్దని వీసీలపై ఒత్తిడి చేసినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ప్రైవేటు కాలేజీల నుంచి భారీగా ముడుపులు అందాయనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.

### అసలు కారణం ఏమిటి?

ఇంజనీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి. యాజమాన్య కోటా సీట్లు రూ. 10 నుంచి రూ. 20 లక్షల వరకూ పలుకుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సంప్రదాయ డిగ్రీ కోర్సుల వల్ల ఉపాధి అవకాశాలు అంతగా ఉండటం లేదు. తాజాగా మండలి ప్రతిపాదించిన కొత్త కోర్సులు ఇంజనీరింగ్ విద్యకు దీటుగా, మెరుగ్గా ఉండే వీలుంది. అందువల్ల విద్యార్థులు డిగ్రీ కోర్సులకు వెళ్తే ఇంజనీరింగ్ బీ కేటగిరీ సీట్లు నిండటం కష్టం. దీంతో యాజమాన్యాలు లాబీయింగ్ చేసి కోర్సులు ఆపాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతో సాంకేతిక విద్య అధికారులు సంప్రదింపులు జరపడం, కౌన్సిల్‌పై కోర్సులు ఆపమని ఒత్తిడి చేయడం వివాదానికి కారణమైంది.

# లాసెట్‌లో 72.96 శాతం పాస్

- మూడేళ్ల లాసెట్‌లో ఏపీ విద్యార్థినికి మొదటి ర్యాంక్
- ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్



విజయ దుర్గ



సనిత్ రెడ్డి



షేగూరి నిషిత

సాక్షి, హైదరాబాద్: న్యాయ విద్యకు సంబంధించి వివిధ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 72.96 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. మూడు, ఐదేళ్లలా కోర్సులు, పీజీలా కోర్సుకు సంబంధించిన ప్రవేశ పరీక్షను మే 18న ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సెట్ ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్ మొలుగరం, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మూడు విభాగాలకు కలిపి 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది పరీక్ష రాశారు. వీరిలో 39,673 మంది అర్హత సాధించారు. మూడేళ్ల లాసెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మీసాల విజయ దుర్గ టాపర్‌గా నిలిచారు. ఐదేళ్ల లాసెట్‌లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన అల్లూరి సనిత్ రెడ్డి, మాస్టర్ ఆఫ్ లాసెట్‌లో సరూర్‌నగర్‌కు చెందిన షేగూరి నిషిత మొదటి స్థానంలో నిలిచారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి లాసెట్ రిజల్ట్ స్వల్పంగా పెరిగింది. 2024లో 72.66 శాతం, 2025లో 66.46 శాతం మంది విద్యార్థులు అర్హత సాధిస్తే, ఈ సంవత్సరం 72.96 శాతం ఉత్తీర్ణులయ్యారు.

## లాసెట్‌లో దేవ్‌జీకి 349వ ర్యాంకు



కోరుట్ల: ప్రజాస్వామ్యబద్ధంగా బడుగువర్గాల కోసం పోరాడుతానని లొంగుబాటు అనంతరం చెప్పిన మావోయిస్టు పార్టీ మాజీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ఆ దిశలో అడుగులు మొదలెట్టారు. గురువారం విడుదలైన ఉస్మానియా లాసెట్ (ఐదేళ్ల కోర్సు)లో 57 మార్కులు సాధించి 349 ర్యాంకు పొందాడు. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువులో మేటిగా ఉన్న తిరుపతి ఆ సమయంలో ఇంటర్ సెకండియర్ తెలుగు పరీక్షకు హాజరు కాలేదు. లొంగిపోయిన అనంతరం 15 రోజుల క్రితం ఇంటర్ అడ్వాన్స్ పరీక్షకు హాజరయ్యాడు. ఇంటర్ పరీక్షలో సైతం తనకు 75 వరకు మార్కులు వస్తాయని తిరుపతి ధీమా వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇప్పుడు లాసెట్ ఫలితాల్లోనూ దేవ్‌జీ మంచి ర్యాంకు సాధించడం గమనార్హం.

నవతెలంగాణ
గురువారం 04 జూన్ 2026

# కన్సల్టెన్సీల కనుసన్నల్లో 'ఇంజినీరింగ్' దందా!

## కాలేజీలో సీటు రూ.45 లక్షలు! ఇందులో డొనేషన్ రూ.25.80 లక్షలు

### సీఎస్ఈ కోర్సుకు భారీ డిమాండ్

### ఉన్నత విద్య పేరుతో

### ప్రయివేటు కాలేజీల అక్రమ వ్యాపారం

### కనిపించని టీఏఎఫ్ఆర్సీ నిబంధనలు

### పట్టించుకోని ప్రభుత్వం

### ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థి తండ్రి : సార్ ఇంజినీరింగ్ సీటు కావాలి
కన్సల్టెన్సీ : సీట్లు ఉన్నాయి. ఏ కోర్సులో కావాలి
తండ్రి : సీఎస్ఈ కోర్సులో సీటు కావాలి
కన్సల్టెన్సీ : ఏ కాలేజీలో సీటు కావాలి
తండ్రి : సీబీఐటీలో సీటు కావాలి
కన్సల్టెన్సీ : ఇంటర్‌లో ఎన్ని మార్కులు వచ్చాయి
తండ్రి : 890 మార్కులు వచ్చాయి
కన్సల్టెన్సీ : జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించారా
తండ్రి : లేదు

కన్సల్టెన్సీ : సీబీఐటీలో సీఎస్ఈ సీటు కావాలంటే ఎన్ఆర్ఐ కోటా కింద రూ.45 లక్షలు అవుతుంది

తండ్రి : ఫీజును చెక్కు రూపంలో, ఆన్‌లైన్‌లో కట్టవచ్చా?

కన్సల్టెన్సీ : అలా ఉండదు. డొనేషన్ రూ.25.80 లక్షలు క్యాష్ రూపంలో వెంటనే ఇవ్వాలి. మిగిలిన కాలేజీ ఫీజు రూ.19.20 లక్షలు (ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా కింద ఏడాదికి రూ.ఐదు వేల డాలర్లు కట్టాలి. ప్రస్తుతం డాలర్‌కు రూ.96 ఉన్నందున రూ.19.20 లక్షలు అవుతుంది) నాలుగేండ్లలో చెల్లించాలి. అది కూడా టర్మ్ ఫీజు లేదా ఏడాదికి ఒకేసారి కట్టాలి.

తండ్రి : ఫీజు తగ్గుతుందా?

కన్సల్టెన్సీ : ఎంజీఐటీలో అయితే రూ.25 లక్షలకే సీఎస్ఈలో సీటు వస్తుంది.

తండ్రి : సీబీఐటీలోనే సీటు కావాలి

కన్సల్టెన్సీ : రూ.ఐదు లక్షలు తగ్గే అవకాశం ఉంది. తండ్రి : రిసిప్ట్ ఇస్తారా

కన్సల్టెన్సీ : డొనేషన్‌కు రిసిప్ట్ ఉండదు. కాలేజీలో కట్టే ఫీజుకు మాత్రమే రిసిప్ట్ ఉంటుంది.

ఇది ఓ కన్సల్టెన్సీ ప్రతినిధితో విద్యార్థి తండ్రి మాట్లాడిన మాటలు. ఇదీ ఏదోఒక ఇంజినీరింగ్ కాలేజీలోని పరిస్థితి కాదు. దాదాపు అన్ని ఇంజినీరింగ్ కాలేజీలన్నింటిలోనూ ఇదే పరిస్థితి. యాజమాన్య కోటాలో ఉన్న ఇంజినీరింగ్ సీట్లకు డొనేషన్ కడితేనే సీట్లు దొరుకుతాయి. లేదంటే సీట్లు లేవు అని యాజమాన్యాలు చెప్తాయి. కొన్ని కాలేజీలు నేరుగా సీట్లకు సంబంధించిన బేరసారాలు నడిపిస్తాయి. కొన్ని కాలేజీలు కన్సల్టెన్సీల ద్వారా సీట్లు భర్తీ చేస్తాయి. పద్ధతి ఏదైనా డొనేషన్ చెల్లించాల్సిందే. ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీల్లో సీఎస్ఈ సీటుకు రూ.ఐదు లక్షల నుంచి రూ.25 లక్షల వరకు డొనేషన్ కట్టాల్సిన పరిస్థితి ఉన్నది.

సీఎస్ఈ కోర్సుకు భారీ డిమాండ్ ఉంది. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉన్న ఆ బలహీనతను ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు క్యాష్ చేసుకుంటున్నాయి. ఎప్‌సెట్ ఫలితాలు విడుదలైనా ఇంకా ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదు. అయినప్పటికీ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు విద్యావ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ఏటా ఇలా తంతు. దీనిపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వస్తున్నాయి.

తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) నిబంధనలకు కాలేజీలు తిలోదకాలు ఇస్తున్నాయి. బీ కేటగిరీ సీట్లను డొనేషన్లను తీసుకుని అమ్ముకుంటున్నాయి. దీంతో మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నది.



### బీ కేటగిరీ సీట్ల భర్తీ దందా

రాష్ట్రంలో ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 70 శాతం సీట్లు కన్వీనర్ కోటా ద్వారా, 30 శాతం సీట్లు బీ కేటగిరీ (15 శాతం యాజమాన్య కోటా, 15 శాతం ఎన్ఆర్ఐ లేదా ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా) ద్వారా భర్తీ చేయాలి. అయితే బీ కేటగిరీ సీట్లకూ కన్వీనర్ కోటా ఫీజు మాత్రమే వసూలు చేయాలి. కానీ చాలా కాలేజీలు డొనేషన్లు తీసుకుని ఎక్కువ ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఇంటర్మీడియెట్‌లో 50 శాతంపైగా మార్కులు సాధించిన అభ్యర్థులకే బీ కేటగిరీ సీట్లు ఇవ్వాలి. జేఈఈ మెయిన్‌లో ర్యాంకు వచ్చిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంకా సీట్లు మిగిలితే ఎంసెట్ ర్యాంకు ఆధారంగా మెరిట్ అభ్యర్థులకు సీట్లు కేటాయించాలి. ఇంకా మిగిలి ఉంటే ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందిన వారికి మార్కుల ఆధారంగా ఇవ్వాలని నిబంధనలున్నాయి. కానీ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు నిబంధనలను పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారమంతా ఉన్నత విద్యామండలి అధికారులకు తెలిసినా అధికారింగా ఎలాంటి ఫిర్యాదులు అందలేదనే సాకుతో చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. డొనేషన్లు తీసుకుని బీ కేటగిరీ సీట్లను అమ్ముకుంటూ ఫీజుల దందాకు పాల్పడుతున్న ఇంజినీరింగ్ కాలేజీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బీ కేటగిరీ సీట్లను ఆన్‌లైన్ ద్వారా మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోరుతున్నాయి.

### విచారణ జరపాలి

టీఏఎఫ్ఆర్సీ నిబంధనలను ఉల్లంఘించి రూ.లక్షల ఫీజును డొనేషన్ల రూపంలో ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. వీటిపై విచారణ కమిటీ వేసి తగిన చర్యలు తీసుకోవాలి. చాలా కాలేజీలు కొన్నేండ్లుగా అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వట్లేదు. కానీ ప్రభుత్వానికి మాత్రం జీతాలు చెల్లించినట్టుగా, నిబంధనలను పాటించినట్టుగా నివేదికలు వెళ్తున్నాయి. ఈ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపాలి.

సంతోష్‌కుమార్, తెలంగాణ స్కూల్ అండ్ టెక్నికల్ కళాశాలల ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌టీసీఈఏ) అధ్యక్షులు

# టీజీసీపీజీఈటీ అప్లికేషన్స్

- 10వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా చాన్స్



**దిశ, హన్మకొండ టౌన్:** వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీజీ సీపీజీఈటీ–2026 ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. అభ్యర్థులు జూన్ 10వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నిర్ణీత దరఖాస్తు రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఈ నెల 14వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో, 18వ తేదీ వరకు రూ.2,000 అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే queries-tgcpget26 @gmail.com కు ఈ–మెయిల్ పంపవచ్చని, కార్యాలయ సమయాల్లో 0870–2934285 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలను https://cpget.tgche.ac.in/CPGET_Home-Page.aspx వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు.

ఈనాడు
గురువారం జూన్ 4, 2026

# బీబీఏ, బీసీఏ కోర్సులకు ఏఐసీటీఈ అనుమతి తప్పనిసరి

## తేల్చిచెప్పిన అఖిల భారత సాంకేతిక విద్యామండలి

ఈనాడు, హైదరాబాద్: బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్(బీబీఏ), బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(బీసీఏ) కోర్సులకు తమ అనుమతులు తప్పనిసరని అఖిల బారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) తేల్చిచెప్పింది. ఈ అంశంపై ఇటీవల రాష్ట్ర ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యాశాఖ మధ్య వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన... స్పష్టత కోరుతూ ఏఐసీటీఈకి లేఖ రాశారు. స్పందించిన ఏఐసీటీఈ రెగ్యులేషన్ బ్యూరో విభాగాధిపతి, అడ్వైజర్-1 ఆచార్య మోరే రాములు తాజాగా కమిషనర్‌కు సమాధానమిస్తూ మెయిల్ పంపారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలల్లో బీబీఏ, బీసీఏ కోర్సులకు అనుమతి తప్పనిసరని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం నడుస్తున్న, కొత్త కోర్సులకు కూడా అనుమతి ఉండాలని స్పష్టం చేశారు.

గురువారం । 4 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీసీపీజీఈటీకి జూన్ 10 వరకు గడువు

## కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ వెల్లడి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని వివిధ వర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం (2026–2027)లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న టీజీసీపీజీఈటీ–2026కి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ గడువు అపరాధ రుసుము లేకుండా జూన్10వ తేదీ వరకు ఉందని సెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్‌అండ్‌బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ కె.రాజేందర్ బుధవారం తెలిపారు. రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 14 వరకు, రూ.2 వేల అపరాధ రుసుముతో ఈనెల 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటివరకు సీపీజీ ప్రవేశ పరీక్షకు 20,224 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పూర్తి వివరాలు హెచ్‌టీటీపీఎస్//సీపీజీఈటీ.టీజీసీహెచ్ఇ.ఏసీ.ఇన్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు.

గురువారం | హైదరాబాద్
04.06.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

## బీబీఏ, బీసీఏ కాలేజీలకు

# ఏఐసీటీఈ షాక్

- ఇకపై ఆయా కోర్సులకు టెక్నికల్ హోదా
- అనుమతి ఉంటేనే అడ్మిషన్లు తీసుకోవాలని ఆదేశం
- హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు లేఖ
- 400 కాలేజీల్లో కోర్సులు.. ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో నిర్వహిస్తున్న బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సులకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) షాక్ ఇచ్చింది. ఆయా కోర్సులు టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోనే ఉన్నాయని, వాటిని కొనసాగించేందుకు ఏఐసీటీఈ గుర్తింపు తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్‌కు ఏఐసీటీఈ లేఖ రాసింది. రాష్ట్రంలో సుమారు 400 డిగ్రీ కాలేజీల్లో బీబీఏ, బీసీఏ కోర్సులు కొనసాగుతున్నాయి. అయితే వాటికి ఏఐసీటీఈ అనుమతి లేదు. టీజీసీహెచ్ఈ మాత్రం తమకు మూడేండ్ల అనుమతి 2026-27 విద్యాసంవత్సరం వరకూ ఉందని చెప్తూ వచ్చింది. ఈ క్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారులు ఏఐసీటీఈకి లేఖ రాయగా, స్పష్టతనిస్తూ రిప్లై ఇచ్చారు.

**చట్టం ప్రకారం మేనేజ్‌మెంట్ కోర్సులే..**

1987 ఏఐసీటీఈ చట్టం సెక్షన్ 2(జీ) ప్రకారం.. ఇంజినీరింగ్, టెక్నాలజీతో పాటు మేనేజ్‌మెంట్ కూడా టెక్నికల్ ఎడ్యుకేషన్ కిందకే వస్తుందని తెలంగాణ అధికారులకు పంపిన లేఖలో ఏఐసీటీఈ అడ్వైజర్ మోరె రాములు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు డిగ్రీ కాలేజీలు కేవలం యూనివర్సిటీల అనుమతితోనే ఈ కోర్సులను నడిపిస్తున్నాయి. కానీ ఇకపై అకడమిక్ ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ నియామకాల్లో నాణ్యత పెంచేందుకు ఏఐసీటీఈ నిబంధనలు పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

**కొత్త, పాత కోర్సులన్నిటికీ వర్తింపు**

తెలంగాణలోని వర్సిటీలకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా ప్రారంభించే కోర్సులతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న బీబీఏ, బీసీఏ కోర్సులకు కూడా తప్పనిసరిగా ఏఐసీటీఈ నుంచి అనుమతి పొందాలని ఆదేశించింది. నిబంధనలు పాటించే సంస్థలకు అవసరమైన మార్గదర్శకాలను, సహకారాన్ని అందిస్తామని ఏఐసీటీఈ వెల్లడించింది. కాగా, ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ఆయా కోర్సులకు ఏఐసీటీఈ గుర్తింపు లేకపోవడంతో మేనేజ్‌మెంట్లతో పాటు, ఆయా కోర్సుల్లో చేరిన విద్యార్థులు, తల్లిదండ్రుల్లోనూ ఆందోళన మొదలైంది.

## సీబీఎస్ఈ రీవాల్యుయేషన్‌కు

# 44 వేల దరఖాస్తులు

న్యూఢిల్లీ, జూన్ 3: సీబీఎస్ఈ 12వ తరగతి జవాబు పత్రాల రీవాల్యుయేషన్, వెరిఫికేషన్ కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికోసం మంగళవారం నుంచి ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురాగా.. దాదాపు 44వేల దరఖాస్తులు వచ్చాయని సీబీఎస్ఈ బుధవారం వెల్లడించింది. జవాబు పత్రాల పరిశీలన, పునఃమూల్యాంకనం కోసం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మొత్తం 43,980 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొంది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి జవాబు పత్రాల పరిశీలన కోసం 4,924, పునఃమూల్యాంకనం కోసం 39,056 దరఖాస్తులు స్వీకరించినట్లు సీబీఎస్ఈ ఎక్స్‌లో పోస్టు చేసింది. జవాబు పత్రాల మూల్యాంకనం కోసం కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన నేపథ్యంలో.. సీబీఎస్ఈ రీవాల్యుయేషన్, వెరిపికేషన్ కోసం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ డేటా లీక్ నిజమే: ఐఐటీ రూర్కీ

న్యూఢిల్లీ, జూన్ 3: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల వెబ్‌సైట్‌లో క్లౌడ్ స్టోరేజ్ కాన్ఫిగరేషన్‌లో సమస్య తలెత్తిన విషయం నిజమేనని ఐఐటీ రూర్కీ అంగీకరించింది. ఈ లోపం వల్ల దాదాపు 1.79 లక్షల మంది విద్యార్థుల డేటా బహిర్గతమైంది. సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడైన రైలెన్ అనిల్ అనే 16 ఏళ్ల యువకుడు ఈ సాంకేతిక లోపాన్ని గుర్తించి 'ఎక్స్' వేదికగా వెల్లడించగా.. ఈ ఏడాది పరీక్ష నిర్వహించిన ఐఐటీ రూర్కీ స్పందించి ఆ తప్పును అంగీకరించింది. అయితే లీకైన డేటా 'రీడ్ ఓన్లీ' మోడ్‌లో ఉండడం వల్ల ఎవరూ వాటిని మార్పులు చేయడానికి అవకాశం లేదని ఐఐటీ రూర్కీ పేర్కొంది. ఈ లోపాన్ని సరిచేసేందుకు అత్యవసర ప్రాతిపదికన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ లోపాన్ని గుర్తించి తెలియజేసినందుకు యువ పరిశోధకుడు రైలెన్ అనిల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

దిశ మంగళవారం, జూన్ 02, 2026

# ముగిసిన టీజీపీజీఈసెట్

- పరీక్షలకు 90.64 శాతం హాజరు



**దిశ, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలోని యూనివర్సిటీలు, అనుబంధ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీల్లో 2026-2027 విద్యాసంవత్సరానికి గానూ ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ స్థాయి ఫార్మ్ డీ(పీబీ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ప్రవేశ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను మే 29 నుంచి జూన్ 1 వరకు నాలుగు రోజుల పాటు ప్రతిరోజు రెండు సెషన్లలో నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 19 రకాల సబ్జెక్టులకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల కోసం హైదరాబాద్, వరంగల్ పరిధుల్లో మొత్తం 26,077 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 23,637 మంది(90.64 శాతం) అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసినట్లు కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనాడు

మంగళవారం జూన్ 2, 2026

# నేటి నుంచి జోసా కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: దేశంలోని 23 ఐఐటీలతోపాటు ఇతర ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్ల భర్తీకి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఐఐటీ రూర్కీ ఐదు విడతల కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ 11 నుంచి మొదలవుతుంది. 13న తొలి విడత సీట్లు కేటాయిస్తారు. 30న రెండో విడత, జులై 6న మూడో విడత, జులై 10న నాలుగో విడత, జులై 16న చివరి విడత సీట్లను కేటాయిస్తారు. జులై 21తో కౌన్సెలింగ్ ప్రక్రియ ముగుస్తుంది.

**ఐఐఎస్సీ సహా 138 విద్యాసంస్థలు:** జోసా కౌన్సెలింగ్ పరిధిలోకి ఈసారి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్సీ) చేరినందున దాంతో కలిపి మొత్తం 138 విద్యాసంస్థలు పాల్గొంటున్నాయి. గత ఏడాది 128 విద్యా సంస్థలుండగా.. ఈసారి 23 ఐఐటీలు, ఐఐఎస్సీ, 31 ఎన్ఐటీలు, ఐఐఈఎస్టీ, 26 ట్రిపుల్‌ఐటీలు, 56 జీఎఫ్‌టీఐలు ఉన్నాయి.

# పీజీఈసెట్‌కు 23,637 మంది హాజరు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి మే 29వ తేదీ నుంచి నిర్వహిస్తున్న పీజీఈసెట్ ఆన్‌లైన్ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మొత్తం 26,077 మందికి... 23,637 (90.64%) మంది పరీక్షలు రాశారని కన్వీనర్ ఆచార్య కె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

మంగళవారం | హైదరాబాద్
02.06.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# ముగిసిన టీజీ పీజీఈసెట్ పరీక్షలు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఎంఈ, ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఎం.ఆర్క్, ఫార్మ్‌డీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ పీజీఈసెట్ ప్రవేశ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మే 29న ప్రారంభమైన ఈ పరీక్షలు 4 రోజులపాటు.. ప్రతిరోజూ రెండు సెషన్లలో జరిగాయి. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 26,077 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 23,637 మంది (90.64 శాతం) పరీక్షకు హాజరయ్యారు. హైదరాబాద్ రీజియన్‌లో 21,473 మందికి 19,384 మంది, వరంగల్ రీజియన్‌లో 4,604 మందికి 4,253 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. చివరి రోజున ఉదయం సెషన్‌లో జియో ఇంజినీరింగ్, ఫార్మసీ.. మధ్యాహ్నం సెషన్‌లో సివిల్, ఎలక్ట్రికల్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగాలకు పరీక్షలు నిర్వహించినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

మన తెలంగాణ
మంగళవారం 2, జూన్ 2026

# నోటిఫికేషన్‌కు ముందే

# ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రవేశాలు

- ఎప్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ వెలువడకముందే కన్సల్టెన్సీల ద్వారా అడ్మిషన్లకు ముందస్తు ఒప్పందాలు
- నిర్దేశించిన ఫీజును చెల్లించేందుకు అంగీకరిస్తేనే సీట్ల కేటాయింపు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్ల దందా అప్పుడే ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కొన్ని కాలేజీలు మెరిట్‌కు పాతరేసి సీట్లను బహిరంగంగా అమ్ముకుంటున్నాయి. వేలం మాదిరి రోజురోజుకూ డిమాండ్ పెంచి మరీ డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. బ్రాంచీని బట్టి ఒక్కో సీటుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు వినికిడి. జెఇఇ ర్యాంకు, ఎప్‌సెట్ ర్యాంకులను పట్టించుకోకుండా ఎవరు ఎక్కువ ఫీజు ఇచ్చేందుకు ముందుకు వస్తే వారికి నచ్చిన సీటు ఇస్తున్నారు. జెఇఇ మెయిన్, ఎప్‌సెట్ రాయనివారికి కూడా మేనేజ్‌మెంట్ కోటా కింద సీట్లు ఇచ్చేస్తున్నారు. టాప్ ఇంజనీరింగ్ కాలేజీలు మేజేన్‌మెంట్ సీట్లు ఇంటర్వ్యూ విధానంలో భర్తీ చేస్తున్నట్లు తెలిసింది. మేనేజ్‌మెంట్ కోటా కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కాలేజీకి పిలిచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు తెలుసుకుని, వారు యాజమాన్యాలు నిర్ధేశించిన ఫీజు చెల్లిస్తారని నమ్మకం కలిగితేనే సీట్లు ఇస్తారు. యాజమాన్యానికి నమ్మకం కుదరకపోతే సీటు ఇవ్వడానికి నిరాకరిస్తారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీలో కచ్చితంగా మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించే విధానాన్ని అధికారులు అమలు చేయలేకపోతున్నారు.

### కన్సల్టెన్సీల మాయాజాలం..

రాష్ట్రంలో ఇటీవల ఎప్‌సెట్ ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రారంభం కాకపోయినప్పటికీ విద్యార్థుల ర్యాంకు తమకు ఎక్కడ సీటు వస్తుందో ఇప్పటికే ఓ నిర్ధారణకు వచ్చారు. ఎప్‌సెట్ ర్యాంకు తక్కువగా ఉన్న విద్యార్థులకు కన్వీనర్ కోటాలో నచ్చిన కాలేజీలో నచ్చిన సీటు లభించదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనను యాజమాన్యాలు, కన్సల్టెన్సీలు సొమ్ము చేసుకుంటున్నాయి.

తాము మాట్లాడుకున్న ఫీజు వివరాలు బయటకి చెబితే సీటు పో తుందేమో అని తల్లిదండ్రులు కూడా మేనేజ్‌మెంట్ కోటా ఫీజు విషయాల గురించి ఎవరితో మాట్లాడటం లేదు. వారికి పరిచయం ఉన్న కన్సల్టెన్సీలు, యాజమాన్యాలతో నేరుగా బేరసారాలు జరిపి సీటు ఖరారు చేసుకుంటున్నట్లు సమాచారం. దా దాపు అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో సిఎస్ఇ, దాని అనుబంధ కోర్సులైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్ వంటి బ్రాంచీలకే అధిక డిమాండ్ ఉంది. ద్వితీయ శ్రేణి కాలేజీలు కూడా ఈ బ్రాంచీల సీట్లను రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని కాలేజీ యాజమాన్యాలైతే కన్సల్టెన్సీలతో ఒప్పందం కుదుర్చుకుని, కమీషన్ ప్రాతిపదికన సీట్లు అమ్ముకుంటున్నట్లు తెలిసింది.

### కొన్ని కాలేజీల్లోనే పారదర్శక విధానం

రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో 70 శాతం సీట్లు కన్వీనర్ ద్వారా భర్తీ కానుండగా, 30 శాతం బీ కేటగిరీ సీట్లను కళాశాలలు భర్తీ చేసుకోవచ్చు. అందులో 15 శాతం యాజమాన్య కోటా, 15 శాతం ఎన్ఆర్ఐ లేదా ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా కింద భర్తీ చేసుకోవాలి. యాజమాన్య కోటా సీట్ల భర్తీలో జెఇఇ మెయిన్ ర్యాంకుల ఆధారంగా భర్తీ చేయాలి. కాలేజీలు తమకు వచ్చిన దరఖాస్తుల్లో జెఇఇ మెయిన్ ర్యాంకర్లు లేకపోతే ఎప్‌సెట్ ర్యాంకర్లకు, వారు లేకపోతే ఇంటర్ మార్కుల ఆధారంగా సీట్లు భర్తీ చేయాలి. ఇందుకోసం ప్రైవేట్ యాజమాన్యాలు కచ్చితంగా నోటిఫికేషన్ జారీ చేసి, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. అలా వచ్చిన విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించాలి.

అలా సీట్లు పొందిన విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో లేదా కాలేజీ నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచాలి. ఈ మార్గదర్శకాలను కొన్ని కాలేజీలే పాటిస్తుండగా, మిగతా కాలేజీలు ఇష్టారీతిన సీట్లు అమ్ముకుంటున్నట్లు తెలిసింది. ఎన్ఆర్ఐ కోటా సీట్లు ఎన్ఆర్ఐలు లేదా ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ విద్యార్థులకు కేటాయించవచ్చు. ఈ సీట్లకు ఏడాది ఐదు వేల డాలర్ల వరకు ఫీజు తీసుకోవచ్చు. ఫీజు ఎక్కువైనా టాప్ కళాశాలల్లో సీటు కావాలనుకునే వారిని ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా సీట్లు కేటాయిస్తున్నారు.

మన తెలంగాణ
బుధవారం 3, జూన్ 2026

# రేపు లాసెట్ ఫలితాలు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు సోమవారం నిర్వహించిన టిజి లాసెట్, పిజిఎల్‌సెట్ ఫలితాలు గురువారం(జూన్ 4) విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు చైర్మన్ బాలకిష్టారెడ్డి లాసెట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు కన్వీనర్ బి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఇతర అధికారులు పాల్గొంటారని అన్నారు.

# ఈసారి ఐఐటీ సీట్లు 18,826

- నిరుటి కంటే 666 అధికం.. కొత్తగా ఐఐఎస్‌సీలో 125 సీట్లు
- ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, జీఎఫ్‌టీఐల్లోనూ భారీగా పెంపు
- మొత్తం 67,323 సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ షురూ

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా 2026-27 విద్యా సంవత్సరంలో 23 ఐఐటీల్లో మొత్తం 18,826 బీటెక్, బీఎస్, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వాటితోపాటు బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ)లో 125 బీటెక్ సీట్లను కూడా ఈసారి జోసా కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేస్తారు. అంటే ఈసారి అడ్వాన్స్‌డ్ ర్యాంకుల ఆధారంగా 18,951 సీట్లను భర్తీ చేస్తారు. గత ఏడాది ఐఐటీల్లో 18,160 సీట్లుండగా.. ఈసారి ఐఐటీలు, ఐఐఎస్‌సీతో కలిపి 791 పెరిగాయి. ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థ(జీఎఫ్ఐటీ)ల్లోనూ సీట్లు భారీగా పెరిగాయి. కొత్తగా తొమ్మిది విద్యాసంస్థలు చేరటంతోపాటు మరి కొన్ని కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, ఇతర సంస్థల్లో సీట్ల సంఖ్య పెరిగింది. ఆ సీట్లను జేఈఈ మెయిన్ ర్యాంకుతో భర్తీ చేస్తారు. ఈసారి 138 విద్యాసంస్థల్లో 67,323 సీట్లకు కలిపి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం సాయంత్రం మొదలైంది.

**ఆయా విద్యా సంస్థల్లో మొత్తం సీట్లు (సూపర్ న్యూమరరీతో కలుపుకొని)**

| విద్యా సంస్థ | 2025 | 2026 |
|---|---|---|
| ఐఐటీలు | 18,160 | 18,951 |
| ఎన్ఐటీలు | 24,525 | 25,162 |
| ట్రిపుల్ఐటీలు | 9,940 | 11,518 |
| జీఎఫ్‌టీఐలు | 10,228 | 11,692 |
| మొత్తం | 62,853 | 67,323 |

*(★ గమనిక: ఐఐటీ సీట్లలో 125 సీట్లు ఐఐఎస్‌సీలోనివి)*

## ఐఐటీ హెచ్, హెచ్‌సీయూ, ట్రిపుల్ఐటీ కర్నూలులో పెరిగిన సీట్లు

తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 8 విద్యాసంస్థల్లో సీట్లను జోసా ద్వారా భర్తీ చేస్తారు. వాటిల్లో మూడుచోట్ల ఈసారి సీట్లు పెరిగాయి. ఐఐటీ హైదరాబాద్‌లో 2025లో 630 సీట్లు ఉండగా ఈసారి ఆ సంఖ్య 705కు చేరింది. అంటే 75సీట్లు పెరిగాయి. హెచ్‌సీయూలో 110 సీట్లుండగా 10 పెరిగి 120కి చేరాయి. ఏపీలోని కర్నూలు ట్రిపుల్ఐటీలో నిరుడు 331 సీట్లుంటే.. ఈసారి 354కు పెరిగాయి. జోసా ద్వారా భర్తీ చేసే సీట్లు తెలుగు రాష్ట్రాల్లో 3,532 ఉన్నాయి.

**జోసా ద్వారా ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని విద్యా సంస్థల్లో భర్తీ చేసే సీట్లు**

| | |
|---|---|
| ఐఐటీ హైదరాబాద్ | 705 |
| ఐఐటీ తిరుపతి | 254 |
| ఎన్ఐటీ వరంగల్ | 1,049 |
| ఎన్ఐటీ ఏపీ | 480 |
| స్పా(విజయవాడ) | 132 |
| హెచ్‌సీయూ | 120 |
| ట్రిపుల్ఐటీ శ్రీసిటీ | 438 |
| ట్రిపుల్ఐటీ కర్నూలు | 354 |
| మొత్తం | 3,532 |

**ఐఐటీల్లో ఈసారి కేటగిరీల వారీగా సీట్లు**

| | |
|---|---|
| ఓపెన్ | 7,706 |
| ఈడబ్ల్యూఎస్ | 1,892 |
| ఎస్సీ | 2,837 |
| ఎస్టీ | 1,411 |
| ఓబీసీ | 5,105 |

*(★ గమనిక: ఆయా కేటగిరీల్లో దివ్యాంగుల సీట్లతో కలిపి)*

బుధవారం । 3 । జూన్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# వారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్



రాష్ట్రంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. ఈ దిశగా ఉన్నత విద్యామండలి సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. ఇందులో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

- వివరాలు 14లో ▶

# వారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్

- 15 రోజుల్లో యాజమాన్య కోటా నోటిఫికేషన్
- ఉన్నత విద్యామండలి సన్నాహాలు
- యూనివర్సిటీల నుంచి అందని సీట్ల వివరాలు
- పూర్తిస్థాయి తనిఖీలు కాలేదంటున్న వీసీలు

సాక్షి, హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. ఈ దిశగా ఉన్నత విద్యామండలి సన్నాహాలు చేస్తోంది. దీని తర్వాత యాజమాన్య కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తారు. కన్వీనర్ కోటా సీట్ల భర్తీ మొదలైన వారం రోజుల్లో ఇది ఉండొచ్చని అధికారవర్గాలు చెబుతున్నాయి. జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి జోసా ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది. మంగళవారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జాతీయ కాలేజీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు రాష్ట్ర కాలేజీకి దరఖాస్తు చేస్తారు. వీరికి వచ్చే సీట్లను ఆఖరు వరకూ రిపోర్టు చేసి ఆపుతారు. కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఆఖరులో బీ కేటగిరీ కింద వీటిని అమ్ముకుంటాయి. దీన్ని అడ్డుకోవడానికి రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కూడా జోసాతో సమానంగా నిర్వహించాలని భావిస్తున్నారు.


**అందని వివరాలు**

కౌన్సెలింగ్ పోర్టల్‌కు ఆయా యూనివర్సిటీలు సీట్ల వివరాలు అందించలేదు. ఇది జరిగితేనే విద్యార్థులు ఆప్షన్లు ఇవ్వడానికి వీలుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లున్నాయి. ఇందులో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. కౌన్సెలింగ్ పోర్టల్‌లో వీటి వివరాలను వర్సిటీలు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ వర్సిటీలు ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. ప్రైవేట్ కాలేజీలకు విశ్వవిద్యాలయాలు అనుబంధ గుర్తింపు ఇస్తాయి. ఈ క్రమంలో కాలేజీలను వర్సిటీ అధికారులు తనిఖీలు చేస్తారు. ఇటీవల తనిఖీల్లో కొన్ని కాలేజీల్లో ఫ్యాకల్టీ సరిగ్గా లేదని తేలింది. ఏఐ, ఏఐఎంఎల్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ కోర్సులకు అర్హత గల అధ్యాపకులు లేరని గుర్తించారు. ఫ్యాకల్టీ సమకూర్చుకునేందుకు కాలేజీలకు కొంత సమయం ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. అన్ని ఆధారాలతో ఫ్యాకల్టీ వివరాలు వచ్చిన తర్వాత ఆయా కోర్సులను కౌన్సెలింగ్ జాబితాలోకి చేరుస్తామంటున్నారు. త్వరలోనే ఇది పూర్తి చేస్తామని వీసీలు చెబుతున్నారు.

స్వేచ్ఛ వెలుగు
బుధవారం | హైదరాబాద్
03.06.2026
www.v6velugu.com

# డిగ్రీలో కొత్త కోర్సులు లేనట్టేనా..?

- వర్సిటీల బీవోఎస్ అనుమతి లేదని బ్రేక్
- అటకెక్కిన 11 కొత్త కోర్సుల ప్రతిపాదన
- ఫీజులు వాపస్ ఇచ్చేందుకు కౌన్సిల్ సిద్ధం
- కొనసాగుతున్న మూడో విడత కౌన్సెలింగ్



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాది ప్రవేశపెట్టాలనుకున్న కొత్త కోర్సులపై స్పష్టత కరువైంది. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ అధికారుల మధ్య సమన్వయ లోపం, సాంకేతిక కారణాలతో 11 కొత్త కోర్సులు ఈ విద్యాసంవత్సరానికి అటకెక్కేలా కనిపిస్తున్నాయి. దోస్త్ మూడో విడుత కౌన్సెలింగ్ మొదలైనా ఆయా కోర్సులకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ అనుమతి లేదని కమిషనరేట్ అధికారులు దోస్త్ పోర్టల్‌లో ఇప్పటికీ చేర్చలేదు.

**కొత్త కోర్సులకు బీవోఎస్ అనుమతి లేదు..!**

డిగ్రీలో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా 11 కొత్త కోర్సులను తీసుకురావాలని కౌన్సిల్ నిర్ణయించింది. దీని కోసం దాదాపు 67 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఒక్కో కాలేజీ మూడు నుంచి నాలుగు కోర్సుల వరకు ఆప్షన్లు ఇచ్చుకున్నాయి. దీనికి కాలేజీ యాజమాన్యాలు నిర్ణీత ఫీజును కూడా కౌన్సిల్‌కు చెల్లించాయి. అయితే, వర్సిటీల బీవోఎస్ అనుమతి లేదని చెబుతూ అధికారులు ఈ కోర్సులను డిగ్రీ కౌన్సెలింగ్‌లో పెట్టలేదు. ఈ విషయంలో కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డికి, కమిషనరేట్ అధికారులకు మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయా కోర్సులకు బీవోఎస్ అనుమతి ఉందని చైర్మన్ స్పష్టం చేస్తుండగా.. వర్సిటీల వారీగా విడివిడిగా పర్మిషన్ పత్రాలు ఉంటేనే దోస్త్ పోర్టల్‌లో చేరుస్తామని కమిషనరేట్ అధికారులు భీష్మించుకున్నారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు కౌన్సిల్ చైర్మన్.. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎంవో సెక్రటరీ అజిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఎవరూ స్పష్టత ఇవ్వకపోవడంతో కొత్త కోర్సులపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**మొదలైన దోస్త్ థర్డ్ ఫేజ్ షెడ్యూల్..**

డిగ్రీ అడ్మిషన్ల కోసం ఇప్పటికే మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలైంది. గత నెల 31 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా, ఈ నెల 16 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 52,302 మంది విద్యార్థులకు కాలేజీల్లో సీట్లు అలాట్ అయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త కోర్సులకు అనుమతి లభించే సూచనలు కనిపించకపోవడంతో విద్యార్థులు పాత కోర్సుల్లోనే చేరాల్సి వస్తోంది.

**డబ్బులు వెనక్కి ఇచ్చేస్తాం..**

కొత్త కోర్సుల కోసం దరఖాస్తు చేసుకున్న కాలేజీల ప్రతినిధులు వస్తే నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఒకవేళ కోర్సుల నిర్వహణ సాధ్యం కాకపోతే, అప్లై చేసే సమయంలో కాలేజీలు చెల్లించిన ఫీజును తిరిగి రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు.

Telangana Today

Wednesday
June 3, 2026
HYDERABAD

HYDERABAD

# TG LAWCET results

The results of TG LAW-CET & PGLCET-2026 will be released on Thursday. TGCHE Chairman Prof V Balakista Reddy, along with OU Vice Chancellor Prof Kumar Molugaram, will declare the results at 3.30 pm. Results can be accessed via https://lawcet.tgche.ac.in/.

ఈనాడు

సోమవారం జూన్ 1, 2026

# పాలిటెక్నిక్‌తో 'ఆకాశమంత' అవకాశం

- అందుబాటులోకి ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సు
- రాష్ట్రంలోనే తొలిసారి

హబ్సిగూడ, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యను అభ్యసించి సరికొత్త కెరీర్‌ను ఎంచుకోవాలనే విద్యార్థులకు ఇది మంచి అవకాశం. తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల.. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్(ఏఎంఈ) డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టింది. కాలపరిమితి మూడేళ్లు. ప్రైవేటు సంస్థల్లో ఇలాంటి కోర్సులు చదవాలంటే రూ. 15 లక్షల వరకు ఫీజులు చెల్లించాలి. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కూడా ఈ చదువు చేరువ కావాలనే ఉద్దేశంతో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ తొలిసారిగా దీనిని అందుబాటులోకి తెచ్చారు. కేవలం సంవత్సరానికి రూ. 4 వేలలోపు ఫీజుతో ఈ కోర్సు చేయవచ్చు. ఈ కోర్సులో చేరేందుకు తెలంగాణ పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకు పొందిన వారు మాత్రమే అర్హులు. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు జూన్ 3 వరకు అవకాశం ఉంది.

### పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దుతాం



దేశంలో విమానయాన రంగం అత్యంత వేగంగా విస్తరిస్తోంది. విమానాల భద్రతను, సాంకేతిక ఫిట్‌నెస్‌ను ధ్రువీకరించే ఏవియేషన్ మెయింటెనెన్స్ ఇంజినీర్లకు భారీ డిమాండ్ ఉంది. ఈ పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం.

– వినయ్‌కుమార్, ప్రిన్సిపల్, రామంతాపూర్

# తెలుగు వర్సిటీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణగూడ, న్యూస్‌టుడే: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. శిల్పం, చిత్రలేఖనం, జ్యోతిష్యం, సంగీతం, రంగస్థలం, నృత్యం, జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జర్నలిజం, యోగా, ఇంద్రజాలం, పద్యనాటకం, లలిత సంగీతం తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. వివరాలు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్లు teluguuniversity.ac.in, pstucet.orgలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని, సాధారణ రుసుముతో దరఖాస్తుల సమర్పణకు జూన్ 24 వరకు, ఆలస్య రుసుముతో జూన్ 30 వరకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.

### జూన్ 16 నుంచి 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్: 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలను జూన్ 16 నుంచి 5 రోజుల పాటు నిర్వహించనున్నట్లు టీజీటెట్ కన్వీనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 నుంచి 22 వరకు పది సెషన్లలో జరిగే పరీక్షలకు మొదటి సెషన్ ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి 4.30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్ కోర్సుల్లో చేరేందుకు మే 17న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కానున్నాయి. ఉదయం 10 గంటలకు ర్యాంకులు ప్రకటిస్తామని ఐఐటీ రూర్కీ తెలిపింది. జూన్ 2వ తేదీ నుంచి ఐఐటీలతోపాటు ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో సీట్ల భర్తీకి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా సుమారు 1.90 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారని అంచనా. ఈ పరీక్షలో కనీస మార్కులు సాధించినవారు మాత్రమే ఐఐటీల్లో సీట్లకు పోటీ పడాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీ, స్పాట్ తదితర విద్యాసంస్థల్లో చేరవచ్చు.